





# మనసులో మాట

KANCHARLA

సంచలన తెలుగు దిన పత్రిక








ప్రచురణ:-విశాఖపట్నం:- పబ్లిషర్ కంచర్ల ఉపేంద్ర:- సంపుటి:1 సంచిక: 185 బుధవారం 04 మార్చి 2026:- ఎడిటర్ కంచర్ల అచ్యుతరావు:-పేజీలు 25 :- వెలరూ/ 7-

శ్రీకాకుళం : విజయనగరం : విశాఖపట్నం: తూర్పుగోదావరి : పశ్చిమగోదావరి : కృష్ణా: గుంటూరు : ప్రకాశం : నెల్లూరు : కర్నూలు: కడప: హైదరాబాద్




## మౌనమే భారత ప్రతిష్ఠను తగ్గిస్తోంది

- ఖమేనీ మృతిపై మోదీ మాట్లాడాలి
- పశ్చిమాసియా ఉద్రిక్తతలపై ఆందోళన వ్యక్తం చేసిన రాహుల్
- ఖమేనీ హత్యపై ప్రధాని మోదీ మౌనం వీడాలని వ్యాఖ్య

# సరిహద్దు గ్రామాల్లో అలర్ట్ వ్యవస్థ

చంద్రబాబు, పవన్ భేటీ

తాజా రాజకీయ పరిణామాలపైనా చర్చ

గ్రామీణ ప్రాంతాల్లో చేపట్టాల్సిన వివిధ అభివృద్ధి కార్యక్రమాలపై మంతనాలు

జల్ జీవన్ మిషన్, మ్యాజిక్ డ్రైన్ల నిర్మాణం, రోడ్ల నిర్మాణంపై సమాలోచనలు

గ్రామీణ ప్రాంతాల్లో చేపట్టాల్సిన వివిధ అభివృద్ధి కార్యక్రమాలపై చర్చలు

తాజా రాజకీయ పరిణామాలపై కూడా వారిరువురు చర్చించినట్లు సమాచారం



**అమరావతి**

సీఎం క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్? భేటీ అయ్యారు. ఈ క్రమంలో వారు గ్రామీణ ప్రాంతాల్లో చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలపై చర్చలు జరిపారు. ప్రతిష్టాత్మకమైన జల్ జీవన్ మిషన్ పథకాన్ని గత ప్రభుత్వం పక్కనబెట్టగా కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక ప్రత్యేక దృష్టిసారించింది. గ్రామీణ ప్రాంతాల్లో రోజుకు 55 లీటర్ల తలసరి నీటి వినియోగమే లక్ష్యంగా పథకానికి రూపకల్పన చేశారు. పథకం 100 శాతం అమలు చేసేలా ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేసింది.

రాజకీయ పరిణామాల చర్చ: ఇందుకోసం ఈ ఆర్థిక సంవత్సరంలో 4 వేల కోట్ల నిధులు కేటాయించింది. రాష్ట్ర వ్యాప్తంగా మ్యాజిక్ డ్రైన్లు, రోడ్ల నిర్మాణం – నిర్వహణపైనా సీఎంతో డిప్యూటీ సీఎం చర్చలు జరిపారు. ఉదయాన్నే హనుమాన్ కార్యక్రమంలో పాల్గొన్న పవన్ అక్కడి నుంచి నేరుగా సీఎం నివాసానికి వెళ్లారు. గ్రామీణ ప్రాంతాల్లో చేపట్టాల్సిన వివిధ అభివృద్ధి కార్యక్రమాలపై చర్చలు జరిపారు. తాజా రాజకీయ పరిణామాలపై కూడా వారిరువురు చర్చించినట్లు సమాచారం.

సీఎంను కలవడానికి ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ మంగళగిరి ఏపీఎస్పీ బెటాలియన్ ప్రాంగణంలో నిర్వహించిన ప్రపంచ వన్యప్రాణుల దినోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. అటవీశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రదర్శన తిలకించిన అనంతరం ఆయన వన్యప్రాణులను కాపాడేందుకు రూపొందించిన 'హనుమాన్ ఫౌండేషన్ ' ప్రాజెక్టు ప్రారంభించారు. ఇందులో భాగంగా అటవీశాఖకు వాహనాలు, అంబులెన్సులు అందించారు. ఈ సందర్భంగా పవన్ మాట్లాడుతూ రాష్ట్ర అటవీశాఖ చరిత్రలో ఇదో కీలక అడుగు అని అన్నారు. పర్యావరణ, జంతు ప్రేమికులకు శుభాకాంక్షలు తెలిపారు.

**సరిహద్దు గ్రామాల్లో అలర్ట్ వ్యవస్థ:**

వన్యప్రాణులు, మనుషుల మధ్య సంఘర్షణ తగ్గించేందుకే ఈ ప్రాజెక్టు చేపట్టినట్లు ఆయన పేర్కొన్నారు. వన్యప్రాణుల నుంచి మనుషులను రక్షించేందుకు చర్యలు చేపడతామని, ఏనుగుల వల్ల పంటలకు నష్టం జరగకుండా చూస్తామన్నారు. చిత్తూరు జిల్లా, ఏజెన్సీ ప్రాంతాల్లో ఏనుగుల సమస్య పరిష్కరించామన్నారు. అటవీ సరిహద్దు గ్రామాల్లో అలర్ట్ వ్యవస్థ ఏర్పాటు చేశామన్న పవన్ వాటికి అండగా ఉన్న స్వచ్ఛంద సంస్థలకు అభినందనలు తెలిపారు.



## ఇరాన్ సంక్షోభం

- భారత్ వద్ద ఉన్న చమురు నిల్వలు ఎంత?
- క్రూడ్ ఆయిల్ నిల్వలకు సంబంధించి భారత్ సేఫ్ జోన్ లో ఉన్నట్టే!
- దేశంలో ప్రస్తుతం 25 రోజులకు సరిపడా ఇంధన నిల్వలు
- ఆఫ్రికా, రష్యా, అమెరికా నుంచి పెరిగిన చమురు దిగుమతులు
- ఇరాన్ యుద్ధం నేపథ్యంలో పెట్రో ఉత్పత్తుల ఎగుమతులపై ఆంక్షలు

## ఇరాన్ తాజాగా చర్చలకు ప్రయత్నించింది

- ఇప్పటికే చాలా ఆలస్యమైందని చెప్పాను: ట్రంప్
- ట్రూత్ సోషల్ లో ట్రంప్ పోస్ట్
- ఇరాన్ వాయుసేన, నావికాదళం, రక్షణ వ్యవస్థలు ధ్వంసమైనట్లు వెల్లడి
- ఆ దేశ నాయకత్వం కూడా తుడిచిపెట్టుకుపోయిందన్న అమెరికా అధ్యక్షుడు



## వన్యప్రాణులను కాపాడేందుకు

# హనుమాన్

- రాష్ట్ర అటవీశాఖ చరిత్రలో కీలక అడుగు
- వన్యప్రాణులు, మనుషుల మధ్య సంఘర్షణ తగ్గించేందుకే ఈ ప్రాజెక్టు అని తెలిపిన పవన్ కళ్యాణ్
- ఏనుగుల వల్ల పంటలకు నష్టం జరగకుండా చర్యలు, అటవీ సరిహద్దు గ్రామాల్లో అలర్ట్ వ్యవస్థలు
- వన్యప్రాణులు, మనుషుల మధ్య సంఘర్షణ తగ్గించేందుకే ఈ ప్రాజెక్టు
- వన్యప్రాణుల నుంచి మనుషులను రక్షించేందుకు చర్యలు




**మంగళగిరి**

మంగళగిరి ఏపీఎస్పీ బెటాలియన్ ప్రాంగణంలో నిర్వహించిన ప్రపంచ వన్యప్రాణుల దినోత్సవ కార్యక్రమంలో ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పాల్గొన్నారు. అటవీశాఖ ఏర్పాటు చేసిన ప్రదర్శన తిలకించిన ఆయన వన్యప్రాణులను కాపాడేందుకు 'హనుమాన్ ఫౌండేషన్ ' ప్రాజెక్టు ప్రారంభించారు. ఇందులో భాగంగా అటవీశాఖకు వాహనాలు, అంబులెన్సులు అందించారు. ఈ సందర్భంగా పవన్? మాట్లాడుతూ రాష్ట్ర అటవీశాఖ చరిత్రలో ఇదో కీలక అడుగు అని అన్నారు. పర్యావరణ, జంతు ప్రేమికులకు శుభాకాంక్షలు తెలిపారు. వన్యప్రాణులు, మనుషుల మధ్య సంఘర్షణ తగ్గించేందుకే ఈ ప్రాజెక్టు చేపట్టినట్లు ఆయన పేర్కొన్నారు. వన్యప్రాణుల నుంచి మనుషులను రక్షించేందుకు చర్యలు చేపడతామని, ఏనుగుల వల్ల పంటలకు నష్టం జరగకుండా చూస్తామన్నారు. ఏజెన్సీ ప్రాంతాలు, చిత్తూరు జిల్లాలో ఏనుగుల సమస్య పరిష్కరించామన్నారు. అటవీ సరిహద్దు గ్రామాల్లో అలర్ట్ వ్యవస్థ ఏర్పాటు చేశామన్న పవన్? వాటికి అండగా ఉన్న స్వచ్ఛంద సంస్థలకు అభినందనలు తెలిపారు. 'వన్యప్రాణుల వల్ల పంటనష్టం, ప్రాణనష్టం జరగకుండా చూస్తాం. ఘటన జరిగిన -

మిగతా3లో

# అవయవ దానంలో రాష్ట్రానికి 6వ స్థానం

- గడిచిన 2 నెలల్లో 64 మందికి కొత్త జీవితం
- ప్రభుత్వాసుపత్రుల్లో అవయవ మార్పిడి శస్త్రచికిత్సలపై ఇటీవల వైద్యారోగ్యశాఖ, జీవన్ దాన్ ట్రస్ట్ అధికారులతో మంత్రి సత్యకుమార్ సమీక్ష
- లఅవయవ దానాల్లో 50 ఏళ్లలోపు వారే అత్యధికమని వెల్లడి




**అమరావతి**

అవయవ దానంలో దేశంలోనే ఏపీ 6వ స్థానంలో నిలిచింది. రాష్ట్రాల వారీగా 2025 అవయవదానం జాబితాను కేంద్ర ఆరోగ్యశాఖ ప్రకటించింది. ప్రభుత్వాసుపత్రుల్లో అవయవ మార్పిడి శస్త్రచికిత్సలపై ఇటీవల హైకోర్టు ఆదేశాల దృష్ట్యా వైద్యారోగ్యశాఖ, జీవన్ దాన్ ట్రస్ట్ అధికారులతో మంత్రి సత్యకుమార్ సమీక్ష నిర్వహించారు. అవయవ మార్పిడి శస్త్రచికిత్సలు చేసే ఆసుపత్రుల సంఖ్య మూడు నుంచి తొమ్మిదికి పెరిగిందన్నారు. ఈ జాబితాలో విశాఖ కేజీహెచ్, విమ్స్, గుంటూరు, కర్నూలు జీజీహెచ్?సలు, తిరుపతి స్విమ్స్, మంగళగిరి ఎయిమ్స్, తిరుపతి– పద్మావతి చిల్డ్రన్స్ హార్ట్ సెంటర్– పలాసలోని కిడ్నీ రీసెర్చ్ సెంటర్ అండ్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, విజయవాడ జీజీహెచ్? ఉన్నాయని అధికారులు తెలిపారు. కాకినాడ, శ్రీకాకుళం, విజయనగరం, ఒంగోలు, అనంతపురం, కడప, తిరుపతి ఆసుపత్రుల్లో బ్రెయిన్ డెడ్ కేసుల నుంచి

- మిగతా3లో

## చర్చలు, దౌత్యానికే భారత్ మద్దతు

- 48 గంటల్లో 8 పశ్చిమాసియా దేశాధినేతలతో మాట్లాడిన మోదీ
- ఒమన్, కువైట్‌లో జరుగుతున్న దాడులపై ఆందోళన వ్యక్తం చేసిన మోదీ
- ఒమన్ సుల్తాన్, కువైట్ రాజుతో మాట్లాడిన మోదీ
- ఒమన్, కువైట్‌లో ఉన్న భారతీయుల భద్రత గురించి ఆరా తీసిన మోదీ



మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక

# చర్చలు, దౌత్యానికే భారత్ మద్దతు

ఇరాన్‌పై అమెరికా-ఇజ్రాయెల్ యుద్ధం నేపథ్యంలో గల్ఫ్ దేశాలపై దాడులు జరగడంపై ప్రధాని నరేంద్రమోదీ ఆందోళన వ్యక్తం చేశారు. గత 48 గంటల్లో ప్రధానమంత్రి 8 పశ్చిమాసియా దేశాల అధినేతలతో మాట్లాడారు. యూఏఈ, ఇజ్రాయెల్, సౌదీ అరేబియా, జోర్డాన్, బహ్రెయిన్, ఒమన్, కువైట్, ఖతార్ నాయకులతో మాట్లాడారు. అటు కేంద్ర విదేశాంగ శాఖ కూడా ఆందోళ వ్యక్తం చేసింది. మరోవైపు పశ్చిమాసియాలో మారుతున్న పరిస్థితులను పర్యవేక్షించేం దుకు ఓ బృందాన్ని కూడా ఏర్పాటు చేసింది.

మంగళవారం మధ్యాహ్నం ఒమన్ సుల్తాన్ హైతామ్ బిన్ తారిక్, కువైట్ యువరాజు షేక్ సబాహ్ అల్ ఖలేద్, ఖతార్ అమీర్ షేక్ తమీమ్ బిన్ హమద్ అల్ థానీతో ప్రధాని ఫోన్‌లో మాట్లాడారు. ఒమన్, కువైట్? దేశాల్లో నివసిస్తున్న భారతీయుల సంక్షేమం, భద్రతా అంశాలపై ప్రధాని మోదీ చర్చించారు. గత రెండు రోజుల్లో మొత్తం 8 దేశాధినేతలతో చర్చలు జరిపారు. ఆయా దేశాల సార్వభౌమత్వం, భౌగోళిక సమగ్రతను ఉల్లంఘిస్తూ జరిగిన దాడులను ఖండించారు. ఈ క్లిష్ట సమయంలో భారత్ వారి ప్రజలతో ఐక్యతగా నిలుస్తుందని స్పష్టం చేశారు.

**ఆందోళన వ్యక్తం చేసిన విదేశాంగ శాఖ**

అటు పశ్చిమాసియాలో నెలకొన్న పరిస్థితులపై విదేశాంగ శాఖ కూడా తీవ్ర ఆందోళ వ్యక్తం చేసింది. పవిత్ర రంజాన్ మాసంలో గల్ఫ్ ప్రాంతంలో పరిస్థితి దిగజారడంపై ఆవేదన వ్యక్తం చేస్తూ ప్రకటనను విడుదల చేసింది. ఘర్షణ మరింత తీవ్రరూపం దాల్చడంతో పాటు ఇతర దేశాలకు కూడా విస్తరించిందని తెలిపారు. విధ్వంసం, ప్రాణనష్టం పెరుగుతుండగా సాధారణ జీవనం, ఆర్థిక కార్యకలాపాలు స్తంభించాయని పేర్కొంది. అన్ని



పక్షాలు సంయమనం పాటించాలని, ఉద్రిక్తతలు పెరగకుండా నివారించాలని, పౌరుల భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని భారత్? కోరినట్లు తెలిపింది. గల్ఫ్ ప్రాంత భద్రత, స్థిరత్వంలో కీలక వాటా కలిగిన సమీప పొరుగు దేశంగా ఈ పరిణామాలు తమకు ఆందోళన కలిగిస్తున్నాటని కేంద్ర విదేశాంగ మంత్రిత్వ శాఖ తెలిపింది. గల్ఫ్ ప్రాంతంలో దాదాపు కోటిమంది భారతీయులు ఉన్నారనీ వారి భద్రత, శ్రేయస్సుకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని వెల్లడించింది. భారతదేశ వాణిజ్యం, ఇంధన సరఫరా గొలుసులు ఈ ప్రాంతంపై ఆధారపడి ఉన్నాయన్న విదేశాంగశాఖ ఇక్కడి అంతరాయాలు దేశ ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావాలను చూపుతాయని తెలిపింది. వాణిజ్య ఓడలపై దాడులను ఖండిస్తున్నామని, ఇప్పటికే పలువురు భారతీయులు మృతిచెందారని వివరించింది. గత కొన్ని రోజుల్లో జరిగిన దాడుల్లో కొందరు భారతీయులు ప్రాణాలు కోల్పోయారని, మరికొందరు కనిపించకుండా పోయారని విచారం వ్యక్తం చేసింది.

ప్రస్తుత పరిస్థితుల్లో తక్షణమే చర్చలు,దౌత్యానికి తిరిగి రావాలని భారత్ బలంగా పునరుద్ఘాటించింది. ఘర్షణకు త్వరితగతిన ముగింపు పలకాలని కోరింది. ఇప్పటికే అనేక ప్రాణాలు కోల్పోయినందుకు సంతాపం వ్యక్తం చేసింది. ప్రభావిత దేశాల్లోని భారత రాయబార కార్యాలయాలు, కాన్సులేట్లు అక్కడి భారతీయులతో, సంఘాలతో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నాయని తెలిపింది. అవసరమైన సూచనలు, హెచ్చరికలు జారీ చేస్తున్నాయని, ఘర్షణ కారణంగా చిక్కుకుపోయిన వారికి సాధ్యమైన సహాయం అందిస్తున్నాయని పేర్కొంది. రాబోయే రోజుల్లో కూడా కాన్సులర్ సేవలను చురుకుగా కొనసాగిస్తామని స్పష్టం చేసింది.

**ప్రాంతీయ ప్రభుత్వాలతో సంప్రదింపులు**

ఈ ప్రాంత ప్రభుత్వాలతో పాటు ఇతర కీలక భాగస్వామ్య దేశాలతో భారత్ సంప్రదింపులు కొనసాగిస్తోందని తెలిపింది. ప్రధాని నరేంద్ర మోదీ, విదేశాంగ మంత్రి తమ సమకాలీనులతో చర్చలు జరిపారని వెల్లడించింది. పరిస్థితులను నిశితంగా గమనిస్తూ జాతీయ ప్రయోజనాల దృష్ట్యా తగిన నిర్ణయాలు తీసుకుంటామని పేర్కొంది.

పశ్చిమాసియా పరిణామాలపై మంత్రిత్వ బృందం ఏర్పాటు

మరోవైపు పశ్చిమాసియాలో వేగంగా మారుతున్న పరిణామాలను నిశితంగా గమనించేందుకు అంతర మంత్రిత్వ బృందాన్ని (ఇంటర్ మినిస్ట్రీయల్ గ్రూపు) కేంద్రం ఏర్పాటు చేసింది. ఈ బృందం ప్రతిరోజూ సమావేశమై పరిస్థితులను సమీక్షిస్తోందని కేంద్ర వాణిజ్య మంత్రి పీయూశ్ గోయల్ మంగళవారం వెల్లడించారు.

# మౌనమే భారత ప్రతిష్ఠను తగ్గిస్తోంది

ప్రధానమంత్రి నరేంద్ర మోదీని ఉద్దేశించి లోక్?సభ ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ కీలక వ్యాఖ్యలు చేశారు. ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా సయ్యద్ అలీ ఖమేనీ హత్యపై కేంద్రం స్పందించాలని అన్నారు. ఈ విషయంలో మోదీ సర్కార్ మౌనం పాటించడం వల్ల ప్రపంచ వేదికపై భారత్?కు ఉన్న గౌరవం తగ్గిపోతుందని అభిప్రాయపడ్డారు. ఈ మేరకు రాహుల్ గాంధీ ఎక్స్?లో పోస్ట్ చేశారు. ‘ఈ ఘర్షణపై భారత్? నైతికంగా, స్పష్టంగా వ్యవహరించాలి. అంతర్జాతీయ చట్టాల పరిరక్షణ, మానవ ప్రాణాల రక్షణ కోసం స్పష్టంగా మాట్లాడే ధైర్యం మనకు ఉండాలి. మన విదేశాంగ విధానం సార్వభౌమత్వం, వివాదాలు శాంతియుత పరిష్కారంపై ఆధారపడి ఉంది. ఎప్పటికీ అదే విధంగా కొనసాగాలి. ప్రపంచ వ్యవస్థను నిర్వచించే మార్గంగా ఒక దేశాధినేత హత్యకు ప్రధానమంత్రి మద్దతు ఇస్తారా? ప్రధాని మోదీ ఈ విషయంలో మాట్లాడాలి. ఇప్పుడైనా మౌనం వీడాలి. ఈ మౌనం ప్రపంచంలో భారత ప్రతిష్ఠను తగ్గిస్తోంది’ అని రాహుల్ గాంధీ అన్నారు.

**పశ్చిమాసియా ఉద్రిక్తతలపై రాహుల్ ఆందోళన**

అమెరికా, ఇజ్రాయెల్, ఇరాన్ దేశాల మధ్య పెరుగుతున్న ఘర్షణలపై రాహుల్ గాంధీ ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సున్నితమైన ప్రాంతాన్ని పెద్ద యుద్ధానికి దారి తీసే పరిస్థితి వైపు నెట్టివేస్తున్నాయని అన్నారు. భారతీయులతో సహా కోట్లాది మంది ప్రజలు ఈ అనిశ్చితిని ఎదుర్కొంటున్నారని తెలిపారు. భద్రతాపరమైన ఆందోళనలు వాస్తవమే అయినప్పటికీ, సార్వభౌమత్వాన్ని ఉల్లంఘించే దాడులు సంక్షోభాన్ని మరింత



తీవ్రతరం చేస్తాయని పేర్కొన్నారు. ఇరాన్?, ఇతర పశ్చిమాసియా దేశాలపై చేస్తున్న దాడులను ఖండించాల్సిందే అని చెప్పారు. ఇది మరింత హింసకు దారి తీస్తుందని తెలిపారు. సంభాషణ, సహనం మాత్రమే శాంతికి మార్గమని రాహుల్ గాంధీ అన్నారు.

**ప్రధాని మోదీ మౌనం వీడాలంటూ సోనియా వ్యాఖ్య**

ఖమేనీ లక్ష్యంగా చేసిన హత్యపై నరేంద్ర మోదీ ప్రభుత్వం మౌనం వహిస్తుందంటూ కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీ కూడా స్పందించారు. మౌనంగా ఉండటం అనేది తటస్థ వైఖరి కాదని, పరాజయమని అన్నారు. అమెరికా-ఇజ్రాయెల్ చేపట్టిన భారీ దాడిని ప్రధాని మోదీ విస్మరించారని ఆరోపించారు. కేవలం యూఏఈపై ఇరాన్ ప్రతీకార దాడిని ఖండించడానికి మాత్రమే పరిమితమయ్యారని పేర్కొన్నారు. ఈ విషయంలో ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు ప్రభుత్వానికి నిస్సంపదేహంగా మద్దతు ప్రకటించారని అన్నారు. హత్యకు కేవలం 48 గంటల ముందు ప్రధాని మోదీ ఇజ్రాయెల్ పర్యటన నుంచి తిరిగి వచ్చారని తెలిపారు. నాలుగో రోజు కూడా పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు కొనసాగుతున్నాయి. ఇజ్రాయెల్-అమెరికా, ఇరాన్? మధ్య యుద్ధం కొనసాగుతోంది. ఇరాన్ అధికారిక మీడియా భవనం సహా క్షిపణులు, రాడార్ వ్యవస్థలే లక్ష్యంగా ఇజ్రాయెల్ వైమానికదాడులు చేశాయి. ఇక ఇరాన్?లో ఇప్పటి వరకు 787మంది మృతి చెందారు. ఇరాన్? కూడా ప్రతీకార దాడులు చేస్తూనే ఉంది. అమెరికా సైనిక స్థావరాలపై లక్ష్యంగా చేసుకుని దాడులు చేస్తోంది. ఇదిలా ఉండగా హర్ముజ్? జలసంధిని మూసివేసినట్లు ప్రటించింది. మరోవైపు లెబనాన్ రాజధాని బీరుట్‌పై కూడా ఇజ్రాయెల్ వైమానిక దాడులను ఉద్ధృతం చేసింది. తాజాగా భూతలదాడులు చేపట్టింది. హెజ్బొల్లా కమాండ్ సెంటర్‌తో సహా ఆయుధ నిల్వ కేంద్రాన్ని ధ్వంసం చేసింది. ఇజ్రాయెల్ వైమానిక స్థావరం దిశగా డ్రోన్లు ప్రయోగించినట్లు హెజ్బొల్లా తెలిపింది. ఇజ్రాయెల్ దురాక్రమణకు వ్యతిరేకంగా దాడులు కొనసాగుతాయని ప్రకటించింది. దాడులు ఆపకుంటే ప్రతీకారచర్యలు తీవ్రంగా ఉంటాయని హెజ్బొల్లా హెచ్చరించింది. ఇజ్రాయెల్ దాడుల్లో ఇప్పటివరకు 52మంది మృతి చెందినట్లు లెబనాన్ ఆరోగ్య శాఖ తెలిపింది. మరో 154 మంది గాయపడ్డారని వెల్లడించింది.

# 60 ఏళ్ల భక్తుడు- ఏడాదిలో 11,000 కి.మీ నడక

మనం ఏడాదిలో మహా అయితే ఓ 10 లేదా 20 సార్లు గుడికెళ్తాం. వేరే జిల్లా, రాష్ట్రంలోని తీర్థయాత్రలకైతే ఇంకా తక్కువ సార్లే వెళ్తాం. అయితే మధ్యప్రదేశ్‌కు చెందిన 60 ఏళ్ల భక్తుడు ఏడాది వ్యవధిలో 400 గుడులను సందర్శించాడు. అందుకోసం 11,000 కి.మీలు నడిచాడు. అంతలా దైవ భక్తిని చూపించిన వ్యక్తి గురించి ఈ స్టోరీలో తెలుసుకుందాం.

**ఆరు పదుల వయసులో చలాకీగా**

సుందర్‌లాల్ స్వస్థలం విదిష జిల్లాలోని ఖేర్వా హాత్ గ్రామం. ఆయన దైవ భక్తుడు. ఏడాది వ్యవధిలో ఆయన అయోధ్య రామమందిరం, కాశీ సహా 400 గుడులను సందర్శించాడు. ఈ మతపరమైన తీర్థయాత్రలకు కాలినడకనే వెళ్తున్నాడు. 60 ఏళ్ల వయసులో కాళ్లు, మోకాలు నొప్పులతో చాలా మంది ఇంట్లో కూర్చొంటున్న సమయంలో సుందర్‌లాల్ మాత్రం అందుకు భిన్నం. ఆరు పదులు ఏజ్‌లోనూ యువకుడిలా నడుస్తూ దైవ దర్శనాలు చేసుకుంటున్నాడు.

**ఏ సీజన్ అయినా డోంట్ కేర్!**

వయసు పైబడినా పర్వతారోహణలు, ఎండ, చలితో సహా వివిధ వాతావరణ పరిస్థితులను ఎదుర్కొంటూ సుందర్‌లాల్ తన మతపరమైన ప్రయాణాన్ని కొనసాగిస్తున్నాడు. ఉత్తర హిమాలయ ప్రాంతాల కఠినమైన చలి అయినా, దక్షిణ భారతదేశంలోని మండే ఎండలైనా అతని ప్రయాణ వేగం ఎప్పుడూ తగ్గలేదు. అంతటి వయసులోనూ 11,000 కిలోమీటర్లు కాలినడకన ప్రయాణం సుందర్‌లాల్ అజేయమైన సంకల్ప శక్తికి, దేవునిపై ఉన్న అచంచల విశ్వాసానికి నిదర్శనమని చెప్పొచ్చు. సుందర్‌లాల్ భక్తి ప్రయాణం ప్రాథమిక లక్ష్యం దేవాలయాలను సందర్శించడమే కాదు. దేశ ఐక్యత, సాంస్కృతిక వారసత్వాన్ని దగ్గర నుంచి పరిశీలించడం కూడా.

**అక్కడే బస**

అయితే ఇన్ని వేల కిలోమీటర్ల మతపరమైన పాదయాత్రలో సుందర్‌లాల్ ఒక్క రూపాయి కూడా ఎప్పుడూ ఖర్చు చేయలేదు. నడుస్తున్నప్పుడు దారి మధ్యలో భక్తులు, గ్రామస్థులు అందించే అహారాన్ని తింటాడు. అలాగే దేవాలయాలు, ధర్మశాలలు,



సత్రాల్లో రాత్రివేళల్లో బస చేస్తాడు. సుందర్‌లాల్ ప్రతి రోజు ఉదయం 3-4 గంటలకు నడకను ప్రారంభిస్తాడు.

**‘ఈ సుదీర్ఘ ప్రయాణాన్ని ఎప్పుడూ ఊహించలేదు’**

ఏడాది క్రితం తన మతపరమైన ప్రయాణం ప్రారంభమైందని సుందర్‌లాల్ తెలిపాడు. దేవుడిని ఆరాధించాలనే బలమైన కోరిక తనను ఇంటి నుంచి బయలుదేరడానికి ప్రేరేపించిందని వెల్లడించాడు. తాను ఇంత సుదీర్ఘ ప్రయాణం చేస్తానని ఎప్పుడూ ఊహించలేదన్నాడు. కానీ దేవుని దయ వల్ల అన్నీ సాధ్యమేనని అభిప్రాయపడ్డాడు. తనకు భార్య, కొడుకు, కూతురు ఉన్నారని, వారి నుంచి తాను ఈ ప్రయాణం కోసం ఆర్థిక సహాయం తీసుకోలేదని స్పష్టం చేశాడు. ఈ ప్రయాణాన్ని పూర్తిగా దేవుడి మీద బారం వేసి కొనసాగిస్తున్నానని అన్నాడు.

**అయోధ్యలో ఎక్కువ రోజులు ఉన్నాను : సుందర్‌లాల్**

“మధ్యప్రదేశ్‌లోని స్థానిక దేవాలయాల సందర్శనతో నా ప్రయాణం ప్రారంభం అయ్యింది. ఆ తర్వాత ఉత్తర భారతదేశం వైపునకు ప్రయాణం సాగించాను. అయోధ్యలోని రామాలయాన్ని సందర్శించడం నాకు కొత్త శక్తి లభించినట్లైంది. కాశీ విశ్వనాథుడిని దర్శించుకున్నాను. అక్కడ గంగానదిలో స్నానం చేశాను. చాలా రోజులపాటు అయోధ్యలోనే ఉన్నాను. అక్కడ స్థానిక భక్తులు నాకు ఆహారం పెట్టారు” అని సుందర్‌లాల్ తెలిపాడు.

**‘దేవుడి దయతో ఆరోగ్యం, శక్తి లభించింది’**

సుందర్‌లాల్ ప్రస్తుతం ఉత్తర్‌ప్రదేశ్‌లోని మధుర నుంచి రాజస్థాన్‌లోని ప్రసిద్ధ ఖాతు శ్యామ్ ఆలయం వైపునకు నడుస్తున్నాడు. “ఖాతు శ్యామ్‌జీని సందర్శించిన తర్వాత ఓంకారేశ్వర్ ఆలయాన్ని దర్శించుకుంటాను. నాకు ఎటువంటి ప్రణాళికలు లేవు. దేవుడు తీసుకెళ్లినంత దూరం నడుస్తూనే ఉంటాను. రోజుకు 30 కిలోమీటర్లు నడుస్తున్నాను. ఇంత వయసులో ఈ ప్రయాణం సవాల్‌తో కూడుకున్నదే. దేవుడి దయ నన్ను ఆరోగ్యంగా, శక్తివంతంగా ఉంచింది” అని సుందర్‌లాల్ వెల్లడించాడు.

## ఇరాన్ సంక్షోభం...

ప్రపంచవ్యాప్తంగా భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు, ముఖ్యంగా ఇరాన్ యుద్ధం కారణంగా పశ్చిమ ఆసియాలో నెలకొన్న అనిశ్చితి నేపథ్యంలో, భారతదేశ ఇంధన భద్రతపై ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. అయితే, ఈ ఆందోళనలకు చెక్ పెడుతూ భారత ప్రభుత్వ వర్గాలు కీలక విషయాలను వెల్లడించాయి. ముడిచమురు, ఎల్పీజీ, ఎల్ఎన్జీ నిల్వల విషయంలో భారత్ ప్రస్తుతం అత్యంత సురక్షితమైన, సౌకర్యవంతమైన స్థితిలో ఉందని స్పష్టం చేశాయి. ప్రస్తుతం దేశంలో సుమారు 25 రోజులకు సరిపడా ముడిచమురు మరియు పెట్రోలియం ఉత్పత్తుల నిల్వలు అందుబాటులో ఉన్నాయి. ఇందులో దేశంలోని రిజర్వ్ ట్యాంకుల్లో ఉన్న నిల్వలతో పాటు, ప్రస్తుతం సముద్ర మార్గంలో భారత నౌకాశ్రయాలకు వస్తున్న ఇంధన నౌకల్లోని సరుకు కూడా కలిపి లెక్కించినట్లు అధికారులు తెలిపారు. సాధారణంగా భారత్ తన ఇంధన అవసరాల్లో 85 శాతానికి పైగా దిగుమతులపైనే ఆధారపడుతుంది. ఇందులో సుమారు 50 శాతం చమురు పశ్చిమ ఆసియా దేశాల నుంచే వస్తుంది. ఇరాన్ యుద్ధం కారణంగా ఈ ప్రాంతంలోని కీలకమైన ‘హార్ముజ్ జలసంధి’ గుండా జరిగే రవాణాకు ఆటంకం ఏర్పడింది. అయితే, గత కొన్నేళ్లుగా భారత్ వ్యూహాత్మకంగా వ్యవహరిస్తూ తన చమురు దిగుమతులను వైవిధ్యభరితం చేసింది. కేవలం గల్ఫ్ దేశాలపైనే ఆధారపడకుండా ఆఫ్రికా, రష్యా మరియు అమెరికా దేశాల నుంచి దిగుమతులను గణనీయంగా పెంచుకుంది. దీనివల్ల హార్ముజ్ జలసంధిలో అవాంతరాలు ఏర్పడినా, భారత్‌కు వచ్చే సరఫరాలో పెద్దగా కోత పడలేదని ఓ సీనియర్ అధికారి వివరించారు. ఇండియన్ ఆయిల్, భారత్ పెట్రోలియం, హిందుస్థాన్ పెట్రోలియం వంటి ప్రభుత్వ రంగ సంస్థల వద్ద రాబోయే కొన్ని వారాలకు సరిపడా స్టాక్ ఉందని, వివిధ మార్గాల ద్వారా సరఫరా కొనసాగుతోందని తెలిపారు. మరోవైపు, దేశీయ అవసరాలను దృష్టిలో ఉంచుకుని, బఫర్ స్టాక్‌ను మరింత పెంచేందుకు చమురు కంపెనీలకు ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. ప్రస్తుత పరిస్థితుల్లో పెట్రోలియం ఉత్పత్తులను విదేశాలకు ఎగుమతి చేయవద్దని సూచించింది.

**వ్యూహాత్మక నిల్వలు - సామర్థ్యం:**

అత్యవసర పరిస్థితులను ఎదుర్కోవడానికి భారత్ వ్యూహాత్మక చమురు నిల్వలను ఏర్పాటు చేసుకుంది. పాడూరులో 2.25 మిలియన్ మెట్రిక్ టన్నుల సామర్థ్యం, విశాఖపట్నంలో 1.33 మిలియన్ మెట్రిక్ టన్నుల సామర్థ్యం, మంగళూరులో 1.5 మిలియన్ మెట్రిక్ టన్నుల సామర్థ్యం కలిగిన స్టోరేజ్ సౌకర్యాలు ఉన్నాయి. అదనంగా, ఒడిశాలోని చండిఖోల్ తీర ప్రాంతంలో మరో భారీ నిల్వ కేంద్రాన్ని నిర్మిస్తున్నారు. అంతర్జాతీయ మార్కెట్లో ధరలు ఆకాశాన్ని తాకినప్పుడు లేదా సరఫరా నిలిచిపోయినప్పుడు ఈ నిల్వలను వినియోగించుకోవడం ద్వారా దేశీయ మార్కెట్‌ను కాపాడుకోవచ్చు.

**ధరల ప్రభావం:**

సరఫరా పరంగా భారత్ సురక్షితంగా ఉన్నప్పటికీ, ధరల పెరుగుదల మాత్రం ఆందోళన కలిగిస్తోంది. ఇరాన్ సంక్షోభం తర్వాత బ్రెంట్ క్రూడ్ ఆయిల్ ధర బ్యారెల్‌కు 80 డాలర్లు దాటింది. ఇది సుమారు 10 శాతం పెరుగుదల. చమురు ధరల పెరుగుదల వల్ల భారత్ దిగుమతి బిల్లు తడిసి మోపెడవడమే కాకుండా, దేశంలో ద్రవ్యోల్బణం పెరిగి ఆర్థిక వృద్ధిని దెబ్బతీసే ప్రమాదం ఉంది. గణాంకాల ప్రకారం, 2025 మార్చి 31తో ముగిసిన ఆర్థిక సంవత్సరంలో భారత్ చమురు దిగుమతుల కోసం ఏకంగా 137 బిలియన్ డాలర్లు వెచ్చించింది. ఇక ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 2025 ఏప్రిల్ నుంచి 2026 జనవరి వరకు 206.3 మిలియన్ టన్నుల ముడిచమురు దిగుమతికి 100.4 బిలియన్ డాలర్లు ఖర్చు చేసినట్లు గణాంకాలు చెబుతున్నాయి.

## ఇరాన్ తాజాగా చర్చలకు ప్రయత్నించింది



యుద్ధం మధ్యప్రాచ్యంలో తీవ్ర ఉద్రిక్తతలు నెలకొన్న వేళ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇరాన్‌పై సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇరాన్ తాజాగా తమతో చర్చలు జరిపేందుకు సిద్ధమైందని, కానీ అందుకు సమయం మించిపోయిందని ట్రంప్ స్పష్టం చేశారు. ఇజ్రాయెల్-ఇరాన్ మధ్య భీకర దాడులు కొనసాగుతున్న నేపథ్యంలో ట్రంప్ చేసిన ఈ వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. ట్రంప్ తన సొంత సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ‘ట్రూత్ సోషల్’ వేదికగా ఈ విషయంపై స్పందించారు. “ఇరాన్ ఎయిర్ డిఫెన్స్ (వాయు రక్షణ వ్యవస్థ), ఎయిర్ ఫోర్స్ (వాయుసేన), నేవీ (నావికాదళం) తుడిచిపెట్టుకుపోయాయి. ఇరాన్ నాయకత్వాన్ని తుదముట్టించాం. ఇప్పుడు వారు మాతో మాట్లాడాలని కోరుకుంటున్నారు. తాజాగా ఇరాన్ చర్చలు జరిపేందుకు ప్రయత్నించింది. దానికి నేను ‘టూ లేట్’ (ఇప్పటికే చాలా ఆలస్యమైంది) అని సమాధానమిచ్చాను” అని ట్రంప్ తన పోస్ట్‌లో పేర్కొన్నారు. వాషింగ్టన్ పోస్ట్‌లో ‘ట్రంప్ డాక్ట్రిన్’ పేరుతో వచ్చిన ఒక విశ్లేషణాత్మక కథనానికి స్పందనగా ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేసినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఇజ్రాయెల్-ఇరాన్ యుద్ధం తీవ్ర స్థాయికి చేరుకోగా, అమెరికా సైనిక చర్యలు కొనసాగుతున్నాయి. ఇరాన్ సైనిక శక్తి, నాయకత్వం తీవ్రంగా నష్టపోయాయని, యుద్ధం మరికొన్ని వారాల పాటు కొనసాగే అవకాశం ఉందని ట్రంప్ అంచనా వేశారు. అమెరికా సైనిక శక్తి తిరుగులేనిదని ఆయన ఎ.ఎ పునరుద్ఘాటించారు.

## సర్కార్ ఇచ్చిన సొమ్ము- ‘గుడి’ నిర్మాణం కోసం ఇచ్చేసిన మహిళలు

ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న ఆలయ నిర్మాణాన్ని పూర్తి చేయడానికి ఆ గ్రామ మహిళలంతా ఒకే తాటిపైకి వచ్చారు. ప్రభుత్వం ‘గృహలక్ష్మి పథకం’ కింద తమ ఖాతాల్లో జమ చేస్తున్న నగదులో కొంత ఊరి దేవత గుడి కోసం విరాళంగా ఇచ్చి తమ భక్తిని చాటుకున్నారు. ఓ వైపు గ్యారెంటీ పథకాల వల్ల రాష్ట్ర ఖజానాపై భారం పడుతోందని విమర్శలు వస్తున్న తరుణంలో, గృహలక్ష్మి స్కీమ్? ద్వారా వచ్చిన డబ్బుతో ఆలయ నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు కర్ణాటకకు చెందిన మహిళలు. ఇంతకీ వీరు ఈ నిర్ణయం తీసుకోవడం వెనుకున్న కథేంటో ఇప్పుడు చూద్దాం.

విరాళంగా గృహలక్ష్మి స్కీమ్? డబ్బులు

కర్ణాటక, గదగ్ తాలూకాలోని తిమ్మాపుర గ్రామంలో నాలుగు సంవత్సరాల క్రితం రేణుక ఎల్లమ్మ తల్లి రాతి ఆలయాన్ని నిర్మించాలని అక్కడి గ్రామస్థులు నిశ్చయించుకున్నారు. ఈ క్రమంలో గ్రామస్థులంతా కలిసి సమష్టిగా ఓ ప్రణాళికను సిద్ధం చేసుకున్నారు. ఆలయ నిర్మాణానికి మొత్తంగా సుమారు కోటి రూపాయల ఖర్చు అవుతుందని అంచనా వేసుకున్నారు. ఈ క్రమంలో ఆంధ్రప్రదేశ్ నుంచి నైపుణ్యం కలిగిన శిల్పులను పిలిపించి నిర్మాణ పనులు అప్పగించారు. అయితే, ప్రారంభ దశలో గ్రామస్థులే దాదాపు 50 లక్షల రూపాయల విరాళాలు సేకరించారు. వీటితో ఆలయ పునాదులు, గోడ నిర్మాణ పనులు పూర్తయ్యాయి. అనంతరం, ఆర్థిక ఇబ్బందులు, అదనపు ఖర్చుల కారణంగా ఆలయ నిర్మాణ పనులు కొంతకాలం ఆగిపోయాయి. పనులు పూర్తి కావడానికి ఇంకా రూ.50 లక్షల కావాల్సి వచ్చింది. ఈ క్రమంలో ఆలయ కమిటీ, గ్రామస్థులు ప్రత్యామ్నాయ నిధుల కోసం అన్వేషించారు. ఈ నేపథ్యంలో గృహలక్ష్మి పథకం లబ్ధిదారుల ద్వారా స్వచ్ఛంద విరాళాలు సేకరించాలని అభిప్రాయపడ్డారు. గృహలక్ష్మి పథకం ద్వారా వచ్చిన డబ్బును స్వచ్ఛందంగా విరాళాల రూపంలో ఇవ్వాలని మహిళలను అభ్యర్థించారు ఆ గ్రామస్థులు. దానికి వారు కూడా ఒప్పుకున్నారు. అనంతరం ఆలయ నిర్మాణం కోసం గ్రామంలోని మహిళలు తమ డబ్బులను విరాళంగా ఇవ్వడం ప్రారంభించారు. తిమ్మాపూర్ గ్రామంలో దాదాపు 850 మంది గృహలక్ష్మి లబ్ధిదారులు ఉన్నారు. వీరిలో దాదాపు 100 మంది మహిళలు ఇప్పటికే విరాళాలు అందించారు. మొత్తంగా రూ.2.5 లక్షలు సేకరించడం జరిగింది.

# ప్రమాద తీవ్రతకు కారణమదేనా..భరోసా ఏదీ

**కాకినాడ :** కాకినాడ జిల్లా సామర్లకోట మండలం వేట్లపాలెంలోని బాణసంచా తయారీ కేంద్రంలో చోటుచేసుకున్న భారీ పేలుడు ఘటన యావత్ రాష్ట్రాన్నిగ్భ్రాంతికి గురిచేసింది. ఈ ఘోర ప్రమాదంలో సుమారు 20 మంది ప్రాణాలు కోల్పోవడం అత్యంత బాధాకరం. విస్ఫోటనం సంభవించిన వెంటనే మంటలు ఉవ్వెత్తున ఎగిసిపడటమే కాకుండా, దాదాపు రెండు గంటల పాటు వరుసగా పేలుళ్లు సంభవించాయి. దీనివల్ల ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు కూడా ఘటనా స్థలానికి చేరుకోలేకపోయారు. చివరకు కొందరు స్థానికులు ధైర్యం చేసి అక్కడికి వెళ్లేసరికే చాలామంది అగ్నికీలలకు ఆహుతయ్యారు. చెల్లాచెదురుగా పడి ఉన్న శరీర భాగాలు అక్కడ నెలకొన్న భీతావహ పరిస్థితికి అద్దం పట్టాయి. ఈ ప్రమాద తీవ్రత పెరగడానికి ఆ ప్రాంత భౌగోళిక పరిస్థితులు కూడా ఒక కారణమని తెలుస్తోంది. బాణసంచా కేంద్రం వరి పొలాల మధ్య ఉండటం, వెళ్లేందుకు సరైన రహదారి లేకపోవడంతో ఫైరింజన్లు, అంబులెన్స్‌లు సకాలంలో చేరుకోలేకపోయాయి. బురదమయంగా ఉన్న పొలాల కారణంగా సహాయక చర్యలకు తీవ్ర ఆటంకం కలిగింది. తీవ్రంగా గాయపడిన వారిని అతికష్టం మీద కాకినాడ జీజీహెచ్ ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం అక్కడ చికిత్స పొందుతున్న వారిలో వేట్లపాలెంకు చెందిన కప్పా వెంకట లక్ష్మి, పెద్దాపురం వాసి మోర్తా శ్రీనుతో పాటు సామర్లకోటకు చెందిన కె. శ్రీను, చిటికెల లక్ష్మి ఉన్నారు. ఈ విపత్కర సమయంలో బాధిత కుటుంబాలకు అండగా ఉంటామని ప్రభుత్వం ప్రకటించింది. వేట్లపాలెం బాణసంచా కేంద్రంలో జరిగిన ఘోర ప్రమాదంపై కాకినాడ ఆర్‌డీవో మల్లిబాబు స్పందించారు. ఈ తయారీ కేంద్రానికి సంబంధించి అన్ని అనుమతులు ఉన్నాయని, ఈ ఏడాది మార్చి 31వ తేదీ వరకు లైసెన్స్ గడువు ఉందని వివరించారు. అయితే, ప్రమాదం జరిగిన వెంటనే ఘటనకు బాధ్యుడైన యజమాని అక్కడి నుండి పరారయ్యాడని, ప్రస్తుతం అతని కోసం గాలింపు చర్యలు చేపడుతున్నామని అధికారులు తెలిపారు. ప్రాథమిక విచారణ ప్రకారం, వరి పొలాల మధ్య ఆరు షెడ్లలో ఈ బాణసంచా తయారీ సాగుతున్నట్లు అధికారులు గుర్తించారు. ఈ పెను ప్రమాదం జరిగిన సమయంలో కొందరు కార్మికులు భోజనం నిమిత్తం షెడ్ల నుండి బయటకు వెళ్లడం వారి ప్రాణాలను కాపాడింది. లేనిపక్షంలో మరణాల సంఖ్య మరింత ఎక్కువగా ఉండేదని స్థానికులు చెబుతున్నారు. విస్ఫోటనం జరిగిన ధాటికి వేట్లపాలెం గ్రామంలోని పలు ఇళ్ల కిటికీల అద్దాలు పగిలిపోయాయి. ఈ ఘటన స్థానికులను తీవ్ర భయాందోళనలకు గురిచేసింది. ప్రస్తుతం కాకినాడ జీజీహెచ్ లో ఆరుగురు బాధితులు మృత్యువుతో



పోరాడుతున్నారు. వీరిలో వేట్లపాలెంకు చెందిన కప్పా వెంకట లక్ష్మి, పెద్దాపురం నివాసి మోర్తా శ్రీను, సామర్లకోటకు చెందిన కె. శ్రీను మరియు చిటికెల లక్ష్మి ఉన్నారు. మెరుగైన వైద్యం అందించాలని ప్రభుత్వం అధికారులను ఆదేశించింది.

**రాజకీయ కోణం తగదు..**

ప్రమాదం అనేది చెప్పి రాదు.. అలాగని నిర్లక్ష్యం చేయకూడదు. కానీ నిన్న వేట్లపాలెంలో జరిగిన ప్రమాదం దురదృష్టకరం. దానిని రాజకీయ కోణంలో ఎంత మాత్రం చూడకూడదు. అలా చూస్తే దాని కంటే మహా పాపం ఉండదు. ఘటన జరిగి దాదాపు 24 గంటలు అవుతోంది. ఇప్పటికే సీఎం చంద్రబాబు ఘటనా స్థలానికి వెళ్లారు. బాధితులను పరామర్శించారు. మృతుల కుటుంబాలకు నష్టపరిహారం అందించారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్య సేవలు అందించారు. అయితే ఏదైనా ఘటన జరిగినప్పుడు గంటల వ్యవధిలో పరామర్శిస్తేనే దానికి బాధ్యత అంటారు. అయితే ఇప్పుడు జగన్మోహన్ రెడ్డి తీరుబాటుగా రేపు బాధితుల పరామర్శకు వెళ్తున్నారు. అయితే ఆయన పరామర్శలపై అనేక రకాల విమర్శలు ఉన్నాయి. బాధితులతో ఆయన కేవలం ఐదు నిమిషాలు మాత్రమే గడుపుతారు. కానీ దానికోసం చేసే హంగామా మాత్రం గంటల తరబడి సాగుతుంది. రోడ్లను దిగ్బంధించడం, వేలాది మందితో బలప్రదర్శనకు దిగడం పరిపాటైన విద్యగా మారింది. ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు బాధితులను నిశ్శబ్దంగా వెళ్లి సాయం చేయవచ్చు. కానీ భారీ ఎలివేషన్స్ నడుమ సాయం చేస్తుంటారు. విషాద ఘటనల సమయంలో బాధితుల పరామర్శకు వెళ్ళినప్పుడు పూల వర్షాలు, నినాదాలు, రప్పా రప్పా ఫ్లెక్సీల మధ్య యాత్రలు సాగిస్తుంటారు జగన్ మోహన్ రెడ్డి. పరామర్శించే క్రమంలో రాజకీయం చేయడం మాత్రం ఎంత మాత్రం తగదు. ఈ విషయంలో జగన్మోహన్ రెడ్డి పట్ల ఒక రకమైన విమర్శ ఉంది. నిన్ననే వేట్లపాలెం లో ఘటన జరిగింది. ఆ సమయంలో ఒక్క వైసీపీ నేత కూడా అటువైపు చూడలేదు. అయితే ఇప్పుడు అధినేతను తీసుకొని రేపు బయలుదేరుతున్నారు. ఘటన జరిగినప్పుడు అధికారులు నానా హైరానా పడుతుంటారు. దానికి మించి అన్నట్టు జగన్ పర్యటన సమయంలో ఉంటుంది. అయితే గతంలో జరిగిన ఘటనలను గుణపాఠాలుగా మార్చుకొని.. బాధితులకు ఆర్థిక సాయంతో పాటు భరోసా ఇచ్చే ప్రయత్నం చేయాలి. బలప్రదర్శనకు దిగితే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు ఇష్టపడుతుందేమో కానీ.. సామాన్యులకు కాదన్న విషయాన్ని గుర్తించుకోవాలి.

# గ్రామపంచాయితీలకు ఎల్ఆర్ఎస్, బీపీఎస్ ఆదాయాలు

**విజయవాడ :** గ్రామ పంచాయితీల ఆర్థిక ఇబ్బందులను దూరం చేసేలా ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఎల్ఆర్ఎస్ , బీపీఎస్ పథకాల ద్వారా వచ్చే ఆదాయంలో గ్రామ పంచాయితీలకు వాటా ఇవ్వాలని నిర్ణయించింది. గ్రామ పంచాయితీలకు 50 శాతం,, అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీలకు 30 శాతం, ఏపీ టౌన్ ప్లానింగ్ విభాగానికి 20 శాతం నిధులు చొప్పున కేటాయించాలని నిర్ణయించింది. ఈ కొత్త విధానంతో గ్రామ పంచాయితీలకు నిధుల కొరత తగ్గుతుందని అధికారులు చెప్తున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని గ్రామ పంచాయితీలకు మంచి రోజులు రానున్నాయి. లేఅవుట్ల క్రమబద్ధీకరణ పథకం బిల్డింగ్ పీనలైజేషన్ స్కీమ్ ద్వారా వచ్చే ఆదాయాన్ని గ్రామ పంచాయితీలతో పంచుకోవాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయించింది. గ్రామ పంచాయితీలకు ఆర్థిక ప్రోత్సాహం అందించేందుకు గానూ ఈ నిర్ణయం తీసుకుంది. కొత్త విధానం కింద గ్రామ పంచాయతీలు తమ పరిధిలో ఎల్ఆర్ఎస్, బీపీఎస్ పథకాల కింద సమీకరించిన ఆదాయంలో సగం వాటాను పొందుతాయి. అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీలకు 30 శాతం ఆదాయాన్ని కేటాయిస్తారు. మిగిలిన 20 శాతం రాష్ట్ర పట్టణ ప్రణాళిక విభాగానికి వెళ్తుంది. చాలా వరకూ గ్రామ పంచాయితీలు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో.. ఈ విధానం ప్రకారం వాటికి కావాల్సిన నిధులు అందజేయవచ్చని ప్రభుత్వం భావిస్తోంది. స్థానిక సంస్థల సాధికారత విషయంలో ఏపీ ప్రభుత్వం చిత్తశుద్ధిని ఈ నిర్ణయం తెలియజేస్తోందని ఏపీ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్‌మెంట్ ప్రిన్సిపల్ సెక్రటరీ సురేష్ కుమార్ వెల్లడించారు. ఈ విధానం ప్రకారం క్రమబద్ధీకరణ పథకాల ద్వారా సమీకరించిన నిధులను తిరిగి



అదే ప్రాంత అభివృద్ధి కోసం పెట్టుబడి పెట్టనున్నట్లు వివరించారు. గ్రామ పంచాయతీలకు సగం ఆదాయం కేటాయించడం ద్వారా, ప్రభుత్వం గ్రామీణ మౌలిక సదుపాయాలను బలోపేతం చేయడం, ప్రాథమిక సౌకర్యాలను మెరుగుపరచడం లక్ష్యంగా పెట్టుకుందని వివరించారు. అంతర్గత రహదారులు, డ్రైనేజీలు, వీధి దీపాల ఏర్పాటు, తాగునీటి సౌకర్యం, పారిశుధ్య నిర్వహణ వంటి కనీస అవసరాలైన పనులకు కూడా నిధులు లేక పంచాయితీలు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న పరిస్థితి. అనేక గ్రామ పంచాయతీలు సాధారణ పారిశుధ్య పనులను కూడా చేపట్టలేకపోతున్నాయి. ఎక్కువగా ఫైనాన్స్ కమిషన్ గ్రాంట్లపై ఆధారపడతున్నాయి. ఈ నేపథ్యంలో ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో ఒఖీూ, ఃఖూ ఆదాయాలు స్థిరంగా వచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో.. గ్రామ పంచాయతీలు చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను చేపట్టేందుకు అవకాశం ఉంటుందని అధికారులు చెప్తున్నారు. సుదీర్ఘ చర్చల అనంతరం ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందని ఉన్నతాధికారులు వెల్లడించారు. రెగ్యులరైజేషన్ పథకాల ద్వారా సేకరించిన నిధులను స్థానికంగానే ఖర్చు చేయనున్న నేపథ్యంలో ఎక్కువ మంది తమ ఆస్తుల రెగ్యులరైజేషన్ కోసం ముందుకు వచ్చే అవకాశం ఉందంటున్నారు. ఈ నిర్ణయం ద్వారా గ్రామీణ, పట్టణ ప్రాంతాలు అభివృద్ధి చెందుతాయని అధికారులు ఆశాభావం వ్యక్తం చేశారు.

## త్వరలో లోకేష్ కు పట్టాభిషేకం ఊహాగానాలు

**విజయవాడ :** ఆంధ్రప్రదేశ్ లో నారా లోకేష్ సీఎం అనే చర్చ అప్పుడప్పుడూ తెరపైకివస్తోంది. ఇటీవలి కాలంలో లోకేష్ కు పట్టాభిషేకం చేస్తారన్న సోషల్ మీడియాలో తరచూ టాపిక్ వైరల్ అవుతోంది. నిజానికి లోకేష్ డిప్యూటీ సీఎం అనే ప్రచారం కొంత కాలం సాగింది. టీడీపీ నేతలు కూడా వరుసగా ప్రకటనలు చేశారు. కానీ ఇలాంటి ప్రకటనలు చేస్తే ఊరుకునేది లేదని హైకమాండ్ హెచ్చరించడంతో అందరూ సైలెంటు అయిపోయారు. కానీ ఇప్పుడు సీఎం చర్చ వస్తోంది. టీడీపీలో చంద్రబాబు తర్వాత లోకేష్ దే నాయకత్వం. చంద్రబాబు ఇప్పటికిప్పుడు వైదొలిగే అవకాశాలు లేవు. ఎందుకంటే చంద్రబాబుకు దీర్ఘకాలిక లక్ష్యాలు ఉన్నాయి. గతంలో లోకేష్‌ను డిప్యూటీ సీఎం చేయాలని తెలుగుదేశం పార్టీ శ్రేణుల నుంచి పెద్ద ఎత్తున డిమాండ్ వినిపించింది. అప్పట్లో కొందరు నేతలు బహిరంగంగానే ప్రకటనలు చేసినప్పటికీ, పార్టీ అధిష్టానం జోక్యం చేసుకుని వారించడంతో ఆ చర్చ సద్దుమణిగింది. అయితే లోకేష్ సీఎం అనే చర్చ మళ్ళీ తెరపైకి రావడం వెనుక కేడర్‌లో ఉన్న ఉత్సాహమే ప్రధాన కారణం. యువగళం పాదయాత్ర ద్వారా తనను తాను నిరూపించుకున్న లోకేష్‌కు తగిన గుర్తింపు దక్కాలనేది అభిమానుల కోరిక. కానీ, పార్టీ క్రమశిక్షణ దృష్ట్యా ఇలాంటి కీలక అంశాలపై అధిష్టానం అత్యంత జాగ్రత్తగా వ్యవహరిస్తోంది. చంద్రబాబు నాయుడు రాజకీయ ప్రస్థానంలో ప్రస్తుతం అత్యంత ప్రాధాన్యత కలిగిన అంశం అమరావతి నిర్మాణం. రాజధానిని ఒక కొలిక్కి తీసుకురావడమే తన జీవిత ఆశయమని ఆయన పలుమార్లు స్పష్టం చేశారు. ఈ భారీ ప్రాజెక్టు పూర్తి కావాలన్నా, రాష్ట్ర ఆర్థిక పరిస్థితి గాడిలో పడాలన్నా మరో పదేళ్ల సుదీర్ఘ కాలం పడుతుందనేది వాస్తవం. ఇటువంటి క్లిష్ట సమయంలో అనుభవజ్ఞుడైన చంద్రబాబు పగ్గాలు వదిలిపెడతారనేది కేవలం ఊహ మాత్రమే. అమరావతి స్వప్నం సాకారం కాకుండా ఆయన సీఎం పీఠం నుంచి తప్పుకునే అవకాశం లేదని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. చంద్రబాబు కేంద్ర రాజకీయాల్లోకి వెళ్తారని, అక్కడ కీలక పదవి చేపట్టి రాష్ట్రంలో లోకేష్‌కు బాధ్యతలు అప్పగిస్తారనే ప్రచారం సోషల్ మీడియాలో జోరుగా సాగుతోంది. అయితే, చరిత్రను పరిశీలిస్తే చంద్రబాబు ఎప్పుడూ పదవుల కోసం పాకులాడలేదు. కింగ్ మేకర్‌గా తనకున్న లోక్ సభ ఎంపీల బలాన్ని ఎప్పుడూ రాష్ట్ర ప్రయోజనాల కోసమే ఉపయోగించారు తప్ప, తన సొంత పదవుల కోసం వాడలేదు. 1990లలోనే ప్రధాని పదవినే కాదనుకున్న ఆయనకు, ఇప్పుడు కేంద్ర మంత్రి పదవులపై ఆసక్తి ఉంటుందనుకోవడం పొరపాటే అవుతుందని టీడీపీ వర్గాలంటున్నాయి నిజానికి టీడీపీలో చంద్రబాబు తర్వాత వారసుడిగా లోకేష్ నాయకత్వంపై ఎవరికీ సందేహాలు లేవు. కానీ అది ఎప్పుడు జరగాలి? ఎలా జరగాలి? అనేదానికి కాలమే సమాధానం చెబుతుంది. ప్రస్తుతం జరుగుతున్న చర్చలన్నీ సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న గాసిప్స్ మాత్రమే. ప్రస్తుత పరిస్థితుల్లో చంద్రబాబు పాలనపైనే రాష్ట్ర భవిష్యత్తు ఆధారపడి ఉంది కాబట్టి, లోకేష్ పట్టాభిషేకం అనే అంశం ప్రస్తుతానికి కార్యరూపం దాల్చడం అసాధ్యమని టీడీపీ వర్గాలు క్లారిటీ ఇస్తున్నాయి.

## వన్యప్రాణులను కాపాడేందుకు హనుమాన్

-మొదటిపేజీ తరువాయి

వెంటనే స్పందించి సహాయం చేసేలా చర్యలు చేపడతాం. బాధితులకు పరిహారం అందించడం హనుమాన్ ఫౌండేషన్ చూస్తుంది. హనుమాన్ ప్రాజెక్టు ద్వారా అటవీశాఖకు 100 వాహనాలు అందించాం. రాష్ట్రంలో 19 అత్యవసర సహాయ బృందాలు సిద్ధం చేశాం. 7చోట్ల అత్యవసర చికిత్స, పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేశాం. వన్యప్రాణుల దాడుల బాధితులకు రూ.4 కోట్ల పరిహారం చెల్లించాం. మార్కెట్ విలువ ఆధారంగా పంటనష్ట పరిహారం ఇస్తున్నాం. కర్ణాటక నుంచి కుంకీ ఏనుగులు తెచ్చి అడవి ఏనుగులను కట్టడి చేశాం. రాష్ట్రంలో వన్యప్రాణి సంరక్షణ బాధ్యతగా చేపట్టాం. హనుమాన్ ప్రాజెక్టులో స్వచ్ఛంద సంస్థలనూ భాగస్వాములు చేస్తాం.' -పవన్ కల్యాణ్?, ఉపముఖ్యమంత్రి

ఉపముఖ్యమంత్రి సూచనలతో ప్రాజెక్ట్

పవన్ కల్యాణ్ సూచనల మేరకు హనుమాన్ ఫౌండేషన్ ప్రాజెక్టు రూపొందించినట్లు అటవీశాఖ అధికారులు తెలిపారు. హనుమాన్ ప్రాజెక్టు కోసం ప్రత్యేకమైన యాప్ తయారుచేశామన్నారు. జంతు సంరక్షణ, పునరావాసం కోసం ప్రత్యేక వాహనాలు అందిస్తున్నామన్నారు. ఏనుగుల వల్ల పంటనష్టం జరిగితే ఇచ్చే పరిహారం భారీగా పెంచినట్లు అటవీశాఖ తెలిపింది. పంటనష్టం జరిగిన 24 గంటల్లో పరిహారం అందేలా చర్యలు చేపట్టినట్లు వివరించింది. పవన్ సూచన మేరకు గజ ప్రజ, సర్ప మిత్ర కార్యక్రమాలు చేపట్టామన్నారు. ఏఐ సాయంతో వన్యప్రాణులను అడవుల్లోకి పంపించే చర్యలు తీసుకున్నామన్నారు. వన్యప్రాణులు, మనుషుల మధ్య పరస్పర సంఘర్షణ నివారణకే ప్రాజెక్టు రూపొందించినట్లు వివరించారు.

## అవయవ దానంలో రాష్టానికి 6వ స్థానం

-మొదటిపేజీ తరువాయి

అవయవాల తొలగింపు, ఇతర ఆసుపత్రులకు తరలించేందుకు అవసరమైన అనుమతులు ఇచ్చామని జీవన ట్రస్ట్ కోఆర్డినేటర్ రాంబాబు మంత్రికి వివరించారు.

64 మంది జీవితాల్లో వెలుగులు

ఈ ఏడాది 2 నెలల్లో 18 మంది బ్రెయిన్ డెడ్ వ్యక్తుల నుంచి అవయవాలు స్వీకరించి 64 మంది జీవితాల్లో వెలుగులు నింపారని మంత్రి తెలిపారు. ఇంతవరకు విశాఖలోని కేజీహెచ్, విమ్స్, గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రి, కర్నూలు ప్రభుత్వాసుపత్రి ద్వారా ఇప్పటి వరకు బ్రెయిన్ డెడ్ అయిన వ్యక్తులు నుంచి 8 కిడ్నీలు, ఒక లివర్ మార్పిడి చేయగా రక్తసంబంధికుల నుంచి 87 కిడ్నీ మార్పిడి శస్త్ర చికిత్సలు చేసినట్లు అధికారులు తెలిపారు.

బాధితులకు భరోసా: తాజాగా విజయవాడ శివారులోని ఒక ప్రైవేట్ ఆస్పత్రిలో బ్రెయిన్ డెడ్ అయిన వ్యక్తి నుంచి గుండెను స్వీకరించి గుండె మార్పిడి విజయవంతంగా పూర్తి చేశారు. ఈ ఏడాది మరింతగా విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించి బ్రెయిన్ డెడ్ అయిన వ్యక్తుల నుంచి అవయవాలు స్వీకరించి అవయవాలు కోసం ఎదురుచూస్తున్న బాధితులకు భరోసా కల్పించేందుకు కృషి చెయ్యాలని జీవన్ దాన్ సమన్వయకర్తలకు, స్వచ్ఛంద సేవా సంస్థలకు మంత్రి సూచించారు. 1200 మంది బాధితులకు రాష్ట్ర జీవన్ దాన్ నూతన జీవితాలను ప్రసాదించిందని బ్రెయిన్ డెడ్ అయిన వ్యక్తుల నుంచి అవయవాలను స్వీకరించి బాధితులకు అండగా నిలుస్తూ వారి జీవితాలకు కొత్త వెలుగులు నింపిందన్నారు. గత ఏడాది కాలంలోనే 301 మంది బాధితులకు నూతన జీవితాలను ప్రసాదించి సరికొత్త చరిత్రను రాష్ట్ర జీవన్ దాన్ సృష్టించింది అని పేర్కొన్నారు.

రాష్ట్రంలో 20-50 ఏళ్ల వయసు మధ్యలో ఎక్కువ మంది అవయవాలు విఫలమై బాధపడుతున్నట్లు రాష్ట్ర జీవన్‌దాన్ ట్రస్ట్ ద్వారా తెలిసిందన్నారు. ట్రస్టులో ఇప్పటి వరకు 5347 మంది పలు అవయవాల కోసం రిజిస్ట్రేషన్ చేసుకోగా వారిలో అధికంగా యువకులే ఉండటం గమనార్హం. ఉత్పాదక వయసులోనే అవయవ వైఫల్యంతో చిక్కిశల్యమవుతుండటంతో వారి వ్యక్తిగత జీవితంలోనే గాక సామాజికంగానూ తీవ్ర నష్టం కలుగుతుందని పేర్కొన్నారు.

ఆర్థిక సాయం: రిజిస్ట్రేషన్ చేసుకున్న వారిలో 0-09 ఏళ్లలోపు పిల్లలు 38 మంది ఉన్నారని మంత్రి సత్యకుమార్ తెలిపారు. బ్రెయిన్ డెడ్ అయిన వ్యక్తుల నుంచి అవయవాలను స్వీకరించే విధంగా వాళ్లకి గౌరవం కల్పించేడానికి జారీ చేసిన జీవో 95 ద్వారా అవయవ దానం చేసిన వ్యక్తికి ప్రభుత్వ లాంఛనాలతో దహన సంస్కరణలు జరుగుతున్నాయి. అలాగే 10,000 రూపాయల ఆర్థిక సహాయం అందించటం జరుగుతుందని మంత్రి సత్యకుమార్ తెలిపారు. ఆర్థిక సాయం లక్ష రూపాయల వరకు పెంచే విషయం ప్రభుత్వ పరిశీలనలో ఉందని మంత్రి సత్యకుమార్ అన్నారు.

## కలకలం రేపుతున్న డీప్ ఫేక్ వీడియోలు

**తిరుమల :** సోషల్ మీడియా వేదికగా తనపై అసత్య ప్రచారాలు చేస్తున్నారంటూ తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) ఛైర్మన్ బి.ఆర్. నాయుడు తీవ్రంగా స్పందించారు. కొందరు వ్యక్తులు నకిలీ డీప్‌ఫేక్ వీడియోలను సృష్టించి, తన వ్యక్తిగత ప్రతిష్టను భంగపరచడమే కాకుండా, పవిత్రమైన టీటీడీ సంస్థ గౌరవాన్ని దిగజార్చేందుకు కుట్ర పన్నారని బీఆర్ నాయుడు ఆరోపించారు. ఈ మేరకు అప్రతిష్ట పాలు చేసేలా సాగుతున్న ఈ ప్రచారాన్ని అరికట్టాలని కోరుతూ ఆయన సైబర్ క్రైమ్ పోలీసులకు అధికారికంగా ఫిర్యాదు చేశారు. ఆధునిక ఒఎ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్) సాంకేతికతను దుర్వినియోగం చేస్తూ తన రూపాన్ని అనుకరించేలా కృత్రిమ వీడియోలను తయారు చేశారని టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు మండిపడ్డారు. ఈ వీడియోల్లోని కంటెంట్ అంతా పూర్తిగా అసత్యమని, కావాలనే వక్రీకరించి ప్రచారం చేస్తున్నారని స్పష్టం చేశారు. టీటీడీ ప్రతిష్టను దెబ్బతీసేందుకు పక్కా పథకం ప్రకారం ఈ కుట్ర సాగుతోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. నకిలీ డీప్ ఫేక్ వీడియోలతో కొందరు సోషల్ మీడియాలో నాపై దుష్ప్రచారం చేస్తున్నారు. వ్యక్తిగతంగా నన్ను అప్రతిష్ట పాలు చేసేందుకు, తిరుమల తిరుపతి దేవస్థానం ప్రతిష్టను దిగజార్చేందుకు కుట్రలు చేస్తున్నారు.

ఒఎ సాంకేతికతను వాడుకుని నా రూపం అనుకరించే విధంగా వీడియోలు తయారు చేసి ప్రచారం? ఈ దుష్ప్రచారం వెనుక రాజకీయ దురుద్దేశాలు ఉన్నాయని బి.ఆర్. నాయుడు ఆరోపించారు. ప్రధానంగా వైసీపీకి చెందిన కొందరు వ్యక్తులు తనపై ఈ తప్పుడు ప్రచారాన్ని వ్యాప్తి చేస్తున్నారని, దీనిపై చట్టపరంగా కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. తన వ్యక్తిత్వాన్ని హననం చేస్తూ, భక్తుల మనోభావాలతో ముడిపడి ఉన్న టీటీడీ ప్రతిష్టను దెబ్బతీస్తున్న ఇటువంటి వారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదని ఆయన స్పష్టం చేశారు. సైబర్ క్రైమ్ విభాగం తన ఫిర్యాదుపై స్పందించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని బీఆర్ నాయుడు కోరారు. డీప్ ఫేక్ కంటెంట్‌తో ప్రముఖుల జీవితాలతో ఆటాడుకునే ప్రయత్నం చేస్తున్నాయి అసాంఘిక శక్తులు. దారి తప్పిన వారి చేతుల్లోఉన్న రాజకీయ పార్టీలు ఇలాంటివి బరితెగింపుతో చేస్తూనే ఉన్నాయి. ఇలాంటి వీడియోలు సోషల్ మీడియాలో వదిలేసి..విపరీతంగా ప్రచారం చేస్తున్నారు. కానీ వాటికి బాధ్యత తీసుకోవడంలేదు. మాకు సంబంధం లేదని.. అవి సోషల్ మీడియాలో వచ్చాయి కాబట్టే తాము ప్రచారం చేస్తున్నామని చెబుతూంటారు. అంటే.. వారే క్రియేట్ చేసి.. వారే తమ హ్యాండిల్స్ లో ప్రచారం చేసి.. కానీ అవి సోషల్ మీడియాలో వచ్చినట్లే చెబుతూంటారు కానీ.. అవి నిజమైనవే అని చెప్పరు. అలా చెబితే అది ఫేక్ అని తేలితే వారిపైనే కేసులు పడతాయి కాబట్టి. వైసీపీ ప్రధాన వ్యూహం మొదటి నుంచి ఒకటే. ఎదుటి వారిపై బురద చల్లేయడం. వారు తుడుచుకుంటూంటే.. ఆనందించడం. ప్రజల్లోకి తప్పుడు సంకేతాలు పంపడం. ఇప్పుడు లడ్డూ కల్తీ కేసులో టీటీడీని అన్ని విధాలుగా టార్గెట్ చేస్తున్నారు. ఇప్పుడు టీటీడీ చైర్మన్ ను టార్గెట్ చేశారు. ఆ వీడియో ఫేక్ కాకపోతే నిజం అయితే వైసీపీ దీన్ని అసలైనదేనని ప్రకటించి ముందు ఉండి పోరాడాలి. సోషల్ మీడియా వెనుక దాక్కకోకూడదు. అది ఫేక్ అయితే వైసీపీనే బాధ్యత తీసుకుని కేసులను ఎదుర్కోవాలి. ఈ వీడియోతో మాకు సంబంధం లేదని.. సోషల్ మీడియాలో తిరుగుతోంది కాబట్టి తాము ప్రచారం చేస్తున్నామని .. రచ్చ చేస్తే మాత్రం వైసీపీ కుట్ర బుద్ధి బయటపడినట్లే. పోలీసులు ఈ డీప్ ఫేక్ వీడియో ఎక్కడ క్రియేట్ అయిందో తెలుసుకుని వారి విషయం తేల్చాలి. ఇలాంటివి నిర్లక్ష్యం చేస్తే.. రేపు మరొకరి మీద చేస్తారు. అలాంటి వీడియోలకు హద్దే లేకుండా పోతుంది. వ్యవస్థలో ఉన్న లోపాలను అడ్డం పెట్టుకుని ఇతరుల వ్యక్తిత్వంపై దాడులు చేసి.. నీతి లేని తమ నేతలతో సమానం చేయాలనుకుంటారు. ఒక వేళ ఆ వీడియో నిజం అయితే నైతిక కోణంలో టీటీడీ చైర్మన్ ను ప్రశ్నించడానికి సర్వ హక్కులు ఉంటాయి. అందులో అంత అభ్యంతరకరమైనది ఏమీ లేకపోయినా.. టీటీడీ చైర్మన్ గా ఉన్న త స్థానంలో ఉన్న వ్యక్తి నైతిక విలువలు పాటించాల్సి ఉంటుందని ప్రశ్నించవచ్చు.



సంపాదకీయం

# అనిశ్చితిలో ఇరాన్ భవితవ్యం

అమెరికా యుద్ధ దాహానికి ప్రపంచం వణుకుతోంది. బడిత ఉన్నోడిదే బర్రె అన్నచందంగా అమెరికా తన ఆయుధాలతో ప్రపంచాన్ని బెదిరిస్తోంది. దారికి రాని వారిపై దాడికి తెగిస్తోంది. మొన్న వెనిజువెలా, ఇప్పుడు ఇరాన్ దేశాలు దెబ్బతిన్నాయి. ప్రపంచ దేశాల్లో అస్థిరతను సృష్టించడం, తమ దారికి తెచ్చుకో వడం అలవాటుగా చేసుకుంది. ఆయుధాలు లేదా, సుంకాలతో బెదరిస్తోంది. భారత్‌ను కూడా ఇదే తరహాలో ఇబ్బందులు పెడుతోంది. తాజా యుద్దంతో భారత్ తన వ్యూహాలను మార్చుకోవాలి. స్వతహాగా ఆలోచన చేయాలి. గతంలో ఇరాక్‌ను ధ్వంసం చేసిన అమెరికా ఇప్పుడు ఇరాన్‌ను తుదముట్టిం చింది. రేపు ఎవరన్న ప్రశ్న ఉదయిస్తోంది. ఇది నయా నియంతల కాలంగా మారింది. ఓ వైపు అమెరికా, మరోవైపు ఇజ్రాయిల్ కలసి ఆడుతున్న యుద్దంలో ప్రపంచ దేశాలకు వణుకు పుట్టేలా ఉంది. అయితే ఇరాన్ కూడా ఇజ్రాయిల్‌కు వ్యతిరేకంగా హమాస్, హిజ్బుల్ సంస్థలను ప్రోత్సహించి ఇజ్రాయిల్ పతనాన్ని కోరుకుంది. ఇరాన్‌ను అభివృద్ది చేసుకునే పనిని వదిలి ఇజ్రయిల్‌తో పంతం పెట్టుకుంది. అణు కార్యక్రమాలను విస్తరించుకుంది. అదే ఇప్పుడు ఖమేనీ పతనానికి దారితీసింది. దశాబ్దాల పాటు తిరుగులేని రీతిలో ఇరాన్‌ను శాసించిన అగ్ర నాయకుడు ఖమేనీ..ప్రత్యర్థి దాడిలో సులువుగా ప్రాణాలు కోల్పోవడం ఆశ్చర్యపరయడం లేదు. ఎందుకంటే కొన్ని నెలలుగా ఖమేనీ కదలికలపై దృష్టి పెట్టిన అమెరికా, ఇజ్రాయెల్ మట్టుపెట్ట గలిగాయి. ఆధునిక సాంకేతికతో ఖమేని ప్రాంతాన్ని గుర్తించి దాడి చేసారు. అమెరికా దాడులు దాదాపు ఖాయమని కొద్ది రోజులుగా స్పష్టమవుతున్నా ఆయనను సురక్షితంగా ఉంచడంలో అక్కడి అధికార యంత్రాంగం పూర్తిగా విఫలం అయ్యింది. అమెరికా అందించిన రహస్య సమాచారం ఆధారంగా ఇజ్రాయెల్.. శనివారం మెరుపు వేగంతో స్పందించి దాడికి దిగడంతో తప్పించుకోవడానికి ఖమేనీకి అవకాశం దక్కలేదు. తమ అణు కేంద్రాలను తొలుత లక్ష్యంగా చేసుకోవచ్చని ఇరాన్ నిఘా వర్గాలు భావించాయి. కానీ తొలి దాడి నేరుగా ఖమేనీపైనే జరుగుతుందని ఊహించలేకపోయాయి. ఈ క్రమంలో ఇరాన్ భవితవ్యం ఇప్పుడు ప్రశ్నార్థకంగా మారింది. ఇప్పటికైనా ఇరాన్ తన ఛాందసవాద పంథాను వీడాలి. ఉగ్రవాదులను ప్రోత్సహించి, ఇతర దేశాలపై పురిగొల్పే విధానాల నుంచి తప్పుకోవాలి. ప్రజలంతా ఎవరికి తోచినట్లు వారు బతికేలా చేసుకోవాలి. పాకిస్తాన్ కూడా ఇలాగే ఉగ్రవాదులను ఎగదోస్తూ వచ్చింది. చివరకు సహనం నశించిన భారత్ ఆపరేషన్ సిందూర్‌తో దాడులు చేసింది. అయితే చావుతప్పి కన్ను లొట్టపోయి నట్లుగా ఇప్పుడు పాక్ పరిస్థితి మారింది. అఫ్గాన్తో కయ్యానికి దిగింది. ఇది దేశాన్ని అతలాకుతలం చేస్తుందన్న విషయం గుర్తించడం లేదు. ఇక ఇరాన్ కూడా ఛాందసవాద భావాలతో రగిలిపోతోంది. ఖమేనీ రాకతో ఇరాన్ మళ్లీ మతఛాందసవాదంలోకి నెట్టబడింది. అక్కడ ప్రజలు ఇటీవలే ఖమేనీ పాలనకు వ్యతిరేకంగా తిరుగుబాటు చేశారు. ప్రభుత్వ దాడుల్లో వేలాదిమంది హతం అయ్యారు. అంతర్గతంగా కూడా ఇరాన్ నాయకత్వం ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకతను ఎదుర్కొంటోంది. ఈ క్రమంలో అమెరికా కూడా పాచిక వేసి ఖమేనీని మట్టు పెట్టింది. గత ఏడాది ఇరాన్‌లోని అణు స్థావరాలపై దాడికి సన్నద్ధమవుతున్న తరుణంలోనే.. ఖమేనీ ఎక్కడ దాగున్నారో తమకు తెలుసని, కావాలనుకుంటే ఆయనను చంపగలిగి ఉండేవారమని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పేర్కొన్నారు. నాటి నుంచి ఈ పటిష్ట నిఘా నెట్‌వర్క్‌ను అమెరికా గూఢచర్య సంస్థ సీఐఏ కొనసాగించింది. గత ఏడాది 12 రోజుల యుద్ధం సమయంలోనే ఖమేనీ, ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ దళం మధ్య కమ్యూనికేషన్ సాగుతున్న తీరు, అత్యవసర సమయాల్లో వారు చేపడుతున్న చర్యల గురించి మరింత ఎక్కువగా తెలుసుకుంది. ఇరాన్ సుప్రీం నేత నిర్దిష్ట ప్రదేశాన్ని గుర్తించిన జెట్‌లు అత్యంత కచ్చితత్వంతో దాడులు చేశాయి. ఖమేనీ ప్రాంగణం ధ్వంసమైనట్లు ఉపగ్రహ చిత్రాలు నిర్ధారించాయి. దానిపై 30 బాంబులను ప్రయోగించి నట్లు తెలుస్తోంది. ఖమేనీపై దాడికి శక్తిమంతమైన 'బంకర్ బస్టర్' బాంబులను కూడా వాడినట్లు వార్తలు వస్తున్నాయి. ఇప్పుడు భవిష్యత్ ఏంటన్నది ఇరాన్ ఆలోచించాలి. ఇరాక్ పతనమైనట్లే ఇరాన్ కూడా పతనమవుతుందా లేక లేచి నిలబడుతుందా అన్నది చూడాలి. ఆయుధ పోటీలో ఇప్పుడు ఈ యుద్దం పరాకష్టగా చూడాలి. ఇరాన్ ప్రజలను ఏ విధంగా ముందుకు తీసుకెళ్లాలన్న ఆలోన తదుపరి నాయకత్వం చేయాలి. ప్రపంచ దేశాల్తో తనకుంటూ స్థానాన్ని పదిలం చేసుకోవాలి. ఎందుకంటే ఆయతుల్లా అలీ ఖమేనీ మరణం ఇరాన్‌కు భారీ దెబ్బ! 37 ఏళ్లుగా దేశాన్ని పాలిస్తున్న ఆయన సేవలను కోల్పోవడంతో టెహ్రాన్ ప్రస్తుతం కొంత ఉక్కిరిబిక్కిరి అవుతుందనడంలో సందేహం లేదు. అయితే- ఖమేనీ కన్నుమూసినంత మాత్రాన.. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆశిస్తున్నట్లుగా ఇరాన్‌లో ఇప్పటికిప్పుడు అధికార మార్పిడి జరిగే అవకాశాలు మాత్రం లేవు! సుప్రీం లీడర్ లేకపోయినా పాలనా వ్యవహారాలు సజావుగా సాగేందుకు అవసరమైన వ్యవస్థ అందుబాటులో ఉండటం, కొత్త పాలకుడి నియామకానికి స్పష్టమైన మార్గనిర్దేశకాలు ఉండటమే అందుకు కారణం. ఖమేనీ మరణంతో ఇప్పటికే ఈ మండలి చేతుల్లోకి ఇరాన్ పాలనా బాధ్యతలు వెళ్లాయి. ఇందులో దేశాధ్యక్షుడు మసౌద్ పెజెష్కియాన్, న్యాయ వ్యవస్థ అధిపతి ఘోలామ్ హొసేన్ మొహ్‌సెనీ ఎజెహీలకు తోడు తృతీయ సభ్యుడిగా ఆయతుల్లా అలీ రెజా అరాఫీ ప్రస్తుతం ఎంపికయ్యారు. 1979లో ఇరాన్‌లో ఇస్లామిక్ విప్లవం వచ్చింది. అప్పుడు సుప్రీం లీడర్‌గా ఆయతుల్లా రూహుల్లా ఖొమైనీ నియమితులయ్యారు. 1989లో ఆయన చనిపోయాక.. ఖమేనీకి ఆ పదవి దక్కింది. ఖమేనీ కుమారులలో ఒకరైన 56 ఏళ్ల ముజ్తబా ఖమేనీ ప్రస్తుతం దేశాధినేత అవుతారనే ప్రచారం జరుగుతోంది. గతంలో ప్రభుత్వ పదవిని నిర్వహించిన అనుభవమేదీ ముజ్తబాకు లేదు. ఆయన్ను సుప్రీం లీడర్‌గా నియమిస్తే మతపెద్దల కమిటీపై దేశ ప్రజల్లో ఆగ్రహం పెరగొచ్చనే విశ్లేషణలు వినిపిస్తున్నాయి. వారసత్వ రాజకీయాలను ప్రోత్సహించడం మత సిద్ధాంతాలకు విరుద్ధమని కూడా పలువురు చెబుతున్నారు. ఇకపోతే తిరిఉగుబాటు చేయాలన్న ట్రంప్ సూచనలను ఇరాన్ ప్రజలు అంగీకరించరు. కాబట్టి ప్రస్తుతం అమెరికాను విశ్వసించి ఇరాన్‌వాసులు తిరుగుబాటు చేసే అవకాశాలు లేనట్టే! కొత్త నాయకత్వం ఎవరికి దక్కినా ఇరాన్ పునర్నిర్మాణం లక్ష్యంగా ముందుకు సాగాలి.



కంచర్ల అచ్యుత రావు
ఎడిటర్, మనసులో మాట,
తెలుగు దినపత్రిక

# భగ్గుమంటున్న యుద్ధ జ్వాలలు

**హోర్ముజ్ మూసివేతతో చమురు సంక్షోభం!**

- హోర్ముజ్ జలసంధి మూసివేసినట్లు ఇరాన్ ప్రకటన
- ఆ మార్గంలో వచ్చే నౌకలను పేల్చేస్తామని హెచ్చరిక
- ప్రపంచవ్యాప్తంగా చమురు ధరలు పెరిగే అవకాశం?
- అమెరికాపై భారీగా పడుతున్న యుద్ధ భారం.. తొలిరోజునే రూ.7 వేల కోట్లు ఖర్చు
- ఏఐ సాంకేతికతతో ఇరాన్ సుప్రీంలీడర్ ఖమేనీ అంతం
- బహ్రెయిన్‌లోని అమెరికా బేస్‌పై ఇరాన్ డ్రోన్ల దాడి
- యూఏ ఈ, బహ్రెయిన్‌లోని అమెజాన్ డేటా సెంటర్లపై విరుచుకుపడ్డ డ్రోన్లు





**టెహ్రాన్, మార్చి 3:** పశ్చిమాసియాలో ఘర్షణ వాతావరణం రోజురోజుకూ తీవ్రరూపం దాల్చుతోంది. అమెరికా, ఇజ్రాయెల్ దాడుల్లో తమ సుప్రీంనేత ఖమేనీ మృతి చెందడంతో ఇరాన్ రగిలిపోతోంది. దానికి ప్రతీకారంగా సంచలన నిర్ణయాలు తీసుకుంటోంది. ఆధునిక సాంకేతికతతో ఇజ్రాయెల్ దాడులు చేస్తుంటే, ప్రతిదాడులతో ఇరాన్ విరుచుకుపడుతోంది.

**హోర్ముజ్ జలసంధి మూసివేత.. ఆయిల్ సంక్షోభం**

అంతర్జాతీయ వాణిజ్యానికి అత్యంత కీలకమైన హోర్ముజ్ జలసంధిని మూసివేసినట్లు ఇరాన్ ప్రకటించింది. నౌకలు ఆ జలసంధిని దాటడానికి ప్రయత్నిస్తే నిప్పు పెడతామని, కాల్పులు జరుపుతామని ఇరాన్ రివల్యూషనరీ గార్డ్స్ హెచ్చరించారు. ప్రపంచ ఆయిల్ రవాణాలో ఐదవ వంతు ఈ జలసంధి ద్వారానే జరుగుతుంది. ఈ మార్గం నుంచి వచ్చే చమురు, ఎల్ ఎన్ జీ అత్యధికంగా భారత్, చైనా, దక్షిణ కొరియా, జపాన్ దేశాలకు ఎగుమతి అవుతోంది. జలసంధి మూసుకుపోతే రవాణా, బీమా ఖర్చులు భారీగా పెరిగి చమురు ధరలు భగ్గుమంటాయి. కెప్లర్ గణాంకాల ప్రకారం సుమారు 150 ఆయిల్ ట్యాంకర్లు ఈ మార్గం గుండా వెళ్లేందుకు ఎదురుచూస్తుండగా, తూర్పువైపున మరో 60 ట్యాంకర్లు నిలిచిపోయాయి.



**అమెరికా నెత్తిన భారీగా యుద్ధ భారం**


'ఆపరేషన్ ఎపిక్ ఫ్యూరీ' పేరుతో ఫిబ్రవరి 28న ఇరాన్‌పై దాడులు మొదలైన తొలి 24 గంటల్లోనే అగ్రరాజ్యం దాదాపు రూ.7 వేల కోట్లు (779 మిలియన్ డాలర్లు) ఖర్చు చేసినట్లు అంచనా. దాడులకు ముందే పశ్చిమాసియాలో మోహరించిన బలగాలకు అదనంగా మరో రూ.5,700 కోట్లు వెచ్చించింది. ఇప్పటివరకు టెహ్రాన్‌కు చెందిన 11 నౌకలను యూ ఎస్ మిలిటరీ ధ్వంసం చేసింది. 2023 అక్టోబర్ 7 నుంచి ఇప్పటివరకు పశ్చిమాసియాలో ఉద్రిక్తతల వల్ల ఇజ్రాయెల్ కు చేసిన సాయంతో కలుపుకుంటే అమెరికాకు రూ.3.1 లక్షల కోట్లకు పైగానే ఖర్చు అయింది. యూ ఎస్ ఎస్ గెరాల్డ్ ఆర్ ఫోర్డ్ లాంటి యుద్ధనౌక నిర్వహణకే రోజుకు రూ.59 కోట్లు ఖర్చవుతోంది. ఈ యుద్ధం నాలుగైదు వారాలు కొనసాగొచ్చని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. ఇదిలా ఉంటే కువైట్‌లో అమెరికాకు చెందిన మూడు యుద్ధ విమానాలు కూలిపోవడం గమనార్హం.

**ఏఐ టూల్స్, హ్యాకింగ్ తోనే ఖమేనీ హత్య**

ఖమేనీ కదలికలను పసిగట్టేందుకు ఇజ్రాయెల్, అమెరికా నిఘా వర్గాలు ఏ ఐ టూల్స్, అల్గారిథమ్స్ ఉపయోగించాయి. ఇరాన్ ట్రాఫిక్ కెమెరా నెట్‌వర్క్, మొబైల్ ఫోన్ సిస్టమ్స్‌ను ఏళ్ల తరబడి హ్యాక్ చేసి సమాచారం సేకరించాయి. ఫిబ్రవరి 28న టెహ్రాన్ నగర నడిబొడ్డున ఉన్న ప్రభుత్వ ప్రాంగణంలో ఖమేనీ సమావేశం అవుతున్నట్లు సీ ఐ ఏ ఇచ్చిన పక్కా సమాచారంతోనే ఇజ్రాయెల్ బాంబింగ్ చేసింది. దాడికి ముందు ఇరాన్ సమాచార వ్యవస్థలను సైబర్ దాడులతో నిర్వీర్యం చేశారు.

**విరుచుకుపడుతున్న ఇరాన్, హెజ్‌బొల్లా**

బహ్రెయిన్‌లోని షేక్ ఇసా ప్రాంతంలో ఉన్న అమెరికా ఎయిర్‌బేస్‌పై 20 డ్రోన్లు, 3 క్షిపణులతో ఇరాన్ దాడి చేసింది. కమాండ్ సెంటర్ ను దెబ్బతీయడంతో ఇంధన ట్యాంకులు మంటల్లో చిక్కుకున్నాయి. ఇజ్రాయెల్‌లోని రమాత్ డేవిడ్ ఎయిర్‌బేస్‌పై హెజ్‌బొల్లా డ్రోన్లతో విరుచుకుపడింది. దీంతో బీరుట్ దక్షిణ ప్రాంతాల్లోని ఎరుపు రంగు మార్కింగ్ ఉన్న భవనాల్లోని ప్రజలు వెంటనే ఇళ్లు ఖాళీ చేసి 300 మీటర్ల దూరంగా వెళ్లాలని ఇజ్రాయెల్ హెచ్చరించింది.




**అమెజాన్ డేటా సెంటర్లపై డ్రోన్ దాడులు**

అమెరికా, ఇజ్రాయెల్ సైనిక చర్యలకు ప్రతీకారంగా యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ లోని అమెజాన్ వెబ్ సర్వీసెస్ (ఏ డబ్ల్యూ ఎస్) డేటా సెంటర్లను డ్రోన్‌లు నేరుగా ఢీకొట్టాయి. బహ్రెయిన్‌లోని డేటా సెంటర్ సమీపంలోనూ దాడి జరిగి మౌలిక సదుపాయాలకు నష్టం వాటిల్లిందని అమెజాన్ ధ్రువీకరించింది. దీనివల్ల పశ్చిమాసియాలో క్లౌడ్ సర్వీసులకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. వినియోగదారులు కీలకమైన డేటాను బ్యాకప్ చేసుకొని ఇతర ప్రాంతాల సర్వర్లకు మారాలని ఆ సంస్థ సూచించింది



# వివిధ దేశాధినేతలతో మోడీ సంప్రదింపులు

**న్యూఢిల్లీ, మార్చి 3:** ఇజ్రాయెల్--అమెరికా దాడులు, ఇరాన్ ప్రతిదాడులతో పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఈ ఘర్షణల్లో ఇప్పటివరకు ముగ్గురు భారతీయులు మృతి చెందినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో ప్రధాని నరేంద్ర మోదీ పలు దేశాధినేతలతో ఫోన్‌లో మాట్లాడారు. హైథమ్ బిన్ తారిఖ్ (ఒమన్ సుల్తాన్), సభా అల్-ఖాలీద్ అల్-సభా (కువైట్ యువరాజు), తమిమ్ బిన్ హమద్ అల్ థాని (ఖతార్ ఎమిర్)లతో వేర్వేరుగా చర్చించారు. ఆయా దేశాలపై జరుగుతున్న దాడులపై ఆందోళన వ్యక్తం చేశారు. అక్కడి భారతీయుల భద్రత, క్షేమ సమాచారం గురించి ఆరా తీశారు. దౌత్యపరమైన చర్చల ద్వారానే ప్రాంతీయ శాంతి, స్థిరత్వాన్ని పునరుద్ధరించాలని అన్ని దేశాధినేతలు ఏకాభిప్రాయానికి వచ్చినట్లు అధికార వర్గాలు తెలిపాయి. అమెరికా స్థావరాలపై దాడుల పేరిట ఇరాన్ డ్రోన్లు, క్షిపణులు ప్రయోగిస్తున్న నేపథ్యంలో పరిస్థితి మరింత ఉద్రిక్తంగా మారింది. ఇప్పటికే ప్రధాని మోదీ బహ్రెయిన్, సౌదీ అరేబియా, జోర్డాన్, యూఏఈ దేశాల నేతలతో కూడా మాట్లాడారు. పశ్చిమాసియాలో దాదాపు 90 లక్షల మంది భారతీయులు నివసిస్తుండగా, ఇజ్రాయెల్‌లో సుమారు 40 వేల మంది, ఇరాన్‌లో 10 వేల మంది ఉన్నారు.

# రాజ్యసభకు బీజేపీ అధ్యక్షుడు

**9మంది అభ్యర్థలను ప్రకటించిన పార్టీ**



**న్యూఢిల్లీ, మార్చి 3:** ఈ నెల 16న జరగనున్న రాజ్యసభ ఎన్నికలకు బీజేపీ 9 మంది అభ్యర్థుల పేర్లను ప్రకటించింది. బిహార్ నుంచి బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ పోటీ చేయనున్నారు. ఆయనతో పాటు బిహార్ నుంచి శివేష్ కుమార్ ఎంపికయ్యారు. అస్సాం నుంచి తారేష్ గోవాలా, జోగెన్ మోహన్, ఛత్తీస్‌గఢ్ నుంచి లక్ష్మీ వర్మ, హర్యానా నుంచి సంజయ్ భాటియా, ఒడిశా నుంచి మన్‌మోహన్ సామల్, సుజీత్ కుమార్, పశ్చిమ బెంగాల్ నుంచి రాహుల్ సిన్హాను అభ్యర్థులుగా ప్రకటించారు. సంజయ్ భాటియా 2019--2024 మధ్య కర్నాల్ లోక్‌సభ ఎంపీగా ఉన్నారు. జోగెన్ మోహన్ ప్రస్తుతం అస్సాం ప్రభుత్వంలో మంత్రి. రాహుల్ సిన్హా పశ్చిమ బెంగాల్ బీజేపీ మాజీ అధ్యక్షుడిగా సేవలందించారు. సుజీత్ కుమార్ గతంలో బిజూ జనతా దళ్‌కు చెందినవారు కాగా, తరువాత బీజేపీలో చేరి తిరిగి రాజ్యసభకు ఎన్నికయ్యారు. రాజ్యసభ ఎన్నికల నేపథ్యంలో రాజకీయ వర్గాల్లో చర్చలు చురుగ్గా సాగుతున్నాయి.

# ఇరాన్ చర్చల ప్రతిపాదన

- తోసిపుచ్చిన అమెరికా అధ్యక్షుడు
- ఇప్పటికే ఆలస్యమైందని ట్రంప్ వ్యాఖ్య
- ఆయుధ నిల్వలపై అనుమానాలొద్దని వెల్లడి



**న్యూయార్క్, మార్చి 3 :** పశ్చిమ ఆసియాలో యుద్ధ జ్వాలలు ఎగసిపడుతున్న తరుణంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తన పంథాను మరింత కఠినతరం చేశారు. చర్చలకు సిద్ధమన్న ఇరాన్ నేతల ప్రతిపాదనను ఆయన నిర్ద్వంద్వంగా తోసి పుచ్చారు. "చర్చలకు సమయం మించిపోయింది.. ఇప్పటికే చాలా ఆలస్యమైంది" అని ట్రంప్ తన సొంత సోషల్ మీడియా వేదిక 'ట్రూత్ సోషల్'లో పేర్కొన్నారు. అమెరికా వద్ద ఆయుధ నిల్వలు త గ్గిపోతున్నాయని, సుదీర్ఘ కాలం యుద్ధం చేస్తే ఇబ్బందులు తప్పవని 'వాల్‌స్ట్రీట్ జర్నల్' ప్రచురించిన కథనాన్ని ట్రంప్ తీవ్రంగా ఖండించారు. "మా వద్ద మధ్యస్థ, ఉన్నత స్థాయి ఆయుధాలు అపరి మితంగా ఉన్నాయి. అవి అత్యంత శక్తిమంతమైనవి. అమెరికా కోసం ఇతర దేశాల్లో కూడా భారీగా ఆయుధాలను నిల్వ చేశాం. విజయవంతంగా ఎప్పటికీ యుద్ధం చేస్తూనే ఉండగల శక్తి మాకు ఉంది" అని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఇదే క్రమంలో మాజీ అధ్యక్షుడు జో బైడెన్ ఉక్రెయిన్‌కు మితిమీరి ఆయుధాలు పంపారని విమర్శించారు. ఇప్పటికే జరిగిన దాడుల్లో ఇరాన్ నాయకత్వంతో పాటు ఆ దేశ గగనతల రక్షణ, వాయుసేన, నౌకాదళ వ్యవస్థలు పూర్తిగా తుడిచిపెట్టుకుపోయాయని ట్రంప్ ప్రకటించారు. దేశ ప్రయోజనాల కోసమే ఇరాన్‌పై దాడులు చేయాల్సి వచ్చిందని అమెరికా కాంగ్రెస్‌కు ఆయన అధికారికంగా నివేదించారు.

**ముంచుకొస్తున్న 24 గంటల గడువు:**

ఒక అంతర్జాతీయ వార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ట్రంప్ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు ప్రపంచ దేశాలను ఆందోళనకు గురిచేస్తున్నాయి. "మేము ఇప్పటివరకు పెద్ద దాడులే చేయలేదు. రానున్న 24 గంటల్లో ఇరాన్‌పై భీకర దాడులు జరగబోతున్నాయి" అని ఆయన హెచ్చరించారు. దీంతో ఇరాన్ అణు కేంద్రాలే లక్ష్యంగా అమెరికా తదుపరి చర్యలు ఉండబోతున్నాయన్న సంకేతాలు వెలువడుతున్నాయి.



### దేవాదాయ భూమి స్కాం పై

# కూటమి హస్తం ఉందా

### - వైసిపి జిల్లా అధ్యక్షుడు గుడివాడ అమర్నాథ్ డిమాండ్



**అనకాపల్లి టౌన్ మార్చ్ 3 మనసులో మాట..** పట్టణం లోని మార్కెట్ యార్డ్ పక్కన ఉన్న సుమారు రూ. 100 కోట్ల విలువైన ప్రభుత్వ భూమి ప్రైవేటు వ్యక్తుల పరం కావడానికి కూటమి ప్రభుత్వం కారణమా అని ప్రశ్నించారు. వైయస్సార్సీపి అనకాపల్లి జిల్లా అధ్యక్షుడు గుడివాడ అమర్నాథ్ ..

దేవాదాయశాఖ భూమి వివాదంపై మంగళవారం అమర్నాథ్, మాజీ ఉపముఖ్యమంత్రి బుడి ముత్యాల నాయుడు, మాజీ ఎంపీ డాక్టర్ బిసెట్టి సత్యవతి,మాజీఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ అనకాపల్లి నియోజకవర్గ సమన్వయకర్త మలసాల భరత్ కుమార్ మీడియా సమావేశంలో మాట్లాడారు. దీనికి ముందు అమర్ నాయకత్వంలో జిల్లాలోని వైయస్సార్సీపి నియోజకవర్గ సమన్వయకర్తలు, పట్టణంలోని వైసీపీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో మార్కెట్ యార్డులోని దేవాదాయ శాఖ భూమి వద్దకు చేరుకుని ఆ స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రింగ్ రోడ్ లో ఉన్న ఈ దేవాదాయ శాఖ భూమి విశాఖపట్నం శ్రీ కన్యకా పరమేశ్వరి ఆలయానికి సంక్రమించినదని తెలిపారు. అనకాపల్లి రింగురోడ్డులో మార్కెట్ యార్డ్ కు ఆనుకుని 100 అడుగుల రోడ్డు పక్కన ఈ భూమి ఉందని చెప్పారు. ప్రస్తుతం దీని విలువ 100 కోట్లకు పై మాటే అన్నారు. 1915 వ సంవత్సరంలో అంటే సుమారు 100 సంవత్సరాల క్రితం విశాఖపట్నంకి చెందిన శ్రీ కన్యకా పరమేశ్వరి ఆలయానికి అనుబంధంగా ఈ స్థలాన్ని దూరి కామమ్మ అనే మహిళ పేద బ్రాహ్మణుల భోజనశాల అన్నదాన సత్రం నిర్మాణానికి ఈ భూమిని డొనేట్ చేశారని తెలిపారు. కాగా 2 ఎకరాల 49 సెంట్లు భూమి ఇది అన్నారు. 1989లో అనకాపల్లిలో మార్కెట్ యార్డ్ నిర్మాణం కోసం దీంట్లో ఒక ఎకరా 38 సెంట్లు భూమిని ప్రభుత్వం తీసుకుందన్నారు. మిగిలిన 1 ఎకరా 11 సెంట్లు భూమి దేవాదాయశాఖ పర్యవేక్షణలో కౌలుదారుడి ఆధీనంలో ఉందని చెప్పారు. ప్రస్తుతం ఈ ఖరీదైన భూమిని కాజేయాలనే ప్రయత్నం జరుగుతోందన్నారు. దీనికి రెవెన్యూ అధికారులు సహకరిస్తున్నారని ఆరోపించారు. 22- సీలో ఉన్న ఈ ఎండోమెంట్ భూమిని 22 ఏలోకి మార్పు చేసి కౌలుదారుడు పేరుతో జిల్లా కలెక్టర్ పాస్ పుస్తకాలు కూడా జారీ చేయటం విస్మయానికి గురి చేస్తోందన్నారు. సుమారు 100 కోట్ల రూపాయల విలువైన ఈ దేవాదాయశాఖ భూమిని ప్రైవేటు వ్యక్తులకు ధారాధత్తం చేసేందుకు జిల్లా కలెక్టర్ నుంచి ఆర్డీవో, తాసిల్దార్, క్రింది స్థాయి రెవెన్యూ ఉద్యోగుల వరకు అందరి పాత్రపై అనుమానాలు వ్యక్తం అవుతున్నాయన్నారు. ఈ భూ వ్యవహారం వెనుక ప్రధానమైన హోదాలో ఉన్న వ్యక్తుల పాత్ర ఉందని అమర్నాథ్ ఆరోపించారు. ఈ సంఘటనపై గత కొన్ని రోజులుగా వార్తా కథనాలు వెలువడుతున్న రెవెన్యూ అధికారులు గానీ, ఎండోమెంట్ అధికారులు గానీ స్పందించకపోవడం చూస్తుంటే దీని వెనుక పెద్ద గూడుపుఠాణి జరుగుతోందని అనుమానించాల్సి వస్తుందన్నారు. కాగా దేవాదాయ శాఖ ఆస్తులు పరిరక్షణకు అనకాపల్లి నడిబొడ్డులో ఉన్న ఈ దేవాదాయ శాఖ ఆస్తిని కాపాడే దిశగా ప్రభుత్వం తక్షణమే స్పందించి దీనిపై సిబిఐ విచారణ జరిపించాలని బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి వైసిపి పట్టణ అధ్యక్షులు మందపాటి జానకిరామరాజు, ఎంపీపీ గొర్లి సూరిబాబు, యువజన అధ్యక్షులు జాజుల రమేష్, కశింకోట ఎంపీపీ కలగాగున్నయ్య నాయుడు తదితరులతో పాటు పెద్ద సంఖ్యలో వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.





### మహిళా సాధికారత వారోత్సవాలలో భాగంగా

# జిల్లాలో రక్తదాన శిబిరాలు

### - జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్

**విజయనగరం (మనసులోమాట ) జిల్లా ప్రతినిధి మార్చ్ 03 :**
అంతర్జాతీయ మహిళా దినోత్సవంను పురస్కరించుకొని, మహిళా సాధికారత వారోత్సవాలను జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహిస్తున్నామన్నారు. మహిళల రక్షణకు పోలీసుశాఖ అధిక ప్రాధాన్యత ఇస్తుందని, పోలీసు అధికారులు, సిబ్బంది ఎల్లవేళలా అందుబాటులో వుండి సహాయ సహకారాలు అందించేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. మహిళా సాధికారత వారోత్సవాలలో భాగంగా విజయనగరం 2వ పట్టణ పోలీసు స్టేషన్లో మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేసినట్టు జిల్లా ఎస్పీ దామోదర్ తెలిపారు. ప్రజలు, యువత అధిక సంఖ్యలో స్వచ్ఛందంగా పాల్గొని రక్తదానం చేసారన్నారు. రక్తదానం చేసేందుకు ముందుకు వచ్చిన వారిని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో రక్తదానం చేసినవారికి సర్టిఫికేట్లను ప్రధానం చేసారన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రజలు, యువత ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీకి 63 యూనిట్ల రక్తం అందించి ప్రాణదాతలుగా నిలిచారన్నారు. అదే విధంగా కొత్తవలస పోలీసు స్టేషన్ పరిధిలో మంగలపాలెం గ్రామంలో మహిళలకు ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసి వైద్య పరీక్షలు నిర్వహించారన్నారు. మహిళలు ఆరోగ్యంగా ఉండాలని, అప్పుడే కుటుంబం మొత్తం ఆరోగ్యంగా ఉంటుందని తెలిపారు.

వీటికి అదనంగా జిల్లా వ్యాప్తంగా పాఠశాలలు, కళాశాలలు, ఉమెన్ హాస్టల్స్ ను సందర్శించి మహిళలు మరియు పిల్లల భద్రత కోసం ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నట్టు తెలిపారు. మహిళా చట్టాలు, పోక్సో యాక్ట్, ర్యాగింగ్, ఈవ్ టీజింగ్, గుడ్ టచ్, బ్యాడ్ టచ్, సామాజిక మాధ్యమాలు మరియు సైబర్ క్రైమ్స్ పై తీసుకోవలసిన జాగ్రత్తలు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. మహిళలు/చిన్నారులకు అత్యవసర సమయంలో సహాయం కొరకు హెల్ప్లైన్ నెంబర్లు చైల్డ్ హెల్ప్ లైన్: 1098, ఉమెన్ హెల్ప్ లైన్:181, పోలీస్ హెల్ప్ లైన్:100/112, సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్:1930 నెంబర్లకు కాల్ చేసి పోలీసుల సహాయం పొందాలని తెలియజేశారు.



## గొలుగొండ లో చెత్త సేకరణ ట్రాక్టర్లు ప్రారంభం

**గొలుగొండ, మార్చి 3,(మనసులో మాట):** గొలుగొండ మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఒ ఉలబాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో మండలంలో గొలుగొండ గుండుపాల పాకలపాడు ఏటిగైరంపేట కొత్త ఎల్లవరం గ్రామ పంచాయతీలకు సంబంధించి నూతన చెత్త సేకరణ ట్రాక్టర్లను గొలుగొండ మండల ఎంపీపీ గజ్జల మణికుమారి అనకాపల్లి జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షుడు అడిగర్ల అప్పలనాయుడుమండల తెలుగుదేశం పార్టీ నాయకుల ఆద్వర్యం లో జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా అడిగర్ల అప్పల నాయుడు మాట్లాడుతూ గ్రామాల పరిశుభ్రత పారిశుద్య నిర్వహణను మరింత మెరుగుపడటంలో ఈ ట్రాక్టర్లు కీలక పాత్ర పోషిస్తాయన్నారు. స్వచ్ఛ ఆంధ్ర సాధనకు ప్రజలంతా భాగస్వాములు కావాలని కోరారు.గ్రామాలను శుభ్రంగా ఉంచుకోవడం ద్వారా ఆరోగ్యవంతమైన సమాజం నిర్మించవచ్చని ఆయనన్నారు. ఈ యొక్క కార్యక్రమం లో ఐదు పంచాయతీల సర్పంచ్లు ఎంపిటిసిలు టీడీపీ నాయకులు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## టి.సి లో స్పష్టం చేసిన జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి



**విజయనగరం (మనసులోమాట) జిల్లా ప్రతినిధి మార్చ్03 :** జిల్లాలో ఉద్యాన సాగు పెంచ డానికి అధికారులు వెంటనే అన్నిరకాల చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎస్. రాంసుందర్ రెడ్డి తెలిపారు. వచ్చే ఖరీఫ్ కు లక్ష్యంగా నిర్ణయించిన 6 వేల ఎకరాల్లో కాకుండా అధికంగా సాగు చేసేలా చూడాలన్నారు. అందుకోసం ఛాంపియన్ ఫార్మర్స్ ను గుర్తించాలని, వారికి బోర్వెల్స్ మంజూరు చేయాలని, డి.ఆర్.డి.ఏ నుండి రుణాలను అందించాలని సూచించారు.పైలపేట లో ముఖ్యమంత్రి చేతుల మీదుగా పింఛన్ అందుకున్న రొంగలి ఎల్లయ్య కు గృహా 0 కోసం 5 లక్షలకు ప్రతిపాదనలు చేయాలని హౌసింగ్ పి.డి కు సూచించారు. ఇళ్ల స్థలాన్ని వెంటనే గుర్తించి హౌసింగ్ పి.డి కు అప్పగించాలని చీపురుపల్లి తహసీల్దార్ కు సూచించారు.సి.ఎం పర్యటనలో ప్రజల నుండి అందిన వినతులకు సంబంధిత శాఖల అధికారులు వెంటనే స్పందించాలని ఆదేశించారు. వీటి పై వారం వారం సమీక్షించడం జరుగుతుందని, అధికారులు వీటిని ప్రత్యేక దృష్టి పెట్టి పరిష్కరించాలని తెలిపారు.

### ఈ పాలక వర్గానికిదే ఆఖరి బడ్జెట్...158.27 కోట్లతో

# నగరపాలక బడ్జెట్ ఆమోదం





**విజయనగరం (మనసులో మాట): జిల్లా ప్రతినిధి మార్చ్ 03:** నగరపాలక సంస్థను అత్యధిక మెజార్టీతో కైవసం చేసుకున్న వైఎసఆర్ పార్టీ... పరిపాలనా విధానాల్లో.. ప్రజా సంక్షేమ.. పారిశుద్య.. మంచినీటి పంపిణీ విషయాల్లో చాలా మేరకు ప్రజల అసంతృప్తిని మూటకట్టుకుంది. చివరికి కొందు సిబ్బంది విసుగుచెంది.. తప్పదన్నట్టు పనిచేయగా చాలామంది బదిలీలకు పెట్టుకున్నారు. అందులో ముఖ్యంగా కమిషన్ స్థాయి అధికారులు కూడా పాలకవర్గ నిర్ణయాలకు..ఒత్తిడులకు తలవంచలేక పోయారు. కేవలం ఒకరో ఇద్దరో వార్డు కౌన్సిలర్ల పెత్తనానికి దాష్టీకానికి పాత్రికేయులు పదేపదే వార్తలతో వారిని హెచ్చరిస్తున్నా..కనీసం వారిని అదుపులో పెట్టుకోవలసిన మేయర్ మెతకదనం..దానికి తోడు డిప్యూటీ మేయర్ గత ప్రభుత్వంలో డిప్యూటీ స్పీకర్ కోలగట్ల కుమార్తె కావడంతో వీరి ఇష్టారాజ్యంగా నడిచింది. ప్రోటోకాల్ వ్యవహారాలన్ని డిప్యూటీ మేయర్ ప్రక్కన పెట్టి ఆమె మేయర్గా వ్యవహరించిన తీరు చాలామందికి ఆశ్చర్యం కల్గించింది ఈ దశలో తమ పదవీకాలం ముగిసే సమయం దగ్గరపడటంతో వచ్చే ఆర్ధిక సంవత్సరానికి సంబంధించి బడ్జెట్ సమావేశం నిర్వహించి, 158.27 కోట్ల రూపాయల బడ్జెట్ను సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించేలా మేయర్ వెంపడాపు విజయలక్ష్మి అధ్యక్షత సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు. వివిధ గణాంకాలను, ఖర్చులను అధికారులు ప్రవేశపెట్టారు. కేటాయింపులు: నగరాభివృద్ధికి...69.77 కోట్ల రూపాయలు, సాధారణ నిధులతో కొత్త రోడ్లుకు 7.50 కోట్లు. బీపిఎస్ నిధులతో జరిగే పనులకు 2.50 కోట్లు, 15వ ఆర్థిక సంఘం 12 కోట్లు, స్వర్ణవార్డు భవనాలకు 01 కోట్లు, సట్టణ ఆరోగ్య కేంద్రాలకు 01, సుందరీకరణ, మొక్కల పెంపకం...01, కాలువలు, కల్వర్టు నిర్మాణంకు 04, విద్యుత్ దీపాలు, స్తంబాల ఏర్పాటుకు 02, పార్కులు, క్రీడామైదాల బాగుకు 01, నీటి సరఫరా లైన్ల విస్తరణకు 02, కాలుష్య నివారణకు 02. ఆధునిక జంతు శాలకు 02 ఘన వ్యర్థాల నిర్వహణకు 2.77 కోట్లు, కొత్త షాపింగ్ కాంప్లెక్స్కు 03 కేటాయింపులు జరిగాయి. ఇక వారు వెచ్చించిన మొత్తం చూస్తే.....ప్రజా ఆరోగ్య విభాగం: 31.65 మేయర్, డిప్యూటీ మేయర్ కార్పరేటర్ల, ఎక్స్ అఫీషియో సభ్యుల అలవెన్సుకు 0.5, సచివాలయాలకు 1.81.కోట్లు, రోడ్లు నిర్మాణ మరామత్తులకు 1.20 కోట్లు, విద్యుత్ బిల్లులకు 4 కోట్లు. నీటిసరఫర, కాలువలకు 18.63 కోట్లు, పార్కులు, ట్రీ గార్డులు, మొక్కలకు 1.80 కోట్లు ఖర్చు చేశారు. ఇది వారి ఐదేళ్ళ ప్రహసనం.

### 'జనగణన-2027'

# తొలి దశ శిక్షణా కార్యక్రమం ప్రారంభం

### - జనగణన డేటా సేకరణపై అధికారులు అవగాహన పెంచుకోవాలి
### - జనగణన ప్రక్రియ పకడ్బందిగా నిర్వహించాలి - జిల్లా జాయింట్ కలక్టరు సేతు మాధవన్




**విజయనగరం (మనసులో మాట) జిల్లా ప్రతినిధి మార్చ్ 03 :** భారత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న 16వ జనాభా గణన ప్రక్రియను జిల్లాలో ఎటువంటి లోపాలు లేకుండా, పకడ్బందీగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం సిద్ధమైంది. ఇందులో భాగంగా, మొదటి దశ అయిన 'గృహాల జాబితా మరియు గృహ వసతుల గణన' పై జిల్లా చార్జి లెవెల్ అధికారులకు శిక్షణా కార్యక్రమాన్ని జిల్లా జాయింట్ కలక్టరు మరియు అదనపు ప్రిన్సిపల్ సెన్సస్ అదికారి సేతు మధవన్ మంగళవారం ఉదయం ఎం.వి.జి.ఆర్. ఇంజనీరింగు కాలేజి (చింతలవలస)లో ప్రారంభించారు.

ఈ సందర్భంగా జాయింటు కలక్టరు మాట్లాడుతు మార్చి 3 నుండి 5 వరకు జరిగే ఈ మూడు రోజుల శిక్షణా కార్యక్రమాలలో జనగణన డేటా సేకరణపై అధికారులు పూరి అవగాహన పెంచుకోవాలని పిలుపునిచ్చారు. జనగణన ప్రక్రియ పకడ్బందిగా నిర్వహించాలని, జనన గణన కార్యక్రమాన్ని ప్రతిష్మాకంగా తీసుకోవాలని, జననగణన డేటా సేకరణలో ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని అదికారులను ఆదేశించారు. అధికారులు, సిబ్బంది బాధ్యతయుతంగా పని చేసి విజయనగరం జిల్లాలో జనగణన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. జనగణన ప్రక్రియను పారదర్శకంగా, లోప రహితంగా పూర్తి చేసి విజయనగరం జిల్లాను రాష్ట్రంలో అగ్రగామిగా నిలపాలని పిలుపునిచ్చారు. శిక్షకులకు డిజిటల్ గా జన గణన కార్యక్రమంపై అవగాహన కల్పించేందుకు స్టాప్టే వేర్ ద్వారా తెలియజేయుటకు, తమ సందేహాలను నివృత్తి చేయుటకు జనగణన జాయింటు డైరక్టరు, 13 మంది ట్రైనర్స్ అందుబాటులో వున్నారని తెలిపారు. దేశ అభివృద్ధి దిశను నిర్ణయించే అత్యంత కీలక కార్యక్రమమైన భారత జనగణన 2027 "మన గణన -- మన భవిష్యత్తు" అనే నినాదంతో నిర్వహించబడుతున్న ఈ మహా యజ్ఞం దేశ ప్రగతికి దిక్సూచిగా నిలుస్తుందని జిల్లా జాయిట్ కలెక్టర్ పేర్కొన్నారు. జనగణన ద్వారా సేకరించే గణాంకాలు గ్రామ, పట్టణ, రాష్ట్ర మరియు జాతీయ స్థాయిలో అభివృద్ధి ప్రణాళికల రూపకల్పనకు పునాది వంటివన్నారు.. పాఠశాలలు, ఆసుపత్రులు, రహదారులు, తాగునీటి సదుపాయాలు వంటి మౌలిక వసతుల కల్పనకు, అలాగే సంక్షేమ పథకాలు నిజమైన అర్హులకు చేరవేయడానికి ఖచ్చితమైన గణాంకాలు అత్యవసరమని తెలిపారు. "మీరు సేకరించే ప్రతి అంకె దేశ భవిష్యత్తుకు పునాది -- ఖచ్చితమైన సమాచారం ఇద్దాం, దేశాభివృద్ధిలో భాగస్వాములవుదాం." అని తెలిపారు. జనగణన జాతీయ ప్రాముఖ్యత కలిగిన కార్యక్రమానికి శిక్షణకు గైర్హాజరు కావడం లేదా విధుల్లో నిర్లక్ష్యం వహించడం తీవ్రంగా పరిగణించబడుతుందని, మూడు రోజులు తప్పనిసరిగా అధికారులు, సిబ్బంది శిక్షణ పోందాలని జాయింటు కలక్టరు ఆదేశించారు.

జన గణన సేకరణలో ముఖ్యంశాలు: డిజిటల్ విప్లవం : ఈసారి జనాభా లెక్కలు పూర్తిగా మొబైల్ యాప్ ద్వారా సేకరించబడతాయి. ఏవీమీ మరియు నూద్పీ వెబ్ అప్లికేషన్ల వినియోగంతో డేటా సేకరణ వేగవంతం, ఖచ్చితత్వం మరియు పారదర్శకత పెరుగుతుంది.

స్వయం నమోదు: పౌరులు తమ వివరాలను ఆన్లైన్ ద్వారా స్వయంగా నమోదు చేసుకునే సౌకర్యం కల్పించబడుతుంది.

రెండు దశలు : మొదటి దశ: ఇళ్ల జాబితా సేకరణ), రెండవ దశ: జనాభా వివరాల సేకరణ డిజిటల్ నైపుణ్యం: ప్రతి ఎన్యూమరేటర్ తనకు కేటాయిం చిన లాగిన్ వివరాలతో యాప్ను సక్రమంగా నిర్వహించడం, డేటా ఎంట్రీ మరియు సర్వర్కు లింక్ చేయడం నేర్చుకోవాలి. ఆఫ్లైన్ మోడ్ వినియోగంపై స్పష్టత కలిగి ఉండాలి.

ఖచ్చితమైన నమోదు: వయస్సు, విద్యార్హత, వృత్తి, సామాజిక వర్గం, మౌలిక వసతుల వివరాలు వంటి అంశాల్లో ఎటువంటి పొరపాట్లు జరగకుండా జాగ్రత్త వహించాలి.

సమయపాలన: నిర్దేశిత గడువులోగా ప్రతి ఇంటిని సందర్శించి గృహ జాబితా పూర్తి చేయాలి. ఓవర్లాపింగ్ లేకుండా మ్యాపింగ్ సక్రమంగా నిర్వహించాలి.

డేటా గోప్యత: సేకరించిన సమాచారాన్ని బయట వ్యక్తులకు లేదా సోషల్ మీడియాలో పంచుకోవడం చట్టరీత్యా నేరం. సమాచార భద్రత విషయంలో రాజీ పడకూడదు.

శిక్షణలో ప్రధాన అంశాలు: ప్రతి ఇంటి సందర్శన -- ఎవరినీ వదలకూడదు ఖచ్చితమైన సమాచారం మాత్రమే నమోదు చేయాలి. గృహ నిర్మాణం, నీటి వనరు, మరుగుదొడ్డి, విద్యుత్, వంట ఇంధనం, ఇంటర్నెట్ సౌకర్యం వంటి 33 అంశాలపై సమగ్ర సమాచారం సేకరణ. సాంకేతిక సమస్యల పరిష్కారానికి ×ు హెల్ప్ డెస్క్ ఏర్పాటు, క్షేత్రస్థాయిలో సందేహాల నివృత్తికి ప్రత్యేక సహాయ కేంద్రం ఏర్పాటు. ఈ శిక్షణా కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి ఇ.మరళి, జనగణన జాయింటు డైరక్టరు, జనగణన ట్రైనర్లు, సి.పి.ఒ. బాలాజి, డి.ఇ.ఒ. మణిక్యం నాయుడు, సర్వే శాఖ ఎ.డి. విజయకుమార్, ఎన్.ఐ.సి. అధికారి బాలసుబ్రమణ్యం, జెడ్పి సి.ఇ.ఒ. బి.వి.సత్యనారాయణ, ఎస్.సి. కార్పోరేషన్ ఇ.డి. డి.వెంకటేశ్వరరావు, ఆర్.డి.ఒ.లు, మున్సిపల్ కమీషనర్లు, జిల్లా అదికారులు, తహసిల్దార్లు, యంపిడిఓలు, సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది పాల్గోన్నారు.

### 2. 57 కోట్ల రూపాయలతో
### అనకాపల్లి మండలం లో వివిధ అభివృద్ధి పనులకు

# శంకుస్థాపన - ప్రారంభోత్సవం

### ముఖ్య అతిథిలుగా హాజరైన అనకాపల్లి ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ, మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ



**అనకాపల్లి, మార్చి 3 (మనసు లో మాట ):** అనకాపల్లి మండలం లో పలు గ్రామాలలో మంగళవారం 2.57 కోట్ల రూపాయలతో వివిధ అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపన కార్యక్రమాలను మాజీ మంత్రి, అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ, ఏపీయుఎఫ్ఐడి కార్పొరేషన్ చైర్మన్, మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ లు చేశారు. మామిడిపాలెం లో 1 కోటి 47 లక్షల ఏబై వేల ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సమగ్ర శిక్ష నిధులతో నూతన తరగతి గదులు, కంప్యూటర్ ల్యాబ్ ఏర్పాటు చేయడం జరిగింది. అలాగే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పంచాయతీరాజ్ శాఖ, గ్రామ పంచాయతీ నిధులుతో నూతన సచివాలయం, ఎస్సీ కాలనీలో పార్కు ప్రారంభోత్సవం చేశారు. తగరంపూడి లో ఉత్తమ గ్రామ పంచాయతీ అభివృద్ధి నిధులు 1 కోటి 10 లక్షలతో అభివృద్ధి పనులలో భాగంగా కమ్యూనిటీ హాల్ కు శంకుస్థాపన కార్యక్రమం చేపట్టారు . ఈ కార్యక్రమంలో రాష్ట్ర గవర కార్పొరేషన్ చైర్మన్ మళ్ళ సురేంద్ర, మాజీ ఎమ్మెల్సీ బుద్ద నాగజగదీశ్వరరావు, డిసిఎంఎస్ చైర్మన్ కోట్ని బాలాజీ , మండల టిడిపి అధ్యక్షులు కర్రి బాబి, ప్రభుత్వ అధికారులు, పంచాయతీ రాజ్ ఏఇ, స్కూల్ ఉపాధ్యాయులు, సచివాలయ ఉద్యోగులు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక



## నర్సీపట్నం కోర్టు భవన విస్తరణకు

# రూ. 3.09 కోట్ల నిధులు మంజూరు

### స్పీకర్ అయ్యన్నపాత్రుడు కృషితో పనులకు గ్రీన్ సిగ్నల్

నర్సీపట్నం ,మార్చి 3 మనసులో మాట)
నర్సీపట్నం నియోజకవర్గ అభివృద్ధిలో భాగంగా న్యాయ వ్యవస్థ మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం భారీ నిధులను మంజూరు చేసింది. నర్సీపట్నంలోని సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) కోర్టు భవనంపై రెండో అంతస్తు నిర్మాణానికి ప్రభుత్వం పరిపాలనాపరమైన అనుమతులు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఇందుకోసం రూ. 3,09,00,000 (మూడు కోట్ల తొమ్మిది లక్షల రూపాయలు) కేటాయిస్తూ జీవో నంబర్ 1889ను విడుదల చేసింది. స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు ప్రత్యేక చొరవ చూపి, ఉన్నతాధికారులతో సంప్రదింపులు జరపడం ద్వారా ఈ నిధుల మంజూరు సాధ్యమైంది. కోర్టు భవన విస్తరణ ద్వారా న్యాయమూర్తులు, న్యాయవాదులు మరియు కక్షిదారులకు మెరుగైన వసతులు అందుబాటులోకి రానున్నాయి. నియోజకవర్గ ప్రజల చిరకాల వాంఛను నెరవేర్చిన స్పీకర్ అయ్యన్నపాత్రుడు కి స్థానిక న్యాయవాద సంఘం మరియు ప్రజలు కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు.

# 40 శాతం పనులు పూర్తి



**కోటవురట్ల (మనసులో మాట) మార్చి3:** కోటవురట్ల మండలంలో చేపట్టిన తాండవ కాలువ మరమ్మత్తు పనులు 40% పూర్తయినట్లు తాండవ ప్రాజెక్ట్ ఏఈ శ్యాం కుమార్ మంగళవారం తెలిపారు. మండలంలో 16 కిలోమీటర్ల పొడవునా తుప్పలు తొలగించి పూడిక తీత, గేట్ల మరమ్మత్తులు కోసం రూ.1.66 కోట్లు నిధులు విడుదలైనట్లు తెలిపారు. మొత్తం 21 పనులు మంజూరు కాగా ఇప్పటివరకు ఏడు పనులు పూర్తి చేశామన్నారు. మార్చి నెలాఖరులోగా అన్ని పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. అలాగే ఆక్రమణలు తొలగించాలని తహసిల్దార్ కు లేక రాసామన్నారు. వచ్చే ఖరీఫ్ సీసన్ కు తాండవ చివరి భూములకు సాగునీరు అందిస్తామన్నారు.

## రబీ సీజన్ 2025-26కు

# యూరియా సరఫరా సమృద్ధిగా ఉంది

### - జిల్లా వ్యవసాయ అధికారి వీటి రామారావు

విజయనగరం(మనసులో మాట): జిల్లా ప్రతినిధి:: మార్చ్::03:: రబీ సీజన్ 2025-26 సందర్భంగా జిల్లాలో యూరియా ఎరువు సరఫరా, అవసరాలు మరియు నిల్వలపై సమీక్ష నిర్వహించినట్లు జిల్లా వ్యవసాయ అధికారి వీటి రామారావు తెలిపారు.అక్టోబర్ నుండి మార్చి వరకు రబీ సీజన్‌కు జిల్లాలో మొత్తం యూరియా అవసరం 26,009 మెట్రిక్ టన్నులు కాగా, ప్రణాళిక 26,410 మెట్రిక్ టన్నులుగా నిర్ణయించబడింది. ఇప్పటివరకు 24,075 మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా చేయబడిందని, మార్చి నెల వరకు సుమారు 2,335 మెట్రిక్ టన్నులు సరఫరా చేయవలసి ఉందని తెలిపారు.01-03-2026 నాటికి జిల్లాలో రైతు సేవా కేంద్రాలు, ప్రైవేట్ డీలర్లు మరియు బఫర్ గోదాముల్లో కలిపి మొత్తం 5,398 మెట్రిక్ టన్నుల యూరియా నిల్వలు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. ముఖ్యంగా మార్క్‌ఫెడ్ బఫర్ గోదాముల్లో తగినంత నిల్వలు ఉంచబడినందున రబీ సీజన్‌కు ఎటువంటి యూరియా కొరత ఉండదని స్పష్టం చేశారు.నీరు అధికంగా నిల్వ ఉన్న సమయంలో యూరియా వేయడం వల్ల పోషక నష్టం జరుగుతుందని, కాబట్టి రైతులు శాస్త్రీయ పద్ధతుల్లో ఎరువుల వినియోగం చేయాలని సూచించారు. యూరియాతో పాటు ఫాస్ఫరస్, పొటాష్ ఎరువులను కూడా సమతుల మోతాదుల్లో వినియోగించడం అవసరమని తెలిపారు.కేవలం యూరియాపై ఆధారపడటం వల్ల నేల ఆరోగ్యం దెబ్బతింటుందని, మట్టిపరీక్ష ఆధారంగా ఎరువుల వినియోగం చేయడం ఉత్తమమని అన్నారు. రైతు సేవా కేంద్రాల్లో గ్రామ వ్యవసాయ సహాయకులను సంప్రదించి, పొలాల నుండి మట్టిని సేకరించి విజయనగరంలోని భూసార పరీక్షా కేంద్రానికి పంపిస్తే ఉచితంగా పరీక్షలు నిర్వహించి, పంటల వారీగా ఎరువుల సిఫార్సులు అందజేయబడతాయని వివరించారు.రైతులకు అవసరమైన ఎరువులు సమయానికి అందించేందుకు వ్యవసాయ శాఖ, మార్క్‌ఫెడ్ మరియు సహకార సంఘాల ద్వారా నిరంతర పర్యవేక్షణ కొనసాగుతోందని తెలిపారు. ప్రస్తుతం జిల్లాలో తగినంత యూరియా నిల్వలు ఉన్నందున రబీ సీజన్‌లో ఎటువంటి కొరత ఉండదని, అవసరానికి అనుగుణంగా సరఫరా నిరంతరం కొనసాగుతుందని చెప్పారు.రైతులు సహకరించి ఎరువులను శాస్త్రీయంగా వినియోగించాలని జిల్లా వ్యవసాయ అధికారి వీటి రామారావు కోరారు.

## సుజల స్రవంతి పథకాన్ని పోలవరం లో కలిపి

# రైతులను ఆదుకోవాలి

### - కలెక్టర్ కు వినతిపత్రం అందజేసిన బిజెపి జిల్లా అధ్యక్షుడు ద్వారపరెడ్డి, రైతులు



**అనకాపల్లి రూరల్, మార్చి 3 (మనసులో మాట):** సుజల స్రవంతి పథకాన్ని పోలవరం పథకంలో కలిపి రైతులకు న్యాయం చేయాలని కోరుతూ జిల్లా బిజెపి అధ్యక్షుడు ద్వారపురెడ్డి పరమేశ్వరరావు ప్రభుత్వాన్ని కోరారు.అనకాపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద రాష్ట్ర అధ్యక్షుడు పివిఎన్ మాధవ్ ఆదేశాల మేరకు జరిగిన జనతా వారిదిలో భాగంగా తుమ్మపాల, మూలపేట రైతులతో కలిసి బిజెపి జిల్లా అధ్యక్షులు ద్వారపురెడ్డి పరమేశ్వరరావు కలెక్టర్ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అధికారులకు వినతిపత్రం అందజేశారు. సుజల స్రవంతిలో భాగముగా కసింకోట, అనకాపల్లి, సబ్బవరం మండలాల పరిధిలో వేలాది ఎకరాలు ప్రభుత్వం సేకరించింది. సేకరించి ఐదు సంవత్సరాలు కావస్తున్న రైతులకు నిబంధన ప్రకారం, న్యాయమేనా నష్టపరిహారం అందరూ ఏదని అధికారులు దృష్టికి పరమేశ్వరరావు తీసుకు వచ్చారు. ముఖ్యంగా తుమ్మపాల, మూలపేట రెండు గ్రామాల రైతుల దగ్గర సుమారు 5 సంవత్సరముల క్రితము భూసేకరణ చేశారు. కానీ వారికి ప్రభుత్వము నుండి రావలసిన డబ్బులు అందజేయలేదు. భూమిని మాత్రము తీసుకున్నారు. గత ఐదు సంవత్సరముల నుండి ఆదాయము లేక రైతులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. రైతుల అవసరాలకు అమ్ముకొన కుండా పై భూములన్నింటినీ నిషేధిత జాబితాలో పెట్టారు. భూములు ఉన్నాయి సాగు చేసుకోవడా నికి వీలుపడట్లేదు అమ్ముకొని ఆడపిల్లలకు పెళ్లిళ్లు చేసుకోవడానికి వీలుపడట్లేదు, దీనిపై రైతు కుటుంబాలు పడుచున్న ఇబ్బందులను గమనించి బిజెపి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ద్వారా ప్రభుత్వానికి ఆర్జీ పత్రం అందిస్తూ, సుజల స్రవంతిని పోలవరంలో భాగంగా నిర్మాణం చేయాలని, అప్పుడు మాత్రమే రైతులకు కేంద్ర ప్రభుత్వం నుండి ఇప్పటి రేటు ప్రకారము అధికంగా నష్ట పరిహారం అందజేయాలని రైతుల పక్షాన బిజెపి సూచిస్తూ ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చామన్నారు. ఈ సమస్య రాష్ట్ర స్థాయిలో బిజెపి ఎంపీ, ఎమ్మెల్యేల దృష్టికి తీసుకొని వెళ్లి పరిష్కరించి, రైతులకు న్యాయం చేస్తామని బిజెపి జిల్లా అధ్యక్షులు పరమేశ్వరరావు రైతులకు హామీ ఇచ్చారు. జనతా వారధి జిల్లా కన్వీనర్ గొర్లె రామనాయుడు, జిల్లా ప్రధాన కార్యదర్శి బొడ్డేడ నాగేశ్వరరావు,జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు ఓరుగంటి నాగమణి, పీలా మురళి తదితర బిజెపి నాయకులు, రైతులు రౌతు తలుపులు, రాజు తో పాటు ఆయా గ్రామాల బాధిత రైతులు పాల్గొన్నారు.

## హుకుంపేట మండల కేంద్రంలో

# చిన్నారుల హోలీ పండగ సంబరాలు



**హుకుంపేట మార్చి 03 మనసులో మాట..** హుకుంపేట మండల కేంద్రంలో చిన్నారులు హోలీ పండగను ఉత్సాహంగా జరుపుకున్నారు. రంగుల హరివిల్లు మధ్య పిల్లలు ఆనందోత్సాహాలతో పరస్పరం రంగులు చల్లుకుంటూ స్నేహభావాన్ని పంచుకున్నారు. హోలీ పండగ అనేది భారతదేశంలో అత్యంత ప్రాచీనమైన మరియు ఆనందోత్సాహాల పండుగలలో ఒకటి. దీనిని సాధారణంగా "రంగుల పండుగ"గా పిలుస్తారు. హోలీ పండగకు పురాణ ప్రాధాన్యం ఉంది. భక్త ప్రహ్లాదుని కథతో దీనికి సంబంధం ఉంది. హిరణ్యకశిపుడు అనే రాక్షస రాజు తనను దేవుడిగా పూజించమని ఆజ్ఞాపించగా, అతని కుమారుడు ప్రహ్లాదుడు మాత్రం విష్ణుభక్తుడిగా నిలిచాడు. కోపంతో హిరణ్యకశిపుడు తన చెల్లెలు హోలిక సహాయంతో ప్రహ్లాదుడిని అగ్నిలో వేయించాడు. అయితే భక్తి శక్తితో ప్రహ్లాదుడు రక్షించబడి, హోలిక దగ్ధమైంది. ఈ సంఘటన చెడుపై మంచి విజయం సాధించిన దానికి ప్రతీకగా భావించబడుతుంది. అందుకే హోలీ ముందు రోజు "హోలిక దహనం" నిర్వహిస్తారు. హోలీ పండగ వసంత ఋతువు ఆరంభాన్ని సూచిస్తుంది. ప్రకృతి కొత్త రంగులు తొడుక్కుంటుంది. అదే విధంగా మనుషుల మధ్య ఉన్న విభేదాలు, ద్వేషాలు తొలగించి కొత్త స్నేహాలు, ప్రేమాభిమానాలు పెంపొందించుకోవాలని ఈ పండగ సందేశం ఇస్తుంది. రంగులు మన జీవితంలో ఆనందం, సమానత్వం మరియు ఐక్యతకు సంకేతాలుగా నిలుస్తాయి. చిన్నా, పెద్దా తేడా లేకుండా అందరూ కలిసి జరుపుకోవడం ఈ పండగ ప్రత్యేకత.
ప్రస్తుతం పర్యావరణ పరిరక్షణ దృష్ట్యా సహజ రంగులను ఉపయోగించడం, నీటిని వృథా చేయకుండా సంబరాలు జరుపుకోవడం అవసరం. హోలీ పండగ మనకు సంతోషం మాత్రమే కాకుండా పరస్పర గౌరవం, ప్రేమ, సహనం వంటి విలువలను కూడా నేర్పిస్తుంది.
ఈ సందర్భంగా చిన్నారులు సురక్షితంగా, సహజ రంగులతో హోలీ జరుపుకుని ఆనందాన్ని పంచుకోవాలని పెద్దలు ఆకాంక్షించారు. హోలీ పండగ అందరి జీవితాల్లో రంగుల కాంతులు నింపాలని కోరుకుంటూ... హ్యాపీ హోలీ!

# అంగన్వాడీ కార్యకర్తల అక్రమ అరెస్టులకు నిరస నగా ర్యాలీ

### - అడ్డురోడ్డులో నిరసన చేపట్టిన నాలుగు మండలాల అంగన్వాడీ వర్కర్లు - ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు




**ఎస్. రాయవరం, మార్చి3,(మనసులో మాట):** అంగన్వాడీ కార్యకర్తలకు కనీస వేతనం రూ.26 వేలు అమలు చేయాలని, సమ్మె కాలంలో ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలనికోరుతూ విజయవాడకు వెళ్లిన అంగన్ వాడి కార్యకర్తలను చర్చలకు ఆహ్వానిస్తామని నమ్మబలికి, అక్రమంగా అరెస్ట్ చేయడాన్ని స్థానిక అంగన్ వాడి వర్కర్లు, సి ఐటియు నాయకులు తీవ్రంగా ఖండించారు. పాయకరావుపేట నియోజకవర్గంలోని ఎస్. రాయవరం, నక్కపల్లి, పాయకరావుపేట, కోట ఉరట్ల మండలాలుకుచెందిన అంగన్వాడీ వర్కర్లు మంగళవారం ఎస్. రాయవరం మండలం అడ్డురోడ్డు జంక్షన్ వద్ద అందోళన చేపట్టారు.అంగన్వాడీ కార్యకర్తల పట్ల ప్రభుత్వ ద్వేషపూరిత వైఖరి ప్రజాస్వామ్యానికి విరుద్ధమని అడ్డరోడ్డు ఫ్లైఓవర్ బ్రిడ్జి వద్ద బైఠాయించి నినాదాలుచేసారు. అనంతరం ర్యాలీగా బయలుదేరి, ఆంజనేయస్వామి గుడి వద్ద నాలుగు రోడ్ల జంక్షన్‌లో అంగన్వాడీ కార్యకర్తలు సిఐటియు ఆధ్వర్యంలో భారీ ఎత్తున మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎం. రాజేష్ మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. అంగన్వాడీ కార్యకర్తలకు కనీస వేతనం రూ.26,000 చెల్లించడంతో పాటు సుప్రీంకోర్టు తీర్పును అమలు చేయాలని, వారిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని ఆయన స్పష్టం చేశారు. హామీలను అమలు చేయకుండా అక్రమ అరెస్టులకు పాల్పడటం అత్యంత దుర్మార్గమన్నారు. ఐకెపి రాష్ట్ర అధ్యక్షురాలు రూపా దేవి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీ కార్యకర్తల పోరాటానికి సంపూర్ణ మద్దతు తెలుపుతున్నామని, వారి న్యాయమైన డిమాండ్ల సాధన వరకు అండగా ఉంటామని తెలిపారు. ప్రభుత్వం వెంటనే చర్చలు జరిపి సమస్యను పరిష్కరించాలని ఆమె కోరారు. అంగన్వాడీ కార్యకర్తలపై కేసులు నమోదు చేయడం, అరెస్టులు చేయడం వంటి చర్యలను వెంటనే విరమించు కోవాలని, వారి న్యాయమైన డిమాండ్లను తక్షణమే అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు.
ఈ కార్యక్రమంలో అంగన్వాడి నాయకురాలు చిన్నమ్మలు, రవణమ్మ, తులసి, లక్ష్మీరాజ్యం, సత్య తదితరులు పాల్గొన్నారు.



# యువత రాజకీయాల్లోకి రావాలి!

### - జనసేన నాయకులు అవనాపు విక్రమ్



**విజయనగరం (మనసులో మాట) జిల్లా ప్రతినిధి మార్చ్ 03 :** విజయనగరం అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని 17వ డివిజన్ లో మంగళవారం జనసేన పార్టీ చేపట్టిన ఉద్యమి సభ్యత్వ నమోదు కార్యక్రమంలో అవనాపు విక్రమ్ గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనసేన అధినేత ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు గౌ.శ్రీ కొణిదల పవన్ కళ్యాణ్ గారు రెండు కోట్ల రూపాయలు మెంబర్షిప్ కోసం విరాళంగా ఇచ్చి, గత నెల 15వ తేదీన సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారని అన్నారు. ఉద్యమిగా జనసేన పార్టీ లో చేరినట్లయితే సమాజంలో గౌరవం, నాయకత్వ లక్షణాలు కలగడంతో పాటు ప్రమాదవశాత్తు నష్టం జరిగితే ఆ నష్టాన్ని బర్తి చేసేందుకు భీమా ఉపయోగపడుతుందన్నారు. ప్రజా సమస్యల పట్ల పోరాటమే ఉద్యమి ఉద్దేశ్యమని, మీ ప్రాంతాల్లో సమస్యలు ఉంటే జనసైనికులయిన ఉద్యమిలకు తెలియజేసినట్లయితే ఆ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. మహిళలంతా ముందుకొచ్చి ఉద్యమి సభ్యత్వాన్ని తీసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. జనసేన పార్టీ నిబద్ధత తో పనిచేస్తుందని, పవన్ కళ్యాణ్ గారు ఉత్తమ ఆశయాలతో పార్టీని ముందుకు తీసుకెళు తున్నారని చెప్పారు. అటువంటి గొప్ప వ్యక్తి నాయకత్వంలో పనిచేయడం గర్వంగా ఉందని అన్నారు. మహిళలు, యువత ఎక్కువగా ఉద్యమి మెంబర్షిప్ లను తీసుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించి త్వరితగతిన వాటిని పరిష్కరించేందుకు చర్యలు తీసుకున్నారు. కార్యక్రమంలో జనసేన నాయకులు కంటుభుక్త సతీష్, గొలగాన సంతోష్, తాలాడ శేఖర్, కోరాడ చందు, వియ్యపు ప్రశాంత్, నూనెల సంతోష్, బోణీ దుర్గా ప్రసాద్, బోణీ ఆర్య, దమ్ము ప్రదీప్, రొట్ట వంశీ, రొట్ట దిలీప్, గురునాథ్, దమ్ము రవితేజ, రొట్ట చంద్ర, అప్పారావు, కోరాడ గౌతమ్, కొండ్రు గౌతమ్, గోవింద్, బోణీ బుజ్జి, హంస ఎల్లారావు, వీరమహిళలు కోరాడ లీలమణి,కోరాడ శ్రావణి, కోరాడ అరుణ, వియ్యపు విజయలక్ష్మి, గండ్రెడ్డి కళావతి, రొట్ట నాగలక్ష్మి, లక్కిడపు ప్రియ, హంస భూదేవి, బోణీ దుర్గ మరియు సాధక్ లు, జనసేన నాయకులు, కార్యకర్తలు, జనసైనికులు పాల్గొన్నారు.




## సి.పి.ఆర్ చేసే విధానం

# వీడియో పాట ఆవిష్కరణ

**విజయనగరం (మనసులోమాట... జిల్లా ప్రతినిధి) మార్చ్ 03:** రోటరీ దశిగి పేర్రాజు మ్యూజిక్ అకాడమీ నిర్వహణలో ప్రఖ్యాత చిన్నపిల్లల వైద్యులు డాక్టర్ డి వి శ్రీకాంత్ సమర్పించిన సి.పి.ఆర్ ఏ విధంగా చేసి ప్రాణాలను కాపాడవచ్చో దృశ్యశ్రవణ రూపంలో ఒక పాట రూపొందించి మంగళవారం కొత్తగ్రహారం లో గల రోటరీ క్లబ్ ఆఫ్ విజయనగరం లో రోటరీ పూర్వ గవర్నర్ డాక్టర్ ఎం.వెంకటేశ్వర రావు, రోటరీ అధ్యక్ష కార్యదర్శులు బి.శ్రీనివాస్ రావు, డా.బి.రాధికారాణి రోటేరియన్ల సమక్షంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రీకాంత్ మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరముల నుండి ఈ సిపిఆర్ మీద అనేక చోట్ల అవగాహన చేస్తూ వస్తున్నానని, అవగాహన తరగతులు నిర్వహిస్తున్నామని దీనిని చేసే విధానం నేటి యువత, విద్యార్థులకు, పెద్దలకు ఎంతో అవసరముందని, ప్రతీ ఒక్కరూ దీనిని చూసి నేర్చుకుంటే ఆపద సమయాల్లో చాలా ఉపయోగపడుతుందని ఆ స్ఫూర్తితో ఈ పాటను అకాడమీ తరపున రూపొందించామని తెలియజేశారు. ప్రిన్సిపాల్ డాక్టర్ మండపాక రవి, ఎన్.పి.శారద గానం చేయగా రవికుమార్ ఆడియోని, భరద్వాజుల చక్రవర్తి, మున్నా వీడియోని సమకూర్చగా పాటని డాక్టర్ డివి శ్రీకాంత్, డాక్టర్ తెన్నేటి సుబ్బారావు రచించగా దీనిని డాక్టర్ శ్రీకాంత్ అందరికీ అర్థమైన రీతిలో దీనిని ప్రదర్శించారు. రోటీరియన్లు, ప్రముఖులు పాల్గొన్నారు.

# మహిళా చట్టాలపై పోలీసుల అవగాహన



**నర్సీపట్నం రూరల్, మార్చి 3, ( మనసులో మాట) :** మహిళా దినోత్సవంకు సంబంధించి నిర్వహిస్తున్న వారోత్సవాల సందర్భంగా జిల్లా ఎస్పీ, నర్సీపట్నం డి.ఎస్.పి ఆదేశాలతో పట్టణంలోని శివపురం బాలికల వసతి గృహంలో పట్టణ పోలీసులు మహిళల భద్రతా చట్టాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ సీఐ షేక్ గఫూర్ మాట్లాడుతూ, ఉన్నతాధికారుల ఆదేశాలతో మహిళల భద్రత- సాధికారతపై మహిళలకు అవగాహన కల్పించమన్నారు. డయల్ 112, అత్యవసర సేవలు, షీ టీమ్స్, శక్తి యాప్, తదితర మహిళల రక్షణకు సంబంధించిన చట్టాలపై విస్తృత అవగాహన కల్పించామన్నారు. మహిళలకు ఎటువంటి వేధింపులు సమస్యలు ఎదురైనా వెంటనే పోలీసులు సంప్రదించాలని ఆయన సూచించారు. పట్టణ ఎస్ఐ జి ఉమామహేశ్వరరావు, సిబ్బంది పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీలకు ఇచ్చిన హామీలు

# తక్షణమే అమలు చేయాలి

### అంగన్వాడీల నిరసనకు కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతు




**అరకులోయ, మార్చి మూడు (మనసులో మాట):** కూటమి ప్రభుత్వం అంగన్వాడీలకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని నిరసన చేస్తున్న యూనియన్ నాయకులను అరెస్టు చేయడందుర్మార్గ చర్య అని వారిని వెంటనే విడుదల చేయాలని ఆదివాసి కాంగ్రెస్ రాష్ట్ర కోఆర్డినేటర్ తెలగంజి సోమేశ్వరరావు అన్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లా అరకులోయ నియోజకవర్గం మంగళవారం అరకులోయ మండల కేంద్రంలో అంగన్వాడిలు చేపట్టిన నిరసన కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతు ప్రకటించింది. ఈ సందర్భంగా ఆదివాసి కాంగ్రెస్ రాష్ట్ర కోఆర్డినేటర్ తెలగంజి సోమేశ్వరరావు మాట్లాడుతూ, అంగన్వాడి టీచర్లు మరియు హెల్పర్లు చేస్తున్న న్యాయబద్ధమైన డిమాండ్లను ప్రభుత్వంతక్షణమేపరిష్కరించాలని గట్టిగా ఆయన డిమాండ్ చేశారు.సమాన పనికి సమాన వేతనంగా నెలకు26వేల రూపాయలుఇవ్వాలన్నారు. అంగన్వాడీలు చేస్తున్న డిమాండ్ న్యాయబద్ధంగా ఉందన్నారు.. అంగన్వాడిలపై యాప్ ద్వారా అధిక డేటా నమోదు చేయాలని ఒత్తిడి చేయడం వల్ల అంగన్వాడీలు మానసికంగా వేదనకు గురవుతున్నారని అంతేకాకుండా ఆరోగ్యపరమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సామెతగా రావు ఆవేదన వ్యక్తం చేశారు. నిరసనలు చేస్తున్న అంగన్వాడి యూనియన్ నాయకులను అర్ధరాత్రి సమయములుఅరెస్టు చేయడం అత్యంత దుర్మార్గమైన చర్యగా ఆయన ఖండించారు. అరెస్టు చేసిన వారిని బేషరతుగా తక్షణమే విడుదల చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్య బద్ధంగా కార్మికులహక్కుల కోసం శాంతియుతంగా పోరాడుతున్న అంగన్వాడి మహిళా ఉద్యోగులను బెదిరించడం సరికాదనిఆయనహెచ్చరించారు.
రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి అంగన్వాడీల జీతాల పెంపు విషయంలో ప్రభుత్వం వద్ద నిధులు లేవని చెప్పడం విచిత్రంగా ఉందన్నారు. మంత్రులు, ఎమ్మెల్యేలు విదేశీ పర్యటనలకు నిధులు ఖర్చు చేస్తుండగా, మరోవైపు అంగన్వాడి సిబ్బందికి న్యాయమైన వేతనం ఇవ్వడంలో వెనుకంజ వేయడం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు.గత ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ప్రస్తుతకూటమి ప్రభుత్వం అంగన్వాడీలకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని ఆయన పేర్కొన్నారు. అంగన్వాడీలు చేస్తున్న నిరసన కార్యక్రమానికి రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ తరపున సంపూర్ణ మద్దతు ఉంటుందని రాబోయే రోజుల్లో అంగన్వాడీలు నిర్వహించే ఎటువంటి ప్రభుత్వ వ్యతిరేక కార్యక్రమాలను మద్దతుగా నిలుస్తూ అంగన్వాడీలకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో అరకులోయ మండల ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధిలోని అంగన్వాడి కార్యకర్తలు, ఆయా అంగన్వాడి కేంద్రాలకు చెందిన కార్యకర్తలు ఆయాలు పాల్గొన్నారు.

మనసులో మాట KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక



## రోలుగుంటలో లేగదూడల మెగా ప్రదర్శన..

### ఆడపిల్లలు పుట్టించే వీర్యనాళికలపై అవగాహన



**రోలుగుంట మనసులో మాట, మార్చి – 03.** అనకాపల్లి జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ, విశాఖ డైరీ సౌజన్యంతో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో రోలుగుంటలో మంగళవారం లేగదూడల మెగా ప్రదర్శన జరిగింది. పశు వైద్యాధికారి డాక్టర్ నూకేశ్వరరావు పర్యవేక్షణలో స్థానిక గోపాలమిత్ర రాజు కార్యక్రమాన్ని శ్రీనివాసరావు, ఆధ్వర్యంలో ఈ ఎంపీపీ యర్రంశెట్టి ఉపసంచాలకులు డా.చంద్రశేఖర్, జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ కార్యనిర్వహణ అధికారి డాక్టర్ సజ్జ శ్రీనివాసరావు నోడల్ ఆఫీసర్ డాక్టర్ సౌజన్య ప్రారంభించారు.ఏడీలు డాక్టర్ పుష్ప, డాక్టర్ రాంబాబు, చంద్రమౌళి, నరసింహారావు, పంచాద చంద్ర, రుత్తల శ్రీనివాసరావు, పశు వైద్యాధికారులు డాక్టర్ సురేష్, డాక్టర్ నరేష్, డా.దుర్గాప్రసాద్, డా. పుష్ప, డాక్టర్ బాలతేజ, డాక్టర్ దమయంతి, డాక్టర్ హరిప్రియలు, స్థానిక నాయకులు పాల్గొన్నారు. ఆడపెయ్యిలు పుట్టించే లింగ నిర్ధారిత వీర్యనాళికల వాడకంపై పాడిరైతులకు ప్రత్యక్ష అవగాహన కల్పించేందుకు మేలుజాతి లేగదూడల ప్రదర్శన ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో జెర్సీ, హెచ్ఎఫ్, ముర్రా, ఒంగోలు, గిర్ వంటి వివిధ జాతులకు చెందిన 122 పెయ్యలు ప్రదర్శించారు. ఆడపెయ్యలు పుట్టించే వీర్యనాళికలతో పుట్టిన రెండు పెయ్యలు, దేశీయ గిర్ జాతి పెయ్య ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. జాతి లక్షణాలు, వయసుకు తగిన బరువు, ఆరోగ్య లక్షణాల ఆధారంగా మూడు బహుమతులు ప్రదేశించారు; ముర్రా జాతి గేదె పెయ్య ఎంపికైంది.డా.పెట్ల నరేష్ మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను ఉపయోగించుకొని పాడిరైతులు లాభాలు పొందాలని సూచించారు. చెట్టుపల్లి పశు వైద్యాధికారి డాక్టర్ పుష్ప లేగదూడల పెంపకం, యాజమాన్యంపై అవగాహన కల్పించగా, డాక్టర్ నూకేశ్వరరావు ఆడపిల్లలు పుట్టించే కృత్రిమ గర్భధారణ వీర్యనాళికల సాంకేతికత, సక్రమ వాడకంపై వివరించారు.ప్రదర్శనలో పాల్గొన్న అన్ని లేగదూడలకు బలవర్ధక మందులు, నట్టల నివారణ మందు, మినరల్ మిక్సర్ ఉచితంగా అందజేశారు. రెండు మండలాల సిబ్బంది, 78 మంది పాడిరైతులు పాల్గొన్న ఈ కార్యక్రమ నిర్వహణకు సహకరించిన గ్రామస్తులు, నాయకులకు నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు.

### అత్యంత వైభవం గా శ్రీ భోగలింగేశ్వర స్వామి

## వార్షిక కళ్యాణోత్సవ వేడుకలు





**అనకాపల్లి, మార్చి 3 (మనసు లో మాట ):** అనకాపల్లి గవరపాలెం లోని శ్రీ సర్వకామదాంబ సమేత స్వయం భూ భోగలింగేశ్వర స్వామి వార్షిక కళ్యాణ మహోత్సవం అత్యంత వైభవం గానిర్వహించారు. స్వామి వారి దేవస్థాన బేడా మండపం లో శ్రీ సర్వకామదాంబ సమేత శ్రీ భోగలింగేశ్వరస్వామి వార్షిక కళ్యాణ మహోత్సవం వేదపండితుల మంత్రోచ్చరణలతో ఘనంగా జరిగింది. ముందుగా ధ్వజారోహణం, భేరి పూజ, పాణిగ్రహణం, అనంతరం శ్రీ స్వామివారి కళ్యాణ మహోత్సవం నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు పేరూరి చిన్ని స్వామి ఆధ్వర్యంలో శైవాగమ పండితులు కొత్తలంక పల్లంరాజు శర్మ, శైవాగమ ప్రవచన కిశోర బిరుదాంకితులు ఎలమంచిలి శ్రీనివాస్ శర్మ, ఏడిద నాగేంద్ర శర్మ, పూజ్యం సాయి సందీప్ శర్మ, చాడా శేష్ కుమార్,పేరూరి సాత్విక్ పండితుల ఆధ్వర్యంలో పార్వతీ పరమేశ్వరుల కళ్యాణ మహోత్సవం దిగ్విజయంగా జరిపించారు. ఈ మహోత్సవ కార్యక్రమాలలో దేవస్థాన ఛైర్మెన్ కాండ్రేగుల సత్యనారాయణ, మాజీ ఎమ్మెల్సీ బుద్ధ నాగ జగదీశ్వరరావు,ధర్మకర్తలు మద్దాల నారాయణరావు, పెంటకోట అనూష గణేశ్వరరావు, ఎలమంచిలి బంగారాజు దంపతులు, రాపేటి లీల నాగ సంతోష్, కొట్ర హరి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.ఈ సందర్బంగా దేవస్థాన ఛైర్మెన్ సత్యనారాయణ మాట్లాడుతూ స్వామివారి కల్యాణోత్సవానికి భూరి విరాళ దాత శ్రీ గౌరీ పిఎసిఎస్ అధ్యక్షులు కర్రి మహాలక్ష్మినాయుడు స్వామివారికి పుష్పాలంకరణ కు, కళ్యాణం పట్టు వస్త్రాలు, భక్తులకు అల్పాహార విందు మహాలక్ష్మి నాయుడు దంపతులు ఏర్పాటు చేసినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఇదిలావుంటే దేవస్థాన ఛైర్మన్ సత్యనారాయణ స్వామివారి కి పట్టు వస్త్రాలు, తలంబ్రాలు సమర్పించారు. అలాగే ప్రముఖ వైద్యులు డాక్టర్ మల్ల బెనర్జీ దంపతులు పట్టు వస్త్రాలు సమర్పించారు. పట్టణ ప్రముఖులు కోలపర్తి కన్నబాబు, బుద్ధ మురళి, తాతారావు, కర్రీ సన్యాసినాయుడు, బొడ్డేడ రామ సత్యనారాయణ, కాండ్రేగుల శ్రీరామ్ దంపతులు స్వామిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమాలు ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ బి. మురళీకృష్ణ పర్యవేక్షణలో నిర్వహించడం జరిగింది. ఘనంగా దేమునిగుమ్మం శ్రీ వెంకటేశ్వరస్వామి కళ్యాణ మహోత్సవం అనకాపల్లి దేమునిగుమ్మం శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో ఫాల్గుణ శుద్ధ ఏకాదశి పర్వదినాన స్వామివారి వార్షిక కళ్యాణ మహోత్సవంలో భాగంగా మంగళవారం దేవాలయ ప్రధాన అర్చకులు పులకండం విజయబాబు, పులకండం గిరిబాబు ఆధ్వర్యంలో ఉదయం స్వామివారికి సుప్రభాత సేవ, హోమం, పూర్ణాహౌతి, ధ్వజావరోహణం,స్వామివారి బేడ సేవ , గీతా పారాయణం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ చైర్మన్ బొలిశెట్టి శ్రీనివాసరావు, కార్యానిర్వహణ అధికారి కె చంద్రతేజ, అర్చకులు పులకండం ప్రసాద్ బాబు, పులకండం రాజేష్, ట్రస్ట్ బోర్డ్ సభ్యులు గోళి మురళి, సిహెచ్ నూకరాజు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

### బూర్జ పంచాయతీ మజ్జివలస

## హైడ్రో పవర్ ప్రాజెక్టుపై ఆవేదన

### మాజీ ముఖ్యమంత్రి జగన్ సమాధానం చెప్పాలి - బాధిత ప్రజలు

### -హైడ్రో పవర్ ప్రాజెక్ట్ బాధిత గ్రామస్తులు గతంలో హుకుంపేట లో రోడ్డెక్కిన చలనచిత్రం.



**హుకుంపేట మార్చి 03 మనసులో మాట..** హుకుంపేట మండలం బూర్జ పంచాయతీ పరిధిలోని మజ్జివలస ప్రాంతంల ప్రతిపాదించిన హైడ్రో పవర్ ప్రాజెక్టుపై స్థానిక గిరిజన ప్రజలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రాజెక్టుకు సంబంధించిన ఒప్పందం, జీవో తీసుకొచ్చినప్పుడు గిరిజనుల జీవనాధారాలు, వారి భూములు, అడవులు మరియు సంస్కృతి నాశనం అవుతాయని ఎందుకు ఆలోచించలేదని మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సమాధానం చెప్పాలని బూర్జ పంచాయతీ హైడ్రో పవర్ ప్రాజెక్టు పోరాట వ్యతిరేక కమిటీ వారు డిమాండ్ చేశారు. అరకులో నేడు పర్యటనలో భాగంగా హైడ్రో పవర్ ప్రాజెక్టు సంబంధించింది గిరిజనులతో మాట్లాడాలని వారు డిమాండ్ చేస్తున్నారు. ఈ ప్రాజెక్టు అమలు వల్ల వందలాది గిరిజన కుటుంబాలు స్థలచ్యుతులయ్యే ప్రమాదం ఉందని, తమ సాగుభూములు, పంటలు, పశువుల మేతభూములు నీటిమునిగే అవకాశం ఉందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేశారు. తరతరాలుగా నివసిస్తూ వస్తున్న తమ గ్రామాలు నిర్వాసితుల గ్రామాలుగా మారిపోతే తమ జీవితం ఏ దిశలో సాగుతుందో తెలియదని వాపోయారు. గిరిజన ప్రాంతాల్లో అభివృద్ధి పేరుతో చేపట్టే ప్రాజెక్టులు స్థానికుల అభిప్రాయాలు, గ్రామ సభల ఆమోదం తీసుకోకుండా అమలు చేయడం సరికాదని వారు పేర్కొన్నారు. రాజ్యాంగంలోని పీఈఎస్ఏ చట్టం, అరణ్య హక్కుల చట్టం ప్రకారం గిరిజనుల హక్కులను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని గుర్తుచేశారు. ప్రాజెక్టు వల్ల కలిగే లాభ నష్టాలను పారదర్శకంగా వెల్లడించాలని, గిరిజనుల జీవన భద్రతకు స్పష్టమైన హామీ ఇవ్వాలని ప్రజలు కోరుతున్నారు. అభివృద్ధి అవసరమే అయినా, అది గిరిజనుల బతుకులను బలి తీసుకునే విధంగా ఉండకూడదని స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఈ అంశంపై స్పష్టమైన సమాధానం ఇవ్వాలని, గిరిజనుల హక్కులను కాపాడే చర్యలు తీసుకోవాలని బాధిత బూర్జ పంచాయతీ హైడ్రో పవర్ ప్రాజెక్టు పోరాట వ్యతిరేక కమిటీ ప్రజలు విజ్ఞప్తి చేశారు.



### పెద్ద గుమ్మూలూరులో నూకాంబికా విగ్రహ ప్రతిష్ఠ సందర్భంగా

## తిరువీధీ ఊరేగింపు



**ఎస్. రాయవరం, మార్చి3,(మనసులో మాట):** ఎస్. రాయవరం మండలం పెద్దగుమ్మూలూరు గ్రామంలో ఈ నెల 5వతేదీన శ్రీనూకాంబికా, మరిడిమాంబ నూతన ఆలయాలు పునర్నిర్మాణం సందర్భంగా జరగునున్న అమ్మవారి విగ్రహాప్రతిష్ఠా మహోత్సవం సందర్భంగా అమ్మవారి విగ్రహాలను మంగళవారం ఉదయంగ్రామంలో తిరువీధి ఊరేగింపు నిర్వహించారు. పెద్దగుమ్మూలూరు,తిమ్మాపురం గ్రామాల్లో మహిళలు కలశాలుతో భారీఎత్తున ఊరేగింపునిర్వహించారు. ఈ కార్యక్రమం లో పెద్ద సంఖ్యలో గ్రామస్తులు, మహిళలుపాల్గొన్నారు. దీనితో గ్రామంఅంతా అధ్యాత్మిక శోభ సంతరించుకుంది.మేళతాశలు, కోలాటాలు, తప్పెడుగుళ్ళతో అమ్మవారి విగ్రహా ఊరేగింపునిర్వహించారు. దీనిలో భాగంగా 4 వతేదీ బుధవారం ఉదయం నుండి ప్రతిష్ఠా సంకల్పం, గణపతి పూజ, పంచగవ్యప్రసాన, క్షీరాధివాసం, హోమములు నిర్వహిస్తారని, 5 వతేదీ గురువారం విగ్రహా ప్రతిష్ఠ, ప్రాణ ప్రతిష్ఠ, శిఖర ప్రతిష్ఠ, అమ్మవారి దర్శనం, కుంభాభిషేకం నిర్వహించనున్నట్లు ఆలయకమిటీ చైర్మన్ యేజర్ల వినోద్ రాజు తెలిపారు. అనంతరం భారీ ఎత్తున అన్న సమారాధన, బాణాసంచా వెలిగింపు, సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటుచేసినట్లు తెలిపారు. ఈకార్యక్రమం లో గ్రామపెద్దలుతో పాటు స్థానికులు పాల్గొన్నారు.

### ఇంటిపన్నులువసూలు సమయంలో ప్రజలుతో

## మర్యాదపూర్వకంగా వ్యవహరించాలి



**ఎస్. రాయవరం, మార్చి 3,(మనసులో మాట):** ప్రజలు ఇంటివద్ద ఉన్న సమయంలో పంచాయితీ కార్యదర్శులు ఇంటిపన్నులు వసూలు చేయాలని, ఈ నెల 15వతేదీనాటికి నూరుశాతం పన్నులు వసూలుచేయాలని డిప్యూటీ ఎంపిడి ఓ బంగారుసత్యనారాయణ సూచించారు. మంగళవారం మండలంలోని దార్లపూడి, ఎస్. రాయవరం, తిమ్మాపురం, పెద్ద గుమ్మూలూరు వాకపాడు, గుడివాడ గ్రామాల్లో ఇంటిపన్నులువసూలు లో పాల్గొన్నారు. ఎస్.రాయవరం. ఈ రోజు మండలంలోని దార్లపూడి.. చిన గుమ్ములూరు.. పెద గుమ్ము లూరు..తిమ్మాపురం.. వాకపాడు..గుడివాడ.. ఎస్. రాయవరం గ్రామ పంచాయతీలలో జరుగుతున్న ఇంటి పన్నులు వసూలు ప్రక్రియలో డిప్యూటీ ఎంపిడిఓ బంగారు సత్యనారాయణ పాల్గొన్నారు. ఇంటి పన్నులు వసూలు చేసే క్రమంలో ప్రజలతో మర్యాద పూర్వకంగా వ్యవహరించాలని సిబ్బందికి డిప్యూటీ ఎంపిడిఓ సూచించారు. మంగళ వారం మండలంలోని వివిధ పంచాయతీల నుండి సుమారు రెండు లక్షల ఎనబై ఆరు వేల రూపాయలు వసూలు అయినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శిలు జోగా నరేష్, ప్రసాద్, నాగ ప్రభు,నాగ రాజు,శ్రీనివాస రావు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీల అక్రమ అరెస్ట్ లపై ఆందోళన

### అనకాపల్లి నాలుగు రోడ్ ల కూడలిలో మానవహారం, భారీ నిరసన ర్యాలీ






**అనకాపల్లి, మార్చి 3 (మనసు లో మాట) :** అంగన్వాడీ ఉద్యోగుల సమస్యల పరిష్కారాని కై విజయవాడలో మహా ధర్నా కు హాజరైన అంగన్వాడీలను అక్రమ అరెస్టులకు పూనుకొని వివిధ పోలీస్ స్టేషన్లో నిర్బంధించడాన్ని నిరసిస్తూ మంగళవారం అనకాపల్లిలో ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) . అనంతరం నెహ్రూ చౌక్ జంక్షన్ లో అరగంటకు పైగా మానవహారం జరిపి నిరసన సభ ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ చేపట్టారు. ఈ నిరసన ర్యాలీ అనకాపల్లి సిఐటియు కార్యాలయం నుంచి నెహ్రూ చౌక్ జంక్షన్ వరకు జరిపారు నిర్వహించడం జరిగింది. ట్రాఫిక్ స్తంభించింది. అంగన్వాడిల నినాదాలుతో ఆ ప్రాంతమంతా మారుమోగింది. భగభగ మండే సూర్యుని చూడు అంగన్వాడి పోరాటం చూడు, కనీస వేతనాలు 26,000 ఇవ్వాలని, అరెస్టు చేసిన వాళ్ళను వెంటనే విడుదల చేసి సమ్మె ఒప్పందాలను అమలు చేయాలని పెద్ద ఎత్తున నినదించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు వి.వి శ్రీనివాసరావు మాట్లాడుతూ గతంలో 42 రోజుల సమ్మె కాలంలో ఇచ్చిన హామీ మేరకు వేతనాలు పెంపుతుల పై కూటమి ప్రభుత్వం 19 నెలలు గడిచిన ఎటువంటి నిర్ణయం చేయకపోవడంతోనే అంగన్వాడీలు రోడ్డు ఎక్కాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. గత ఆరు సంవత్సరాలు గా ధరల పెరుగుతున్న కనీస వేతనాలు లేక అలమటిస్తున్న అంగన్వాడీల పట్ల కూటమి ప్రభుత్వం ఈ విధంగా నిర్బంధాన్ని ప్రయోగించి ఉద్యమాలు అనచాలని చూస్తే గత ప్రభుత్వాలకు పట్టిన గతే కూటమి ప్రభుత్వానికి కూడా పడుతుందని హెచ్చరించారు. అంగన్వాడీలు కనీస వేతనం 26000 అమలు చేయాలని, సమ్మె కాల ఒప్పందాలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేదంటే భవిష్యత్తులో ఆందోళనను తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడి యూనియన్స్ తో చర్చించి సమస్య లు పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గంటా శ్రీరామ్, అంగన్వాడి యూనియన్ జిల్లా నాయకులు కే. కాసులమ్మ, ఆదారి రామలక్ష్మి, ఐద్వా మహిళా సంఘం జిల్లా కార్యదర్శి డి.డి వరలక్ష్మి లు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు దాకారపు శ్రీనివాసరావు, అనకాపల్లి ప్రాజెక్ట్ నాయకులు కే ఉమా నారాయణమ్మ, కే పార్వతి, పుష్ప, ఝాన్సీ రాణి, ఎస్ వరలక్ష్మి, కే దేవి, అంజలి, రామలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

### కేతుగ్రస్త చంద్రగ్రహణం

## కారణంగా ఆలయం మూసివేత



**నక్కపల్లి మార్చి 3 మనసులో మాట..** అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలం ఉపమాక గ్రామంలో గరుడాద్రి పర్వతంపై స్వయం వ్యక్తం గా వేంచేసియున్న తిరుమల తిరుపతి దేవస్థానం వారి అనుబంధ దేవాలయమైన శ్రీ కల్కి వెంకటేశ్వర స్వామి వారి ఆలయం కేతుగ్రస్త చంద్రగ్రహణం కారణంగా మంగళవారం మధ్యాహ్నం 12 గంటలకు ఆలయాన్ని మూసివేయడం జరిగింది. స్వామివారి వార్షిక తిరు కళ్యాణ మహోత్సవములు ఉన్నప్పటికీ చంద్రగ్రహణ కారణంగా మధ్యాహ్నం 12 గంటలకు ఆలయాన్ని మూసివేసి తిరిగి రాత్రి 8 గంటలకు తెరవడం జరుగుతుందని ప్రధానార్చకుడు గొట్టుముక్కల వరప్రసాదాచార్యులు చెప్పారు. ఆలయం తెరిచిన తర్వాత శుద్ధి పుణ్యాహవాచన కార్యక్రమం నిర్వహించి తర్వాత వార్షిక కళ్యాణోత్సవంలో భాగంగా డోలా ఉత్సవము / (అద్దపు సేవ) అనంతరము రథోత్సవము చోర సంవాదము తదుపరి ఆలయంలో లక్ష్మీ సంవాదం నిత్య సేవా కాలములు యధావిధిగా నిర్వహించడం జరుగుతుందని ఆయన చెప్పారు.

## రైతు కంట కన్నీరు.. రోడ్డుపై టమాటా పారబోత

- గిట్టుబాటు ధర కల్పించి ప్రభుత్వమే కొనుగోలు చేయాలని రైతుల డిమాండ్
- దేవరాపల్లి మార్కెట్లో కిలో రూపాయి నుంచి రెండు రూపాయలు మాత్రమే
- దళారుల హవాతో రైతులకు కష్టాలు
- మార్కెట్లో నిరసన తెలిపిన రైతులు



**దేవరాపల్లి, మార్చి 3, (మనసులో మాట) :** మండల కేంద్రంలోని హోల్సేల్ కూరగాయల మార్కెట్లో పండించిన పంటకు కనీసం మద్దతు ధర లేక టమాటా రైతులు కంటతడి పెడుతున్నారు. టమాటాకు ధర లేకపోవడంతో రైతులు మంగళవారం రోడ్లపై టమాటాలు పారబోసి నిరసన వ్యక్తం చేశారు. మొన్న రైవాడ కాలువలో, నిన్న రోడ్లపై టమోటాలు పారబోసి గిట్టుబాటు ధర కల్పించి ప్రభుత్వమే కొనుగోలు చేయాలని రైతులు డిమాండ్ చేశారు. స్థానిక మార్కెట్లో కోల్డ్ స్టోరేజ్ నిర్మించకపోవడంతో దళారుల చెప్పిన ధరకే అమ్ముకోవాల్సిన దుస్థితి ఇక్కడ రైతుకు దాపురించిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. వేలాది రూపాయలు పెట్టుబడి పెట్టి పండించిన పంటకు గిట్టుబాటు ధర లేకపోవడంతో రైతుకు కన్నీరే మిగులుతుందన్నారు. పెట్టుబడి సొమ్ము రాలేదు సరి కదా కనీసం రవాణా చార్జీలు కూడా రాకపోవడంతో రైతులు తీవ్ర ఆవేదనకు గురవుతున్నారు. దేవరపల్లి మార్కెట్లో 30 కేజీల కేటు టమాట కేవలం 30 రూపాయల నుంచి 50 రూపాయలు పలకడంతో కేజీకి రూపాయి కూడా గిట్టుబాటు కాకపోవడంతో రైతులు మన స్థాపన చెందుతున్నారు. రైతుకు గిట్టుబాటు ధర కల్పించి ప్రభుత్వం ఆదుకోవాలని, లేదంటే రైతులతో కలిసి ఉద్యమాన్ని చేపడుతామని రాష్ట్ర వ్యవసాయ కార్మిక సంఘం ఉపాధ్యక్షులు డి. వెంకన్న, వైసీపీ రాష్ట్ర కార్యదర్శి వరదపురెడ్డి లలితా నాయుడు, డాక్టర్ సింహాచలం నాయుడు, జిల్లా ఆర్టిఐ విభాగం అధ్యక్షులు కె.వి రమణ, చొక్కాకుల రమణ హెచ్చరించారు.



## ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయిల్ దాడులు

# దుర్మార్గం

**మునగపాక, మార్చి 3, మనసులో మాట..** ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయిల్ సంయుక్తంగా చేస్తున్న దాడులను తక్షణమే ఆపేయాలని భారత సాంస్కృతిక సహకార స్నేహ సంఘం (ఇస్కఫ్) అనకాపల్లి జిల్లా సమితి డిమాండు చేసింది. ఈ మేరకు మంగళవారం సాయంత్రం శ్రామిక సదనంలో దావూద్ ఆలీ అధ్యక్షతన ప్రపంచం శాంతిని కోరుతూ, యుద్ధంలో కన్నుమూసిన మానవాళికి అశ్రునివాళులుఅర్పించింది.

ఈ సందర్భంగా ఇస్కఫ్ జాతీయ కౌన్సిల్ సభ్యులు, రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ఎం ఎ. మాధవరావు మాట్లాడుతూ ఇజ్రాయెల్, అమెరికా సంయుక్త దాడుల్లో ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా ఆలి ఖొమైనీ యీ నెల 1 తేదీన మరణించారన్నారు. అమెరికా అనుసరించే సామ్రాజ్యవాద, దురాక్రమణ పూరిత చర్యల్లో భాగంగానే ప్రపంచంలో శాంతి లేకుండా పోతున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేవలం ఆయిల్ నిక్షేపాల కోసమే కుంటి సాకులతో ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయిల్ సంయుక్తంగా, ఏకపక్షంగా దాడులకు తెగబడ్డాయని పేర్కొన్నారు. ఈ దాడిలో అమాయక పౌరుల ప్రాణాలు పోతున్నాయని పేర్కొన్నారు. ఒకదేశం పై మరో దేశం దాడి చేయడం అంతర్జాతీయ చట్టాలను ఉల్లంఘించడమేనని వ్యాఖ్యానించారు.

నిత్యం ప్రపంచం దేశాల మధ్య యుద్ధాలను సృష్టిస్తూ ప్రపంచంలో అశాంతికి అమెరికా, ఇజ్రాయిల్ దేశాలే కారణమవుతున్నాయన్నారు. లక్షలాది మంది ప్రాణాలను యుద్ధాల పేరుతో బలి తీసుకుంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రపంచ శాంతికి విఘాతం కలిగించే పద్ధతుల్లో సామ్రాజ్యవాద దురాక్రమణలు జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఇటీవలే వెనెజులా అధ్యక్షుడు మధురోను, ఆయన భార్యను అమెరికా కిడ్నాప్ చేసిందని గుర్తు చేశారు. ఇప్పుడు ఇరాన్‌పై దాడికి తెగబడిందని తెలిపారు. శాంతి కాముకుడినని, తనకే నోబెల్ శాంతి బహుమతి ఇవ్వాలని కోరిన ట్రంప్ ఇలాంటి ఉన్మాద యుద్ధాలకు దిగడం సిగ్గు చేటని పేర్కొన్నారు. ప్రపంచ శాంతిని కోరుకునే వారు అంతా ఈ దాడులను ఖండించాలని కోరారు.ఐక్యరాజ్యసమితి జోక్యం చేసుకుని సత్వరమే యుద్ధ నివారణ చర్యలు చేపట్టాలని సమావేశం డిమాండ్ చేసింది.ప్రపంచం శాంతి కోసం గళమెత్తుదామని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో ఇస్కఫ్ జిల్లా నేతలు శ్రీ యుతులు విల్లూరి పైడారావు, దాడి శివరాం, మళ్ల చక్రవర్తి, ప్రకాష్, బొడ్డేడ అప్పారావు, లాయర్ సాయి లక్ష్మణ్, వెంకటేశ్వరరావు, భద్రం, శంకర్రావు, వి ఎస్ పిసత్యనారాయణ, మల్లికార్జున రావు తదితరులు పాల్గొని అమెరికా, ఇజ్రాయెల్ లో దౌర్జన్యాన్ని నిరసిస్తూ ప్రసంగించారు.

## శ్రీకాళహస్తీశ్వరుని దర్శించుకున్న పెంటకోట విజయ్




**మునగపాక, మార్చి 3, మనసులో మాట..** మునగపాక మండల టిడిపి అధ్యక్షుడు పెంటకోట విజయ్ మంగళవారం తమ కుటుంబ సభ్యులతో శ్రీకాళహస్తీశ్వరుని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో రాష్ట్రం సర్వ వేగంగా అభివృద్ధి చెంది సర్వజనులకు న్యాయం జరిగేలా శ్రీ కాళహస్తీశ్వరుడు ముఖ్యమంత్రి చంద్రబాబుకు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు శక్తిని ప్రసాదించాలని ఈ సందర్భంగా శ్రీకాళహస్తీశ్వరుని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని విజయ్ అన్నారు. గ్రహణం రోజు శ్రీకాళహస్తీశ్వరుని దర్శించుకోవడం ఎంతో ఆనందంగా ఉందని, స్వామివారిని దర్శించుకోవడానికి ప్రత్యేకమైన ఏర్పాట్లు చేయించిన శ్రీకాళహస్తి దేవస్థానం డైరెక్టర్ బిలా స్రవంతికి పెంటకోట విజయ్ కృతజ్ఞతలు తెలియజేశారు.

## మహిళలు అన్ని రంగాల్లోను రాణించి

# అగ్రస్థానం సాధించాలి

### - విజయనగరం డిఎస్పీ ఆర్.గోవిందరావు



విజయనగరం (మనసులోమాట) జిల్లా ప్రతినిధి మార్చ్ 03: అంతర్జాతీయ మహిళా సాధికారత వారోత్సవాల్లో భాగంగా జిల్లా పోలీసుశాఖ ఆధ్వర్యంలో పట్టణంలో ర్యాలీ నిర్వహించారు.

జిల్లా ఎస్పీ ఎఆర్ దామోదర్, ఐపిఎస్ గారి ఆదేశాలతో వారం రోజులపాటు జిల్లా వ్యాప్తంగా పలు కార్యక్రమాలు చేపట్టనున్నామని తెలిపారు. మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ ఆదేశాలతో జిల్లా వ్యాప్తంగా వారం రోజులపాటు జిల్లాలో మహిళ సాధికారత వారోత్సవాలను ఫిబ్రవరి 28 నుండి మార్చి 8 వరకు నిర్వహించనున్నట్లుగా విజయనగరం డిఎస్పీ ఆర్.గోవిందరావు తెలిపారు. ఈ వారోత్సవాల్లో భాగంగా పట్టణంలోని కోట జంక్షన్ నుండి మూడు లాంతర్ల వరకు ర్యాలీ నిర్వహించి, మహిళలకు అనుకూలం నినాదాలు చేసారు. ఈ సందర్భంగా విజయనగరం డిఎస్పీ ఆర్.గోవిందరావు మాట్లాడుతూ - మహిళలు అన్ని రంగాలోలను రాణించాలని, పురుషలతో సమానంగా అన్ని రంగాల్లోను అగ్ర స్థానం సాధించాలన్నారు. మహిళా సాధికారతకు జిల్లా పోలీసుశాఖ కట్టుబడి ఉందని, అందుకు తగిన ప్రోత్సాహాన్ని అందిస్తామన్నారు. మహిళల రక్షణకు, బాలల రక్షణకు జిల్లా పోలీసుశాఖ అత్యంత ప్రాధాన్యతను కల్పిస్తుందని, వారికి ఏ సమస్య వచ్చినా నేరుగా పోలీసు అధికారులను సంప్రదించవచ్చునన్నారు. మహిళల రక్షణకు పోలీసుశాఖ చేవడుతున్న సేవలు పట్ల ప్రజలకు నిత్యం అవగాహన కల్పిస్తున్నామన్నారు. ఆపద సమయంలో పోలీసుల సహాయం, రక్షణ పొందేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా రూపొందించిన శక్తి యాప న్ను ప్రతీ ఒక్కరూ తమ మొబైల్ ఫోన్లులో నిక్షిప్తం చేసుకోవాలన్నారు. మహిళలు ముందుండి సమాజ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించాలని ర్యాలీలో పాల్గొన్న మహిళలను, విద్యార్థినులు, మహిళా సిబ్బందిని కోరారు. విజయనగరం పట్టణంలోని కోట జంక్షన్ నుండి మూడు లాంతర్ల వరకు నిర్వహించిన ర్యాలీలో మహిళలు, విద్యార్థినులు, మహిళా పోలీసు సిబ్బంది ఉత్సాహంగా పాల్గొని, మహిళా సాధికారతకు అనుకూలంగా నినాదాలు చేసారు. ఈ కార్యక్రమంలో విజయనగరం మహిళా పీఎస్ ఇన్స్పెక్టరు ఈ.నర్సింహమూర్తి, 1వ పట్టణ సిఐ ఆర్.వి.ఆర్.కే.చౌదరి, 2వ పట్టణ సిఐ టి.శ్రీనివాసరావు, పలువురు ఎస్ఐలు, మహిళా పోలీసు అధికారులు, సిబ్బంది, విద్యార్థినులు, మహిళలు పాల్గొన్నారు.

# అంగన్వాడీలు సమస్యలు వెంటనే పరిష్కారం చేయాలి

### - దేవరాపల్లిలో ఆందోళనకు దిగిన అంగన్వాడి కార్యకర్తలు



**దేవరాపల్లి, మార్చి 3, (మనసులో మాట) :** అంగన్వాడిలు న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మండల కేంద్రంలో సోమవారం మండలంలోని అంగన్వాడి కార్యకర్తలు ఆందోళనకు దిగారు. విజయవాడ ధర్నా చౌక్ వద్ద శాంతియుత నిరసన తెలియజేస్తున్న అంగన్వాడీలను చర్చలకు పిలుస్తున్నామని చెప్పి ఐదు గంటలకు అంగన్వాడి టీచర్ల అరెస్టు చేయడం దుర్మార్గమైన చర్యనని సిఐటియు మండల కన్వీనర్ బి.టి. దొర పేర్కొన్నారు. మంగళవారం దేవరాపల్లిలో అంగన్వాడీలతో కలిసి నిరసనలో పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా ఉండే అంగన్వాడి అందరికీ కనీస వేతనం 26,000 ఇవ్వాలని, గత ప్రభుత్వ హయాంలో ధర్నాలు చేస్తున్నప్పుడు అంగన్వాడీ టీచర్ల టెంట్ వద్దకు వచ్చి చంద్రబాబు నాయుడు, నారా లోకేష్ మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అంగన్వాడీలకు కనీస వేతనాలు పెంచుతామని హామీ ఇచ్చారని తెలిపారు. ఇప్పుడు అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు అవుతున్న మా సమస్యలు పరిష్కారం చేయాలని అంగన్వాడీలు శాంతియుతంగా ధర్నా చేస్తున్న వారిని అరెస్టు చేయడం దుర్మార్గమన్నారు. ఈ అరెస్టులతో అంగన్వాడి టీచర్లు భయపెట్టలేరని మా సమస్యలు పరిష్కారం చేయకపోతే మరింతగా ఉద్యమం ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రామలక్ష్మి, దేవుడమ్మ, లీలా, సన్యాసమ్మ, పద్మ తదితరులు పాల్గొన్నారు.

## భాష మాట్లాడగలిగితే చాలదు..

# భావవ్యక్తీకరణ ప్రాముఖ్యం

### - వి ఆర్ ఎస్ తీసుకున్న యూపీ అడిషనల్ డీజీపీ కిల్లాడ సత్యనారాయణ

### - త్వరలో స్థానికంగా ఐఏఎస్ సహా కోచింగ్ సెంటర్ల ఏర్పాటు



**నర్సీపట్నం రూరల్, ( మనసులో మాట) :** ఏదైనా భాష మాట్లాడినంత మాత్రాన చాలదని అందులో భావవ్యక్తీకరణ సామర్థ్యం ఉంటేనే రాణించగలమని పోలీసు శాఖలో ఉత్తర ప్రదేశ్ అడిషనల్ డీజీపీ గా విధులు నిర్వహిస్తూ స్వచ్ఛంద పదవీ విరమణ చేసిన నర్సీపట్నం దరి పాములవాక వాస్తవ్యుడైన కిల్లాడ సత్యనారాయణ పిలుపునిచ్చారు. తాను అభ్యసించిన తెలుగు భాష ద్వారా ఐపీఎస్ సాధించగలిగానన్నారు. స్థానికంగా ఉన్న ఒక ప్రైవేట్ పాఠశాలలో సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాతృభాష ప్రాముఖ్యతను ఆయన వివరించారు.. భావంలేని చోట భాషకు విలువ లేదని విద్యార్థులకు బలమైన పునాది మాతృభాష ద్వారానే ఏర్పడుతుందని ఆయన స్పష్టం చేశారు. జర్మనీ, జపాన్, చైనా, రష్యా వంటి దేశాలు తమ మాతృభాషలోనే విద్యాబోధన చేసి విశేషమైన అభివృద్ధి సాధిస్తున్నాయని పేర్కొన్నారు. మాతృభాషలో చదివితే పిల్లల్లో మేధస్సు శక్తివంతంగా తయారవడంతోపాటు లోతైన అర్థం చేసుకునే సామర్థ్యం పెరుగుతుందని తెలిపారు. భయం లేకుండా, ఇష్టంతో చదువుకునే వాతావరణం ఏర్పడుతుందని వివరించారు. గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు ఆంగ్ల మాధ్యమంలో పోటీ పడటంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, అందుకే ముందుగా మాతృభాషపై పట్టు సాధించాలని సూచించారు. మేధస్సు ఉన్నా దాన్ని విజయానికి చేర్చేది మాతృభాషేనని అభిప్రాయపడ్డారు. ప్రతి మండలంలో మాతృభాష కార్యాలయాలు ఏర్పాటు చేయాలని, తక్కువ ఖర్చుతో తెలుగు,ఇంగ్లీష్ మాధ్యమాల్లో ఐఐటీ, నీట్ వంటి పోటీ పరీక్షలకు ఆన్లైన్ కోచింగ్ అందించాలని ప్రయత్నిస్తున్నానన్నారు. పిల్లల భవిష్యత్తు కోసం ఈ ఉద్యమాన్ని ప్రారంభించానని, ఆ కారణంతోనే వాలంటరీ రిటైర్మెంట్ తీసుకున్నానని తెలిపారు. భాష అర్థం కాకపోతే చదువు భారమవుతుందని, భావం రాకపోతే విజ్ఞానం దూరమవుతుందని అన్నారు. తల్లిదండ్రులు ఈ అంశంపై ఆలోచించి పిల్లలకు మాతృభాషపై పట్టు సాధించేలా ప్రోత్సహించాలని కోరారు. ఈ సందర్భంగా ప్రముఖ రచయిత, కవి డాక్టర్ సి. నారాయణ రెడ్డి చెప్పిన “ఆత్మలను పలికించేది అసలైన భాష ఆవిలువ తగ్గిపోతే అది కంఠశోషగానే మిగులుతుంది“ అనే వాక్యాన్ని ఉదాహరణగా ప్రస్తావించారు. మాతృభాషలో చదివి ఐఏఎస్, ఐపీఎస్ స్థాయికి ఎదిగిన పలువురిని ఉదాహరణగా చూపుతూ, తాను కూడా మాతృభాషలోనే విద్యనభ్యసించి ఈ స్థాయికి వచ్చానని తెలిపారు. తెలుగు, ఇంగ్లీష్ కలసి నడిచే విధానమే “ తెంగ్లీష్ “ గ్రామీణ ప్రాంతాలకు సరైన పరిష్కారమని చెప్పారు. ఈ ఉద్యమం రాజకీయాలకు అతీతమని, ఏ పార్టీకి వ్యతిరేకం కాదని ఆయన స్పష్టం చేశారు. మాతృభాష ఉద్యమంలో పిల్లలు భవిష్యత్తు కోసం మన తెలుగును బ్రతికించుకుందామని సత్యనారాయణ పిలుపునిచ్చారు.

# అంగన్వాడీ నాయకుల అరెస్టులకు నిరసనగా భారీ ర్యాలీ

### - అక్రమ అరెస్టులు ఆపాలి సీఐటీయూ హుకుంపేట మండల కమిటీ డిమాండ్



**హుకుంపేట మార్చి 03 మనసులో మాట..** హుకుంపేట మండలంలో అంగన్వాడీ కార్మిక నాయకుల అరెస్టులను నిరసిస్తూ మంగళవారం భారీ ర్యాలీ నిర్వహించారు. సీఐటీయూ మండల కమిటీ ఆధ్వర్యంలో, నాయకుడు అప్పలకొండ పడాల్ నాయకత్వంలో స్థానిక సీడీపీఓ కార్యాలయం నుండి కామయ్యపేట జంక్షన్ వరకు అంగన్వాడీ కార్మికులు భారీ నిరసన ప్రదర్శన చేపట్టారు. అనంతరం నాలుగు రోడ్ల కూడలిలో గంటపాటు ధర్నా నిర్వహించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా అరెస్టు చేసిన అంగన్వాడీ కార్మిక నాయకులను తక్షణమే విడుదల చేయాలని, నాయకులపై బనాయించిన అక్రమ కేసులను ఎత్తివేయాలని, కార్మికుల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం మొండి వైఖరిని విడనాడాలని పెద్దఎత్తున నినాదాలు చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న ఆదివాసీ గిరిజన సంఘం మండల కార్యదర్శి టి. కృష్ణరావు, నాయకులు కె. రామారావు మాట్లాడుతూ అంగన్వాడీ కార్మికుల సమస్యలను పరిష్కరించాల్సింది పోయి నాయకులను అరెస్ట్ చేయడం హేయమైన చర్య అని విమర్శించారు. అర్ధరాత్రి నిరసన శిబిరాలకు వెళ్లి మహిళలను భయభ్రాంతులకు గురిచేసి, వాహనాల్లో ఎక్కించి ఎక్కడికో తరలించడం దుర్మార్గమని అన్నారు. ఇది ప్రభుత్వ మొండి వైఖరికి నిదర్శనమని పేర్కొన్నారు. ప్రభుత్వం అరెస్టుల ద్వారా కార్మికులను వేధిస్తే తగిన మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరించారు. వెంటనే అరెస్టు చేసిన అంగన్వాడీ కార్మికులను విడుదల చేసి, వారి న్యాయమైన డిమాండ్లపై చర్చించి పరిష్కారం చూపాలని కోరారు. ఈ నిరసనకు మద్దతుగా మండలంలోని అన్ని అంగన్వాడీ కేంద్రాలు మూసివేసి, పెద్ద ఎత్తున టీచర్లు, ఆయాలు పాల్గొన్నారు. కార్యక్రమం శాంతియుతంగా ముగిసింది.



## హ్యాపీ కిడ్స్ పే స్కూల్లో

# హోలీ పండుగ వేడుకలు

**మునగపాక, మార్చి 3, మనసులో మాట..** స్థానిక హ్యాపీ కిడ్స్ ప్లే స్కూల్లో కరస్పాండెంట్ శేశెట్టి గిరీష్ కుమార్ ఆధ్వర్యంలో హోలీ పండుగను రంగుల మయంగా నిర్వహించారు. చిట్టి పొట్టి చిన్నారులు ఉత్సాహంగా ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ ఆనందపరవశులై స్నేహాన్ని పంచుకున్నారు, కుల మతాలకు అతీతంగా, చిన్న పెద్ద తేడా లేకుండా సామాజిక ఐక్యతను చాటుతూ ప్రేమానురాగాలను పెంపొందించే పండుగ హోలీ అని, శాస్త్రీయ దృక్పథంలో చూస్తే వసంత రుతువు ప్రారంభంలో వాతావరణ మార్పుల వల్ల చెలరేగు వైరస్లు, బ్యాక్టీరియాలు కారణంగా మానవాళికి కలుగు నష్టాన్ని నివారించడానికి ప్రకృతి నుంచి పువ్వుల నుంచి సహజంగా సేకరించిన రంగులు చల్లుకోవడం వలన రక్షణ పొందగలమని ప్రిన్సిపల్ సునీత తెలియజేశారు. కార్యక్రమంలో సిబ్బంది విద్యార్థులు తల్లిదండ్రులు విశ్రాంత ఏఈ మల్ల చిన్నారావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పోలి పల్లెమ్మ పండుగ మహోత్సవం



**మునగపాక, మార్చి 3, మనసులో మాట..** మండలంలో గల మూలపేట సమీపంలో పంట పొలాల దగ్గర వేయించేసియున్న శ్రీ పోలిపల్లి అమ్మ పండుగ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. బొడ్డెడ చెల్లయ్య నాయుడు, బొడ్డేడ లిల్లీ గ్రామస్తుల సహకారంతో మహిళలంతా ఘటాలతో ఊరేంపుగా వెళ్లి అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. భక్తులు తరలివచ్చి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి తమ మొక్కలు తీర్చుకున్నారు. మూలపేట గ్రామం నుండి అమ్మవారికి నైవేద్యం సమర్పించడానికి సుమారు కిలోమీటర్ దూరం పాదయాత్రగా నడిచి డప్పు వాయిద్యాలు నడుమ అమ్మవారికి పూలు పళ్ళు కాయలు సమర్పించారు.

## రోలుగుంట సెక్టార్ పరిధిలో అంగన్వాడీ కార్యకర్తల ఆందోళన



అనకాపల్లి జిల్లా మండల కేంద్రమైన రోలుగుంట సెక్టార్ పరిధిలో అంగన్వాడీ కార్యకర్తలు తమ డిమాండ్ల సాధన కోసం ఆందోళనకు దిగారు. మండల కార్యాలయం వద్ద సీఐటీయూ ఆధ్వర్యంలో అంగన్వాడీ వర్కర్లు తాసిల్దార్ కార్యాలయం ఎదుట నిరసన చేపట్టారు. అనంతరం రోలుగుంట మెయిన్ రోడ్డు కూడలిలో మానవహారం ఏర్పాటు చేసి రోలుగుంట మండల కేంద్రంలో. అంగన్వాడీలు భారీ ర్యాలీ. మానవహారం. విజయవాడలో అంగన్వాడి నాయకులు పై అక్రమ కేసులు ఎత్తివేయాలంటూ. వెంటనే విడుదల చేయాలంటూ. జీతాలు పెంచే వరకు పోరాడుతామని తమ నిరసనను వ్యక్తం చేశారు. దీనిపై ప్రభుత్వం వెంటనే స్పందించి అంగన్వాడీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఆందోళన బాట పట్టినట్లు రాష్ట్ర నాయకులు తెలిపారు.అంగన్వాడీ కార్మికుల హక్కులు, వేతనాల పెంపు తదితర డిమాండ్లపై ప్రభుత్వం స్పందించాలని వారు కోరారు.

## అంగన్వాడీలపై రాష్ట్ర ప్రభుత్వం

# అక్రమ అరెస్టులు ఖండించాలి



**చీడికాడ, మార్చి 3, (మనసులో మాట)..** అంగన్వాడిలు న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని సోమవారం విజయవాడ ధర్నా చౌక్ వద్ద శాంతియుత నిరసన తెలియజేస్తున్న అంగన్వాడీలను చర్చలకు పిలుస్తున్నామని చెప్పి మంగళవారం ఉదయం ఐదు గంటలకు అంగన్వాడి టీచర్ల అరెస్టు చేయడం దుర్మార్గమైన చర్యలని సిఐటియు చీడికాడ మండల కార్యదర్శి ఆర్ దేముడు నాయుడు పేర్కొన్నారు మంగళవారం చీడికాడ మండల కేంద్రంలో అంగన్వాడీలతో కలిసి నిరసన తెలిపారు అంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఉండే అంగన్వాడి అందరికీ కనీస వేతనం 26,000 ఇవ్వాలని గత ప్రభుత్వ హయాంలో ధర్నాలు చేస్తున్నప్పుడు అంగన్వాడీ 42 రోజులు సమ్మె చేస్తున్నప్పుడు టెంట్ వద్దకు వచ్చి చంద్రబాబు నాయుడు నారా లోకేష్ మా ప్రభుత్వం అధికారులకు వచ్చిన తర్వాత అంగన్వాడీలకు కనీస వేతనాలు పెంచుతామని హామీ ఇచ్చారని తెలిపారు.ఇప్పుడు అదికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు అవుతున్న మా సమస్యలు పరిష్కారం చేయండని అంగన్వాడీలు శాంతియుతంగా ధర్నా చేస్తున్న అంగన్వాడీలను అరెస్టు చేయడం దుర్మార్గమని పేర్కొన్నారు ఈ అరెస్టులు తో అంగన్వాడి టీచర్లు భయపెట్ట లేరని మా సమస్యలు పరిష్కారం చేయకపోతే మరింతగా ఉద్యమం ఉధృతం చేస్తామని హెచ్చరించారు ఆరేస్టులు చేసిన వారిని వెంటనే విడుదల చేయాలని న్యాయమైన సమస్యలు డిమాండ్లు పరిష్కారం చేయాలని డిమాండ్ చేసారు ఈ కార్యక్రమంలో అంగన్వాడి ప్రాజెక్టు లీడర్ ఎం జానకి అమ్మాజీ భారతి ఉమా రామలక్ష్మి, తో పాటు అదికసంఖ్యలో అంగన్వాడీ కర్తలు పాల్గోన్నారు

మనసులో మాట KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక

# గిరిజనుడు దారుణ హత్య

**- గిరిజనుడి హత్యతో ఉలిక్కిపడ్డ మండల కేంద్రం - హత్యకు దారి చేసిన వివాహేతర సంబంధం**

**- 12 గంటల్లో హత్య కేసును చేదించిన పోలీసులు - పోలీసుల అదుపులో ఇద్దరు నిందితులు**

**- కేసు దర్యాప్తు చేస్తున్న జిమాడుగుల సర్కిల్ ఇన్స్పెక్టర్ బి శ్రీనివాసరావు**





**ముంచింగిపుట్టు మార్చి 3 (మనసులో మాట):** అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచింగిపుట్టు మండల కేంద్రంలో సోమవారం అర్ధరాత్రి ఓ గిరిజనుడు దారుణ హత్యకు గురై న ఘటన చోటుచేసుకుంది అందుకు సంబంధించి జిమాడుగుల సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు అందించిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. పెదబయలు మండలం అరడకోట పంచాయతీ గ్రామానికి చెందిన కుర్తాడి నాగేశ్వరరావు (27) ను జీకే వీధి మండలం ఆర్ వి నగర్ చెందిన కిముడు అరుణ్ (27), పెదబయలు మండలం అడుగుల పుట్టు పంచాయితీ కొత్తపుట్టు గ్రామానికి చెందిన వంతాల నాగేశ్వరరావు (27) ఇద్దరూ బావా బామ్మర్దులు కలిసి ముంచింగిపుట్టు మండల కేంద్రంలో నివాసముంటున్న కుర్తాడి నాగేశ్వరరావు ను సోమవారం అర్ధరాత్రి ఇంటికి వెళ్లి అతి కిరాతకంగా కత్తులతో పొడిచి క్రూరంగా పీక కోసి హత్య చేసి నిందితులు పరారయ్యారు. హత్యకు గల కారణాలు ఏ విధంగా ఉన్నాయి. అల్లూరి సీతారామరాజు జిల్లా జీకే వీధి మండలం ఆర్ వి నగర్ కు చెందిన కిముడు అరుణ్ కు పెదబయలు మండలం అడుగుల పుట్టు పంచాయితీ కొత్తపుట్టు గ్రామానికి చెందిన కిముడు కాసులమ్మ కు ఆరు సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. వీరికి ఇద్దరు ఆడపిల్లలు కూడా ఉన్నారు. కిముడు అరుణ్ వృత్తిరీత్యా డ్రైవర్ కావడంతో పెదబయలు గ్రామంలో ఓ ఇంటిని అద్దెకు తీసుకొని పెదబయల్లో జీపు నడుపుతూ కుటుంబంతో జీవనం సాగిస్తున్నాడు. అయితే ఆ రైలుగా వీరి కాపురం చదువుగా సాగింది ఏడాదిన్నర క్రితం నుండి అరుణ్, కాసులమ్మల మధ్య కలహాలు రావడంతో కిమ్ముడు కాసులమ్మ భర్త అరుణ్ను వదిలి తల్లిదండ్రుల వద్ద కొత్తకోట గ్రామంలో నివాసం ఉంటుంది. గడిచిన యాడ తిన్నారా క్రితం పెదబయలు మండలం అరడకోట పంచాయతీ గ్రామానికి చెందిన కుర్తాడి నాగేశ్వరరావు అడ్డుకోట గ్రామంలో మెకానిక్ షాప్ నడుపుతున్నాడు. కొత్తాటి నాగేశ్వరరావుకు అరడకోట గ్రామానికి చెందిన కుర్తాడి దేవి తో గర్జన కొండలు క్రితం వివాహం అయింది వీరికి ఐదుగురు పిల్లలు కూడా ఉన్నారు. ఇదిలా ఉండగా కుత్తాటి నాగేశ్వరరావుకు కిముడు కాసులమ్మకు ఏడాదిన్నర క్రితం పరిచయం ఏర్పడి పరిచయం కాస్త వివాహేతర సంబంధం ఇంకా మారింది. అయితే గడచిన పది రోజుల క్రితం నుండి నాగేశ్వరరావు, కాసులమ్మలో ఇద్దరూ కలిసి ముంచం కుట్టు మండల కేంద్రంలో ఒక ఇంటిని అద్దెకు తీసుకొని రహస్యంగా సహజీవనం సాగిస్తున్నారు. అయితే నాగేశ్వరరావుకు కాసులమ్మకు మధ్య వివాహేతర సంబంధాన్ని గ్రహించిన కాసులమ్మ మొదటి భర్త అరుణ్ ఈ విషయమై పలుమార్లు నాగేశ్వరరావుకు కాసులమ్మకు హెచ్చరించిన వారి పద్ధతి మార్చుకోకపోగా నాగేశ్వరరావుకు అరుణ్ కాసులమ్మలకు మధ్య తరచూ గొడవలు జరుగుతూ ఉండేది ఈ క్రమంలో కుర్తాడి నాగేశ్వరరావు ఎలాగైనా హతమార్చాలని నిర్ణయించుకున్న అరుణ్ అతని బావమరిది కాసులమ్మ అమ్మాయి అయినా వంతల నాగేశ్వరరావు తో కలిసి పథక రచన చేశాడు. ఈ క్రమంలో సోమవారం ముంచంగిపుట్టు మండల కేంద్రంలో గల కొండపాక గ్రామంలో హోలీ జాతర కావడంతో నిందితులైన అరుణ్, వంతాల నాగేశ్వరరావు జాతర చూసేందుకు సోమవారం అర్ధరాత్రి కొండపడ గ్రామానికి చేరుకున్నారు. అయితే ఇదే అదునుగా చేసుకున్న నిందితులిద్దరూ కుర్తాడి నాగేశ్వరరావును ఎలాగైనా హతమార్చాలని లక్ష్యంతో సోమవారం అర్ధరాత్రి ముంచంగిపుట్టు మండల కేంద్రంలో కాసులమ్మతో నివాసముంటున్న కుర్తాడి నాగేశ్వరరావు ఇంటికి వెళ్లి తలుపు కొట్టారు. కుర్తాడి నాగేశ్వరరావు తలుపు తీయగానే కిముడు అరుణ్ తన వెంట తెచ్చుకున్న కత్తితో నాగేశ్వరరావు గొంతులో బలంగా పొడిచాడు. అయితే వీరు ముగ్గురు మధ్య కొంత పెనుగులాట జరగక ప్రాణ భయంతో కుర్తాడి నాగేశ్వరరావు ఇంట్లోంచి బయటకు పరుగులు తీశాడు. నాగేశ్వరరావును వెంబడించిన అరుణ్, వంతల నాగేశ్వరరావులు, ఇత్తడి నాగేశ్వరావు వెంబడించారు. అయితే వంతల నాగేశ్వరరావు కుర్తాడి నాగేశ్వరరావు బలంగా పట్టుకోగా అరుణ్ తన వెంట తెచ్చుకున్న కత్తితో నాగేశ్వరరావు గొంతు కోసి వారు ఒక స్కూటీపై అక్కడి నుంచి పరారయ్యారు. అయితే ఈ ఘటనలో తీవ్రభయంతోలునకు గురైన కాసులమ్మ అరుపులు కేకలు వేయడంతో స్థానికులు పెదబయల్ లో ఉన్న జిమాడుగుల సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు శ్రీనివాసరావుకు ఫోన్ ద్వారా సమాచారం ఇవ్వడంతో వెంటనే హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని రక్తపు మడుగులో ప్రాణాపాయ స్థితిలో ఉన్న కుర్తాడి నాగేశ్వరరావును ఆటోలో మండల కేంద్రంలో ఉన్న సామాజిక ఆరోగ్య కేంద్రానికి తరలించగా అప్పటికే కుర్తాడి నాగేశ్వరరావు మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని స్థానిక సామాజిక ఆరోగ్య కేంద్రంలో భద్రపరచగా. మృతుడి మొదటి భార్య అయిన కిముడు దేవి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి పరార్ లో ఉన్న ఇద్దరు నిందితులను 12 గంటల్లోనే అదుపులోకి తీసుకొని విచారిస్తున్నామని. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు జిమాడుగుల సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు తెలిపారు.



## గొటివాడ లో ఘనంగా శ్రీ అభయాంజనేయ
# స్వామి తీర్థం మహోత్సవం

**సబ్బవరం , మార్చి 3, మనసులో మాట:** మండలంలోని గొట్టివాడ జంక్షన్లో ఉన్న శ్రీ అభయాంజనేయ స్వామి 11వ వార్షికోత్సవ తీర్థ మహోత్సవం వడిసెల లక్ష్మణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మంగళవారం ఉదయం 5 గంటల నుండి స్వామివారికి ధూప,దీప, నైవేద్యాలతో, సింధూరం తమలపాకులు తో ప్రత్యేక పూజలు, అభిషేకాలు, హోమం నిర్వహించారు. ఈ సందర్భంగా వడిసెల లక్ష్మణ కుటుంబ సభ్యులు స్వామిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మధ్యాహ్నం 12 గంటల నుండి భారీ అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం 4 గంటల నుండి చిటికెలు భజనలు, కోలాటాలు తో, పలు సంస్కృతి కార్యక్రమాలతో తీర్థ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వడిసెల రమేష్, వడిసెల రాము,సాగునీటి సంఘం అధ్యక్షుడు సాలాపు సూరిబాబు,వడిసెల లక్ష్మణ మిత్రబృందం గ్రామ పెద్దలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు

## స్టాన్ఫోర్డ్ స్కూల్లో ఘనంగా గ్రీన్ డే వేడుక



**నర్సీపట్నం మార్చ్ 3 (మనసులో మాట)..** పర్యావరణ పరిరక్షణ నిమిత్తం పాఠశాలలో పిల్లలకు అవగాహన కల్పించేందుకు స్టాన్ఫోర్డ్ స్కూల్ లో ప్రకృతి ప్రాముఖ్యతను తెలిపేందుకు ఈ గ్రీన్ డే వేడుకలను జరుపుకుంటారని, చెట్లు, స్వచ్ఛమైన గాలి గూర్చి తెలపడానికి ఈ గ్రీన్ డే ఎంతో ఉపయోగపడుతుందని, ఈ సందర్భంగా పిల్లలు ఆకుపచ్చ రంగు దుస్తులు ధరించి వివిధ పర్యావరణ సంబంధిత కృత్యాలలో పాల్గొంటారని, కరస్పాండెంట్ గిరిబాబు తెలిపారు.ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో భాగంగా చిన్నప్పటినుండే పిల్లలకు అవగాహన కల్పించడం, భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన గాలి నీరు అందించడం మన బాధ్యత అని, ఇలాంటి కార్యక్రమాలు భవిష్యత్తులో ఎన్నో చేయదలుచుకున్నామని, ఈ సందర్భంగా పిల్లలు ఆకుపచ్చ దుస్తులు ధరించి వారి కృత్యాలు గూర్చి వివరించడం జరిగిందని, ఈ కార్యక్రమంలో పిల్లలందరూ పాల్గొని విజయవంతం చేసినందుకు వారు తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది.

## ప్రైవేటు పాఠశాలలకు దీటుగా
# ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దడమే లక్ష్యం

**- కూటమి ప్రభుత్వం లో విద్యకు అధిక ప్రాధాన్యత**

**- ట్రిపుల్ ఐటీ సీట్లు సాధనే లక్ష్యం గా విద్యార్థులు కృషి చేయాలి**

**- గ్రామాలలో మౌలిక సదుపాయల కల్పనే ధ్యేయంగా పవన్ కళ్యాణ్ కృషి**

**- సంక్షోభంలో ఉన్న రాష్ట్రాన్ని సంక్షేమం, అభివృద్ధి వైపు తీసుకువెళ్తున్న ఘనత నారా చంద్రబాబునాయుడు దే**

**- మామిడిపాలెం లో 55 లక్షల రూపాయలతో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నూతన తరగతి భవనాలు, గ్రామ సచివాలయం భవనం, ఎస్సి కాలనీ లో పార్కు లకు ప్రారంభోత్సవం**

**- తగరంపూడి లో కోటి రూపాయిలతో చేయట్టిన వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన**

**- మామిడిపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సైన్స్ ల్యాబ్, కంప్యూటర్ ల్యాబ్ ప్రారంభం**

**- ముఖ్య అతిధులుగా హాజరైన మాజీ మంత్రి, అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ ,రాష్ట్ర అర్బన్ ఫైనాన్స్ అండ్ ఇన్ఫ్రాస్ట్రాక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పీలా గోవింద సత్యనారాయణ**




**అనకాపల్లి, మార్చి 3 (మనసులో మాట) :** అనకాపల్లి మండలం లోని మామిడిపాలెం, తగరంపూడి గ్రామాలలో సుమారు 1 కోటి 80 లక్షల రూపాయిలతో పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపన కార్యక్రమాలను అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ, ఏపీయుఎఫ్ఐడి కార్పొరేషన్ ఛైర్మెన్, అనకాపల్లి నియోజకవర్గ టిడిపి ఇంచార్జి, మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ లు నిర్వహించారు. అనంతరం మామిడిపాలెం నూతన సచివాలయ భవనాన్ని వారు ప్రారంభించారు. తదనంతరం మామిడిపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో విద్యార్థులతో కొంతసేపు వారు ముచ్చటించారు. ఈ కార్యక్రమం లో టిడిపి రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి, మాజీ ఎమ్మెల్సీ బుద్ధ నాగజగదీష్ , రాష్ట్ర గవర కార్పొరేషన్ చైర్మన్ మళ్ళ సురేంద్ర, ఉమ్మడి విశాఖ జిల్లా డిసిఎంఎస్ ఛైర్మెన్ కోట్ని బాలాజీ, పెద్ద ఎత్తున తెలుగుదేశం జనసేన బీజేపీ పార్టీల నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు, మహిళలు, పాల్గొన్నారు.



# అంగన్వాడీలను అరెస్ట్ చేయడం దుర్మార్గం

**అరకులోయ, మార్చి 3 (మనసులో మాట):** విజయవాడ లో అంగన్వాడి కార్యకర్తలను నాడు ప్రతిపక్ష నేత, నేడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికల్లో ఇచ్చిన హామీ అమలు చేయాలని తమ న్యాయమైన డిమాండ్ల పరిష్కారం చేయాలని శాంతియుతంగా ధర్నా చేస్తున్న అంగన్వాడి మహిళలపై విచక్షణ రహితంగా విరుచుకుపడి అర్ధరాత్రి నాలుగు గంటలకు అరెస్టులు చేసి కేసులు నమోదు చేయడం తీవ్రంగా ఖండిస్తూ అరెస్టు చేసిన వారికి బేసరత్తుగా విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ అరకులోయ మండల కేంద్రంలో నాలుగు రోడ్డు కోడలిలో అంగన్వాడి కార్యకర్తలు ఆయాలు రాస్తారోకో ధర్నా నిర్వహించారు ఈ సందర్భంగా.

అంగన్వాడి యూనియన్ నాయకులు కొర్రా. లక్ష్మి, పి .వెంకట్ లక్ష్మి మాట్లాడుతూ కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తున్న ప్రభుత్వం అంగన్వాడీల న్యాయమైన డిమాండ్లను పరిష్కారం చేయడానికి ఎందుకు నిరంకుశధోరణి అవలంబిస్తుందని ఆమె ఆరోపించారు. ఎన్నికల్లో ఇచ్చిన మాట తప్పడమంటే నారా చంద్రబాబు నాయుడు అనుభవానికి దిగజారడమేనని ఆమె అభివర్ణించారు. దొంగలను దారిదోపిడిదారులను, బందిపోట్లను కూడ అర్ధరాత్రి వేళలో అరెస్టులు చేయడం లేదనీ అయితే అర్థ రాత్రి వేళ మహిళలకు చట్ట విరుద్ధంగా పోలీసులు రోడ్డు మీద ఈడ్చుకుంటూ అరెస్టులు చేయడం మూర్ఖత్వం సరైనది కాదని ఆమె ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఫ్రెండ్లీ పోలీస్ పేరుతో మహిళల పట్ల అసభ్యకరంగా వ్యవహరించడం సభ్య సమాజానికి సిగ్గుచేటని ఆమె అన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా కనీస వేతనాలు 26 వేల రూపాయలుఅమలు చేయాలని అలాగే ఎన్నికల్లో ఆమె ఇచ్చిన ప్రకారంప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి అన్ని సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు.నేటి బాలలే రేపటి పౌరులు అంటూ ఆదర్శంగా తీర్చిదిద్ది అంగన్వాడి పిల్లల ఆరోగ్యం పట్ల ఎంతో శ్రద్ధతో పని చేస్తున్న అంగన్వాడీలను ప్రభుత్వం వారు కష్టానికి సరైన గుర్తింపు ఇవ్వకపోగా మానసికంగా పని ఒత్తిడితో ఇబ్బందులకు గురి చేస్తుందన్నారు.పనికి తగ్గ వేతనాలు ఇవ్వాలని అడుగుతున్న వారిపై అక్రమకేసులు నమోదు చేసి అరెస్ట్ లు చేయడమంటే రాష్ట్ర ప్రభుత్వం ఎవరి ప్రయోజనాల కోసం పనిచేస్తుందన్నారు. నివాస ఇల్లుకి అద్దెలు చెల్లించలేక పెరిగిన ధరలకు అనుగుణంగా అంగన్వాడినిర్వహణ సాధ్యపడటం లేదు అనేకమార్లు మంత్రులు ముఖ్య మంత్రులకు విన్న విస్తున్న పట్టించుకోకపోవడం దుర్మార్గం అన్నారు. అరెస్టు చేసిన వారిని విడుదల చేసి మా న్యాయమైన డిమాండ్లు పరిష్కారం చేయాలని ఈ సందర్భంగా అంగన్వాడి యూనియన్ నాయకులు హెచ్చరించారు . అంగన్వాడి నాయకుల అరెస్టులను సిపిఎం పార్టీతీవ్రంగా ఖండిస్తూ అంగన్వాడి కార్యకర్తల అరెస్టుకు వ్యతిరేకంగా అరకులోయ మండల కేంద్రంలో జరిగిన రాస్తారోకో ర్యాలీకి అరకులోయ సిపిఎం మండల కార్యదర్శి కిండంగి రామారావు సంపూర్ణమైన మద్దతుతెలియజేశారు. ఈ కార్యక్రమంలో సంగీత డి.లలిత, ఎస్. లలిత, పి.గోరమ్మ, బంగరమ్మ,తదితరులు పాల్గొన్నారు.

## కుసర్లపూడిలో అత్యంత వైభవంగా
# పెద్దింటమ్మ తల్లి మహోత్సవాలు

**- ఐదు రోజులు పాటు పలు సాంస్కృతిక కార్యక్రమాలు, వివిధ రకాల పోటీల నిర్వహణ**






**నర్సీపట్నం రూరల్, మార్చి 3, ( మనసులో మాట) :** అనకాపల్లి జిల్లా నర్సీపట్నం పరిసర ప్రాంతాలలో ప్రఖ్యాతిగాంచిన కుసర్లపూడి గ్రామ దేవత శ్రీ శ్రీదేవి పెద్దింటమ్మ తల్లి మహోత్సవాలను అత్యంత ఘనంగా నిర్వహిస్తున్నారు. గత నెల 27న ప్రారంభమైన ఈ ఉత్సవాలు మంగళవారంతో ముగియనున్నాయి. ఈ ఉత్సవాలను పార్టీలకు అతీతంగా నాయకులు గ్రామస్తులు ఐక్యంగా జరుపుకోవడం విశేషం. ప్రతిరోజు విశేష పూజలతో పాటు భారీ అన్న సమారాధన ఏర్పాటు చేశారు. డాన్స్ బేబీ డాన్స్ హంగామా, “దొందూ దొందే “ “ కంటే కూతుర్నే కనాలి“ నాటికలు ఆకట్టుకున్నాయి. మంగళవారం వేద పండితుల హోమం నిర్వహించారు. సాయంత్రం గుర్రపు పందాలు పోటీలు నిర్వహించారు. భారీ స్థాయిలో బహుమతులు ఏర్పాటు చేశారు. ఊరేగింపులో శక్తి వేషాలు, కేరళ డ్రమ్స్, దాండియా డాన్స్ తో పాటు, అద్భుతమైన రీతిలో భారీ మందు గుండు సామాగ్రి ప్రదర్శన ఏర్పాటు చేశారు. పండుగ ఐదు రోజులు గ్రామమంతా భారీ విద్యుత్ లైటింగ్ ఏర్పాటు చేయడం విశేషం. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ, తరతరాలుగా గ్రామంలో గ్రామ ఇలవేల్పు శ్రీశ్రీ దేవి పెద్దింటమ్మ తల్లి మహోత్సవాలను జరుపుతున్నామని, కుల మతాలకు పార్టీలకు అతీతంగా అందరూ ఐక్యంగా ఈ ఉత్సవాలను నిర్వహించి విజయవంతం చేస్తున్నామన్నారు. పండుగ వైభవంగా నిర్వహించడానికి కారణమైన అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ చైర్మన్ కిల్లాడ అప్పల సీతయ్య నాయుడు, గ్రామ టిడిపి అధ్యక్షులు సబ్బవరపు పెద్ది నాయుడు, సర్పంచ్ మద్దు అప్పలనాయుడు, వైస్ ఎంపీపీ కొల్లు సన్యాసినాయుడు, మాజీ ఎంపీటీసీ గొల్లు రమణ, కేదిరెడ్డి సుధాకర్, గొల్లు గోవింద్, సబ్బవరపు ముసిలినాయుడు, సబ్బవరపు కాశి, పలువురు నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

## అనకాపల్లి నూకాంబిక అమ్మవారి ఘటాల ఛాటింపు తో
# ప్రారంభమైన జాతర సందడి

**17, 18 తేదీ లలో కొత్త అమవాస్య అమ్మవారి జాతర - రాష్ట్ర స్థాయి పండుగ గా అమ్మవారి జాతర కు ప్రత్యేక గుర్తింపు**



**అనకాపల్లి, మార్చి 3 (మనసు లో మాట):** ఉత్తరాంధ్ర భక్తుల ఇలవేల్పు అనకాపల్లి నూకాంబిక అమ్మవారి ఘటాల ఛాటింపు తో జాతర సందడి మొదలయ్యింది. ఈ నెల 17, 18 తేదీలలో జరిగే రాష్ట్ర స్థాయి గుర్తింపు పొందిన కొత్త అమావాస్య అమ్మవారి జాతర ఏర్పాట్లు కు సన్నహాలు జరుగుతున్నాయి. ఈ జాతరకు ప్రతిఏటా ఉత్తరాంధ్ర జిల్లా లతోపాటు రాష్ట్రం నలుమూలల నుంచి భక్తులు పెద్ద ఎత్తున తరలివస్తారు. కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లిగా, అరాద్యదైవంగా అమ్మవారి ని భక్తులు విశ్వసిస్తుంటారు. అంతేకాకుండా అమ్మవారి దర్శనానికి వేలాదిగా వచ్చే భక్తులతో నిత్యయాత్రగా విరజిల్లుతోంది. కాగా ఈనెల 17,18 తేదీ లలో జరిగే కొత్త అమావాస్య జాతర, పండగలను పురస్కరించుకొని నిర్వహించే ఘటాల ఛాటింపు ను రాష్ట్ర అర్బన్ ఫైనాన్స్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్, అనకాపల్లి నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్, మాజీ శాసనసభ్యులు పీలా గోవింద సత్యనారాయణ, అనకాపల్లి నియోజకవర్గ జనసేనపార్టీ ఇంచార్జి భీమరశెట్టి రాంకీ, రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్, టీడీపీ జిల్లా అధ్యక్షులు బత్తుల తాతయ్యబాబు, రాష్ట్ర గవర కార్పొరేషన్ చైర్మన్ మళ్ళ సురేంద్ర తదితరులు ప్రారంభించారు. అంతకుముందు అమ్మవారి ని వారు దర్శించుకొని, ప్రత్యేక పూజలు జరిపారు. ఈ కార్యక్రమంలో అమ్మవారి దేవస్థాన చైర్మన్ పీలా నాగశ్రీను, దేవాదాయ ధర్మధాయ సహాయ కమిషనర్, కార్యనిర్వహణాధికారి వై.శ్రీధర్, ధర్మకర్తల మండలి సభ్యులు, అధికసంఖ్యలో తెలుగుదేశం, జనసేన, బీజేపీ, కూటమి పార్టీల నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

# అంగన్వాడి టీచర్ల అరెస్టుపై నిరసన - సిఐటియు




**డుంబ్రిగుడ, మార్చి 03, (మనసులో మాట):** అంగన్వాడి టీచర్ల అరెస్టుపై నిరసిస్తూ సిఐటియు ఆధ్వర్యంలో మంగళవారం అరకు సంత బయలులో ర్యాలీ నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకుడు పోతురాజు మాట్లాడుతూ ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలని అంగన్వాడీ టీచర్లు విజయవాడలో నిరసన వ్యక్తం చేస్తుంటే వారిని అక్రమంగా అరెస్టు చేయడం సరికాదని చెప్పారు. అంగన్వాడీ టీచర్లు అనేక ఏళ్లుగా వెట్టి చాకిరి చేస్తున్నప్పటికీ కూడా ప్రస్తుత ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచకపోవడం సరికాదన్నారు. ప్రస్తుత ధరలకు అనుగుణంగా ఒక్కొక్క అంగన్వాడి టీచర్కు 20వేల రూపాయలు వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. వేతనాలు పెంచాలని పోరాటం చేస్తున్న అంగన్వాడి టీచర్లకు అరెస్టు చేయడం సరికాదని చెప్పారు. తక్షణమే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలని ఆయన డిమాండ్ చేశారు. లేనిపక్షంలో భవిష్యత్తులో తీవ్ర ఆందోళన చేయక తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు సిఐటియు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మనసులో మాట
KANCHARLA
సంచలన తెలుగు దిన పత్రిక
కోస్తాంధ్ర
తూర్పు గోదావరి | పశ్చిమ గోదావరి | కృష్ణా
గుంటూరు | ప్రకాశం | నెల్లూరు
బుధవారం 4 మార్చి 2026



# 'కల్తీ పాల' ఘటనలో.. ఏడుకు చేరిన మృతుల సంఖ్య

- సోమ, మంగళవారం.. ఇద్దరు మృతి - సేనాపతి రామలక్ష్మిని రాక్ హాస్పిటల్ నుంచి డెల్టా హాస్పిటల్ కు మార్పు
- ఆందోళన వ్యక్తం చేస్తున్న బాధిత కుటుంబ సభ్యులు

**రాజమహేంద్రవరం (మనసులో మాట), మార్చి 3:** రాజమహేంద్రవరం నగరంలో 'కల్తీ పాల' ఘటనలో మృతుల సంఖ్య మెల్లమెల్లగా పెరుగుతోంది. నిన్న, ఈ రోజు (సోమ, మంగళవారం) ఇద్దరు మృతి చెందారు. కిమ్స్ హాస్పటల్ లో చికిత్స పొందుతున్న కే సత్యనారాయణ (76) మృతిచెందారు. ఈయన చౌడేశ్వర్ నగర్ కు చెందిన వారు. అలాగే మంగళవారం చౌడేశ్వర్ నగర్ కు చెందిన జీ సూర్యారావు (81) కిమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుతూ మృతి చెందారు. గత నెల 17 నుంచి వెంటిలేటర్ - డయాలసిస్ పై సూర్యారావుకు చికిత్స అందజేసినా ఫలితం లేకపోయింది. కాగా కల్తీ పాల ఘటనలో ఇప్పటికే బీ మనోహర్ (6), శేషగిరిరావు (72), రాధాకృష్ణమూర్తి (74), టీ రమణి (58), కృష్ణవేణి (76)..అయిదుగురు మృతి చెందిన విషయం విదితమే. ఈ నెల 2, 3 తేదీలలో వరుసగా ఇద్దరు మృతిచెందడంతో మృతుల సంఖ్య ఏడుకు చేరింది.

**వివిధ ఆసుపత్రుల్లో 13 మంది చికిత్స..**

ఇదిలా ఉండగా.. ప్రస్తుతం నగరంలోని వివిధ ఆసుపత్రులలో 13మంది చికిత్స పొందుతున్నారు. వీరిలో రెడ్డి అనంతలక్ష్మి (65), ఎన్ కొండబాబు (62), బీ అనంతలక్ష్మి (72), ఎంఆర్ రుద్రితర్వి (5 నెలలు), కదలి కృష్ణారావు (73), జైకృత్ రాజ్ (2.9), డీ రితిక్ (2), పిచ్చుక నాగేశ్వరరావు (70), జీ వెంకటేశ్వరరావు (67), ఆర్ సూర్యకుమారి (62), జీ వెంకటలక్ష్మి (69), బీ వీరలక్ష్మి (60), ఎస్ రామలక్ష్మి (73) చికిత్స పొందుతున్నారు. పదిమంది వెంటిలేటర్- డయాలసిస్ పైన, ముగ్గురు డయాలసిస్ పొందుతున్నారని వైద్యాధికారులు మంగళవారం విడుదల చేసిన హెల్త్ బులెటిన్ లో వెల్లడించారు. ఇదిలా ఉంటే వివిధ ఆసుపత్రులలో చికిత్స పొందుతున్న బాధిత కుటుంబ సభ్యులు, బంధువులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# అసలేం జరుగుతోంది?!

## 'కల్తీ పాలు' ఘటనపై నివేదికలు ఏవి?

- నేషనల్ ఫోరెన్సిక్ ల్యాబ్ రిపోర్టులు ఎక్కడ?
- ఘటన జరిగి రెండు వారాలైనా బయట పడని వాస్తవాలు..
- మృతుల సంఖ్య పెరుగుతోంది..
- రెండు వారాల్లో ఏడుగురు మృతి..
- ఇంకా 10 మంది వరకూ వెంటిలేటర్ -డయాలసిస్ పైనే..
- మరో ముగ్గురికి డయాలసిస్..
- ప్రత్యేక వైద్య నిపుణుల బృందం వచ్చినా మెరుగుకాని బాధితుల ఆరోగ్య పరిస్థితి..
- ముంబాయి నుంచి తెప్పించిన యాంటీ డోస్ సత్ఫలితాలు ఇవ్వటం లేదా..





**రాజమహేంద్రవరం (మనసులో మాట), మార్చి 3:** గత నెల 15వ తేదీ మహా శివరాత్రి రోజున సేవించిన 'కల్తీ పాలు' కారణంగా 20 మంది వరకూ కిడ్నీ తదితర సమస్యలతో తీవ్ర అస్వస్థతకు గురైన విషయం తెలిసిందే. వీరిలో ఇప్పటి వరకూ ఏడుగురు మృతిచెందారు. మరో 13 మంది నగరంలోని కిమ్స్, డెల్టా, రాక్, రవి చైతన్య, రెయిన్‌బో ఆసుపత్రులలో చికిత్స పొందుతున్నారు. పది మంది వెంటిలేటర్, డయాలసిస్ పైన, మరో ముగ్గురు డయాలసిస్ పైనా వైద్య సేవలు పొందుతున్నారు. చిన్నారులు నలుగురు తీవ్ర అనారోగ్యానికి గురయ్యారు. బీ మనోహర్ (6), జైకృత్ రాజ్ (2.9), డీ రితిక్ (2), ఎంఆర్ రుద్రి తర్వి (5 నెలలు). వీరిలో డయాలసిస్ ను తట్టుకోలేక చౌడేశ్వర్ నగర్ కు చెందిన ఆరేళ్ళ బీ మనోహర్ గత నెల (ఫిబ్రవరి) 24న విశాఖపట్నం కేజీహెచ్ లో మృతిచెందిన విషయం తెలిసిందే.

**అసలేం జరుగుతోంది..**

నగరంలో 'కల్తీ పాల' ఘటన జరిగి రెండు వారాలు పైనే కావస్తోంది. పాలలో కల్తీ ఎక్కడ జరిగిందనే విషయాన్ని ఇప్పటి వరకూ చెప్పలేకపోతున్నారు. ఎవరికి వారు..'అలా అయి ఉండొచ్చు' అనే ఊహాగానాలు తప్పిస్తే.. స్పష్టంగా 'ఇలా జరిగింది.. ఇవిగో వాస్తవాలు' అని ఏ ఒక్క అధికారి నిర్ధారణ చేయకపోవడం ప్రజల్లో పలు అనునానాలకు దారి తీస్తోంది. బాధితుడిని రక్షించేందుకు యత్నిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. అసలు పాలలో ఏమి కలిసిందో కూడా నిజ నిర్ధారణ చేయకపోవడం సిగ్గు చేటు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం దినదినాభివృద్ధి చెందుతున్న నేటి రోజుల్లో..పాలల్లో కల్తీని కనుగొనకపోవడం చూస్తుం టే.. ప్రభుత్వ యంత్రాంగం పైన, పాలకులపైనా అనేక అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. కావాలనే కాలయాపన చేస్తున్నారనే ప్రచారం జరుగుతోంది. ప్రతిపక్ష వైసీపీ కూడా ఇదే అనుమానాన్ని వ్యక్తం చేస్తోంది.

**నేషనల్ ఫోరెన్సిక్ ల్యాబ్ నివేదికలు ఎక్కడ?..**

ఘటన జరిగిన వెంటనే బాధితుల నుంచి రక్తం, మల మూత్రాలు, పాల నమూనాలను జాతీయ ఫోరెన్సిక్ ల్యాబ్ కు పంపినట్లు జిల్లా అధికారులు, మంత్రులు పదేపదే చెబుతూ వచ్చారు. ఒకటీ రెండు రోజుల్లో ఆ నివేదికలు రాగానే 'కల్తీ' ఎక్కడ జరిగిందో స్పష్టత వస్తుందని చెబుతూ వచ్చారు. ఘటన జరిగి రెండు వారాలు కావస్తున్నా కల్తీ ఘడన కారకులు, కారణాలు, నివేదికలు ఏమీ లేవు..ఇంత గోప్యంగా ఎందుకు ఉంచుతున్నారని మాజీ ఎంపీ, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధికార ప్రతినిధి మార్గాని భరత్ రామ్ ప్రశ్నిస్తున్నారు. బాధితులకు ఏ విధమైన వైద్యం అందజేస్తున్నారో కూడా ప్రజలకు, ప్రతిపక్షాలకు కాకపోయినా బాధితుల కుటుంబ సభ్యులకైనా చెప్పాలి కదా అని భరత్ ఆవేదన. అసలు బాధితుల ఆరోగ్య పరిస్థితిని ఎప్పటికప్పుడు వారి కుటుంబ సభ్యులకు వైద్యులు తెలియజేయాలి. అది కూడా చెప్పడం లేదని పలువురి ఆవేదన.

**ప్రత్యేక వైద్య నిపుణుల బృందం అభిప్రాయం ఏంటి?..**

హైదరాబాదు నుండి రాష్ట్ర ప్రభుత్వం నలుగురు సభ్యులతో కూడిన ప్రత్యేక వైద్య నిపుణుల బృందాన్ని రాజమహేంద్రవరం రప్పించింది. అలాగే ముంబాయి నుంచి యాంటీ డోస్ ను కూడా రప్పించింది. అధునాతన వైద్య మార్గదర్శకాలు అందిస్తూ ఈ ప్రత్యేక వైద్య నిపుణుల బృందం ఎప్పటికప్పుడు బాధితుల ఆరోగ్య పరిస్థితిని పరిశీలించి దానికి అనుగుణంగా వైద్యం అందజేస్తారని జిల్లా ఇన్చార్జి మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు తెలిపారు. సీనియర్ నెఫ్రాలజిస్టు రవిరాజ్ సూచనల మేరకు వచ్చిన ఈ వైద్య బృందం వైద్య సలహాల వల్ల ఏ బాధితుడికైనా ఆరోగ్యం మెరుగుపడిందా అని ప్రతిపక్ష నేతలు ప్రశ్నిస్తున్నారు.

కిమ్స్ హాస్పిటల్ సీనియర్ కన్సల్టెంట్ న్యూరాలజిస్ట్ డాక్టర్ సుభాష్ కౌల్, అపోలో హాస్పిటల్ క్రిటికల్ కేర్ స్పెషలిస్ట్ డాక్టర్ కే క్రాంతి కుమార్, ఏఐజీ హాస్పిటల్ సీనియర్ కన్సల్టెంట్ ఏడీ, డిపార్ట్‌మెంట్ ఆఫ్ క్రిటికల్ కేర్ మెడిసిన్ డాక్టర్ ఆదర్స్ సంగంశెట్టి, సీనియర్ కన్సల్టెంట్ న్యూరాలజీ అండ్ న్యూరో ఇంటర్వెన్షన్స్ డాక్టర్ వెంకట కృష్ణ చైతన్య కొడూరి..ఈ నలుగురూ వైద్యరంగంలో అపార అనుభవం ఉన్నవారే. వీరు బాధితులను చూడగానే అవగాహనకు వచ్చేస్తారు. ఆయా ఆసుపత్రి వైద్యులకు, ముఖ్యమంత్రి తదితర మంత్రులకు పరిస్థితిని వివరించే ఉండొచ్చు. ఏమి చెప్పారనేది మాత్రం రహస్యమే. ఆ రహస్యమే ఎందుకని ప్రతిపక్ష నేతలు ప్రశ్నిస్తున్నారు. ఇక్కడే అనేక సందేహాలు, అనుమానాలు. బాధిత కుటుంబాల ఆందోళనకూ ఇదే కారణం.

**ముంబాయి నుంచి తెప్పించిన యాంటీ డోస్..వినియోగించారా లేదా??..**

రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుని ముంబాయి నుండి తెప్పించిన యాంటీ డోస్ బాధితులకు వినియోగించారా లేదా అనే అనుమానాలు సర్వత్రా వ్యక్తం అవుతున్నాయి. ప్రత్యేక వైద్య నిపుణుల బృందం వచ్చిన తరువాత ఇద్దరు మృతిచెందారు. వెంటిలేటర్, డయాలసిస్ పొందుతున్న బాధితుల ఆరోగ్య పరిస్థితి కాస్త అయినా మెరుగుపడిందా అంటే సమాధానం చెప్పలేని పరిస్థితి. నగరంలో కిమ్స్, డెల్టా, రాక్, రవి చైతన్య, రెయిన్‌బో ఆసుపత్రులలో వైద్యం పొందుతున్న రోగులను ఎందుకు ఆసుపత్రులు మారుస్తున్నారు?, ఇన్నాళ్ళూ వైద్యం అందించి..ఇప్పుడు హడావుడిగా ఆసుపత్రులను మార్చడం వెనుక కారణం ఏనిటనేది వైద్యులే వివరణ ఇవ్వాలి. సేనాపతి రామలక్ష్మి గత నెల 16 నుంచి రాక్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. అయితే ఆమెను ఈ నెల 2న డెల్టా హాస్పిటల్ కు మార్చారు. ఎవరి సలహా మేరకు ఈ నిర్ణయం తీసుకోవాల్సి వచ్చిందో వైద్యులు తెలియజేయాల్సిన అవసరం ఉంది. స్వరూప్ నగర్ కు చెందిన ఆరు సంవత్సరాల బీ మనోహర్ ను కూడా తొలుత రాజమండ్రిలోని ఓ ప్రైవేటు ఆసుపత్రి, అక్కడ నుంచి కాకినాడ కు, మళ్ళా అక్కడ నుంచి విశాఖపట్నం కేజీహెచ్ కు తరలించారు. అక్కడ డయాలసిస్ కు తట్టుకోలేక మృతి చెందాడు.

**హెల్త్ బులెటిన్స్ లో తరచూ వయసులు మార్పు దేనికో..**

బాధితుల ఆరోగ్య పరిస్థితిని గూర్చి హెల్త్ బులిటిన్స్ ను వైద్యులు విడుదల చేస్తున్నారు. ఈ నెల 2, 3 తేదీలలో విడుదల చేసిన హెల్త్ బులెటిన్స్ లో చికిత్స పొందుతున్న బాధితుల వయసును ఎందుకు మార్పు చేశారో అర్థం కాలేదు. మంగళవారం ఒకే ఒక్క నిమిషం తేడాతో విడుదల చేసిన హెల్త్ బులిటిన్స్ లో వయసులు హఠాత్తుగా మారిపోతాయి. మంగళవారం మధ్యాహ్నం 2.18 గంటలకు విడుదల చేసిన హెల్త్ బులిటిన్ లో జీ సూర్యారావు వయసు 79 గా చూపించారు. మధ్యాహ్నం 2.19 గంటలకు విడుదల చేసిన బులెటిన్ లో సూర్యారావు వయసు 81 గా చూపారు. ఈయన కిమ్స్ ఆసుపత్రిలో ఫిబ్రవరి 17 నుంచి వెంటిలేటర్ పై ఉంటూ డయాలసిస్ మీదనే వైద్యం పొందుతున్నారు. మంగళవారం మృతిచెందారు. అలాగే సేనాపతి రామలక్ష్మి వయసు 73. మంగళవారం నాటి బులెటిన్ లో 75 అయిపోయింది. ఇదెలా సాధ్యం?, ఎందుకు ఇలా వయసులు మార్చాల్సి వస్తోందో వైద్యులే వివరణ ఇవ్వాలి.

**ప్రభుత్వం కంటి తుడుపు చర్యలపై విమర్శలు..**

కల్తీ పాల ఘటన రాష్ట్ర వ్యాప్తంగా తీవ్ర సంచలనమైంది. ఘటన వెలుగులోకి వచ్చిన రెండు రోజులు పాలకులు, ప్రతిపక్ష నేతలు హడావిడి చేశారు. ఆ తరువాత వేడి తగ్గింది. మరణించిన వారి కుటుంబ సభ్యులకు రూ.10 లక్షలు పరిహారం అందజేసింది. ఫుడ్ సేఫ్టీ అధికారులు రాష్ట్ర వ్యాప్తంగా తనిఖీల పేరుతో దాడులు నిర్వహించారు. కేసులు నమోదు చేశారు. అంతా కంటి తుడుపు చర్యలే. శాశ్వత పరిష్కార దిశగా ప్రణాళిక లేదు. భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా పటిష్ఠమైన చర్యలు తీసుకోకుంటే.. మరెంతోమంది అమాయక ప్రజల ప్రాణాలు గాలిలో కలిసిపోయే అవకాశాలు లేకపోలేదు. గాలి, నీరు, తిండి..ఇలా అన్నిటిలోనూ కల్తీయే. ఈ కల్తీని సమూలంగా నివారించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే.

# మహిళలకు ఉచిత వైద్య శిబిరం

**పోలీసు ఉన్నతాధికారులు ఆధ్వర్యంలో - అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా**





**రాజమహేంద్రవరం (మనసులో మాట), మార్చి 3:** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా రాజమహేంద్రవరం రెండవ పట్టణ పోలీసు పర్యవేక్షణలో మహిళా వైద్య శిబిరం నిర్వహించారు. స్థానిక ఆల్కాట్ గార్డెన్స్ కొండా వారి వీధి మున్సిపల్ కమ్యూనిటీ హాల్ లో మహిళా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో మహిళలకు రెయిన్‌బో హాస్పిటల్ గైనకాలజిస్ట్ ప్రసన్న నైనాల, సతీష్ ఆధ్వర్యంలో గైనిక్ సమస్యలు, మాక్స్ విజన్ ఐ హాస్పిటల్ డాక్టర్ అరుణ, వారి సిబ్బంది ఆధ్వర్యంలో కంటికి సంబంధించిన సమస్యలపై ఉచితంగా వైద్య సేవలు అందించారు. సుమారు 100 మంది మహిళలకు ఉచితంగా వైద్య సేవలు అందజేశారు. ఈ కార్యక్రమంలో దక్షిణ మండల డీఎస్పీ భవ్య కిషోర్, మహిళా పోలీస్ స్టేషన్ డీఎస్పీ సుభద్రమ్మ, ఇన్స్పెక్టర్లు మంగాదేవి, శివ గణేష్, ఎస్ఐ శ్యాంసుందర్, పోలీసు స్టేషన్ సిబ్బంది, మహిళా పోలీసులు పాల్గొన్నారు.



# బాణాసంచా బాధితులను అన్ని విధాలుగా ఆదుకోవాలి

**- జిల్లా కలెక్టర్ ను కోరిన కృష్ణ మాదిగ**

**కాకినాడ( మనసులో మాట) మార్చి 3..** మాదిగ రిజర్వేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ మంగళవారం కాకినాడ కలెక్టరేట్లో జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సగిలిని మర్యాద పూర్వకంగా మంగళవారం కలిశారు. సామర్లకోట మండలం వేట్లపాలెం బాణాసంచా తయారీ ఘటనలో 22 మంది మృతి చెందడం అత్యంత బాధాకరమని, మృతి చెందిన బాధితులకు అండగా నిలిచి ఆదుకోవాలని ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారికి మెరుగైన వైద్యసేవలు అందించడంతోపాటు మృతుల కుటుంబీకులకు ఉపాధి, పింఛను సదుపాయాలు కల్పించాలని కోరారు. కృష్ణ మాదిగ జిల్లా కలెక్టర్'కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ మాట్లాడుతూ జిల్లా అధికారయంత్రం బాధిత కుటుంబాలకు అండగా నిలిచి అవసరమైన అన్ని సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు ముమ్మిడివరపు చిన్న సుబ్బారావు, డోకుబుర్ర భద్రం, కొండేపూడి ఉదయ్ కుమార్, పసుపులేటి చిన్నబాబు, సిద్ధాంతపు బెన్ జాన్సన్, అనంతపురం రాజు, పలివెల నవీన్, తుమ్మలపల్లి సంతోష్ కుమార్, పాలపాటి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ముస్లిం మైనారిటీల సంక్షేమానికి 'కూటమి' కట్టుబడి ఉంది

**మెయిన్ రోడ్డులోని చిన్న మసీదులో ఇఫ్తార్ విందుకు హాజరైన ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు**



**రాజమహేంద్రవరం (మనసులో మాట), మార్చి 3:** ముస్లిం మైనారిటీల రక్షణ... సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) అన్నారు. పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని ఉపవాస దీక్ష చేస్తున్న ముస్లిం కోసం మెయిన్ రోడ్డులోని చిన్న మసీదులో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందుకు ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు హాజరై ముస్లిం మైనారిటీ పెద్దలు ఛాన్ బాషా, అల్ సమీ గ్రూప్ ఆఫ్ కంపెనీస్ అధినేత మహమ్మద్ అబ్దుల్లా తదితర ముస్లింలకు ఫలహారాలు తినిపించి ఉపవాస దీక్ష విరమింపజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వాసు మాట్లాడుతూ మైనారిటీల రక్షణకు, సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. మసీదులు, ఈద్గాలు, కబర్స్థాన్ల రక్షణ కోసం ప్రత్యేక చర్యలు చేపడుతోందన్నారు. ముస్లింల అభివృద్ధికి ఎప్పుడూ ముందుంటుందని ఆయన పేర్కొన్నారు. మైనారిటీల అభివృద్ధి, విద్య, ఆర్థిక పురోగతికి ప్రత్యేక పథకాలు అమలు చేయనుందని గతంలోనే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు భరోసా ఇచ్చారని గుర్తు చేశారు. కులమతాలకు అతీతంగా అందరూ సోదరభావంతో కలిసి ఉండాలని పిలుపునిచ్చారు. మానవతా విలువలతో మనిషి మహోన్నతుడిగా మారాలన్నదే ఉపవాసాల అసలు ఉద్దేశ్యం అని, తమ జీవిత సౌదాల్ని సత్యం, న్యాయం, ధర్మం అనే పునాదుల మీద నిర్మింపజేసుకునేందుకు ఉపయోగపడే సాధనమే ఉపవాస వ్రత పరమార్థమని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు అన్నారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మైనారిటీ నాయకులు, అధిక సంఖ్యలో ముస్లింలు, తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.





## మూతపడిన సామర్లకోట పంచారామ క్షేత్రం

**సామర్లకోట (మనసులో మాట) ఫిబ్రవరి 3;** యావత్ భారత్ దేశంలోనే ప్రసిద్ధ చెందిన సామర్లకోట పంచరామ భీమేశ్వర స్వామి ఆలయం మంగళవారం చంద్రగ్రహణం సందర్భంగా మూసివేశారు. ఈవో బల్ల నీలకంఠం, చైర్మన్ కంటే జగదీష్ మోహన్ ఆధ్వర్యంలో మహాగణపతి కుమారస్వామి బాలత్రిపుర సుందరి సమేత భీమేశ్వర స్వామికి ఆలయ అర్చకులు రాంబాబు శర్మ వెంకన్న శర్మ సత్యనారాయణమూర్తి వినయ్ శర్మ సోమేశ్వర శర్మ రాజగోపాల శర్మ విశేష పూజలు చేశారు. మంగళవారం పౌర్ణమి కూడా రావడంతో బాల త్రిపుర సుందరి దేవికి పౌర్ణమి ప్రత్యేక అభిషేకాలను నిర్వహించారు. చంద్రగ్రహణాన్ని పురస్కరించుకొని ఉదయం 10 గంటలకు ఆలయాన్ని మూసి వేశారు. గ్రహణం అనంతరం మహా సంప్రోక్షణ నిర్వహించి, స్వామివారికి అమ్మవారికి, మహాగణపతి, కుమార సుబ్రమణ్య స్వామి లకు, క్షేత్ర పాలకులు కాలభైరవ స్వామికి మహా నివేదన, మహా హారతి సమర్పిస్తామని అర్చక స్వాములు తెలిపారు. బుధవారం ఉదయం నుండి యధావిధిగా స్వామి వారి దర్శనాలను భక్తులకు కల్పిస్తామని ఈవో బళ్ళ నీలకంఠం తెలిపారు. ఆలయాన్ని చంద్రగ్రహణం సందర్భంగా మూసివేయడంతో వివిధ ప్రాంతాల నుండి తరలివచ్చిన భక్తులకు స్వామి దర్శనాలు లభించలేదు.

## చంద్రగ్రహణం సందర్భంగా, వాడపల్లి వెంకన్న, ర్యాలీ జగన్మోహిని కేశవ స్వామి ఆలయాలు మూసివేత



**కొత్తపేట మనసులో మాట మార్చి 3..** కోనసీమ తిరుమల వాడపల్లి వేంకటేశ్వర స్వామి ఆలయం, ర్యాలీ జగన్మోహిని కేశవ స్వామి ఆలయం చంద్రగ్రహణం సందర్భంగా ఉదయం 9 గంటలకు ఆలయ ద్వారాలు మూసివేయబడ్డాయి. గ్రహణ సమయాల్లో ఆగమ శాస్త్ర నియమాలను అనుసరించి ఆలయ కార్యక్రమాలు నిలిపివేయబడినట్లు ఆలయ అధికారులు తెలిపారు.
గ్రహణం అనంతరం బుధవారం ఉదయం సంప్రోక్షణ కార్యక్రమం నిర్వహించి, సంప్రోక్షణ అనంతరం ఉదయం 6 గంటల నుండి భక్తులకు స్వామి దర్శనాలు పునఃప్రారంభం అవుతాయని వెంకన్న ఆలయ చైర్మన్ ముదునూరి వెంకటరాజు, డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధర్ రావు, ర్యాలీ ఆలయ చైర్మన్ మెర్ల నాగేశ్వరరావు, ఆలయ ఈవో భాగవతుల వెంకట రమణమూర్తి, తెలిపారు.

## దుర్గా అమ్మవారికి భక్తిశ్రద్ధలతో పౌర్ణమి పూజలు



**అనపర్తి (మనసులో మాట) మార్చి 3:** అనపర్తి అయ్యప్ప స్వామి ఆలయం ఆవరణములో గల దుర్గా అమ్మవారి ఉపఆలయంలో, మంగళవారం పౌర్ణమి పూజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు, అయ్యప్ప దేవస్థానం కమిటీ ఆధ్వర్యంలో ధర్మకర్తల మండలి చైర్మన్ తేతలి త్రినాధ రెడ్డి విజయలక్ష్మి దంపతుల చేతులమీదుగా, ప్రధాన కలశ కు పూజలు నిర్వహించారు, తొలిత గణపతి పూజ అనంతరం కుంకుమ పూజ నిర్వహించారు, ప్రధాన కలశ పూజ కు రాందేవ్ శర్మ, ధనుంజయ శర్మ పర్యవేక్షణ లో పూజానిర్వహించారు,అనంతరం భక్తులతో సామూహిక కుంకుమ పూజ కార్యక్రమం నిర్వహించారు,
అయ్యప్ప ఆలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు సబ్బిళ్ళ సత్యనారాయణరెడ్డి పర్యవేక్షణలో నిర్వహించారు, మాట్లాడుతూ గత 15 ఏళ్లగా పౌర్ణమి పూజలు నిర్వహిస్తున్నామని ఆలయ కమిటీ ప్రతినిధి సబ్బిళ్ళ నారాయణరెడ్డి (చిట్టి) తెలిపారు, పడాల సత్తిరెడ్డి ( రాజు గురుస్వామి) పోతంశెట్టి ఈశ్వర్ రెడ్డి( గురు స్వామి), భాస్కర్ రెడ్డి (గురు స్వామి), కర్రీ ఆదిరెడ్డి గురు స్వామి, సత్తి వీ రెడ్డి, లోవరాజు, శ్రీనివాస్, సబ్బిళ్ళ కృష్ణారెడ్డి, తదితరులు సేవలందించారు.

### కోర్టు వద్ద రౌడీషీటర్ల పై దాడి చేసిన

# రౌడీ షీటర్లను అరెస్టు చేసిన పోలీసులు

**- 8 మంది అరెస్టు, కత్తులు సెల్ఫోన్లు స్వాధీనం - విలేకరుల సమావేశంలో డీఎస్పీ రఘువీర్ విష్ణు**



**భీమవరం (మనసులో మాట), మార్చి 3:** గత కొన్ని సంవత్సరాలుగా రెండు వర్గాల రౌడీషీటర్ల మధ్య జరుగుతున్న అధిపత్య పోరాటంలో భాగంగా ఫిబ్రవరి 27వ తేదీ న డీఎన్ఆర్ కాలేజ్ రోడ్ లోని న్యాయస్థానంల భవన సముదాయం ఎదురుగా బేవర గోవింద రావు గ్రూపు కాపు కాచి రౌతుల రఘు గ్రూపు కోర్టులో వాయిదాకి వెళ్లి బయటకు వస్తున్న నేపథ్యంలో రౌతు రఘు గ్రూపుపై దాడిచేసిన బేవర గోవిందరావు నేరస్తుల గ్రూపును రెండవ పట్టణ పోలీసులు ఈ నెల రెండవ తేదీ రాత్రి అరెస్టు చేసినట్లు భీమవరం డీఎస్పీ రఘువీర్ విష్ణు తెలియజేశారు. మంగళ వారం స్థానిక రెండవ పట్టణ పోలీసు స్టేషన్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో రౌడీ షీటర్ల గ్రూపులు, వారి ఆర్థిక లావాదేవీల కారణంగా 2002 నుండి ఆదిపత్య పోరు కొనసాగుతోందని, ఈ నేపథ్యంలోని 2022లో రౌతుల ఏసు హత్య జరిగిందని, అనంతరం దానికి ప్రతీకారంగా 2023 సెప్టెంబరు లో ఏసు తమ్ముడు రౌతుల రఘు అతని అనుచరులు కలసి బేవర విజయబాబు, దేవర గోవిందరావులు రోడ్డుపై మోటార్ సైకిళ్ళపై వెళ్తుండగా వారిని కారుతో ఢీ కొట్టి విజయబాబును హత్య చేశారని తెలిపారు. ఆ సంఘటనలో గోవిందరావు తప్పించుకున్నాడని తెలిపారు. ఈ పరిణామాలలో తప్పించుకున్న బేవర గోవిందరావు, వడ్డి వెంకట దుర్గారావు సహా ఆరుగురు కలిసి రఘును చంపేందుకు కుట్ర పన్ని బలే దేవదాసు సహకారంతో కైకరం ప్రాంతంలో రెండు నెలల పాటు పథకం రచించారన్నారు. కత్తులు, స్టీల్ రాడ్లు తీసుకుని కైకరం నుండి భీమవరం కారులో వచ్చి కోర్టు వద్ద కాపు కాసిన నక్క డేవిడ్ రాజు సిగ్నల్ ఇవ్వగా రఘు వచ్చిన కారును వారు వచ్చిన కారుతో ఢీ కొట్టి కత్తులతో చంపడానికి ప్రయత్నించారన్నారు. ఆ పరిస్థితుల్లో పోలీసులు ఫిర్యాదుదారుడు రౌతుల రఘుబాబుని సంరక్షించారని, పోలీసులు దాడి చేసిన వారిని గాలించి గొల్లవానితిప్ప రోడ్ లోని సంజన డెవలపర్స్ లో ఉన్న షెడ్ వద్ద వెళ్ళగా అందులో వ్యక్తులు పోలీసు వారి వాహనాన్ని చూసి పారిపోవడానికి ప్రయత్నం చేశారు. ఈ సమయంలో ఇన్స్పెక్టర్ కాళీ చరణ్ 8 మందిని పట్టుకుని వారి వద్ద నుండి ఐదు కత్తులు, ఒక కారు, రెండు స్టీల్ రాడ్లు, రెండు సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకుని అరెస్టు చేశారన్నారు. అరెస్టు అయిన 8 మందిలో నలుగురిపై మూడు నుండి 16 కేసుల వరకు రాష్ట్రంలోని వివిధ పోలీసు స్టేషన్లలో ఉన్నాయన్నారు. ఇన్స్పెక్టర్ జీ కాళీ చరణ్, సబ్ ఇన్స్పెక్టర్ లు ఎఫ్ రహమాన్, కే రామారావు, హెచ్ మల్లికార్జున్ లు, పోలీసు సిబ్బందిని డీఎస్పీ, సూపరింటెండెంట్ ఆఫ్ పోలీసు అభినందించి వారికి రివార్డులు అందజేశారు.

## ఆదిత్యాలో ఆకట్టుకున్న ఇన్నోవియా సైన్స్ ఫెయిర్



**అమలాపురం (మనసులోమాట) మార్చి 3:** విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం, సృజనాత్మకత, సమస్య పరిష్కార నైపుణ్యాలను పెంపొందించడంలో సైన్స్ ఫెయిర్‌ల పాత్ర కీలకమని ప్రముఖ ఫిజిక్స్ ఉపాధ్యాయులు బెహరా మూర్తి పేర్కొన్నారు. డా.బి.ఆర్ అంబేద్కర్ జిల్లా అమలాపురం, కామనగరువు ఆదిత్య స్కూలులో రెండు రోజులపాటు నిర్వహించిన "ఇన్నోవియా సైన్స్ ఫెయిర్" కార్యక్రమం విద్యార్థుల ప్రతిభకు వేదికగా నిలిచింది. ప్రిన్సిపాల్ రామ్ ప్రసాద్ అధ్యక్షతన జరిగిన ఈ అకాడమిక్ ఉత్సవం మంగళవారం ఘనంగా ముగిసింది. ఈ సైన్స్ ఫెయిర్‌లో వివిధ తరగతులకు చెందిన విద్యార్థినీ విద్యార్థులు 250కి పైగా సైన్స్, గణితం, సోషల్ సైన్స్ ప్రాజెక్టులను ప్రదర్శించారు. ప్రతి ప్రాజెక్టు వెనుక ఉన్న ఆలోచన, పరిశోధన, సాంకేతిక అవగాహన సందర్శకులను ఆకట్టుకుంది. విద్యార్థుల కృషి, వినూత్న ఆవిష్కరణలు ప్రతిచోటా స్పష్టంగా కనిపించాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బెహరా మూర్తి మాట్లాడుతూ సైన్స్ అనేది కేవలం పాఠ్యాంశం మాత్రమే కాకుండా ఆధునిక జీవితానికి మూలస్తంభమని చెప్పారు. భారతదేశ అభివృద్ధి, సాంకేతిక పురోగతికి శాస్త్ర విజ్ఞానం శక్తివంతమైన సాధనమని వివరించారు. విద్యార్థులు చిన్న వయసులోనే శాస్త్రీయ ఆలోచనా విధానాన్ని అలవరచుకుంటే భవిష్యత్తులో గొప్ప శాస్త్రవేత్తలు, ఇంజనీర్లు, పరిశోధకులుగా ఎదగగలరని అన్నారు. ప్రత్యేక ఆహ్వానితులుగా ఎస్కేబీఆర్ కళాశాల బయాలజీ లెక్చరర్ ఏ. రవీంద్ర, ఫిజిక్స్ లెక్చరర్ జి.ఏ. శ్రీనివాసరావు పాల్గొని విద్యార్థుల ప్రాజెక్టులను పరిశీలించారు. ప్రదర్శించిన నమూనాల్లో పవర్ వైర్లెస్ పవర్ ట్రాన్స్‌మిషన్, సోలార్ సిస్టమ్ నమూనా, గణిత ప్రాజెక్ట్ థీమ్‌లు, ఫిజిక్స్ థీమ్‌లు, స్పోర్ట్స్ థీమ్ ప్రత్యేకంగా ఆకట్టుకున్నాయి. విద్యార్థులు రూపొందించిన పరికరాలు ఒకదానిని మించి మరొకటి ఉండటంతో విజేతల ఎంపిక కఠినంగా మారిందని అతిథులు పేర్కొన్నారు. బహుమతి ప్రధానోత్సవ సభలో ప్రిన్సిపాల్ రామ్ ప్రసాద్ మాట్లాడుతూ సైన్స్ లేని ఆధునిక ప్రపంచాన్ని ఊహించడం అసాధ్యమని స్పష్టం చేశారు. శాస్త్ర విజ్ఞానం జ్ఞానాన్ని విస్తరించి మానవాళిని మెరుగైన భవిష్యత్తు వైపు నడిపిస్తుందని తెలిపారు. విద్యార్థుల ప్రతిభను అభినందిస్తూ ఇలాంటి కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహిస్తామని చెప్పారు. ఈ ప్రదర్శనను తిలకించేందుకు విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో హాజరై పిల్లలను ప్రోత్సహించారు. వారి సమక్షంలో విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి విద్యార్థిని అభినందిస్తూ ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డా. నల్లమిల్లి శేషారెడ్డి, డైరెక్టర్ శృతి రెడ్డి, కాలేజీ ప్రిన్సిపాల్ చలపతిరావు, వైస్ ప్రిన్సిపాల్ లక్ష్మి సుధలు శుభాకాంక్షలు తెలిపారు.

## సీతానగరంలో రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ



**జగ్గంపేట (మనసులో మాట) మార్చి 3..** రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షుడు , జగ్గంపేట నియోజకవర్గం అభివృద్ధి కమిటీ చైర్మన్ జ్యోతుల నవీన్ అన్నారు. మంగళవారం జగ్గంపేట మండలం సీతానగరం గ్రామంలో 'మీ భూమి – మీ హక్కు' కార్యక్రమంలో భాగంగా జ్యోతుల నవీన్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. జగ్గంపేట మండల టిడిపి అధ్యక్షుడు జీను మణిబాబు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జ్యోతుల నవీన్ రైతులకు రాజముద్రలతో కూడిన కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలను స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు భూమిపై సర్వ హక్కులు కల్పించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని, భూ సమస్యల పరిష్కారానికి ఈ కార్యక్రమం ఎంతో దోహదపడుతుందని ఈ రోజుల్లో మనభూమి మన వారసులకు తెలియాలంటే సాంకేతిక పరిజ్ఞానంతో అమెరికాలో ఉన్న మన పాస్ పుస్తకం లో క్యూఆర్ కోడ్ ద్వారా మన భూమి ఎన్ని కిలోమీటర్లు ఉంది ఎక్కడ ఉంది తెలుసుకోవచ్చునని ఆయన పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నిబద్ధతతో పనిచేస్తున్నారని దానికి నిదర్శనం వేట్లపాలెం లో జరిగిన అగ్ని ప్రమాదమేనని ఆయన విజయనగరం నుండి ఒక్క సెక్యూరిటీ గార్డ్ తో హుటాహుటిన సంఘటనా స్థలానికి తరలివచ్చి బాధితులను పరామర్శించి వారికి మెరుగైన వైద్యం అందించేందుకు కృషి చేస్తారని అదేవిధంగా ఎక్కడికక్కడ పరిసరాలను పరిశు భ్రంగా లేని కారణంగా దీనిపై మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ వివరణ కోరి తక్షణమే పనులు చేయించిన వైనం ఆయన పనితనానికి నిదర్శనం ఇస్తుందని అదేవిధంగా జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ నిరంతరం ప్రజల కోసం పనిచేస్తున్నారని వీరికి మీ చల్లని ఆశీస్సులు అందివ్వాలని నవీన్ రైతులను కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, జీను మణి బాబు, ఆర్యవైశ్య డైరెక్టర్ కొత్తకొండ బాబు, బుర్రి సత్తిబాబు, రేఖ బుల్లి రాజు, దేవరపల్లి మూర్తి, పాండ్రంగి రాంబాబు, నండ్ల చిరంజీవి, ఎమ్మార్వో రమేష్, ముత్యాల సత్యనారాయణ (బుజ్జి) కోడూరి సత్యనారాయణ, కాకర్ల కృష్ణాజి, తాతిన నాగేశ్వరరావు, ఈర్పిన శ్రీను, గూడపాటి సత్యనారాయణ (పెద్ద), సింగం శివ, అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

## వారాహి సోలార్ సొల్యూషన్స్ బ్రాంచి ప్రారంభించిన ఎమ్మెల్యే నెహ్రూ, నవీన్



**జగ్గంపేట (మనసులో మాట) మార్చి 3..** స్థానిక గోకవరం రోడ్డులోని వాసుదేవ నగర్ షాపింగ్ కాంప్లెక్స్ నందు శ్రీ వారాహి సోలార్ సొల్యూషన్స్ నూతన బ్రాంచి ప్రారంభోత్సవం జగ్గంపేట ఎమ్మెల్యే , తిరుమల తిరుపతి దేవస్థానం పాలక మండలి సభ్యుడు జ్యోతుల నెహ్రూ చేతుల మీదుగా జరిగింది. ఈ కార్యక్రమానికి మరో విశిష్ట అతిథిగా కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు జ్యోతుల నవీన్, జగ్గంపేట కోపరేటివ్ సొసైటీ మాజీ అధ్యక్షురాలు జ్యోతుల మణిమ్మ హాజరయ్యారు. 10 కిలోవాట్స్ సోలార్ ఇన్సులేషన్ మొదట కొనుగోలు చేసిన జిల్లా టిడిపి ఉపాధ్యక్షుడు కందుల చిట్టిబాబు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ ప్రస్తుతం పెరుగుతున్న విద్యుత్ వినియోగం, పర్యావరణ పరిరక్షణ దృష్ట్యా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సౌరశక్తి వినియోగాన్ని ప్రోత్సహిస్తున్నాయి. ముఖ్యంగా గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల్లో పునరుత్పాదక ఇంధన వనరుల వాడకాన్ని పెంచే లక్ష్యంతో రాయితీలతో కూడిన సోలార్ ప్యానెల్స్ పంపిణీకి ప్రాధాన్యత ఇస్తున్నాయి. ఈ క్రమంలోనే స్థానిక ప్రజలకు అత్యాధునిక సోలార్ సాంకేతికతను అందుబాటులోకి తీసుకువచ్చేందుకు శ్రీ వారాహి సోలార్ సొల్యూషన్స్ ఈ నూతన కేంద్రాన్ని ఏర్పాటు చేసింది అని అన్నారు. ఈ సందర్భంగా సంస్థ మేనేజింగ్ డైరెక్టర్లు వెలిశెట్టి శ్రీనివాసరావు, కమ్మిల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ జ్యోతుల నెహ్రూ, జ్యోతుల నవీన్ చేతుల మీదుగా ప్రారంభించడం ఆనందంగా ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జగ్గంపేట నియోజకవర్గంలోని కూటమి నాయకులు పాల్గొన్నారు.



## ఘనంగా జి.ఎమ్.సి. బాలయోగి వర్ధంతి

**అమలాపురం( మనసులోమాట) మార్చి 3:** భారత లోక్ సభ మాజీ స్పీకర్, దివంగత నేత జి.ఎమ్.సి. బాలయోగి 24వ వర్ధంతి ని మంగళవారం అమలాపురంలోని బాలయోగి ఘాట్ వద్ద అత్యంత ఘనంగా నిర్వహించారు. ఆయన కుమారుడు, అమలాపురం పార్లమెంట్ సభ్యులు హరీష్ బాలయోగి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో రాజకీయ ప్రముఖులు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని నివాళులర్పించారు.
కార్యక్రమం ప్రారంభంలో హరీష్ బాలయోగి తన తండ్రి సమాధి వద్ద పుష్పగుచ్ఛాలు ఉంచి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తన తండ్రి చూపిన సేవా మార్గంలోనే నడుస్తూ కోనసీమ అభివృద్ధికి కృషి చేస్తానని పునరుద్ఘాటించారు. తనతండ్రి వర్ధంతిని పురస్కరించుకొని కేవలం రాజకీయ కార్యక్రమాలకే పరిమితం కాకుండా, సమాజ సేవకు ప్రాధాన్యతనిచ్చారు. రాజమహేంద్రవరంనుండి కిమ్స్ ఆసుపత్రి బొల్లినేని యాజమాన్యం ఆధ్వర్యంలో భారీ రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. యువత, కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొని రక్తదానం చేశారు. అలాగే పలువురు స్పెషలిస్ట్ డాక్టర్ల పర్యవేక్షణలో రోగులకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి సలహాలు, మందులను అందించారు. ఈ కార్యక్రమంలో బాలయోగి అనుచరులు, కూటమి ప్రభుత్వ ప్రజా ప్రతినిధులు భారీగా తరలివచ్చారు. ముమ్మిడివరం ఎమ్మెల్యే దాట్ల బుచ్చిబాబు, పి. గన్నవరం ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ, ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖర్, జిల్లా అధ్యక్షులు గుత్తుల సాయి, ప్రధాన కార్యదర్శి గంధం పల్లంరాజు, మున్సిపల్ మాజీ చైర్మన్ చిక్కాల గణేష్, మాజీ ఎమ్మెల్యే లు అయ్యాజీ వేమా, చిల్లా జగదీశ్వరి, చెల్లి వివేకానంద, ఆకుల రామకృష్ణ,రాజోలు టిడిపి ఇంచార్జి గొల్లపల్లి అమూల్య బిజిపి జిల్లా అధ్యక్షులు అడబాల సత్యనారాయణ, మోకా వెంకట సుబ్బారావు, నల్లా విష్ణు మూర్తి, నల్లా పవన్, జనసేన నాయకులు కంచిపల్లి అబ్బులు, కల్వకొలను తాతాజీ,ఏడిద శ్రీను, సుదా చిన్నా, లింగోలు పండు, బోనం సత్తిబాబు, చిల్లా పురుషోత్తం, చెల్లి అశోక్,వీరితో పాటు పలువురు మండల స్థాయి నాయకులు, కార్యకర్తలు పాల్గొని బాలయోగి చేసిన అభివృద్ధి పనులను గుర్తు చేసుకున్నారు. బాలయోగి అందించిన సేవలు, ఆయన రాజకీయ విలువలు ఇప్పటికీ తెలుగు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతాయని వక్తలు కొనియాడారు.

## ప్రజల గుండెల్లో జీఎంసీ బాలయోగి చిరస్థాయిగా నిలిచి ఉంటారు

### బాలయోగి వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పించిన జిల్లా టిడిపి అధ్యక్షుడు జ్యోతుల నవీన్



**జగ్గంపేట (మనసులో మాట) మార్చి 3..** ఉమ్మడి గోదావరి జిల్లాల ముద్దుబిడ్డ, భారత లోక్ సభ మాజీ స్పీకర్ గంటి మోహన చంద్ర బాలయోగి సేవలు అజరామరమని కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షుడు జ్యోతుల నవీన్ అన్నారు. మంగళవారం బాలయోగి వర్ధంతి సందర్భంగా ఆయన జగ్గంపేట రావులమ్మ నగర్ లోని టిడిపి కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి జ్యోతుల నవీన్ ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఉమ్మడి గోదావరి జిల్లాలతో పాటు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి ఎనలేని కృషి చేసిన బాలయోగి పేరు ప్రఖ్యాతులు ఇక్కడి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచి ఉంటాయని కొనియాడారు. గోదావరి జిల్లాలలో ఏ మూలకు వెళ్ళినా ఈ ప్రాంత అభివృద్ధిలో ఆయన అడుగుజాడలు కనిపిస్తాయన్నారు. యానాం – ఎదుర్లంక వారధి, బోడసకుర్రు వారధుల నిర్మాణానికి ఆయన చేసిన కృషి మరువలేనిదన్నారు. అందరితో సఖ్యంగా ఉంటూ మన బాలయోగి, మనవారు అని పేరు తెచ్చుకున్నారన్నారు. ఒక దశాబ్ద కాలం పాటు వివిధ పదవుల్లో ప్రజా ప్రతినిధిగా సేవలందించి లోకసభ స్పీకర్ గా ఉన్నత శిఖరాలకు చేరారన్నారు. వారి మీద అభిమానంతో వారి కుమారుడు హరీష్ మాథూర్ పార్లమెంటు సభ్యునిగా ఉన్నారన్నారు. ప్రజల హృదయాల్లో చిరకాలం బాలయోగి నిలిచి ఉంటారని కొనియాడారు. ఆయన బాటలో నడిచి ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అభివృద్ధికి తామంతా కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, జీనుమణి బాబు, ఆర్యవైశ్య డైరెక్టర్ కొత్తకొండ బాబు, కందుల చిట్టిబాబు, దేవరపల్లి మూర్తి, రేఖ బుల్లి రాజు, బుర్రి సత్తిబాబు పాండ్రంగి రాంబాబు, తూము కుమార్, యిడుదల అర్జునరావు, రాయి సాయి, పిల మహేష్, రాష్ట్ర డైరెక్టర్ గెద్దాడ సత్యవేణి,కొండ్రోతు శ్రీను, సాంబత్తుల చంద్రశేఖర్, తుమ్మల కిషోర్ కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వంలోనే రైతులకు మేలు

### 255 మంది రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ

**తాళ్లరేవు (మనసులో మాట), మార్చి 03:** కూటమి ప్రభుత్వంలోనే రైతులకు మేలు జరుగుతుందని, రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని లచ్చిపాలెం సొసైటీ అధ్యక్షుడు మోపురి వెంకటరెడ్డి నాయుడు తెలిపారు. మంగళవారం సుంకరపాలెం పంచాయతీ కార్యాలయంలో రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు దూళిపూడి వెంకటరమణ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మోపూరి మాట్లాడుతూ గత ప్రభుత్వంలో రైతులకు తీరని అన్యాయం జరిగిందన్నారు. చంద్రబాబు నేత్రత్వంలోని కూటమి ప్రభుత్వం అన్ని విధాలు రైతులకు మేలు చేస్తున్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో సుంకరపాలెం పంచాయితీ కార్యదర్శి వలీబాబా, జనసేన పార్టీ మండల అధ్యక్షులు అత్తిలి బాబురావు, బిజెపి జిల్లా కార్యదర్శి దత్తాత్రేయ, డిప్యూటీ తాసిల్దార్ సూరిబాబు బృందం పాల్గొని కార్యక్రమం ఉద్దేశించి ప్రసంగించారు. రైతుల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలు, సంక్షేమ పథకాలు గురించి వివరించారు.గత ప్రభుత్వం రైతులు పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించి తప్పులు తడకగా పాస్ పుస్తకాలను జారీచేసి రైతులను ఇబ్బందులకు గురిచేసిందని అన్నారు. కూటమి ప్రభుత్వం ఆ తప్పులను సరిచేసి ఇచ్చిన మాట ప్రకారం తప్పులు లేని పాస్ పుస్తకాలను రైతులకు అందించినట్టు తెలియజేశారు. అనంతరం 255 మంది రైతులకు పాస్ పుస్తకాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షులు నాగబత్తుల బాలకృష్ణ, కె రవీంద్ర ప్రసాద్, గుంటముక్కల విష్ణు , రైతులు తదితరులు పాల్గొన్నారు.

మనసులో మాట KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక



## 35 లీటర్ల సారా తరలిస్తున్న వ్యక్తి అరెస్ట్

**- మోటార్ సైకిల్ స్వాధీనం**

**గోకవరం (మనసులో మాట), మార్చి 3 :** మోటార్ సైకిల్ పై సారాను అక్రమంగా తరలిస్తున్న రంపచోడవరం మండలం పెంకులపాడు గ్రామానికి చెందిన కలుం రాంబాబుని మంగళవారం అదుపులోకి తీసుకున్నట్లు గోకవరం ఎస్సై వి. ఎన్.వి.పవన్ కుమార్ తెలిపారు. కలుం రాంబాబు వద్ద నుండి 35 లీటర్ల సారా, హీరో స్ప్లెండర్ ప్లస్ మోటార్ సైకిల్ స్వాధీనం చేసుకుని, కేసు నమోదు చేసినట్లు తెలిపారు. రిమాండ్ నిమిత్తం రాంబాబుని కోర్టులో హాజరుపరచగా 14 రోజులు రిమాండ్ విధించినట్లు తెలిపారు. ఈసందర్భంగా ఎస్సై పవన్ కుమార్ మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ పరిధిలో అక్రమ సారా తయారీ, రవాణా, విక్రయాలు చట్ట విరుద్ధ కార్యకలాపాలలో పాల్గొనే అసాంఘిక శక్తులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు చట్టవిరుద్ధ కార్యకలాపాల పై సమాచారం అందించాలని, వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు

## మదీనా మసీదులో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసిన షేక్ సలీం



**రౌతులపూడి, (మనసులో మాట ) మార్చి 03:** పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా రౌతులపూడి గ్రామంలో ఉపవాసాలంటున్న ముస్లిం సోదరులకు గుంటూరుకు చెందిన షేక్ సలీం ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంజాన్ మాసంలో కటిక ఉపవాసం ఉంటున్న ముస్లిం సోదరులకు ఉపవాస విరమణ చేయడం ద్వారా అల్లాహ్ యొక్క అనుగ్రహం కలుగుతుందని రంజాన్ మాసం అంటేనే దానాల పండుగ అని పేద ప్రజల ఆకలి బాధలు తెలిసేందుకే ఈ ఉపవాసాలని సలీం అన్నారు. రౌతులపూడి లో సుమారు 60 మందికి ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. అనంతరం ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో షేక్ హుస్సేన్, షేక్ మున్నా, షేక్ తానుషావల్లి, అహ్మద్ భాషా ఖాన్, హాఫీజ్ నాసిర్, హాఫిజ్ బషీర్, షేక్ జానీ, షేక్ సలీం మరియు మదీనా మజీద్ సభ్యులు పాల్గొన్నారు.

## పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించండి...

**- డివైఈఓ కెవివి సత్యనారాయణ**

**కాకినాడ (మనసులో మాట) మార్చి 3..** పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించి వారి విద్యాభ్యున్నతికి, బంగారు భవిష్యత్‌కు కృషి చేయాలని తల్లిదండ్రులు కాకినాడ డిప్యూటీ ఎడ్యుకేషన్ ఆఫీసర్ కె.వి.వి. సత్యనారాయణ మంగళవారం ఒక ప్రకటన లో సూచించారు.కాకినాడ రూరల్ పత్రకాలువ గ్రామంలోని మండల ఆదర్శ ప్రాథమిక పాఠశాలలో జరిగిన పాఠశాల వార్షికోత్సవ కార్యక్రమానికి డివైఈఓ తో పాటు ఎంఈఓ-2 బి.శ్రీనివాస్ కుమార్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.

ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ నాణ్యమైన విద్యతో పాటు ప్రత్యేక శిక్షణ, పలు సంక్షేమ పథకాలను ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. ప్రభుత్వ అధికారులు అనేక మంది ప్రభుత్వ పాఠశాలల్లోనే చదివిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. పత్రకాలువ పాఠశాల ఉపాధ్యాయులు పీబీ శ్రీనివాస్, వి.విజయ కుమార్ తదితర బృంధం చేస్తున్న కృషిని ఆ సంధర్భంగా ఆయన అభినందనందించారు.

ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయులు, దోనర్లు, పూర్వ విద్యార్థులను ఘనంగా సన్మానించారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన పలు సాంస్కృతిక ఈ కార్యక్రమమాలలో కోలాట ప్రదర్శన ప్రధాన ఆకర్షణగా నిలిచింది. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎస్.వి.ఎన్.వీరరాజు, పలువురు ఉపాధ్యాయులు కార్యక్రమ ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక పెద్దలు,ప్రజా ప్రతినిధులు, తల్లితండ్రులు,పూర్వ విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## జిల్లాలోనే తొలి అపరాలు కొనుగోలు కేంద్రాన్ని దెందులూరులో ప్రారంభించిన ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్, జిల్లా జాయింటు కలెక్టరు యం.జె.అభిషేక్ గౌడ


**- రైతులు సమస్యలు తెలిపిన 24 గంటల్లోనే స్పందించి అపరాలు కొనుగోలు కేంద్రం ఏర్పాటుకు చర్యలు చేపట్టిన జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి కు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ అభినందనలు**



**ఏలూరు/దెందులూరు, మార్చి 03 (మనసులో మాట)..** దెందులూరు విశాల సహకార సొసైటీ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన మంగళవారం రబీ సీజనుకు సంబంధించి జిల్లాలోనే తొలి అపరాలు కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్, జిల్లా జాయింటు కలెక్టరు యం.జె. అభిషేక్ గౌడ కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా తమ గ్రామానికి విచ్చేసిన దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్, జిల్లా జాయింటు కలెక్టరు యం.జె.అభిషేక్ గౌడ లకు స్థానిక ప్రజా ప్రతినిధులు, రైతులు, కూటమి నాయకులు, అధికారులు, సిబ్బంది, పుష్ప గుచ్చాలను అందించి ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా జిల్లా జాయింటు కలెక్టరు యం.జె.అభిషేక్ గౌడ మాట్లాడుతూ రైతులకు సంబంధించిన ఎటువంటి సమస్యలు నైనా పరిష్కరించి, వారికి అన్ని విధాలుగా సహకరించేందుకు రైతుసేవా కేంద్రాలను సమర్థవంతంగా నిర్వహిస్తున్నామని అన్నారు. రైతులు తమ సమస్యలు ఏమున్నా కూడా ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చి వాటి పరిష్కారం పొందవచ్చునని తెలిపారు.ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ గత ప్రభుత్వం పాలనలో రైతులకు ధాన్యం బకాయిలు కూడా చెల్లించకుండా ఎగ్గొట్టారని, అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులకు ధాన్యం బకాయి సొమ్ములు చెల్లించడమే కాకుండా ఈనాడు రైతులు తమ ధాన్యాన్ని అమ్మిన తర్వాత గంటలు వ్యవధిలోనే వారు బ్యాంకు ఖాతాలకు నేరుగా ధాన్యం సొమ్ములు జమ అయ్యేలాగా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. నిజమైన రైతు పక్షపాతి అని నిరూపించుకుందని, అదేవిధంగా అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రైతులకు పెట్టుబడి సహాయాన్ని కూడా అందిస్తుందని తెలిపారు. కృష్ణా జలాలకు టైయిలెండ్ లో ఉన్న పెదపాడు మరియు ఏలూరు రూరల్ మండలాల్లోని అనేక గ్రామాలు రైతులు తమ నీటి ఎద్దడిని దృష్టిలో పెట్టుకుని రబీ సీజన్లో ఎక్కువగా అపరాలు సాగు చేస్తున్నారని తెలిపారు.అయితే బహిరంగ మార్కెట్లలో దళారీలు వద్ద సరైన మద్దతు ధర లభించక ఇబ్బంది పడుతున్నారని, జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి దృష్టికి తీసుకువెళ్లిన 24 గంటల లోపే ఆ సమస్యకు పరిష్కారం చూపుతూ జిల్లాలోనే తొలి అపరాలు కొనుగోలు కేంద్రాన్ని దెందులూరులో మంజూరు చేశారని మంచి శుభపరిణామం అన్నారు. అందుకు జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి, జిల్లా యంత్రాంగానికి ప్రత్యేకంగా అభినందనలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. ఈ అపరాలు కొనుగోలు కేంద్రం ద్వారా పెసలు క్వింటాకి రూ 8768/- , మినుములు క్వింటాకి రూ 7800/- చొప్పున ఏపీ మార్క్ ఫెడ్ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని తెలిపారు. త్వరలోనే పోలవరం ప్రాజెక్టు సైతం పూర్తిచేసి రైతులకు కూటమి ప్రభుత్వం మరింత మేలు చేయనుందని, రైతు సంక్షేమమే దేశ సంక్షేమంగా భావిస్తూ కూటమి ప్రభుత్వం రైతన్నలకు అన్ని విధాలు అండగా నిలుస్తుందని ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తెలిపారు.

## ప్రారంభమైన సింగరమ్మ తల్లి జాతర మహోత్సవాలు

**- అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే నెహ్రూ,నవీన్**



**జగ్గంపేట (మనసులో మాట) మార్చి 3..** జగ్గంపేట మండలం మల్లిశాల గ్రామ శివారు దట్టమైన అటవీప్రాంతం సింగారమ్మ చింత లో కొలువై ఉన్న అమ్మవారు సింగారమ్మ అమ్మవారి జాతర మహోత్సవములు మార్చి మూడో తేదీ మంగళవారం నుండి అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ జాతర మహోత్సవాల తొలిరోజు అమ్మవారిని జగ్గంపేట ఎమ్మెల్యే , టీటీడీ బోర్డు సభ్యుడు జ్యోతుల నెహ్రూ, కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షుడు జ్యోతుల నవీన్ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం ఆలయ కమిటీ వారు వారిని ఘనంగా సత్కరించి అమ్మవారి చిత్రపటాలను బహుకరించారు. మల్లిశాల గ్రామ వాసుల ఆరాధ్య దేవతగా, కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లిగా అమ్మవారు ప్రసిద్ధి కేక్కారు.ప్రతి సంవత్సరం మార్చ్ నెలలో అమ్మవారి జాతరను వారం రోజుల పాటు అంగరంగ వైభవంగా నిర్వహిస్తారు. మంగళవారం నుండి అమ్మవారి జాతరను పురస్కరించుకొని ఆలయాకమిటి ఆధ్వర్యంలో ఘనంగా ఏర్పాట్లు చేశారు. ఆలయాన్ని సర్వంగా సుందరంగా తీర్చి దిద్దుతున్నారు. ఆలయ ఆవరణలో మిరుమిట్లు గోలిపే విద్యుత్ దీప కాంతులకోసం ఏర్పాట్లు పూర్తయ్యాయి. చిన్నపిల్లలు,యువతను ఆకర్శించడానికి ఆలయ ఆవరణలో జాయింట్ వీల్స్, రంగులరట్నాలు సిద్ధం చేశారు. అమ్మవారిని దర్శించుకోవడానికి వచ్చే భక్తులు కోసం క్యూ లైన్ ఏర్పాటు చేశారు. సింగారమ్మ అమ్మవారిని దర్శించుకోవడానికి వచ్చే భక్తులు మొక్కులు తీర్చుకొని ఆలయ ఆవరణలో కుటుంబ సభ్యులందరితో సహపంక్తి భోజనాలు చేస్తారు. ఆలయ ఆవరణలో ఆనందంగా గడుపుతారు. అమ్మవారిని దర్శించుకోవడానికి వచ్చే భక్తులకోసం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అనేకరకాల సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నారు.మార్చ్ 3 నుండి 7వరకు అమ్మవారి జాతర అత్యంత వైభవంగా జరగనుంది.అమ్మవారి జాతర పురస్కరించుకొని ఐదుగురు కమిటీ ప్రెసిడెంట్లు ముండ్రు కృష్ణారావు (ఎర్రబాబు ), పైడిపాల సూరిబాబు, పాలికిరెడ్డి సత్యనారాయణ, నక్కరాజు వీరబాబు, కుప్పల నాగు లను కమిటీ ప్రెసిడెంట్ లుగా నియమించారని, అందరి సమన్వయంతో జాతర ను విజయవంతం చేయడానికి కృషి చేస్తామని ఈ సందర్భంగా వారు తెలియజేశారు.ఈ సందర్బంగా సింగారమ్మ ఆలయ కమిటీ ప్రెసిడెంట్లు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మార్చ్ నెలలో సింగారమ్మ అమ్మవారి జాతర మల్లిశాల గ్రామస్తుల సహాయ సహకారాలతో అత్యంత వైభవంగ మల్లిశాల లో జాతర ప్రారంభమై రాత్రి కీ సింగారమ్మ అమ్మవారి ఆలయం వద్ద తీర్థం అత్యంత ఘనంగా నిర్వహిస్తున్నారు. ప్రతి ఒక్కరూ అమ్మవారి జాతరకు విచ్చేసి అమ్మవారి ని దర్శించుకొని వెళ్ళవలిసిందిగా ఆలయ కమిటీ వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ అడపా భరత్, ఎస్వీఎస్ అప్పలరాజు, జీని మణిబాబు, ఆర్యవైశ్య డైరెక్టర్ కొత్త కొండబాబు, దేవరపల్లి మూర్తి, బుర్రి సత్తిబాబు, పాండ్రంగి రాంబాబు, సర్పంచి సర్వసిద్ధిలక్ష్మణరావు,పాలచర్ల నాగేంద్ర చౌదరి, పల్లికొండ భద్రం, తొట్టిపూడి నాగేశ్వరరావు, సియాధుల పెద్దకాపు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## పన్నులు సకాలంలో చెల్లించి గ్రామాభివృద్ధికి సహకరించండి



**కాజులూరు (మనసులో మాట) మార్చి 3..** కాజులూరు మండలంలో పన్నుల వసూళ్లలో గణనీయమైన పురోగతి నమోదైంది. మండల పరిధిలో సుమారు 73 శాతం పన్నులు వసూలైనట్లు డిప్యూటీ ఎంపీడీవోలు చక్రపాణిరావు, ముద్రగడ సత్యనారాయణమూర్తి వెల్లడించారు. గ్రామాభివృద్ధి కార్యక్రమాలు సమర్థవంతంగా అమలు కావాలంటే ప్రతి పౌరుడు తన వంతు బాధ్యతగా పన్నులు చెల్లించాలని అధికారులు సూచిస్తున్నారు. డిప్యూటీ ఎంపీడీవోలు చక్రపాణిరావు, సత్యనారాయణమూర్తి మండలంలోని పలు గ్రామాల్లో పర్యటించి పన్నుల వసూళ్లపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్థులతో సమావేశమై పన్నుల చెల్లింపుల ప్రాధాన్యతను వివరించారు. మంగళవారం సలపాక, ఆర్యవటం, గొల్లపాలెం, కాజులూరు, దుగ్గుదుర్రు, కుయ్యేరు, కోలంక గ్రామాల్లో వారు విస్తృతంగా పర్యటించారు. గ్రామాల్లో తాగునీరు, రహదారులు, పారిశుద్ధ్యం, వీధి దీపాలు వంటి మౌలిక వసతుల అభివృద్ధికి పన్నుల వసూళ్లు ముఖ్యమని పేర్కొన్నారు. ప్రజలు చెల్లించే ప్రతి రూపాయి గ్రామాభివృద్ధి పనులకే వినియోగించబడుతుందని తెలిపారు.పన్నులు సమయానికి చెల్లించడం ద్వారా గ్రామాల అభివృద్ధి వేగవంతమవుతుందని, ప్రభుత్వ పథకాల అమలు సులభమవుతుందని చెప్పారు. ఇంకా చెల్లించని వారు వెంటనే బకాయిలు తీర్చాలని కోరారు. గ్రామాభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలకు ప్రజల సహకారం అత్యంత అవసరమని ప్రతి ఒక్కరూ తమ పన్నులు చెల్లించి గ్రామాల అభ్యున్నతికి తోడ్పడాలని అధికారులు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శులు కే ఈశ్వరి, శివకుమార్, సూర్యప్రకాష్, భాగ్యవతి, రవికుమార్, సుబ్బారాయుడు, చంద్రశేఖర్ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## అంగన్వాడీల అక్రమ అరెస్టులు,ప్రభుత్వ నిర్బంధం పట్ల... సిపిఎం ఖండన

**సోషల్ మీడియా పెట్టే కేసులు పై ఉన్న శ్రద్ధ ఇచ్చిన హామీలపై లేదన్న - సిపిఎం నాయకులు**

**కాకినాడ (మనసులో మాట) మార్చి 3..** తమ న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం శాంతి యుతంగా ఆందోళన చేస్తున్న వేలాది మంది అంగన్వాడీలను తెల్లవారుజామున విజయవాడ ధర్నా చౌక్ లో అక్రమంగా అరెస్టు చేయడాన్ని సిపిఎం కాకినాడ జిల్లా కమిటీ తీవ్రంగా ఖండించింది. సిపిఎం జిల్లా కార్యదర్శి కరణం ప్రసాదరావు మంగళవారం నాడు ఒక ప్రకటన విడుదల చేస్తూ అరెస్ట్ చేసిన అంగన్వాడీలను, వారి నాయకులను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేసారు. నిద్రపోతున్న అంగన్‌వాడీ కార్యకర్తల పట్ల మగ పోలీసులు అమానుషంగా వ్యవహరించారని, మహిళల పట్ల ఈ విధంగా వ్యవహరించడం అప్రజాస్వామికని అన్నారు. గత ప్రభుత్వ హయాం లో అంగన్వాడీలు ఆందోళన చేసిన సందర్భంగా ఆనాటి ప్రభుత్వం సమస్యల పరిష్కారానికి ఒప్పందం చేసుకుందని ప్రతిపక్షం లో ఉన్నప్పుడు అంగన్వాడీల ఉద్యమానికి మద్దతు ప్రకటించి, జీతాలు పెంచి న్యాయం చేస్తామని వాగ్దానం చేసి అధికారంలోకి వచ్చిన చంద్రబాబు ప్రభుత్వం మాట తప్పి సమస్యలు పరిష్కరించకపోగా ఇప్పుడు వారిపైనే నిర్బంధానికి దిగడం దారుణమని ప్రసాదరావు విమర్శించారు. ప్రభుత్వం ప్రతిష్టకు పోకుండా అంగన్వాడీ యూనియన్ నాయకులతో వెంటనే చర్చించి వారి న్యాయమైన వేతనాల పెంపుదల తదితర డిమాండ్లను పరిష్కరించాలని అయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు .




## గ్రహణం ఎఫెక్ట్ మరిడమ్మ టెంపుల్ క్లోజ్

**పెద్దాపురం (మనసులో మాట) ఫిబ్రవరి 3;** భారత ప్రధాని నరేంద్ర మోడీ మాన్కీ బాత్ కార్యక్రమం ద్వారా జాతీయ స్థాయిలో ప్రాచుర్యం పొందిన పెద్దాపురం మరిడమ్మ తల్లి ఆలయాన్ని మంగళవారం చంద్రగ్రహణం సందర్భంగా మూసివేశారు. దేవాదాయ శాఖ సహాయ కమిషనర్ విజయలక్ష్మి ఆధ్వర్యంలో అర్చకులు విజయ్ నాని ప్రసాద్ శర్మ వెంకట శాస్త్రి తదితర పండితులు అమ్మవారికి పౌర్ణమి మహా అభిషేకాలు, విశేష పూజలు నిర్వహించారు. దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆదేశాల మేరకు పూజల అనంతరం అమ్మవారి ఆలయాన్ని మూసివేస్తున్నట్లు సహాయ కమిషనర్ విజయలక్ష్మి తెలిపారు. మహాసంప్రోక్షణ అనంతరం బుధవారం యధావిధిగా భక్తులకు అమ్మవారి దర్శనాలు కల్పిస్తామని, పూజలు పునః ప్రారంభం జరుగుతుందని విజయలక్ష్మి వివరించారు. మరిడమ్మ తల్లి ప్రతి ఒక్కరూ అమ్మవారిని దర్శించి, తరించాలని సహాయ కమిషనర్ విజయలక్ష్మి కోరారు. ఆలయ ప్రతినిధులు రమణ, క్రాంతి, శివ తదితరులు అమ్మవారి సేవా కార్యక్రమాల్లో పాల్గొన్నారు

## దివ్యాంగుల హక్కుల సాధన సమితి జిల్లా అధ్యక్షుడిగా షేక్ బాబ్జి

**- దివ్యాంగుల సంక్షేమానికి, అభివృద్ధికి కృషి చేయాలి**

**- సమితి జాతీయ అధ్యక్షుడు బందెల కిరణ్ రాజ్**



**రాజమహేంద్రవరం (మనసులో మాట), మార్చి 3:** గత కొన్ని సంవత్సరాలుగా దివ్యాంగుల హక్కుల కొరకు పోరాటం చేస్తున్న షేక్ బాబ్జిని దివ్యాంగుల హక్కుల సాధన సమితి తూర్పు గోదావరి జిల్లా అధ్యక్షునిగా ప్రకటిస్తున్నట్లు సమితి జాతీయ అధ్యక్షుడు బందెల కిరణ్ రాజ్ తెలిపారు. ఇకపై షేక్ బాబ్జి దివ్యాంగుల హక్కుల కోసం నిష్పక్షపాతంగా పనిచేయాలని.. వారి అభివృద్ధి, సంక్షేమ కోసం కృషి చేయాలని కోరుకుంటూ బందెల కిరణ్ రాజ్ ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉల్లం రవి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ విద్యార్థి విభాగ నాయకుడు పాకెళ్ళ శేఖర్, వైఎస్ఆర్ సీపీ నాయకులు వల్లూరి రాజేష్, గుంటూరు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు భూషణం తదితరులు పాల్గొన్నారు.

## స్వర్ణాంధ్ర ఆధ్వర్యంలో బాలయోగికి ఘన నివాళి

**- వృద్ధులకు కాస్మోటిక్స్ దుస్తులు, నగదు బహూకరణ**

**- బాలయోగి విశిష్ట సేవలను గుర్తించి జాతీయ స్థాయి అవార్డును అందించాలి**




**రాజమహేంద్రవరం (మనసులో మాట), మార్చి 3:** దివంగత లోక్ సభాపతి జీఎంసీ బాలయోగి వర్ధంతి వేడుకలను స్వర్ణాంధ్ర వృద్ధాశ్రమంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. తొలుత స్వర్ణాంధ్ర ముఖ్య నిర్వాహకుడు లయన్ డాక్టర్ గుబ్బల రాంబాబు నేతృత్వంలో అనూప్ కుమార్ జైన్, కాశి, బాలాజీ, వృద్ధులతో కలిసి జీఎంసీ బాలయోగి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సుమారు 100 మంది వృద్ధులకు దుస్తులు, కాస్మోటిక్ కిట్స్ 100 రూపాయలు నగదు చొప్పున అందించారు. ఈ సందర్భంగా రాంబాబు మాట్లాడుతూ తూర్పు గోదావరి జిల్లాకి ముఖ్యంగా కోనసీమకి బాలయోగి చేసిన సేవలు అమూల్యమన్నారు. ఎవరు సహాయం కోరి వచ్చినా వారికి సేవలు అందించడంలో బాలయోగి ముందుంటూ అందరి మన్ననలు పొందారన్నారు. జిల్లా పరిషత్ చైర్మన్, ఎంపీ, ఎమ్మెల్యే, విద్యా శాఖ మంత్రిగా, రెండు సార్లు లోక్‌సభ స్పీకర్‌గా బాలయోగి దేశానికి విశేష సేవలు అందించారని రాంబాబు కొనియాడారు. బాలయోగి చేసిన సేవలకు గుర్తుగా కేంద్ర ప్రభుత్వం విశిష్ట అవార్డుతో గౌరవించాలని రాంబాబు కోరారు. ఈ సందర్భంగా బాలయోగితో ఉన్న స్నేహాన్ని రాంబాబు గుర్తు చేసుకున్నారు. బాలయోగి సూచనల మేరకే తాను స్వచ్ఛంద సేవా సంస్థను ప్రారంభించి నేటికీ కొనసాగిస్తున్నానని రాంబాబు గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో స్వర్ణాంధ్ర మేనేజర్ ఎద్దు హరికృష్ణ సింధు దివ్య , మీరాకుమారి, రాంజీ, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

మనసులో మాట KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక




## బాల్య వివాహాల నివారణ కొరకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

**ఏలూరు, మార్చి 3 (మనసులో మాట)..** రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ అమరావతి వారి ఆదేశాల ప్రకారం ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె. రత్న ప్రసాద్ బాల్య వివాహాలు నిరోధంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె. రత్న ప్రసాద్ మాట్లాడుతూ గత మూడు నెలల నుండి వివిధ కార్యక్రమాల ద్వారా బాల్య వివాహాల నివారణపై అవగాహన సదస్సు నిర్వహిస్తున్నామని ఈరోజు జీవిఆర్ నగర్ లోని ప్రభుత్వ వెనుకబడిన తరగతుల బాలికల వసతి గృహమునందు ఈ అవగాహన సదస్సు నిర్వహించడం జరిగిందని, నేటి సమాజంలో ప్రతి పౌరులు విజ్ఞాన పరంగా సామాజికపరంగా అభివృద్ధి చెందుతున్నప్పటికీ కొన్ని కొన్ని ప్రాంతాలలో కుటుంబ, ఆర్థిక మరియు సామాజిక అంశాల ప్రభావం వల్ల బాల్య వివాహాలు నిర్వహిస్తున్నారని, ఇది బాలల అభివృద్ధికి ఆటంకంగా నిలిచాయని, బాల్యవివాహాల రహిత ఆంధ్ర ప్రదేశ్ గా తీర్చి దిద్దిటంలో న్యాయ సేవాధికార సంస్థలు కృషి చేస్తున్నాయని తెలియజేశారు. సమాజంలో ఎక్కడైనా బాల్య వివాహాలు జరుగుతున్నట్లు ఎవరి దృష్టికైన వస్తే 1098 లేదా15100 తెలియచేయాలని సూచించారు. మహిళల అభివృద్ధికి నేడు అనేక సంక్షేమ పథకాలను ప్రభుత్వాలు అమలు పరుస్తున్నాయని, సంక్షేమ పథకాలను పొందటంలో ఎదురయ్యే న్యాయ పరమైనణ సమస్యలకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థను సంప్రదించవచ్చు అని సూచించారు మరియు కార్యక్రమంలో ప్యానల్ న్యాయవాది పుచ్చల వెంకటేశ్వరరావు, హాస్టల్ వార్డెన్ శ్రీమతి ఝాన్సీ తదితరులు పాల్గొన్నారు.

## కంబాల సౌజన్యంతో గర్భిణీలకు పాలు, రొట్టెలు, పండ్లు పంపిణీ



**గోకవరం (మనసులో మాట), మార్చి 3 :** విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షుడు, భారతీయ జనతా పార్టీ నాయకుడు కంబాల శ్రీనివాసరావు చేపట్టిన ప్రజా సేవ కార్యక్రమాలు నిరంతరాయంగా కొనసాగుతున్నాయి. ఇందులో ముఖ్యంగా గర్భిణీలకు పండ్లు, పాలు, రొట్టెలు పంపిణీ కార్యక్రమం. సుమారుగా రెండేళ్ల నుంచి మండల కేంద్రం గోకవరం కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో ప్రతి మంగళవారం చికిత్స కోసం వచ్చే గర్భిణీలకు ఎటువంటి ఆటంకాలు లేకుండా పండ్లు, పాలు, రొట్టెలను కంబాల శ్రీనివాసరావు సౌజన్యంతో రామసేన సభ్యులు, సిబ్బంది పంపిణీ చేశారు. తన సేవా కార్యక్రమాలు నిరంతరాయంగా కొనసాగుతూనే ఉంటాయని, తన వద్దకు కష్టం అని వచ్చిన వారికి, లేదనకుండా సహాయం చేసి తిరిగి పంపిస్తున్నానని, కంబాల శ్రీనివాసరావు అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దాడ వెంకన్న దొర, మంగ రౌతు పద్దరాజు, ఉరుము సూర్య ప్రకాష్, నిడదవోలు వీరబాబు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు

## బిజెపి కాకినాడ జిల్లా మీడియా ఇంచార్జ్ గా చెక్క రమేష్



**కాకినాడ (మనసులో మాట) మార్చి 3..** భారతీయ జనతా పార్టీ కాకినాడ జిల్లా అధ్యక్షులు బిక్కిన విశ్వేశ్వరరావు తనకు కాకినాడ జిల్లా మీడియా ఇన్చార్జిగా బాధ్యత ఇచ్చినట్లు మంగళవారం ఒక ప్రకటన లో తెలిపారు. నాకు ఇచ్చిన బాధ్యతను పూర్తిస్థాయిలో భారతీయ జనతా పార్టీకి సిద్ధాంతాలకు అనుగుణంగా పనిచేస్తానని మంగళవారం అన్నారు. బిజెపి కాకినాడ జిల్లా అధ్యక్షులు బిక్కిన విశ్వేశ్వరరావు కి తన హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలుపుకుంటున్నానని భారతీయ జనతా పార్టీ కాకినాడ జిల్లా నూతన మీడియా ఇంచార్జ్ చెక్క రమేష్ తెలియ జేశారు.

# కల్తీ పాల వ్యాపారి గణేష్.. మా సంఘ సభ్యుడు కాదు

**- విజయ డెయిరీ చైర్మన్ వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలి**

**- రాజమండ్రి పాలు పెరుగు వర్తక సంఘం అధ్యక్ష కార్యదర్శులు సూరంపూడి పనసయ్య, లంక రామకృష్ణ**



**రాజమహేంద్రవరం (మనసులో మాట), మార్చి 3:** ఇటీవల రాజమహేంద్రవరంలో జరిగిన కల్తీ పాలు సంఘటనకూ.. రాజమండ్రి పాలు పెరుగు వర్తక సంఘానికీ ఎటువంటి సంబంధం లేదని సంఘం అధ్యక్ష, కార్యదర్శులు సూరంపూడి పనసయ్య,లంక రామకృష్ణ స్పష్టం చేశారు. టీ నగర్ లోని సంఘం కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ కల్తీ పాలు సరఫరా చేసిన కోరుకొండకు చెందిన పాల వ్యాపారి గణేష్ తమ సంఘ సభ్యుడు కాదని తెలిపారు. తమ సంఘం 1946 నుండి ఇప్పటి వరకు ఎటువంటి సమస్యలూ లేకుండా నిర్విరామంగా నడుస్తోందని చెప్పారు. ప్రస్తుతం తమ సంఘంలో 900 మందికి పైగా సభ్యులు ఉన్నారన్నారు. రాజమండ్రి నగరానికి 50 కి.మీ. పైబడి చుట్టు పక్కల గ్రామాల్లోకి వెళ్ళి రైతుల దగ్గర పాలు సేకరించి నాణ్యమైన పాలను రాజమండ్రి ఖాతాదారులకు, వినియోగదారులకు, హోటళ్ళకు, సరఫరా చేస్తున్నామని పనసయ్య, లంక రామకృష్ణ తెలిపారు. పాల వ్యాపారి గణేష్ వాడే ఫ్రీజరులోని పాలు పాడైపోయాయని, అతని బంధువు చెప్పినా గణేష్ మూర్ఖంగా ప్రవర్తించాడని, అందుకే అతడిపై అధికారులు చర్యలు తీసుకోవడం సమంజసమేనని, అతనిపై ఇంకా కఠిన చర్యలు తీసుకోవాలని తాము కోరుతున్నామన్నారు. ఈ సంఘటనను ఆసరాగా చేసుకుని విజయ డెయిరీ చైర్మన్ పాల వ్యాపారుల నుంచి పాలు కొనవద్దని ప్రజలకు పిలుపు ఇవ్వడం సమంజసం కాదని పనసయ్య, రామకృష్ణ హితవు పలికారు. ఒక పాల వ్యాపారి చేసిన తప్పుడు పనివల్ల ఇదే వ్యాపారంలో జీవనోపాధి పొందుతున్న పాల వ్యాపారులు, వేలాది కుటుంబాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. విజయ డెయిరీ చైర్మన్ తన వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలని సూరంపూడి పనసయ్య, లంక రామకృష్ణ డిమాండ్ చేశారు. తమ సంఘ సభ్యులంతా త్వరలో కలెక్టర్ ను కలసి పాల వర్తకులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని కోరుతామని పనసయ్య, రామకృష్ణ తెలిపారు. విలేకరుల సమావేశంలో సంఘ సభ్యులు వరగోశాల గోవింద్, జగ్గు శ్రీను, కొత్తగడ, నల్లజర్ల నాగు, నంద్యం నాగ వరప్రసాద్, పాల మాంది, గనిశెట్టి రాంబాబు, పూసల వెంకట్రావు, మన్నె నాగేశ్వరరావు, అడ్డగర్ల ఈశ్వర్, పెంటపాటి సుబ్బు, అల్లాడ సత్తిబాబు, ఆరేపల్లి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 8న ద్రాక్షారామం మార్కెట్ యార్డ్ చైర్మన్

# 'అక్కల' ప్రమాణ స్వీకార మహోత్సవానికి తరలిరండి

**నియోజకవర్గ సన్నాహక సమావేశంలో రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పిలుపు**



**రామచంద్రపురం(మనసులో మాట) మార్చి 03..** ద్రాక్షారామ మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్‌గా ఈ నెల 8 న అక్కల రిశ్వంతరాయ్, పాలక మండలి సభ్యులు ప్రమాణ స్వీకార మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించనున్నట్లు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రామచంద్రపురం నియోజకవర్గం కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలకు ఆయన పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వ్యవసాయ శాఖ మంత్రి అచ్చం నాయుడు, సీనియర్ తెదేపా నేత యనమల రామకృష్ణుడు, పరిటాల శ్రీరామ్ తదితర ప్రముఖులు, పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు హాజరవుతారని మంత్రి వెల్లడించారు.

**220 కోట్లకు పైగా నిధులతో అభివృద్ధి**

ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ, గత 20 నెలల్లో రూ.220 కోట్లకు పైగా నిధులతో నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. సిఎస్ఆర్ నిధులతో పాటు వివిధ వనరుల ద్వారా అభివృద్ధి పనులు వేగవంతం చేశామని చెప్పారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణ ప్రధాన లక్ష్యంగా "డాక్టర్ ఆన్ వీల్" సేవలను విస్తృతం చేస్తున్నామని వెల్లడించారు. ఓఎన్జిసి సిఎస్ఆర్ నిధుల ద్వారా రూ.5 కోట్లు సమీకరించడంతో పాటు, సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ ఆధ్వర్యంలో గుండెపోటు మరణాలను తగ్గించే లక్ష్యంతో కార్పొరేట్ స్థాయి ఆసుపత్రి ఏర్పాటు చేయడానికి కృషి చేస్తున్నామని పేర్కొన్నారు.

నాలుగు కంటైనర్ ఆసుపత్రులు, ఎలక్ట్రిక్ ఆటోల ద్వారా ఇంటింటికీ వైద్య సేవలు అందించే కార్యక్రమాన్ని ఈ నెల 9న ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఇళ్ల స్థలాలు, పింఛన్లు కోసం ప్రభుత్వ పోర్టల్ లో నమోదు చేసుకోవాలని సూచించారు.

**స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలి**

త్వరలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీ శ్రేణులు సిద్ధం కావాలని మంత్రి పిలుపునిచ్చారు. అధిక శాతం స్థానాల్లో ఏకగ్రీవాలు సాధించేలా కృషి చేయాలని, తద్వారా ప్రభుత్వ నిధులు మరింతగా మంజూరు అవుతాయని తెలిపారు.

కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజల ఆరోగ్యం, సంక్షేమం కోసం మంత్రి సుభాష్‌తో పాటు సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని చెప్పారు. త్వరలో అనాథాశ్రమం ఏర్పాటు, నూతన దేవాలయాల నిర్మాణం, మౌలిక సదుపాయాల కల్పనకు చర్యలు చేపడుతున్నామని వెల్లడించారు.

జనసేన ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్, కూటమి పార్టీ నాయకులు మాట్లాడుతూ మార్చి 8న జరిగే ఏఎంసి చైర్మన్, డైరెక్టర్ల ప్రమాణ స్వీకార మహోత్సవాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఏఎంసి చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్ మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలు, నాయకులు, అభిమానులు ఇదే ఆహ్వానంగా భావించి భారీగా హాజరుకావాలని కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కూటమి పార్టీ నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు పాల్గొన్నారు.

## జిల్లాలో నేటి నుంచి చేపట్టిన ప్రత్యేక శానిటేషన్ డ్రైవ్ ను పరిశీలించిన జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్..





**కాకినాడ (మనసులో మాట) మార్చి 3..** జిల్లావ్యాప్తంగా చేపట్టిన ప్రత్యేక సానిటేషన్ డ్రైవ్ ను జిల్లా జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్ మంగళవారం అధికారులతో కలిసి తనిఖీ చేశారు.

తొలుత ఆయన కాకినాడ నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో కాకినాడ సామర్లకోట కెనాల్ రోడ్డులో చేపట్టిన ప్రత్యేక శానిటేషన్ డ్రైవ్ ను జిల్లా జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్ మున్సిపల్ కమిషనర్ ఎన్వీవీ సత్యనారాయణతో కలిసి పరిశీలించారు. రోడ్డుకు ఇరుపక్కల పేరుకుపోయిన చెత్త, మట్టి దిబ్బలను తొలగించే పనులను కార్పొరేషన్ అధికారులు చేపట్టారు. ఇంద్రపాలెం వంతెన నుంచి ప్రతాప్ నగర్ బ్రిడ్జి వరకు ఉన్న కెనాల్ రోడ్డుకు ఇరువైపుల శుభ్రత కార్యక్రమాన్ని ప్రారంభించారు. జేసీబీలు, బ్లేడ్ ట్రాక్టర్ల సహాయంతో చెత్త, మట్టిని తొలగిస్తున్నారు.

ఈ సందర్భంగా జేసీ అపూర్వ భరత్ మాట్లాడుతూ.. కాకినాడ జిల్లాలో పట్టణ పరిసర ప్రాంతాల్లో పారిశుద్ధ్య వ్యవస్థను మెరుగుపరిచే లక్ష్యంతో పరిశుభ్రతపై ప్రత్యేక డ్రైవ్ ను చేపట్టడం జరిగిందన్నారు. ప్రధానంగా ఇంద్ర పాలెం కాకినాడ,సామర్లకోట కెనాల్ రోడ్డు, ప్రతాప్ నగర్ బ్రిడ్జి వరకు ఉన్న ప్రాంతంపై ప్రత్యేక దృష్టి పెట్టడం జరిగిందన్నారు. ఈ పనులు సక్రమంగా జరిగేలా సంబంధిత అధికారులు అవసరమైన చర్యలు చేపట్టాలని ఈ సందర్భంగా జేసీ అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ కెనాల్ రోడ్డుపై రాత్రివేళల్లో కొంతమంది చెత్తను తీసుకొచ్చి పారేస్తున్నారని పేర్కొన్నారు. ఇకపై ఎవరైనా చెత్త వేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రాత్రివేళ గస్తీ ఏర్పాటు చేయడంతో పాటు సీసీ కెమెరాలు కూడా ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తెలిపారు. అనంతరం పిఠాపురం, గొల్లప్రోలు పెద్దాపురం, సామర్లకోట పట్టణాల్లో జరుగుతున్న పారిశుద్ధ్య పనులను సంబంధిత మున్సిపల్ కమిషనర్లతో కలిసి జేసీ పరిశీలించారు. అధికారులతో మాట్లాడి పనుల వివరాలను అరా తీశారు. ఈ కార్యక్రమం కాకినాడ నగర పాలక సంస్థ అదనపు కమిషనర్ కె.టి.సుధాకర్, ఎస్.ఈ. పి. వెంకట్రావు, హెల్త్ ఆఫీసర్ డా. పృథ్వీచరణ్, పిఠాపురం కమిషనర్ కనకారావు ఇతర పట్టణ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.

# అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు

**అంగన్వాడీల అక్రమ అరెస్టులకు నిరసనగా నెల్లిపాకలో రాస్తారోకో**



**ఎటపాక( మనసులో మాట)మార్చి 3:** వేతనాలు పెంచాలని విజయవాడలో శాంతియుతంగా నిరసన తెలుపుతున్న అంగన్వాడీల అక్రమ అరెస్టులను ఖండిస్తూ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో నెల్లిపాకలో రాస్తారోకో చేపట్టారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఐ వి మాట్లాడుతూ అధికారంలోకి రాగానే వేతనాలు పెంచుతామని అంగన్వాడీలకు ఇచ్చిన హామీని నెరవేర్చమని అడుగుతుంటే అక్రమ అరెస్టులకు పాల్పడుతూ చంద్రబాబు నాయుడు నిరంకుశ వైఖరి ప్రదర్శిస్తున్నారని మండిపడ్డారు. లైట్లు ఆపి , టెంట్లు పీకి మహిళలను తెల్లవారుజామున ఈడ్చుకెళ్లి అరెస్టు చేయాల్సిన అవసరం ఎందుకొచ్చిందని, ఎందుకు అంతలా భయపడుతున్నారని ప్రశ్నించారు. మహిళల పట్ల అమానుషం గా ప్రవర్తించిన వారికి తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు. పెరిగిన ధరలకనుగుణంగా వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. డిమాండ్లు సాధించే వరకు ఉద్యమం కొనసాగుతూనే ఉంటుందని , అరెస్ట్ లతో ఉద్యమాల్ని ఆపలేరని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ పులుసు బాలకృష్ణ, కో కన్వీనర్ తోట శ్రీను, గిరిజన సంఘ నాయకులు నక్క సూరిబాబు, సవలం రాము, అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ మండల కోశాధికారి విజయ్ కుమారి తదితరులు పాల్గొన్నారు.



ఎంత ఎదిగినా ఒదిగి ఉండే లక్షణం

# బాలయోగి సొంతం

**- గన్ని కృష్ణ ఆధ్వర్యంలో వర్ధంతి కార్యక్రమం**

**- ఘనంగా నివాళులర్పించిన తెలుగు తమ్ముళ్లు**

**రాజమహేంద్రవరం (మనసులో మాట), మార్చి 3:** ఎంత ఎదిగినా ఒదిగి ఉండే నాయకుడు జీఎంసీ బాలయోగి అని, నేటితరం నాయకులకు ఆయన ఒక రోల్ మోడల్ అని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గన్ని కృష్ణ అన్నారు. బాలయోగి 24వ వర్ధంతి సందర్భంగా గన్ని కృష్ణ ఆధ్వర్యంలో కంబాల చెరువు వద్ద వర్ధంతి కార్యక్రమం జరిగింది. పార్కులో ఉన్న కాంస్య విగ్రహానికి గన్ని కృష్ణతో పాటు తెలుగుదేశం పార్టీ నాయకులు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా గన్ని కృష్ణ మాట్లాడుతూ రాజకీయాలలో నీతి, నిజాయితీలకు బాలయోగి నిలువుటద్దమని అన్నారు. ఆయన విద్యా శాఖ మంత్రిగా ఉన్నప్పుడు పదవ తరగతి పరీక్ష ప్రశ్నాపత్రం లీకైనప్పుడు ఆయన స్వచ్ఛందంగా రాజీనామా చేశారని అన్నారు. లోక్‌సభ స్పీకర్ గా ఉన్నప్పటికీ కింది స్థాయి కార్యకర్త కనబడగానే ఎంతో ఆప్యాయంగా పలకరించి బాగోగులు తెలుసుకున్న గొప్ప నాయకుడని కొనియాడారు. కోనసీమలో రైలు కూత వినబడినప్పుడే బాలయోగికి నిజమైన నివాళి అర్పించినట్టు అవుతుందని, ఈ విషయాన్ని ఆయన తనయుడు హరీష్ మాధుర్ కి కూడా చెప్పాను అన్నారు. అణగారిన వర్గాలకు, వెనుకబడిన తరగతుల వర్గాలకు చేయూతనిచ్చి ఉన్నతమైన స్థానంలో కూర్చోబెట్టగలిగే పార్టీ తెలుగుదేశం పార్టీ అన్నారు. అప్పట్లో లోక్‌సభ స్పీకర్‌గా జీఎంసీ బాలయోగి, రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గా ప్రతిభా భారతిని నిలబెట్టి దళితులకు అత్యంత ప్రాధాన్యతను చంద్రబాబు ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కాశి నవీన్ కుమార్, పందిరి మహాదేవుడు సత్రం చైర్మన్ రెడ్డి మహేశ్వరరావు, జీవకారుణ్య సంఘం చైర్మన్ వర్రె శ్రీనివాసరావు, క్లస్టర్ ఇంచార్జ్ ఉప్పులూరి జానకి రామయ్య, జవాది మురళీకృష్ణ, బీ శ్రీనివాస్, తంగెళ్ల బాబి, ఇన్నమూరి రాంబాబు, పాలవలస వీరభద్రం, నిమ్మలపూడి గోవింద్, తలారి భగవాన్, పెనుగొండ రామకృష్ణ, గొర్రెల రమణ, సంసాని ప్రసాద్, బెజవాడ వెంకటస్వామి, మళ్ల వెంకటరాజు, కరగాని వేణు, రఫిక్ రాజా, జక్కంపూడి అర్జున్, విశ్వనాథరాజు, శీలం గోవింద్, సయ్యద్ ఫయాజ్ రాజమండ్రపు శ్రీనివాస్, కేవీ శ్రీనివాస్, వానపల్లి శ్రీనివాస్, సింహాద్రి కోటిలింగేశ్వర రావు, బాబీ, నూకల శ్రీనివాస్, ఆనంద్ సింహాద్రి లోకేష్, జాలెం నాని, కంచిపాటి గోవింద్, రొక్కం సత్యనారాయణ, ఆనెం చంటి, కవులూరి వెంకటరావు, గొర్స అప్పలకొండ, బిజెపి ఆచారి, అజ్జరపు రమేష్, చించినాడ తాతాజీ, పైలా రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# కోనసీమ ప్రజల గుండెల్లో జీఎంసీ బాలయోగి

**- ఈ ప్రాంత అభివృద్ధిలో అడుగడుగున ఆయన జాడలున్నాయి**

**- బాలయోగి వర్ధంతి సందర్భంగా కొత్తపేటలో నివాళులు అర్పించిన ఎమ్మెల్యే బండారు సత్యానందరావు**



**కొత్తపేట మనసులో మాట మార్చి 3..** కోనసీమ ముద్దుబిడ్డ, భారత లోక్ సభ మాజీ స్పీకర్ గంటి మోహన చంద్ర బాలయోగి సేవలు అజరామరమని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. మంగళవారం బాలయోగి వర్ధంతి సందర్భంగా ఆయన కొత్తపేట బస్టాండ్ సెంటర్ లో విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కోనసీమ అభివృద్ధికి ఎనలేని కృషి చేసిన బాలయోగి పేరు ప్రఖ్యాతులు ఇక్కడి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచి ఉంటాయని కొనియాడారు. కోనసీమలో ఏ మూలకు వెళ్ళినా ఈ ప్రాంత అభివృద్ధిలో ఆయన అడుగుజాడలు కనిపిస్తాయన్నారు. కొత్తపేట నియోజకవర్గంలో జాతీయ రహదారి రావడానికి, జొన్నాడ వద్ద, సిద్ధాంతం వద్ద నూతనంగా రెండు వారధులు ఏర్పడడానికి ఆయనే కారణమన్నారు. యానాం – ఎదుర్లంక వారధి, బోడసకుర్రు వారధుల నిర్మాణానికి ఆయన చేసిన కృషి మరువలేనిదన్నారు. అందరితో సఖ్యంగా ఉంటూ మన బాలయోగి, మనవారు అని పేరు తెచ్చుకున్నారన్నారు. ఒక దశాబ్ద కాలం పాటు వివిధ పదవుల్లో ప్రజా ప్రతినిధిగా సేవలందించి లోక్సభ స్పీకర్ గా ఉన్నత శిఖరాలకు చేరారన్నారు. వారి మీద అభిమానంతో కుమారుడు హరీష్ మాధూర్ పార్లమెంటు సభ్యునిగా ఉన్నారన్నారు. ప్రజల హృదయాల్లో చిరకాలం బాలయోగి నిలిచి ఉంటారని కొనియాడారు. ఆయన బాటలో నడిచి కోనసీమ అభివృద్ధికి తామంతా కృషి చేస్తామని తెలిపారు. ముత్యాల బాబ్జి, కంఠం చెట్టి శ్రీనివాస్,కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే బడేటి



**ఏలూరు, మార్చి - 03 (మనసులో మాట)..** ఏలూరు ఎఫ్‌సిఐ గోదాముల వద్ద జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన స్థానిక బిడి కాలనీకి చెందిన బొంతు దుర్గాప్రసాద్, షేక్ అహ్మద్, చిట్టి ఆంజనేయులు భౌతిక కాయాలను టిడిపి జిల్లా అధ్యక్షులు, ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి సందర్శించారు. ఏలూరులోని ప్రభుత్వాసుపత్రి మార్చురీ వద్ద ఉంచిన వారి మృతదేహాలకు ఎమ్మెల్యే నివాళులర్పించారు. ఇదేసమయంలో అక్కడ గుండెలవిసేలా కన్నీరుమున్నీరుగా విలపిస్తున్న ముగ్గురి కుటుంబాల సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే చంటి,,, వారిని ఓదార్చారు. వారి కుటుంబాల వివరాలను పూర్తిగా తెలుసుకున్నారు. వారి పరిస్థితిని చూసి చలించిపోయిన ఎమ్మెల్యే బడేటి చంటి,,, అన్నివిధాలా అండగా ఉంటామని భరోసా కల్పించడమే కాకుండా తక్షణ సాయంగా ఒక్కో కుటుంబానికి 10వేల రూపాయలను అందించి, వారికి ధైర్యం చెప్పారు.



## నేడు మున్సిపల్ కౌన్సిల్ అత్యవసర సమావేశం

### రైతు బజార్, చేపల మార్కెట్ భూ ఆక్రమణలపై చర్చ

**పిఠాపురం, ( మనసులో మాట) మార్చి 3 :** పిఠాపురం పురపాలక సంఘం కౌన్సిల్ హాల్‌లో నేటి ఉదయం 11:00 గంటలకు అత్యవసర సమావేశం నిర్వహించనున్నట్లు మున్సిపల్ చైర్‌పర్సన్ గండేపల్లి సూర్యవతి రామారావు ఒక ప్రకటనలో తెలిపారు.
గౌరవ కౌన్సిల్ సభ్యులు గత నెల 28న అందించిన లేఖ మేరకు ఈ ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. పట్టణంలోని రైతు బజార్, చేపల మార్కెట్ అభివృద్ధి, పట్టణంలో జరుగుతున్న భూ ఆక్రమణల నివారణ వంటి కీలక అంశాలపై ఈ సమావేశంలో ప్రధానంగా చర్చించనున్నారు. ఈ చర్చాంశాలపై నిర్ణయాలు తీసుకునేందుకు కౌన్సిల్ సభ్యులందరూ తప్పనిసరిగా హాజరుకావాలని కోరడమైనది.

### భారతి సౌమ్యకు ప్రతిష్టాత్మక

## 'మహిళా కీర్తి రత్న' పురస్కారం



**అయినవిల్లి(మనసులోమాట) మార్చి 2026:** డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా, అయినవిల్లి మండలం ముక్తేశ్వరం మాగాపు వారి పేటకు చెందిన గిడ్ల భారతి సౌమ్య కు ప్రతిష్టాత్మకమైన మహిళా కీర్తి పురస్కారాన్ని మంగళవారం విజయవాడలో బెంజ్ సర్కిల్ సమీపంలోని సర్వోత్తమ గ్రంథాలయంలో, శ్రీ శ్రీ కళా వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమం లో అందుకోనున్నారు. అమలాపురంలోని శ్రీ రవితేజ జూనియర్ కళాశాలలో భారతిసౌమ్య అగ్రికల్చర్ అధ్యాపకురాలుగా పనిచేస్తున్నారు. ప్రముఖ సామాజిక కార్యకర్త కత్తిమండ ప్రతాప్ చేతుల మీదుగా పురస్కారం అందజేయనున్నారు. విద్యా రంగంలో ఆమె చేస్తున్న విశేష కృషిని గుర్తిస్తూ ఈ గౌరవాన్ని ప్రదానం చేస్తున్నామని అగ్రికల్చర్ లెక్చరర్‌గా విద్యార్థులకు అందిస్తున్న సేవలు ప్రశంసనీయమని నిర్వాహకులు తెలిపారు. మహిళా సాధికారతకు, వృత్తి పట్ల నిబద్ధతకు గుర్తింపుగా ఈ అవార్డు దక్కిందని వారు తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల యాజమాన్యం, తోటి ఉపాధ్యాయులు భారతు సౌమ్యను అభినందించారు.

## వైభవంగా సత్తెమ్మ తల్లి జాతర ఉత్సవాలు




**పెదపూడి (మనసులో మాట) మార్చి 3;** పెదపూడి మండలం గొల్లల మామిడాడ మామిడి చెట్టు సత్తెమ్మ తల్లి జాతర మహోత్సవాలు అంగరంగ వైభవంగా జరిగాయి. అనపర్తి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి ఆదిలక్ష్మి దంపతులు సత్తెమ్మ తల్లి జాతర ఉత్సవాలకు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఆలయ కమిటీ సభ్యులు, యూత్ ఆధ్వర్యంలో జాతర ఉత్సవాలను ఘనంగా నిర్వహించి, మాజీ ఎమ్మెల్యే సూర్యనారాయణ రెడ్డి ఆదిలక్ష్మి దంపతులను ఘనంగా సత్కరించారు. అమ్మవారి జాతర్లు ఉత్సవాలు ఇతర ఆధ్యాత్మిక కార్యక్రమాల వల్ల ప్రజల్లో ఐక్యమంచి ఏర్పడుతుందని సూర్యనారాయణరెడ్డి తెలిపారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ గ్రామ కమిటీ కన్వీనర్ తాతారెడ్డి, యూత్ నేతలు హరి రెడ్డి కృష్ణారెడ్డి శ్యామరెడ్డి సంజీవరెడ్డి శ్రీరామ్రెడ్డి ఆదిత్య రెడ్డి చందు రెడ్డి దిలీప్ రెడ్డి యశ్వంత్ రెడ్డి వంశీ రెడ్డి సందీప్ రెడ్డి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యూత్ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

### బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతికి అహర్నిశలు కృషి చేసిన

## మహనీయులు జిఎంసి బాలయోగి

### - శాసనసభ్యుడు వనమాడి కొండబాబు





**కాకినాడ (మనసులో మాట) మార్చి 3..** బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి కొరకు స్వర్గీయ జిఎంసి బాలయోగి అహర్నిశలు కృషి చేశారని, సామాన్య కుటుంబంలో జన్మించి లోక్ సభ స్పీకర్ గా ఎదిగి దేశ రాజకీయాల్లో తనదైన ముద్ర వేసి దేశానికి, రాష్ట్రానికి ఈయన లేని సేవలు అందించారని కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు పేర్కొన్నారు. లోక్ సభ తొలి దళిత స్పీకర్, టీడీపీ సీనియర్ నేత స్వర్గీయ జీఎంసీ బాలయోగి వర్ధంతి సందర్భంగా జగన్నాధపురం యానం రోడ్డు నందు గల జీఎంసీ బాలయోగి విగ్రహానికి పూలమాలవేసి కొండబాబు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ దళితులు, బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతికి జీఎంసీ బాలయోగి అహర్నిశలు కృషిచేశారని, తూర్పు గోదావరి జిల్లా ముమ్మిడివరం మండలంలోని యెదురులంకలో ఒక సామాన్య దళిత రైతు కుటుంబంలో జన్మించి, న్యాయవిద్యను అభ్యసించి స్వర్గీయ నందమూరి తారక రామారావు అడుగుజాడల్లో రాజకీయ రంగంలోకి ప్రవేశించి, అనతి కాలంలోనే లోక్ సభ స్పీకర్ గా ఎదిగి, దేశ రాజకీయాల్లో తనదైన ముద్ర వేశారని, 12, 13వ లోక్‌సభలకు స్పీకర్‌గా ఎన్నికై, అత్యంత సమర్థుడిగా పేరు తెచ్చుకున్నారని, కోనసీమ ముద్దుబిడ్డ బాలయోగి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ అధ్యక్షులు అంబటి సత్యనారాయణ (చిన్న), బొడ్డ దేవరాజు, రాజ కార్పొరేషన్ డైరెక్టర్ కొల్లాబత్తుల అప్పారావు, పలివెల రవి అనంత కుమార్, గదుల సాయిబాబా, బంగారు సత్యనారాయణ, పంతాడి రాజు, గొరుసు వెంకట దుర్గారావు, బూడి ప్రకాష్, ఆకుల జాన్ వెస్లీ, తెప్పల రామలింగేశ్వరరావు, సయిద్ అలీ, పాలిక నాని, సంఘాని నాగూర్, మండపాక దుర్గాప్రసాద్, ఆయేషా, బత్తిన ఉమా, తాడిచర్ల వెంకటేశ్వరరావు, పాలెపు నాగేశ్వరరావు, సంఘాని నాగేశ్వరరావు, గుత్తుల రమణ, అమలకంటి బలరాం, దౌర్ల చిట్టిబాబు, ఓలేటి పాండు, పట్టా ధనలక్ష్మి, బలసాడి శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

### ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో

## ఏలూరు కలెక్టరేట్ వద్ద భారీ ధర్నా



**ఏలూరు, మార్చి 3(మనసులో మాట)** .. ఉపాధ్యాయులు మరియు ఉద్యోగుల పెండింగ్ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ (ఫ్యాప్టో1938) ఏలూరు జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఈరోజు ఏలూరు జిల్లా కలెక్టరేట్ ధర్నా చౌక్ వద్ద భారీ నిరసన కార్యక్రమం నిర్వహించబడింది. ప్రభుత్వం ప్రదర్శిస్తున్న నిర్లక్ష్య వైఖరిని తీవ్రంగా ఖండిస్తూ వందలాది మంది ఉపాధ్యాయులు ఈ ధర్నాలో పాల్గొన్నారు. ఈ ధర్నా శిబిరాన్ని రాష్ట్ర కన్వీనర్ డా. గుగ్గులోతు కృష్ణ ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ, "ఉపాధ్యాయుల కనీస హక్కులైన 12వ ప్రా=జ ఏర్పాటు చేసి 30% ×= ప్రకటించడం అత్యవసరం. పెండింగ్ డిఏలు, 11వ ప్రా=జ బకాయిలు, సరెండర్ లీవ్స్ వెంటనే చెల్లించాలి. ఉపాధ్యాయులపై యాప్‌ల భారం, బోధనేతర పనుల భారం తగ్గించాలి. న్యాయం జరిగే వరకు ఫ్యాప్టో పోరాటం ఆగదు" అని స్పష్టం చేశారు. ఏపీ జేఏసీ ఛైర్మన్ చోడగిరి శ్రీనివాస్ సంఘీభావంగా మాట్లాడుతూ, "ఉపాధ్యాయుల సమస్యలు మొత్తం ఉద్యోగుల సమస్యలు. ప్రభుత్వం వెంటనే స్పందించి డిమాండ్లను అమలు చేయాలి. లేనిపక్షంలో ఏపీ జేఏసీ పక్షాన ఉద్యోగులుఉపాధ్యాయులు కలిసి సంయుక్త కార్యాచరణ ప్రకటిస్తాము" అని హెచ్చరించారు. టి. రామారావు (జిల్లా ప్రధాన కార్యదర్శి & ఏపీ జేఏసీ సెక్రెటరీ జనరల్): "ఉపాధ్యాయులపై కక్షసాధింపు ధోరణి సరైనది కాదు. 11వ ప్రా=జ బకాయిలు, సరెండర్ లీవ్స్, డిఏలు వెంటనే విడుదల చేయాలి. జూపా రద్దు చేసి ఫ్యాప్టో అమలు చేయడం ప్రభుత్వ బాధ్యత" అని డిమాండ్ చేశారు. జి. మోహన్ (జిల్లా ప్రధాన కార్యదర్శి): ఈరోజు విద్యావ్యవస్థలో పరిపాలన కేంద్రీకరణ విధానంలో కొనసాగుతుందని దీనివల్ల విద్యా వ్యవస్థలో పరిపాలన సంబంధమైన సమస్యలు అనేకం వస్తున్నాయని తెలియజేశారు. "హెల్త్ కార్డులను సరళీకృతం చేసి అన్ని కార్పొరేట్ ఆసుపత్రుల్లో అమలు చేయాలి. రిటైర్డ్ ఉపాధ్యాయుల గ్రాట్యుటీ, లీవ్ ఎన్‌క్యాష్‌మెంట్ బకాయిలు వెంటనే చెల్లించాలి. కరోనా సమయంలో మృతి చెందిన ఉద్యోగుల కుటుంబాలకు కారుణ్య నియామకాలు ఇవ్వాలి" అని పేర్కొన్నారు.

**ప్రధాన డిమాండ్లు**

12వ ప్రా=జ ఏర్పాటు చేసి 30% ×= ప్రకటించాలి. పెండింగ్ మూడు డిఏలలో కనీసం రెండు వెంటనే విడుదల చేయాలి
11వ ప్రా=జ బకాయిలు వెంటనే చెల్లించాలి.
సరెండర్ లీవ్ బకాయిలు విడుదల చేయాలి
జూపా రద్దు చేసి ఫ్యాప్టో అమలు చేయాలి
ఉపాధ్యాయులకు బోధనేతర పనులు అప్పగించకూడదు
హెల్త్ కార్డులు అన్ని కార్పొరేట్ ఆసుపత్రుల్లో అమలు చేయాలి
అంతర్ జిల్లా, అంతర్ మున్సిపాలిటీ బదిలీలు నిర్వహించాలి. కరోనా బాధిత కుటుంబాలకు కారుణ్య నియామకాలు ఇవ్వాలి.

ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు ఈ. రామ్మోహన్, జిల్లా గౌరవ అధ్యక్షుడు గంధం రాంబాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి జి. మోహన్, టి. రామారావు, పి. నాగరాజు, టి. రాహుల్, ఎం. కృష్ణమూర్తి, జి. రమేష్, ఆర్.డి.వి. ప్రసాద్, కె. రఘురామరాజు, సుధీర్ కుమార్, రామదాసు, ఏ కృష్ణమూర్తి, జే శ్రీను, గుంటూరు శ్రీనివాసరావు ఎస్వీ దుర్గారావు, వెంకటరమణ, సౌజన్య ఎం రమేష్ బాబు, బి నాగరాజు, డి శ్రీనివాసరావు ,తదితరులు పాల్గొన్నారు. పశ్చిమ గోదావరి జిల్లా అధ్యక్షుడు ఎం. హరికృష్ణ, ప్రధాన కార్యదర్శి వెంకటరమణ కూడా హాజరై మద్దతు తెలిపారు. వందలాది మంది ఉపాధ్యాయులు ధర్నాలో పాల్గొని తమ నిరసనను వ్యక్తం చేశారు.

## అంగన్వాడీల ఉద్యమంపై రాష్ట్ర ప్రభుత్వ ధమన కాండపై ఆగ్రహం..

### - అక్రమ అరెస్టులకు నిరసనగా కైకలూరులో అంగన్వాడీల రాస్తారోకో..

### - జీతాలు పెంచే వరకు పోరాడుతాం...



**ఏలూరు జిల్లా, కైకలూరు మార్చి 3(మనసులో మాట)..** అంగన్వాడీల ఉద్యమంపై రాష్ట్ర ప్రభుత్వ ధమరకాండకు, విజయవాడలో అక్రమ అరెస్టులకు నిరసనగా సిఐటియు, అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో కైకలూరులో జాతీయ రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. తాలూకా ఆఫీస్ సెంటర్ వద్ద ధర్నా చేపట్టారు. మెయిన్ రోడ్డు గుండా భారీ ర్యాలీ నిర్వహించారు.
అక్రమంగా అరెస్టు చేసిన అంగన్వాడీలను విడుదల చేయాలని, జీతాలు పెంచాలని, సమస్యల పరిష్కరించాలంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి కె. శ్రీనివాస్, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి జక్కుల మహేష్,అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ కైకలూరు ప్రాజెక్టు అధ్యక్షురాలు ఆంధ్రు చల్లమ్మ, కార్యదర్శి పోలవరపు సుజాత మాట్లాడుతూ అంగన్వాడీలు జీతాలు పెంచకుండా రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం తగదన్నారు. 30% ఎమ్మెల్యేల జీతాలు పెంచిన రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీల వేతనాలు ఎందుకు పెంచడం లేదని ప్రశ్నించారు. కనీస వేతనం నెలకు రూ.26 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. శాంతియుతంగా ధర్నా నిర్వహిస్తున్న అంగన్వాడీలను విజయవాడ ధర్నా చౌక్ లో అత్యంత దుర్మార్గంగా అర్ధరాత్రి అరెస్టులు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. అరెస్టులు చేయడమే కాకుండా రాష్ట్రంలో వివిధ ప్రాంతాలకు తరలించి ఇబ్బందులకు గురి చేయడం, మహిళలని చూడకుండా రాష్ట్ర ప్రభుత్వం కర్కశంగా వ్యవహరించడం దారుణమని విమర్శించారు. ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానం మేరకు జీతాలు పెంచాలని, ఇతర సమస్యల పరిష్కరించాలని లేనిపక్షంలో ఉద్యమం తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.

## హోలీ సరదాగా గడిపి ప్రాణాలు కోల్పోయిన రాహుల్



**అనపర్తి (మనసులో మాట) మార్చి 3:** మంగళవారం ఉదయం సాత్విక్, శేఖర్, బన్ను , రాహుల్ హోలీ సరదాల ముగించుకొని కలువలో స్నానానికి దిగి స్నానం చేయుచుండగా శేఖర్ మరియు రాహుల్ అనువార్లు కొట్టుకుపోవుచుండగా, శేఖర్ ను గుడి దగ్గర ఉన్న సత్తిబాబు అను అతను చూసి కాలువలోంచి బయటికి తీసినాడు. రాహులు కొట్టుకుపోవుచుండగా రాహుల్ అన్నయ్య బన్ను చూసి కేకలు వేసుకుంటూ, కాలువ గట్టుమీద కొద్ది దూరం పరిగెత్తినట్టు అలాగే రాహుల్ కొట్టుకుపోవడం కాలవ గట్టుమీద చెత్త పారవేయుచున్న బద్దా లక్ష్మీ చూసినట్టు చెబుతున్నారు. సదురు విషయంపై అనపర్తి అదనపు ఎస్ఐ మిస్సింగ్ అయిన రాహుల్ తండ్రి అయిన దేవ అలియాస్ విజయకుమార్ రిపోర్టు తీసుకొని కేసు నమోదు చేసి చేయడం కేసు దర్యాప్తు చేస్తున్నారు. కాలువలు మునిగిపోయిన బాబు ఆచూకీ కోసం ఫైర్ డిపార్ట్మెంట్ వారు లైవ్ బాయ్ తో, కాలువలో దిగి అంతా వెతుకుతున్నారు, ఇప్పటివరకు ఎటువంటి ఆచూకీ దొరకలేదు. మరియు ఇరిగేషన్ డిపార్ట్మెంట్కు అలాగే పైన ఉన్న పోలీస్ స్టేషన్ అధికారులు కూ తెలియజేయడం జరిగినది. అనపర్తి ఎస్ఐఎల్ శ్రీను నాయక్ మరియు అదనపు ఎస్ఐ దుర్గ ప్రసాద్ మరియు ఫైర్ ఆఫీసర్ శ్రీనివాస్ రెడ్డి బాబు ఆచూకీ కోసం ప్రయత్నం చేయుచున్నారు.



### బరువు' పెరిగితే..

## ఆయుష్షు తరిగినట్లే!

### - డా. గౌతమ్ బుడుమూరి, గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్



**అమలాపురం (మనసులోమాట) మార్చి 4 :** ప్రపంచ ఒబెసిటీ దినోత్సవం సందర్భంగా వెలువడుతున్న తాజా గణాంకాలు గంభీర హెచ్చరికలుగా మారాయి. ఒకప్పుడు అభివృద్ధి చెందిన దేశాలకు పరిమితమైన ఊబకాయం(ఒబెసిటీ), ఇప్పుడు అభివృద్ధి చెందుతున్న దేశాల్లో, ముఖ్యంగా భారతదేశంలో అన్ని వయసుల వారిలో వేగంగా పెరుగుతోంది. ప్రపంచవ్యాప్తంగా ప్రస్తుతం 1 బిలియన్ మందికి పైగా ఊబకాయంతో బాధపడుతున్నారు. 2035 నాటికి ప్రపంచ జనాభాలో సగం మంది (సుమారు 4 బిలియన్ మంది) అధిక బరువు లేదా ఊబకాయంతో ఉండవచ్చని అంచనాలు చెబుతున్నాయి. ఒబెసిటీ కేవలం రూపురేఖల సమస్య కాదు; ఇది శరీరాన్ని లోపల నుంచి దెబ్బతీసే దీర్ఘకాలిక జీవనశైలి వ్యాధి. మధుమేహం, గుండె జబ్బులు, రక్తపోటు, స్ట్రోక్, ఫ్యాటీ లివర్, కిడ్నీ సమస్యలు, కొన్ని క్యాన్సర్లకు ఇది ప్రధాన ప్రమాద కారకం. ఫాస్ట్ ఫుడ్ అలవాట్లు, శారీరక శ్రమ లేకపోవడం, నిద్రలోపం, అధిక స్క్రీన్ టైమ్, మానసిక ఒత్తిడి వంటి ఆధునిక జీవనశైలి మార్పులు ఇందుకు ప్రధాన కారణాలుగా గుర్తించబడ్డాయి. రాత్రిపూట ఆలస్యంగా భోజనం, జంక్ ఫుడ్ అధిక వినియోగం, కూర్చునే జీవనశైలి ఈ సమస్యను మరింత తీవ్రమం చేస్తున్నాయి.

**నివారణే ఉత్తమ చికిత్స:**

సమతుల ఆహారం, రోజుకు కనీసం 30 నిమిషాల శారీరక వ్యాయామం, సరిపడా నిద్ర (7–9 గంటలు), ఒత్తిడి నియంత్రణ వంటివి ఊబకాయ నియంత్రణకు పునాది. ఆహారంలో పండ్లు, కూరగాయలు, తృణధాన్యాలు, ప్రోటీన్ పదార్థాలు ఎక్కువగా ఉండాలి. చక్కెర, ఉప్పు, ప్రాసెస్డ్ ఆహారాలు, తీపి పానీయాలు తగ్గించాలి. శాస్త్రీయ అధ్యయనాల ప్రకారం, 6 నెలల్లో శరీర బరువులో 5–10% తగ్గితే మధుమేహం, గుండె జబ్బుల ప్రమాదం గణనీయంగా తగ్గుతుంది. తీవ్ర ఊబకాయం ఉన్నవారికి కొన్ని ప్రత్యేక చికిత్సలు అందుబాటులో ఉన్నాయి. ఎండోస్కోపీ ద్వారా కడుపులో బెలూన్ పెట్టడం లేదా ఎండోస్కోపిక్ స్లీవ్ గ్యాస్ట్రోప్లాస్టీ వంటి పద్ధతులు కోతలు లేకుండా కడుపు పరిమాణాన్ని తగ్గిస్తాయి. మరింత తీవ్రమైన సందర్భాల్లో బేరియాట్రిక్ శస్త్రచికిత్సలు (లాపరోస్కోపిక్ స్లీవ్ గ్యాస్ట్రెక్టమీ వంటివి) శాశ్వతంగా బరువు తగ్గడానికి సహాయపడతాయి. అయితే, ఏ చికిత్స అయినా వైద్యుల సలహాతోనే చేయాలి. సరైన ఆహారం, వ్యాయామం, జీవనశైలి మార్పులు లేకుండా దీర్ఘకాలిక ఫలితాలు రావు. గుర్తుంచుకోండి! ఊబకాయం చిన్న సమస్య కాదు, నిశ్శబ్దంగా ప్రాణాలను తీసే ముప్పు. దీనికి శాశ్వత పరిష్కారం మాత్రలు లేదా శస్త్రచికిత్సలు కాదు; జీవనశైలి మార్పులే అసలు ఆయుధం అని ఈ రోజు అలవాట్లు మార్చకపోతే, రేపటి అనారోగ్యం తప్పదని అమలాపురం శ్రీనిధి హాస్పిటల్ ప్రముఖ వైద్యులు డాక్టర్ గౌతమ్ బుడమూరి అన్నారు.

## నేరాలపై ఫుడ్ విక్రేతలకు అవగాహన



**నెల్లూరు బ్యూరో, (మనసులో మాట) మార్చి 3:** నెల్లూరు జిల్లా గూడూరు రైల్వే స్టేషన్ ప్లాట్‌ఫారమ్‌లో ఫుడ్ విక్రయాలు చేసే వ్యక్తులతో గూడూరు 1 టౌన్ CI, II టౌన్ పోలీస్, GRP మరియు RPF సంయుక్తంగా మీటింగ్ నిర్వహించడం జరిగింది.
ఈ సమావేశంలో ఫుడ్ విక్రేతలకు అత్యవసర నంబర్లు (GRP / RPF హెల్ప్‌లైన్, 112) గురించి అవగాహన కల్పించి, ఏ చిన్న అనుమానం వచ్చినా ఆలస్యం చేయకుండా పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించడం జరిగింది.పిల్లలు ఒంటరిగా తిరుగుతున్నా, మహిళలపై వేధింపులు గమనించినా వెంటనే తెలియజేయాలని, అలాగే అనుమానాస్పదంగా తిరుగుతున్న బిచ్చగాళ్లు లేదా అనాధ పిల్లలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని చెప్పడం జరిగింది.
మద్యంసేవించిప్రయాణికులతో గొడవ చేసే వ్యక్తులు, గంజాయి, మాదక ద్రవ్యాలు, అక్రమ మద్యం, అనుమానాస్పద పార్సెల్స్ వంటి నిషేధిత వస్తువుల విషయంలో అప్రమత్తంగా ఉండాలని సూచించడం జరిగింది.పరిచయం లేని వ్యక్తులు స్టాల్ వద్ద ఎక్కువసేపు ఉండటం లేదా అనవసరంగా సమాచారం అడిగితే జాగ్రత్తగా ఉండాలని, ఫుడ్ విక్రేతలు శుభ్రత పాటిస్తూ లైసెన్స్ నిబంధనలు తప్పనిసరిగా అనుసరించాలని తెలియజేయడం జరిగింది.
అలాగే ప్రయాణికులతో మర్యాదగా ప్రవర్తిస్తూ, ఏదైనా అనుమానాస్పద సమాచారం లభించిన వెంటనే GRP / RPF లేదా 112కు తెలియజేసి పోలీసులతో సమన్వయం పాటించాలని ఫుడ్ విక్రేతలకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమం లో ఒకటవ, రెండవ పట్టణ సీఐ లు శేఖర్ బాబు, శ్రీనివాసులు, ఎస్ ఐ లు, సిబ్బంది పాల్గొన్నారు.

### అంగన్వాడీల అక్రమ అరెస్టు పట్ల

## ఎ.పి.ఎం.ఎస్.ఆర్.యుఖండన

**కాకినాడ (మనసులో మాట) మార్చి 3..** అంగన్వాడీల న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం శాంతి యుతంగా 30 గంటల ధర్నా చేస్తున్న వేలాది మంది నిద్రిస్తుండగా మంగళవారం తెల్లవారుజామున విజయవాడ ధర్నా చౌక్ లో అక్రమంగా అరెస్టు చేయడాన్ని ఆంధ్ర ప్రదేశ్ మెడికల్ మరియు సేల్స్ రిప్రజెంటేటివ్స్ యూనియన్ (ఎ.పి.ఎం.ఎస్.ఆర్.యు) ఒక ప్రకటన లో మంగళవారం తీవ్రంగా ఖండించింది.
ఈ సందర్భంగా యూనియన్ రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సిహెచ్. కుమార్, సిహెచ్. వెంకట్రావులు జీతాలు పెంచి న్యాయం చేస్తామని వాగ్దానం చేసి అధికారంలోకి వచ్చిన చంద్రబాబు మాట తప్పి ఇప్పుడు వారిపైనే నిర్బంధానికి దిగడం దారుణమని విమర్శించారు.
అరెస్టుచేసిన అంగన్వాడీలు, వారి నాయకులను విడుదల చేయాలని డిమాండు చేసారు. అంగన్వాడీ యూనియన్ నాయకులతో ప్రభుత్వం వెంటనే చర్చించి వారి న్యాయమైన వేతనాల పెంపుదల డిమాండును పరిష్కరించాలని కోరుతున్నామన్నారు.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక

# చీకటి పనులపై జనం విసుగు

## - గోకివాడలో అర్ధరాత్రి హడావుడి వెనుక మర్మమేంటి?

**పిఠాపురం (మనసులో మాట) మార్చి 3:** పిఠాపురం మండలం గోకివాడ గ్రామంలో అభివృద్ధి పనుల పేరిట అధికారులు, కాంట్రాక్టర్లు అనుసరిస్తున్న తీరు తీవ్ర వివాదాస్పదంగా మారింది. గ్రామ రైతుల జిరాయితీ భూముల్లో ఎటువంటి ముందస్తు సమాచారం లేకుండా, అర్ధరాత్రి వేళ గుట్టుచప్పుడు కాకుండా పనులు చేపట్టడంపై రైతులు తీవ్ర స్థాయిలో మండిపడుతున్నారు. నిబంధనలు బేఖాతారు.నిబంధనలకు విరుద్ధంగా అర్ధరాత్రి జెసిబిలతో భూములను తవ్వడం, పైపులైన్లు వేయడం వంటి చర్యలకు పూనుకోవడంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. "పగలు పనులు చేయకుండా, దొంగచాటుగా అర్ధరాత్రి వేళ పొలాల్లోకి రావడం వెనుక ఉన్న ఆంతర్యం ఏమిటి?" అని రైతులు అధికారులను ప్రశ్నిస్తున్నారు. సదరు శాఖకు చెందిన అధికారులు పర్యవేక్షణలో జరగాల్సిన పనులు అర్ధరాత్రులు జరగడంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అనుమానాలకు తావిస్తున్న అధికారుల తీరు స్థానిక రైతుల నుంచి తీవ్ర వ్యతిరేకత వస్తున్నా అధికారులు మాత్రం ఈ పనులను సమర్థిస్తుండటం గమనార్హం. జెసిబిలతో సాగు భూములను నాశనం చేస్తున్నారని, తమకు అన్యాయం జరుగుతోందని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ "అర్ధరాత్రి అభివృద్ధి" పనులపై ఉన్నతాధికారులు స్పందించి, తక్షణమే విచారణ జరపాలని స్థానికులు కోరుతున్నారు. అర్ధరాత్రి పనులు నిర్వహించడం వల్ల నాణ్యత లోపం ఏర్పడి పర్యవేక్షణ లేకపోవడంతో ప్రభుత్వ సొమ్ము దుర్వినియోగం అవుతుందని సంబంధిత శాఖ అధికారులు తక్షణమే స్పందించి అభివృద్ధి పనులను స్వయంగా తమ పర్యవేక్షణలో నిర్వహించాలని గ్రామస్తులు కోరుతున్నారు.



### ఇన్ సర్వీస్ టీచర్లకు

# టెట్ నిబంధన అశాస్త్రీయం

## - బిపీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి మక్కెన శ్రీనివాసరావు




**పల్నాడు, మార్చి 3, (మనసులో మాట):** ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ పల్నాడు జిల్లా శాఖ సబ్ కమిటీ సమావేశము నరసరావుపేటలోని జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు కే ఎస్ కే షరీఫా అధ్యక్షతన ఉదయం 11 గంటలకు నిర్వహించడం జరిగినది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన రాష్ట్ర కార్యదర్శి మక్కెన శ్రీనివాసరావు మాట్లాడుతూ 25,35 సంవత్సరాల నుండి టీచర్లుగా పనిచేస్తున్న వారిని టెట్ ( టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్)తప్పనిసరిగా ఉత్తీర్ణత సాధించాలనటం, రానున్న రెండు సంవత్సరాలలో ఉత్తీర్ణత సాధించలేకపోతే ప్రమోషన్ ఉండదు,సర్వీస్ నుంచి కూడా తొలగించాలని సుప్రీంకోర్టు తీర్పునిచ్చినది. ఈ తీర్పు రావడానికి మూలమైన విద్య హక్కు చట్టాన్ని సవరించాలని, టెట్ నోటిఫికేషన్ రాకముందు ఎంపికైన ఉపాధ్యాయులను మినహాయించాలని డిమాండ్ చేస్తూ ఏపిటిఎఫ్ ఆధ్వర్యంలో ఈ నెల 10వ తేదీన ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద జరుగునున్న ధర్నాను జయప్రదం చేయాలని కోరారు. పెరిగిన జనాభా కి అనుగుణంగా నూతన కాలనీలలో నూతన పాఠశాలలో ఏర్పాటు చేయాలని, సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమానికి హాజరైన పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ 12వ పిఆర్సి కమిషన్ నియమించి 30 శాతం మధ్యంతర భృతి ప్రకటించాలని 11వ పిఆర్సి బకాయిలను వెంటనే చెల్లించాలని, నాలుగు విడతల డి ఏ లను వెంటనే విడుదల చేయాలని,2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు మెమో నెంబర్ 57 ప్రకారం పాత పెన్షన్ విధానాన్ని వర్తింపజేయాలని, ఉమ్మడి సర్వీస్ రూల్ సమస్య పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.


ఈ కార్యక్రమానికి హాజరైన రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సయ్యద్ కరిముల్లా మాట్లాడుతూ ఉపాధ్యాయులకు యాపుల భారాన్ని తగ్గించాలని, పిఎస్ హెచ్ఎం పోస్టులను ఎస్జీటీలకు పదోన్నతులు ద్వారా భర్తీ చేయాలని, ఉపాధ్యాయ ఖాళీలను వెంటనే డిఎస్సీ ద్వారా భర్తీ చేయాలని, ఏకోపాధ్యాయ పాఠశాలల్లో రెండవ పోస్టు మంజూరు చేయాలని, ఉపాధ్యాయుల వర్క్ లోడ్ వారానికి 32 పిరియడ్లు ఉండాలని, మున్సిపల్ ఉపాధ్యాయులకు పీఎఫ్ సౌకర్యం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.జిల్లా అధ్యక్షులు షరీఫా మాట్లాడుతూ 50 సంవత్సరాలు నిండిన వారికి డిపార్ట్మెంట్ పరీక్షలు సంబంధం లేకుండా 24 సంవత్సరాల స్కేలు మంజూరు చేయాలని, ఎంఈఓ లకు బదిలీలు చేపట్టాలని, కారుణ్య నియామకాలలో జరుగుతున్న జాప్యాన్ని నివారించి సత్వరమే పోస్టింగులు ఇవ్వాలని, కేజీబీవీ టీచర్లకు ఎంటిఎస్ వర్తింపజేయాలని, 2025లో బదిలీ అయిన ఉపాధ్యాయులందరినీ రిలీవ్ చేయాలని, ఈ హెచ్ ఎస్ ఎయిడెడ్ ఉపాధ్యాయులకు వర్తింపజేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా సబ్ కమిటీ సభ్యులు కృష్ణారావు, ఇబ్రహీం, దమ్మాటి శ్రీనివాసరావు,శివానంద కుమార్,ప్రజా మూర్తి, రాష్ట్ర కౌన్సిలర్ వివి రవికుమార్, జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ ఆంజనేయులు పాల్గొన్నారు.

# అన్నదాన ట్రస్ట్ కి మహాదాత పద్మా రెడ్డి ఫ్రిడ్జి బహుకరణ

## - అభినందించిన ఆలయ ఏ.సి చైర్మన్లు



**ఐ. పోలవరం, (మనసులో మాట) మార్చి 3..** నిత్య కళ్యాణ శోభితుడైన భక్తుల పాలిట కొంగు బంగారం మురమళ్ళ శ్రీ వీరేశ్వర స్వామి వారి ఆలయ అన్నదాన ట్రస్ట్ కి భక్తితో శ్రీ స్వామివారి మహా భక్తుడు, మహాదాత ప్రముఖ ఫైనాన్స్ వ్యాపారి తాడి పద్మ వెంకటరెడ్డి 25 వేల రూపాయలు విలువచేసే ఫ్రిజ్లు ను మంగళవారం బహుకరించారు. శ్రీ వీరేశ్వర అన్నదాన ట్రస్ట్ ద్వారా రాత్రి కళ్యాణ భక్తులకు దేవస్థానం అన్న ప్రసాదం ఏర్పాటు చేసింది. ప్రతి రోజు కొన్ని వందల మంది భక్తులు అన్న ప్రసాదం స్వీకరిస్తారు. స్థానిక గ్రామానికి చెందిన భక్తులు శ్రీ తాడి పద్మ వెంకట రెడ్డి సుమారు 25 వేల రూపాయలు విలువ చేసే ఫ్రిడ్జ్ ని అధికారులకు అందజేశారు. ముఖ్యమైన పదార్థాలు భద్రపరచుకొనేందుకు ఇది ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని ఈసందర్భంగా దాతను ఆలయ చైర్మన్ దాట్ల రామకృష్ణం రాజు, అసిస్టెంట్ కమీషనర్ వి. సత్యనారాయణ, ఆలయ సూపర్డెంట్ కటారి శ్రీనివాసరాజు, ఆలయ స్వస్తి వాచకులు నాగాభట్ల రవి ప్రసాద్ శర్మ, మాజీ చైర్మన్ కటారి నాని, జంపన భీమరాజు, మండల టిడిపి అధ్యక్షులు సాగిరాజు సూరిబాబు రాజు, రాష్ట్ర తెలుగు యువత సీనియర్ ప్రతినిధి దాట్ల పృథ్వీరాజ్లు, జూనియర్ అసిస్టెంట్ గొల్ల కోటి బుజ్జి అభినందించి సత్కరించారు. మహాదాత పద్మా రెడ్డి ప్రతి ఏడాది భక్తితో శ్రీ స్వామివారికి తన సంపాదనలో కొంత భాగం దాతృత్వం పేరిట విరాళంగా ఏదో ఒక వస్తువు రూపంలో శ్రీ స్వామివారి ఆలయానికి సమకూరుస్తూ ఉంటారు. నిస్వార్థంతో శ్రీ స్వామి వారిపై భక్తితో పద్మా రెడ్డి గతంలో అనేక దానధర్మాలు చేయడం జరిగింది. శ్రీ కుటేశ్వర ఫైనాన్స్ పేరిట చేసే వ్యాపారంలో శ్రీ వీరేశ్వర స్వామి వారికి స్వయంగా ఆయన సొంత డబ్బులు కేటాయిస్తూ ఆలయ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తూ ఉంటారు. ఎటువంటి ప్రచారానికి ఆయన ఆర్భాటం చేయరు. మహాదాత పద్మా రెడ్డి శ్రీ స్వామివారి ఆలయానికి గతంలో కూడా విలువైన వస్తువులు వస్తు సామాగ్రి విరాళాలు అందిస్తూ పలువురు చేత ప్రశంసలు పొందారు. దాతృత్వంగాల దాతగా పద్మా రెడ్డికి మంచి పేరు ప్రఖ్యాతలు స్థానికంగా ఉన్నాయి. పద్మా రెడ్డి ఆలయ అభివృద్ధికి చేస్తున్న ఔదార్యాన్ని దాతృత్వాన్ని ప్రభుత్వ శాసనసభ విప్, ముమ్మిడివరం ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు ప్రత్యేకంగా అభినందించారు.



## అంగన్వాడీలపై అర్ధరాత్రి అక్రమ అరెస్టులపై.. ఏఐటీయూసీ, ఐఎఫ్టియు ఖండన

**కాకినాడ (మనసులో మాట) మార్చి 3..** అంగన్వాడీల న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం, పెరుగుతున్న ఆర్థిక నిత్యవసర అధిక ధరలకు అనుగుణంగా జీతాల పెంపుదాల కోసం, శాంతియుతంగా 30 గంటల ధర్నా చేస్తున్న వేలాది మంది నిద్రిస్తుండగా మహిళలు అనే గౌరవం లేకుండా మంగళవారం తెల్లవారుజామున విజయవాడ ధర్నా చౌక్ లో కూటమి ప్రభుత్వం అక్రమంగా అరెస్టు చేసి వివిధ ప్రాంతాలకు చెందిన పోలీస్ స్టేషన్ల కు తరలించడాన్నీ ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్, ఐఎఫ్టియు రాష్ట్ర ఉపాధ్యక్షులు జె.వెంకటేశ్వర్లు తీవ్రంగా మంగళవారం ఖండించి పత్రిక ప్రకటన విడుదల చేశారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల ముందు అంగన్వాడీల సమస్యలు పరిష్కరిస్తామని, జీతాలు పెంచుతామని చెబుతూనే ప్రభుత్వం ద్వంద వైఖరి ప్రదర్శిస్తుందని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బుద్ధి మారలేదని, జీతాలు పెంచమని అడిగితే మహిళలని చూడకుండా వారిని నిర్బంధాలకు గురి చేయడం సిగ్గుచేటని వారు విమర్శించారు.

అరెస్టుచేసిన అంగన్వాడీలు వారి నాయకులను విడుదల చేయాలని డిమాండు చేసారు. అంగన్వాడీ యూనియన్ నాయకులతో ప్రభుత్వం వెంటనే చర్చించి వారి న్యాయమైన వేతనాల పెంపుదల డిమాండును పరిష్కరించాలని ప్రభుత్వం తక్షణమే ఏఐటీయూసీ, సీఐటీయూ, ఐఎఫ్టియు అనుబంధ అంగన్వాడీల ప్రజా సంఘాల ప్రతినిధులను చర్చలకు పిలిపించి సమస్యను సామరస్యంగా పరిష్కరించాలని లేకుంటే ఉద్యమాన్ని మరింత తీవ్రతరం చేస్తామని వారు హెచ్చరించారు.ం

## అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా.. తుని టౌన్ పోలీసుల ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహణ



**తుని(మనసులో మాట)మార్చి 3..** అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని కాకినాడ జిల్లా ఎస్పీ బిందు మాధవ్ ఆదేశాల ప్రకారం తుని టౌన్ పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించ బడింది. ఈ కార్యక్రమం సామాజిక బాధ్యతా భావం మానవతా దృక్పథాన్ని ప్రతిబింబించే విధంగా నిర్వహించబడింది. నిర్దేశిత రక్త సేకరణ కేంద్రంలో వైద్య సిబ్బంది సమక్షంలో ఈ శిబిరం విజయవంతంగా జరిగింది. పోలీసు సిబ్బంది మరియు స్వచ్ఛంద దాతలు ఉత్సాహంగా పాల్గొని రక్తదానం చేశారు. ఈ కార్యక్రమం ద్వారా సేవాభావం, కరుణ, మరియు సమాజ పట్ల పోలీసు శాఖ యొక్క నిబద్ధతను ప్రతిఫలింప చేశారు. సేకరించిన రక్తం అత్యవసర వైద్య సేవలకు, ముఖ్యంగా మహిళలు మరియు అవసరమైన రోగులకు ఉపయోగపడనుంది.





### మోదకొండమ్మ అమ్మవారి షెడ్డు నిర్మాణానికి గతంలో

# కంబాల 13 లక్షలు విరాళం ప్రకటన

## - ఇప్పటికే 3 లక్షలు ప్రస్తుతం 2 లక్షలు విరాళం

**గోకవరం (మనసులో మాట), మార్చి 3 :** మోదకొండమ్మ అమ్మవారి షెడ్డు నిర్మాణానికి గతంలో కంబాల శ్రీనివాసరావు రూ 13 లక్షలు విరాళం ప్రకటించారు. అందులో భాగంగా ఇప్పటికే 3 లక్షలు ప్రస్తుతం 2 లక్షలు విరాళం కమిటీ సభ్యులకు అందజేశారు. కోరుకొండ మండలం శ్రీరంగపట్నం గ్రామంలోని శ్రీ మోదకొండమ్మ అమ్మవారి ఆలయం వద్ద శాశ్వత షెడ్డు నిర్మాణానికి విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షుడు, భారతీయ జనతా పార్టీ నాయకుడు కంబాల శ్రీనివాసరావు రెండు లక్షలు రూపాయలు విరాళాన్ని కోరుకొండ గ్రామంలోని రామసేన కార్యాలయం వద్ద సోమవారం రాత్రి కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా కంబాల శ్రీనివాసరావు మాట్లాడుతూ శ్రీ మోదకొండమ్మ అమ్మవారి ఆలయం వద్ద శాశ్వత షెడ్డు నిర్మాణానికి 13 లక్షలు రూపాయలు విరాళాన్ని గతంలో ప్రకటించడం జరిగిందన్నారు. దీనిలో భాగంగా మొదటి విడతగా మూడు లక్షలు రూపాయలు విరాళం అందించమని తెలిపారు. అలాగే సోమవారం రాత్రి మరో రెండు లక్షలు రూపాయలు చెక్ ను కమిటీ సభ్యులకు అందించామన్నారు. ఇప్పటి వరకు షెడ్డు నిర్మాణానికి ఐదు లక్షలు రూపాయలు విరాళాన్ని అందించినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్పను పరామర్శించిన ఎమ్మెల్యేలు జ్యోతుల నెహ్రూ, నల్లమిల్లి రామకృష్ణారెడ్డి



**జగ్గంపేట,(మనసులో మాట) మార్చ్ 3..** మాజీ ఉప ముఖ్యమంత్రి, మాజీ హోం మంత్రి, ప్రస్తుత పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప ఇటీవలే చెవికి శాస్త్ర చికిత్స చేయించుకుని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు. ఆయనను మంగళవారం జగ్గంపేట ఎమ్మెల్యే టీటీడీ బోర్డ్ సభ్యుడు జ్యోతుల నెహ్రూ, అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అచ్చంపేట లోని ఆయన స్వగృహంలో రాజప్పను పరామర్శించి ఆరోగ్య విషయాలు, యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట జగ్గంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అడపా భరత్, గోకవరం మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు పిల్ల అర్జున సారధి (చంటిబాబు) తదితరులు పాల్గొన్నారు.

## మార్చి 15 లోపు ఇంటి పన్నులు చెల్లించండి

### - ఎంపీడీవో రామకృష్ణారెడ్డి



**అనపర్తి (మనసులో మాట) మార్చి 3 :** మార్చి 15 లోపు ఇంటి పన్నులు చెల్లించాలని అనపర్తి ఎంపీడీవో ఎం.రామకృష్ణారెడ్డి కోరారు. అనపర్తిలో మంగళవారం పంచాయతీ సిబ్బందితో కలిసి ఇంటింటికి వెళ్లి, ఇంటి పన్నులను ఆయన తీసుకున్నారు. ఈ సందర్భంగా అనపర్తి మండలంలో 17238 అసెస్మెంట్లకు 13,500 మాత్రమే చెల్లించారని, మిగిలిన వారు కూడా త్వరగా చెల్లించాలని కోరారు. మార్చి 15 తర్వాత జరిమానా విధిస్తామని ఎంపీడీవో రామకృష్ణారెడ్డి అన్నారు.

## న్యాయమైన డిమాండ్స్ కోరితే అరెస్టులా?

### - కపిలేశ్వరపురం లో అంగన్వాడీ ల ధర్నా...



**కపిలేశ్వరపురం (మనసు లో మాట ) మార్చ్ 3..** స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద మంగళవారం అంగన్వాడి కార్యకర్తలు నిరసన చేపట్టారు.విజయవాడలో శాంతియుతంగా ధర్నా కార్యక్రమం చేపట్టిన అంగన్వాడీ కార్యకర్తలపై మంగళవారం తెల్లవారుజామున ప్రభుత్వ చేసిన దుశ్చర్యను తీవ్రంగా ఖండించారు. పోలీసులందరూ అకస్మాత్తుగా అంగన్వాడి సిబ్బందిని, సిఐటియు నాయకులను అదుపులోకి తీసుకుని, టెంట్లు లైట్లు పీకి పారేయడం ఎంత మాత్రం సమంజసం కాదన్నారు. తమ న్యాయమైన డిమాండ్లు సాధన కోసం గడచిన నెలరోజులు గా మండల,డివిజన్ జిల్లా స్థాయి , రాష్ట్రల్లో నిరసనలు తెలియజేస్తున్నట్లు నాయకులు తెలిపారు.న్యాయమైన తమ డిమాశీడ్స్ నెరవేరేవరకు ఉద్యమం ఆగదని స్పష్టం చేశారు. "వేతనాలు పెంచమంటే అరెస్టులా... సిగ్గు సిగ్గు" "అరెస్టు చేసిన నాయకులు వెంటనే విడుదల చేయాలి" "అంగన్వాడి వర్కర్స్ హెల్పర్స్ యూనియన్ వర్ధిల్లాలి" అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సిబ్బంది వై వెంకటలక్ష్మి , ఎన్ ఎస్ కే ఎస్ లక్ష్మి, నాగమణి, జి. దుర్గా దేవి, పాపయమ్మ, సూర్యకళ, గౌరీదేవి, కుమారి, సత్యవతి పాల్గొన్నారు

మనసులో మాట KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక

# ఐఐఎఫ్ టి కి కేంద్రం పెండింగ్ నిధులు విడుదల

- వచ్చే విద్యా సంవత్సరం నుండి అందుబాటులోకి ఐఐఎఫ్ టి క్యాంపస్
- కాకినాడ ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ వెల్లడి




**కాకినాడ (మనసులో మాట) మార్చి 3:** పిఠాపురం నియోజకవర్గం, పొన్నాడ శివారు శీలంవారిపాలెం వద్ద నిర్మాణంలో ఉన్న ప్రతిష్టాత్మక ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫారిన్ ట్రేడ్( ఐ ఐ ఎఫ్ టి ) కు కేంద్ర ప్రభుత్వం రూ. 28.43 కోట్లు పెండింగ్ నిధులు విడుదల చేసినట్లు కాకినాడ పార్లమెంట్ సభ్యులు తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ వెల్లడించారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ 229.81 కోట్ల రూపాయలతో వ్యయంతో నిర్మిస్తున్న ఐ ఐ ఎఫ్ టి క్యాంపస్ నిర్మాణానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చెరో 50 శాతం నిధులు భరిస్తుండగా, ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం తన వాటా నిధులు రూ. 114.90 కోట్లు విడుదల చేసిందన్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన పెండింగ్ నిధులు కోసం ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సూచనలతో పలుమార్లు కేంద్రమంత్రి పీయుష్ గోయల్ ను వ్యక్తిగతంగా కలిసి విజ్ఞప్తి చేయడంతో పాటు, సంబంధిత అధికారులతో నిరంతరం సంప్రదింపులు జరపడంతో కేంద్రం సానుకూలంగా స్పందించి పెండింగ్ నిధులు రూ. 28.43 కోట్లు విడుదల చేస్తూ ఉత్తర్వులు జారీ చేసిందని ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ తెలిపారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల వాటా నిధులు వంద శాతం విడుదలవ్వడంతో త్వరలోనే నిర్మాణం పూర్తయ్యి, వచ్చే విద్యా సంవత్సరం నుండి ఐఐఎఫ్ టి క్యాంపస్ అందుబాటులోకి వస్తుందని తెలిపారు. పెండింగ్ నిధులు విడుదల చేసి క్యాంపస్ నిర్మాణానికి సహకరించిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ఈ సందర్భంగా ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలిపారు

# గ్రామాలలో మౌలిక వసతుల కల్పన కూటమి ప్రభుత్వ లక్ష్యం



**ఐ. పోలవరం మండలం, ( మనసులో మాట) మార్చి 3.** కోనసీమ జిల్లా ఐ.పోలవరం మండలం టి.కొత్తపల్లి గ్రామంలో ప్రభుత్వ విప్, స్థానిక శాసనసభ్యుడు దాట్ల సుబ్బరాజు పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంఖుస్థాపన చేసారు. గ్రామంలో రైతులు పంట పొలాలకు, మరియు స్మశాన వాటికకు వెళ్లే రహదారులను అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం నుండి ఒక కోటీ అరవై లక్షల రూపాయల నిధులను సాధించి, సుమారు ఐదున్నర కిలోమీటర్ల మేర రహదారులను నూతనంగా నిర్మించనున్నారు. ఈ సందర్భంగా దాట్ల సుబ్బరాజు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదు, చేతల ప్రభుత్వం అని అన్నారు. గత ఎన్నికలలో ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ ఈ అభివృద్ధి కార్యక్రమం చేపట్టామని అన్నారు. ఈ కార్యక్రమంలో బుచ్చికృష్ణ, ఉద్దిస బుజ్జి, సవరపు ప్రసాద్, బిజెపి సెక్రెటరీ శీను, బాబాయల రాజు, ఉలిసి సురేష్, ఉలిసి కల్కి మూర్తి, అకుల మూర్తి, భావన వాసు, అరవ సత్తిబాబు, ఉద్దిస రామకృష్ణ, ఉద్దిశ వెంకన్న , సుంకర ప్రసాద్, వట్టూరి రాంబాబు , పెద్దిరెడ్డి బాబీ, చిలువూరి సూరిబాబు రాజు, పెన్మచ్చ సత్యనారాయణ రాజు ,, జంపన సత్యనారాయణ రాజు, ఉద్దిస బాబ్జి, భూపాతి రాజు అనిల్ వర్మ,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా దొడ్డి గంగమ్మ తల్లి ఆలయ ద్వితీయ వార్షికోత్సవం




**యానాం (మనసులో మాట) మార్చి 03:** కేంద్ర పాలిత ప్రాంతమైన యానాం కనకాలపేట బైపాస్ లో వేంచేసి వున్న శ్రీ దొడ్డి గంగమ్మ తల్లి ఆలయ ద్వితీయ వార్షికోత్సవశీ మంగళవారం ఘనంగా జరిగింది. వేద పండితులు కోణంబట్ల శ్రీరామ చంద్రమూర్తి శర్మ ఆధ్వర్యంలో ఉదయం విగ్నేశ్వర పూజ, పుణ్యహవచనం, మండపారాధన, అమ్మవారి మూల విరాట్ కు పంచామృతాభిషేకం, సామూహిక కుంకుమ పూజ, నవగ్రహ సహిత దుర్గా హోమం, పూర్ణహుతి తదితర పూజా కార్యక్రమాలు భక్తి శ్రద్దలతో జరిపించారు. అనంతరం జరిగిన భారీ అన్న సమారాధనకు అధిక సంఖ్యలో భక్తులు హాజరై తీర్ధ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమం లో కోన వీర వెంకట రామచంద్రరావు, కోన సూరిబాబు, పోలిశెట్టి వివి సత్యనారాయణ, కోన శ్రీనివాస్, తోట మల్లికార్జునరావు, గాలిదేవర వీరభద్రరావు, సానబోయిన రాంబాబు, కోన దేవ, తోట భైరవ స్వామి, కోన జయరాజు, కోన గన్నయ్య, కనకాల మాణిక్యాలరావు, కోన సుబ్రహ్మణ్యం, కోరుకొండ గంగరాజు, కాటంశెట్టి రామ్మూర్తి, కోన కొండబాబు, ఆకుల సతీష్, కవల కోటేశ్వరరావు, కవల తిరుమల నాయుడు, కోన సీతకాపు, బండారు వెంకన్న బాబు, కోన చిన్న సత్తియ్య, కాటంశెట్టి చిన్న, కనకాల వసంత రాయుడు, కనకాల సురేష్, పరిసర ప్రాంత భక్తులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# హెల్మెట్ దారణ ప్రాణాలకు రక్షణ కవచం

- హెల్మెట్ లేకుంటే ప్రాణాలకు ముప్పు



**పల్నాడు, మార్చి 3, (మనసులో మాట):** హెల్మెట్ దారణ ప్రాణాలకు రక్షణ కవచం లాంటిదని హెల్మెట్ లేకుంటే ప్రాణాలకు ముప్పు తప్పదని పెదకూరపాడు రూరల్ సీఐ పత్తిపాటి సురేష్ అన్నారు. మంగళవారం బెల్లంకొండ మండలంలోని అడ్డరోడ్డు సమీపంలో గల కోళ్ళూరు ఆంజనేయ స్వామి వారి దేవస్థానం వద్ద సిఐ సురేష్ ఆధ్వర్యంలో ఎస్సై పి గోపి డ్రంక్ అండ్ డ్రైవ్, వాహనాలు తనిఖీ నిర్వహిస్తూ ద్విచక్ర వాహనదారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించి వారి చేత ప్రతిజ్ఞ చేయించి హెల్మెట్ లేని ద్విచక్ర వాహనదారులకు ఇప్పటివరకు 200 కు పైగా హెల్మెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ హెల్మెట్ లేకుండా వాహనాలు నడపడం వల్ల రోడ్డు ప్రమాదాల్లో వాహనదారులు అధిక సంఖ్యలో మృతి చెందుతున్నారని, ద్విచక్ర వాహనం నడుపుతున్నప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ పెట్టుకోవాలని అయితే కొందరు హెల్మెట్ ను తమ ప్రాణాలకు రక్షణగా కాకుండా మొక్కుబడిగా తలకు తగిలించుకొని లాక్ వేసుకోవడం లేదన్నారు. దీంతో ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు లాక్ వేసుకోకుండా పెట్టుకున్న హెల్మెట్ ఊడిపోవటంతో తలకు బలమైన గాయాలయి ప్రాణాలు విడుస్తున్నారన్నారు. హెల్మెట్ ధరించినప్పుడు లాక్ పెట్టుకోవాలని సూచించారు. ద్విచక్ర వాహనదారులు వాహనాలు నడిపేటప్పుడు వారి కుటుంబ సభ్యులు వారి పైన ఆధారపడి ఉన్నారన్న సంగతి గుర్తుపెట్టుకోవాలని సూచించారు. మద్యం తాగి వాహనాలు నడపడం నేరమని దీనిని అతిక్రమిస్తే 10 వేల జరిమానా తప్పదని హెచ్చరించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ రూ. 10 వేలతో సెల్ ఫోన్ కొంటేనే దానికి రక్షణ కోసం స్క్రీన్ గార్డ్ వేస్తున్నారని అంతకంటే విలువైన ప్రాణాలు రక్షించుకోవడం కోసం హెల్మెట్ మాత్రం ధరించడం లేదన్నారు. ద్విచక్ర వాహనదారులు వాహనం నడిపేటప్పుడు ఐఎస్ఐ ప్రమాణాలు కలిగిన హెల్మెట్ ధరించడం మీ ప్రాణాలను కాపాడే ఉత్తమ మార్గం అని హెల్మెట్ ప్రమాదాల సమయంలో తలకు జరిగే తీవ్రమైన గాయాలను మరణాలను దాదాపుగా తగ్గిస్తుందన్నారు. కుటుంబం కోసం సురక్షిత ప్రయాణం కోసం హెల్మెట్ ను తప్పనిసరిగా ధరించాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ద్విచక్ర వాహనదారులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఆటోను ఢీకొన్న డీసీఎం వ్యాన్


- యువకుడు మృతి, ముగ్గురికి తీవ్ర గాయాలు
- బాసవాగు టోల్ ప్లాజా వద్ద ప్రమాదం



**ఎటపాక( మనసులో మాట) మార్చి 3:** పోలవరం జిల్లా ఎటపాక మండల పరిధిలోని బాసవాగు జాతీయ రహదారి పై నిర్మిస్తున్న టోల్ ప్లాజా వద్ద మంగళవారం మధ్యాహ్నం ఆటోను డీసీఎం వ్యాన్ ఢీకొన్న ఘటనలో యువకుడు మృతి చెందగా ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం భద్రాచలం నుండి ఎటపాక మండలంలోని బండి రేవు వెళ్తున్న ఆటోను చింతూరు వైపు నుండి భద్రాచలం వేగంగా వస్తున్న డీసీఎం వ్యాను బసవాగు టోల్ ప్లాజా వద్ద ప్రమాదం జరిగిందని ఈ ప్రమాదంలో ఆటోలో ఉన్న నలుగురు ప్రయాణికులలో గౌరీదేవి పేట గ్రామానికి చెందిన పైలా సాయి అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడు బైక్ మెకానిక్ కావడంతో భద్రాచలంలోని సామాన్లు కొనుక్కొని బండ్రేవులో గల షెడ్డు కు వెళ్తుండగా ప్రమాదం జరగడంతో కుటుంబ సభ్యులు శోకసంద్రం లో ఉన్నారు. గాయాలైన వారిని భద్రాచలంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ప్రమాదానికి కారణం రోడ్డు కాంట్రాక్టర్ల నిర్లక్ష్యమే కారణమని, సంవత్సరాలు గడుస్తున్నా కానీ టోల్ ప్లాజా పనులు పూర్తి అవడం లేదని, ఏటువంటి హెచ్చరిక బోర్డులు పెట్టకపోవడం వల్ల ఎన్నో ప్రమాదాలు జరుగుతున్నాయని దీనికి బాధ్యత టోల్ ప్లాజా నిర్వాహకులు వహించి మృతుడి కుటుంబానికి న్యాయం జరిగేలా చూడాలని ప్రభుత్వాన్ని కోరారు. ఎటపాక పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని మృతుడుని పోస్టుమార్టం నిమిత్తం భద్రాచలం ఏరియా ఆసుపత్రికి తరలించారు.

# కొవ్వూరి బసివి రెడ్డి సేవలు దేశానికే ఆదర్శం

- రామకృష్ణారెడ్డి




**పెదపూడి (మనసులో మాట) మార్చి 3;** పెదపూడి మండలం గొల్లల మామిడాడకు చెందిన కొవ్వూరి బసిరెడ్డి సేవలు యావత్ భారతదేశానికే ఆదర్శమని శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సర్ ప్రొఫెసర్ కె .రామకృష్ణారెడ్డి అన్నారు. వ్యాపారవేత్తగా, రైతుగా, వివిధ రంగాల్లో రాణిస్తూ, వందలాది ఎకరాల పంట పొలాలను పేద ప్రజలకు ఇళ్ల స్థలాలుగా అందించి, అన్నదాన సత్రాల ద్వారా యాత్రికులకు ,ప్రయాణికులకు, అన్నదాన సేవలు అందించిన మహాదాత కొవ్వూరి బసివి రెడ్డి మాత్రమేనని వివరించారు. బ్రిటిష్ ప్రభుత్వం చే ఇండియన్ మర్చంట్, భారతీయ అన్నదాత అంటూ ప్రశంసలు పొందిన ఘనత కూడా బసివి రెడ్డి కే దక్కిందన్నారు. గొల్లల మామిడాడ లో మహాదాత బసివి రెడ్డి విగ్రహాన్ని ఏర్పాటు చేసేందుకు చింతా దొరబాబు చేస్తున్న కృషి అభినందనీయమని ప్రొఫెసర్ రామకృష్ణారెడ్డి కొనియాడారు. ప్రతి ఒక్కరూ మహనీయులు బసివి రెడ్డి విగ్రహ ఏర్పాటులో పాల్గొనాలని ఆయన కోరారు



# కాకినాడ-సామర్లకోట రోడ్డులో డంపింగ్ చెత్త తొలగింపు..

ముఖ్యమంత్రి ఆదేశాలపై కదిలిన యంత్రాంగం..

**కాకినాడ (మనసులో మాట) మార్చి 3..** కాకినాడ-సామర్లకోట రోడ్డులో పంట కాలువ గట్టుపై గత కొంత కాలంగా పేరుకుపోయిన డంపింగ్ చెత్తను కార్పొరేషన్ అధికారులు ఆఘమేఘాలపై తొలగిస్తున్నారు. వేట్లపాలెంలో జరిగిన దుర్ఘటనలో బాధితులను పరామర్శించేందుకు వచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మంత్రులు అక్కడి నుండి జిల్లా కలెక్టర్ కారులో సామర్లకోట నుండి కాకినాడ జిజిహెచ్ కు చేరుకున్నారు. ఈసందర్భంలో కాకినాడ వచ్చే ప్రధాన రహదారి పారిశుధ్యం లోపం ఎక్కువగా ఉండటంతో గమనించిన ముఖ్యమంత్రి మంత్రి నారాయణ,జిల్లా కలెక్టర్ మున్సిపల్ అధికారులపై అసహనం వ్యక్తం చేసినట్లు విశ్వసనీయ సమాచారం.దీనితో జిల్లా కలెక్టర్ షన్మోహన్ సమీక్ష నిర్వహించి వెంటనే పారిశుద్ధ్య పనులు నిర్వహించాలని ఆదేశాలు జారీచేశారు. పారిశుధ్యం పై మున్సిపల్ అధికారులు ప్రత్యేక శ్రద్ధతో చెత్తను జేసిబిలతో తొలగిస్తున్నారు.నగరంలోని చిరు వ్యాపారులు, భవనాల రబ్బిష్, సెప్టిక్ ట్యాంక్ వ్యర్థాలు ఈ పంట కాలవ వద్ద వేస్తుండడంతో కాలువ చిన్నదవుతోంది.దీనిపై అధికారులు దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు.

# పాదగయ క్షేత్రంలో గ్రహణ కాల విశేష పూజలు

భక్తుల పుణ్యస్నానాలు



**పిఠాపురం (మనసులో మాట) మార్చి 3:** చంద్రగ్రహణం సందర్భంగా పిఠాపురంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ రాజరాజేశ్వరీ సమేత ఉమా కుక్కుటేశ్వర స్వామి ఆలయం (పాదగయ క్షేత్రం) ఆధ్యాత్మిక శోభతో విరాజిల్లింది. సాధారణంగా గ్రహణ సమయంలో ఆలయాలను మూసివేయడం ఆనవాయితీ కాగా, ఇక్కడ మాత్రం ఆలయాన్ని తెరిచి ఉంచి స్వామివారికి విశేష పూజలు నిర్వహించడం విశేషం. క్షేత్ర సంప్రదాయం ప్రకారం, గ్రహణ కాలంలో స్వయంభూ కుక్కుటేశ్వర స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు వైభవంగా నిర్వహించారు. ఈ అరుదైన ఘట్టాన్ని వీక్షించేందుకు, స్వామివారిని దర్శించుకునేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. గ్రహణ పట్టు, విడుపు సమయాల్లో భక్తులు క్షేత్రంలోని పాదగయ కోనేరులో పుణ్యస్నానాలు ఆచరించారు. ఆలయ ప్రాంగణం భక్తుల శివనామస్మరణతో మారుమోగింది.

# జనసేన సభ్యత్వంతో పేద బడుగు బలహీన వర్గాల వారికి శ్రీరామరక్ష



**పల్నాడు, మార్చి 3, (మనసులో మాట):** జనసేన సభ్యత్వంతో పేద బడుగు బలహీన వర్గాల వారికి శ్రీరామరక్ష అని ఆంధ్రప్రదేశ్ నాటక అకాడమీ డైరెక్టర్ జనసేన పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి శివ పార్వతి అన్నారు. సత్తెనపల్లి పట్టణంలోని అన్న క్యాంటీన్ సమీపంలో బస్టాండ్ వద్ద జనసేన క్రియాశీలక సభ్యత్వ నమోదు కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా శివ పార్వతి మాట్లాడుతూ ఈనెల పదో తారీకు వరకు జనసేన క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమం జరుగుతుందని ప్రతి ఒక్కరూ 400 రూపాయలు చెల్లించి సభ్యత్వం నమోదు చేయించుకుంటే ఐదు లక్షల రూపాయల ప్రమాద బీమా మీ కుటుంబానికి వర్తిస్తుందని ఆమె తెలిపారు. సభ్యత్వానికి కావలసిన ఆధార్ కార్డు, పాస్పోర్ట్ సైజ్ ఫోటో, నామిని ఆధార్ కార్డు,పర్మినెంట్ ఫోన్ నెంబర్ ఇచ్చి నమోదు చేయించుకోవాలన్నారు. జన సైనికుల కుటుంబ ఆర్థిక భద్రతకు సేవల గుర్తింపుకు ఉద్యమి, సాధిక్ ప్రదాతగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు పగడాల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

మనసులో మాట KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక

# కావాలనే ఆ పులిని వదిలేశారు..



## -హ్యూమన్ రైట్స్ వాచ్ గ్లోబల్ డైరెక్టర్ బాలు అక్కిస ఆధ్వర్యంలో నిజ నిర్ధారణ కమిటీ ముందు ఆదివాసీల ఆవేదన

**రాజమహేంద్రవరం (మనసులో మాట), మార్చి 3:** ఆ పులిని కావాలనే వదిలేశారా?, ఆదివాసీలు గ్రామాలు ఖాళీ చేయటానికి అటవీ శాఖ అధికారుల పథకంలో భాగంగానే ఈ విధమైన చర్యకు పూనుకున్నారా?..అంటే అవుననే ఆదివాసీలు చెబుతున్నారు. ఇందుకు సంబంధించిన వివరాల్లోకి వెళితే..ఇటీవల కాలంలో వైల్డ్ లైఫ్ విభాగం అధికారులు "కూర్మాపురం" సమీపంలో (తూర్పు గోదావరి జిల్లా) బంధించిన పులిని పాపి కొండలు అభయ అరణ్యంలో వదిలారు. ఆ తరువాత.. అక్కడ నుండి పులి తిరిగి వచ్చి రంపచోడవరం మండలం పెదపాడు, పెద్ద కొండ గ్రామంలో ఆవులను కరిచి అదే మార్గంలో తాళ్లపాలెం గ్రామంలో ఒక ఆవును చంపిన సంఘటనపై హ్యూమన్ రైట్స్ వాచ్ గ్లోబల్ డైరెక్టర్ బాలు అక్కిస ఆధ్వర్యంలో నిజ నిర్ధారణ కమిటీ కొన్ని ప్రాంతాలను సందర్శించినది. ఇందులో అనేక విషయాలు వెలుగులోనికి వచ్చాయని అడిషనల్ ప్రిన్సిపాల్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ బాలు అక్కిస తెలిపారు. ఈ మేరకు ఆయన ప్రభుత్వ చీఫ్ సెక్రటరీకి నివేదిక పంపారు. ఆ విషయాలను బాలు అక్కిస మీడియాకు మంగళవారం విడుదల చేశారు. బాలు అక్కిస పంపిన నివేదికలో..

సుమారు రెండు నెలల క్రితం పాము గండి, ఆకూరు, మరికొన్ని గ్రామాలలో అటవీ శాఖ అధికారులు సమావేశాలు పెట్టారు. నేషనల్ పార్క్ ఎకోసిన్స్ టు జోన్లో భాగంగా గ్రామాలు ఖాళీ చేయాలని.. గ్రామ సభలా తీర్మానం ఇవ్వండని అడిగారని ఆ ప్రకటనలో బాలు అక్కిస తెలిపారు. ఆదివాసీలైన తమను అడవుల నుంచి బయటకు వెళ్ళేందుకు సిద్ధంగా లేమని, గ్రామ సభ తీర్మానం ఇవ్వము అన్నారు. పైపెచ్చు గ్రామ సభలో పాపికొండల అభయారణ్యాన్ని ఎకో సెన్సిటివ్ జోన్ రద్దు పరచాలని తీర్మానం చేశారు. (గ్రామ సభలు తీర్మానం -పీసా చట్టం కాగితాలకే పరిమితం అవుతున్నది). ఈ విషయాన్ని అలుసుగా తీసుకుని అడివి అధికారులు కక్ష పూర్వకంగా "కూర్మాపురం" సమీపంలో బంధించిన పులిని కొద్ది రోజులు విశాఖపట్నం జూ నందు పరిశీలించి,తదుపరి పాపికొండల అభయారణ్యం దేవీపట్నం మండలంలో పులికి ఎక్స్ప్లోరర్ అనే పేరు వదిలిపెట్టారు. ఈ విధంగా ఈ పులికి భయపడి అభయ అరణ్యంలో ఉన్న ఆదివాసీలు తమ గ్రామాలను ఖాళీ చేస్తారని ఫారెస్ట్ అధికారులు పథకంలో భాగంగా ఆ పులిని తీసుకువచ్చి ఇక్కడ వదిలినట్టు స్థానిక ఆదివాసీలు చెబుతున్నారు. వాస్తవానికి పులి ఇలా అడవులను వదిలి ప్రజా సంచారంలోకి వచ్చినప్పుడు బంధించి జూలో లేదంటే పులులు ఉన్న అభయ అరణ్యంలో వదలవలసి ఉంది. దీనికి భిన్నంగా పులులు సంచారం లేని పాపికొండలు అభయ అరణ్యంలో గిరిజన గ్రామాల మధ్యలో పులిని వదలడం అనేది "పొమ్మనకుండా పొగ పెడుతున్నారు" అన్న చందంగా ఉంది. అయితే బహుశా పులికి ఆహారం దొరకక లేక బయట ప్రదేశాలలో తిరగటానికి అలవాటుపడిన పులి పాపికొండలు అభయారణ్యంలో ఉండకుండా బయట తిరుగుతోంది. దీని వలన ప్రజలు ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని జీవిస్తున్నారు. అంతే కాకుండా ప్రజలు జీడి మామిడి తోటలు శుభ్రం చేసుకుని పిక్కలు సేకరించే సమయంలో ఈ పెద్ద పులి సంచారం వల్ల గ్రామస్తులు ఇళ్లకే పరిమితం అయితే, వారి జీవనోపాధిపై కూడా ఈ యొక్క పులి ప్రభావం పడుతుంది. ఈ సంఘటనలు వలన భారత రాజ్యాంగంలో పొందుపరిచిన 'జీవించే హక్కుకు ఉల్లంఘన, స్వేచ్ఛ జీవితానికి ఆటంకం కలగకుండా' పులిని బంధించి వేరే ప్రాంతాలకి తరలించాలని బాలు అక్కిస ఆ ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు.

## జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం వైజాగ్ ఫ్యాక్టరీలులో చనిపోయిన వారికి కోటి రూపాయలు ఇస్తే

# చంద్రబాబు నాయుడు ప్రభుత్వం 20 లక్షలు ఇవ్వడం దారుణం

- చేతులుకాలిన తర్వాత. ఆకులు పట్టుకున్నట్టు సామెతగా వేటల పాలెం లో ప్రభుత్వ అధికారులు తీరు
- బాణసంచా కేంద్రాలకు ఏటువంటి షరతులు ఏమిటి - జాగ్రత్తలు లేకుండా పర్మిషన్ ఇవ్వడం ఏమిటీ
- బాణ సంచ పరిశ్రమలో పేలడం సదా మామూలే - దీనికి పూర్తి బాధ్యత రాష్ట్రప్రభుత్వాన్నిదే

**ఏలేశ్వరం (మనసులో మాట) మార్చి 3..** కాకినాడ జిల్లాలో వేట్లపాలెం రాయవరం ప్రాంతంలో అనధికారికంగా కూడా చాలా ఉన్నాయి. ఇప్పటికీ. కాకినాడ జిల్లాలో రాయవరం సంఘటన కలుపు కొని నాలుగు ప్రాంతాలలో ప్రాణ ప్రమాదాలు జరిగి ఉన్నాయి. ఇప్పుడు వేట్లపాలెం లో భారీ ఎత్తున పేదలు దళితులు మృత్యువాత పడి శవాలు కాలిపోయి గుర్తు పట్ట లేనటువంటి పరిస్థితిలో ఉన్నారు. బాణ సంచా పరిశ్రమ లో ప్రమాదమైన తయారీ గోడౌన్స్ అన్ని ప్రభుత్వానికి తెలుసు కానీ కొంతమంది రాజకీయ పార్టీ అండ దండలతో పూర్తి పర్మిషన్ లేకుండా చాలా పరిశ్రమలు నడుస్తున్నాయి. దీనిని అధికారులు చూసి చూడనట్లుగా నటిస్తూ వ్యవహరించడం వారికి ముడుపులు అందడంతో బాణసంచ పరిశ్రమవ్యాపారస్తులు విచ్చలవిడిగా వ్యాపారం కొనసాగించడమే. ప్రజల శవాలుగా మారడం కారణం రాష్ట్ర ప్రభుత్వం 20 లక్షలు ఇచ్చి



చేతులు దులుపుకుంటే గత ప్రభుత్వంలో వైజాగ్ ప్రాంతంలో ఫ్యాక్టరీలో ప్రమాదం జరిగితే. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఒక్కొక్క కుటుంబానికి కోటి రూపాయలు ఇవ్వడం జరిగింది. కానీ 20 లక్షలు ఇచ్చి చేతులు దులుపు కున్నారు. తెలుగుదేశం కూటమి ప్రభుత్వం ఇటువంటి సంఘటనలు మళ్లీ జరగకుండా చూడవలసిన బాధ్యత ఉంది. కానీ సంఘటన జరిగినప్పుడు అందరూ చాలా దారుణం ఇటువంటి పరిశ్రమలు ఉండకూడదు అని అంటారు అధికారులు రాష్ట్ర ప్రభుత్వంకొద్ది రోజులకే మరసి పోతుంది. ఇలా ఎన్ని జరగలేదు మీరు చనిపోయిన 23 కుటుంబాలకు న్యాయం చేయాలంటే మళ్ళీ వారి కుటుంబాలకు (1)ఒక్కొక్కరికి కోటి రూపాయలు (2)వారి కుటుంబానికి ఉద్యోగం(3) వారి పిల్లలకు విద్యాభ్యాసం(4) ఇల్లు లేని వారికి గృహ నిర్మాణం వారికి ఇచ్చి ఆదుకోవాలని సిపిఐ ఎంఎల్ వినోద్ మిశ్రా. ఆర్గనైజింగ్ కమిటీ కార్యదర్శి కోసిరెడ్డి గణేష్ రావు డిమాండ్ చేశారు.. సీపీఐఎంఎల్. వినోద్ మిశ్రా పార్టీ ఏలేశ్వరం మండల కార్యదర్శి గంటెడీపెద నాగమని. సహాయ కార్యదర్శి కందుల ప్రసాద్. గునాపు వరలక్ష్మి పలప సుందరి మశెరపు రాజారావు కందుల వరలక్ష్మి పాల్గొన్నారు.

# కోనసీమకు రైలు వచ్చినప్పుడే బాలయోగి ఆశయం నెరవేర్చినట్లు అవుతుంది

## - ఎమ్మెల్సీ రాజశేఖర్



**ఐ.పోలవరం, (మనసులో మాట) మార్చి 3..** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ప్రాంతానికి రైలు వచ్చినప్పుడే దివంగత లోకసభ స్పీకర్ జిఎంసి బాలయోగి ఆశయం నెరవేర్చినట్లు అవుతుందని అందుకు కోనసీమకు చెందిన ప్రజాప్రతినిధులు అంతా నిర్విరామ కృషి చేయాలని ఉభయగోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ పే రాబత్తుల రాజశేఖర్ అన్నారు. కాకినాడ.... కోటిపల్లి రైల్వే లైన్ పూర్తి చేయడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక నిధులు 200 కోట్ల రూపాయలు సమకూర్చయని ఆయన వెల్లడించారు. మంగళవారం దివంగత జి.ఎం.సి బాలయోగి 24వ వర్ధంతి సందర్భంగా మాజీ ఎమ్మెల్యే చెల్లి వివేకానంద ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వర్ధంతి వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ ప్రముఖులు మాజీ మంత్రి చిక్కాల రామచంద్రరావు, కోనసీమ జిల్లా టిడిపి అధ్యక్షులు గుత్తుల సాయి, రాష్ట్ర టిడిపి కార్యదర్శి నాగిడి నాగేశ్వరరావు, టిడిపి నాయకులు ముదునూరి రామలింగరాజు, మండల టిడిపి అధ్యక్షులు సాగిరాజు సూరిబాబు రాజు కూటమి నాయకులు కార్యకర్తలు తో కలిసి ఆయన బాలయోగి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ కాకినాడ... కోటిపల్లి రైల్వే లైన్ పూర్తి చేయడానికి బాలయోగి వారసుడుగా అమలాపురం ఎం.పీ గంటి హరీష్ మాధుర్ బాలయోగి చేస్తున్న కృషిని ఆయన ప్రత్యేకంగా అభినందించారు. బాలయోగి ఆకస్మిక మృతితో ఆగిపోయిన అభివృద్ధి పనులు తిరిగి పూర్తి చేయడానికి ప్రభుత్వ విప్, ముమ్మిడివరం ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు (బుచ్చిబాబు) నిరంతరం కృషి చేస్తున్నారని ఆయన అన్నారు. యానం ఎదురులంక వంతెన నిర్మాణం పూర్తి చేయడం తో పాటు 216 జాతీయ రహదారి ఆధునికరణకు, ఐలాండ్ ఏటిగుట్ల అభివృద్ధికి, తీర ప్రాంతాల్లో మంచి నీటి ఎద్దడి శాశ్వతంగా తీర్చేందుకు దివంగత బాలయోగి ఎన్నో శాశ్వతపరమైన అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని అభివృద్ధి ప్రదాతగా ప్రజా సేవలో బాలయోగి తనకు స్ఫూర్తి ప్రదాత అన్నారు. దివంగత లోక్సభ స్పీకర్ జిఎంసి బాలయోగి అభివృద్ధి ప్రదాత అని కోనసీమ అభివృద్ధి కి నిరంతరం పాటుపడ్డ మహా నాయకుడిని మాజీమంత్రి చిక్కాల రామచంద్రరావు కొనియాడారు. అభివృద్ధి ప్రదాత రాజకీయాలు కు అతీతంగా కోనసీమ ప్రాంత అభివృద్ధిని ప్రపంచ దేశాల్లో చాటిన ఘనత దివంగత బాలయోకే దక్కుతుందని కోనసీమ జిల్లా టిడిపి అధ్యక్షులు గుత్తుల సాయి ప్రసంసించారు.



ఆయన లేని లోటు కోనసీమ అభివృద్ధికి లోటుగానే ఉండిపోయిందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ చెల్లి అశోక్, సీనియర్ టిడిపి లీడర్ తాడి జానకి రామ్, జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యదర్శి సాకాశితాదేవి, పేరాబత్తుల నాగు, జి వేమవరం సొసైటీ అధ్యక్షులు పెంట రవి ప్రసాద్, గుత్తెనదివి సొసైటీ అధ్యక్షులు చిక్కాల శ్రీనివాస్, ఎదురులంక సొసైటీ అధ్యక్షులు ముదునూరి శ్రీనివాసరాజు,తెలుగుదేశం మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు కర్నుడి భైరవమూర్తి, బొంతు శ్రీరాములు, కూటమి పార్టీ ల కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## బాలయోగికి ఘన నివాళి

**తాళ్లరేవు (మనసులో మాట) మార్చి 03:** మండలంలో కోనసీమ ముద్దుబిడ్డ, మాజీ లోక్ సభ స్పీకర్ జీఎంసీ బాలయోగి వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. మంగళవారం స్థానిక అంబేద్కర్ భవన్, నీలపల్లి జమ్మిచెట్టు సెంటర్లలో గల బాలయోగి విగ్రహాలకు కూటమి నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బాలయోగి సేవలను పలువురు కొనియాడారు. అదేవిధంగా జాతీయ రహదారి 216 లోని టోల్గేట్ వద్ద విగ్రహానికి నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు చిట్టూరి కలికి మూర్తి, వేగేసిన భాస్కరరాజు, అత్తిలి బాబురావు, ఉంగరాల వెంకటేశ్వరరావు, వాడ్రేవు వీరబాబు, మోపురి వెంకటేశ్వరరావు, వస్కా రెడ్డి, గంటా గోపి, కొల్లాటి వీరబాబు, బోయిడి వేణుగోపాల్, దండు శ్రీనివాసరాజు, యనమంద్ర విజయ్ కుమార్, రోళ్ల చక్రవర్తి, జక్కల ప్రసాద్, కూనపురెడ్డి బుజ్జి, గుత్తుల సూరిబాబు పాల్గొన్నారు.

## గోదావరిలో కాశిబాబు వాయు స్తంభన దీక్ష



**తాళ్లరేవు (మనసులో మాట) మార్చి03:** మండల పరిధిలోని పిల్లంక గ్రామంలో చంద్రగ్రహణం సందర్భంగా గ్రామ పురోహితులు, వేద పండితులు వేలూరి వెంకట కామేశ్వర శర్మ (కాశి బాబు) గోదావరిలో నీటిపై తేలుతూ వాయుస్తంభన జపం చేశారు. పిల్లంక గౌతమీ గోదావరి పుష్కర ఘాట్ వద్ద ముందుగా శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయములో ఉపయోగించే యంత్ర రాజములకు గ్రహణం పట్టు నుండి సుమారు మూడు గంటల పాటు, మధ్యాహ్నం మూడు గంటల నుండి 6 గంటల వరకు ఆలయానికి సహకరిస్తున్న దాతలు గోత్రనామాలతో జపాన్ని నిర్వహించారు. అనంతరం చంద్రోదయము 6 గంటల రెండు నిమిషములు నుండి వాయి స్తంభన ద్వారా గోదావరిలో నీటిపై తేలుతూ సూమారు గంటపాటు అనుష్టాన జపము చేశారు. ఈ సందర్భంగా కాశి బాబు మాట్లాడుతూ చంద్రగ్రహణం ప్రభావం పరిసర ప్రాంతాల ప్రజలుపై పడకుండా ఉండాలని, రాష్ట్రశీ సుభిక్షంగా ఉండాలని, ప్రజలందరూ క్షేమంగా ఉండాలని కోరుతూ ఈ వాయు దిగ్బంధన జపాన్ని నిర్వహించినట్లు కాశిబాబు తెలియజేశారు.

## శిశిర రుతువుకు వీడ్కోలు వసంతానికి స్వాగతం

### - హోలీ పండుగలో పిల్లల కేరింతలు



**గోకవరం (మనసులో మాట), మార్చి 3 :** శిశిర రుతువుకు వీడ్కోలు పలుకుతూ వసంతానికి స్వాగతం చెప్పే పండుగ హోలీ వేడుకలను పురస్కరించుకుంటూ పిల్లలు, పెద్దలు రంగులు చల్లుకుంటూ కేరింతలు కొట్టారు. హోలీ మన పురాణాల ప్రకారం హిరణ్యకశిపుని చెల్లెలు హోలిక అనే రాక్షసి ప్రహ్లాదుడిని దహించడానికి ప్రయత్నించి దహనం అయిపోయిన సందర్భం. రాక్షస సంహారం జరిగిన సందర్భంగా ప్రజలు రంగులు చల్లుకుని ఆనందం వ్యక్తం చేసిన పర్వదినం, అదేవిధంగా రాధాకృష్ణుల అవ్యాజమైన ప్రేమకు సంకేతముగా కూడా హోలీ పండుగను భావిస్తారు, శిశిర రుతువుకు వీడ్కోలు పలుకుతూ వసంతానికి స్వాగతం చెప్పే పండుగ హోలీ ఈ పండుగ వేడుకలను గోకవరం మండలంలోని పలు గ్రామాల్లో మంగళవారం పిల్లలు పెద్దలు అనే తారతమ్యం లేకుండా రంగులు చల్లుకుంటూ కేరింతలు కొడుతూ హోలీ జరుపుకున్నారు.

## తక్షణమే గోర్స రోడ్డు నిర్మించాలి

### - సిపిఐ, ఆటో కార్మికులు నిరసనలు -



**పిఠాపురం (మనసులో మాట ) మార్చి 3:** పిఠాపురం అంబేద్కర్ సెంటర్ నుండి నేమాం పరిధిలో గల 12కిలోమీటర్లు విస్తరణ కలిగిన గోర్స రోడ్డు పూర్తిగా శిధిలావస్థకు చేరుకుందని ఎక్కడిక్కడ గుంతలుపడడంతో రోడ్డు అనుకుని ఉన్న గ్రామాలు కొమరగిరి,గోరస, ఆనందనగరం,నాగంపేట ఏడుకాలవలు, కొత్త కొంపలు చెందిన వందలాది మంది ప్రయాణికులు ఇదే రోడ్డుపై పిఠాపురం చేరుకోవాల్సి ఉంది. ముఖ్యంగా స్కూల్ పిల్లలకు ఎమర్జెన్సీ పేషెంట్లు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారని తక్షణమే రోడ్డు నిర్మాణం చేపట్టాలని మంగళవారం సిపిఐ ఆధ్వర్యంలో స్థానిక రెడ్డి రాజా రైస్ మిల్లు ఎదురుగా రోడ్డుపై బైఠాయించి నిరసనకు దిగారు. ఈ సందర్భంగా సిపిఐ పిఠాపురం కన్వీనర్ రామకృష్ణ మీడియాతో మాట్లాడుతూ 2 నెలలనుండి రెండు కోట్ల 10 లక్షలు నిధులు వచ్చినట్లుగా అధికారులు చెబుతున్నా ఇంతవరకు పనులు ప్రారంభించలేదని ఎన్నికల్లో ఓట్లుకోసం ఎమ్మెల్యే పవన్ కళ్యాణ్ ఇదే రోడ్ లో ప్రయాణించారన్నారు, అధికారం వచ్చి రెండేళ్లు పూర్తవుతున్న రోడ్డు రోడ్డు నిర్మాణానికి చర్యలు చేపట్టకపోవడం పై తీవ్రంగా మండిపడ్డారు. రోడ్లు గుంతలు పడడంతో ప్రజలకి ప్రయాణానికి ఇబ్బందిగా మారిందని తక్షణమే నాణ్యత కలిగిన రోడ్డు వేయకపోతే సంబంధించిన కార్యాలయం ముట్టడిస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గంధం సుబ్రమణ్యం,మాట్టాడ జాన్,సబ్బ ప్రసాద్, ఏడిద అర్జునుడు,వి, రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక
రాయలసీమ
కర్నూలు | అనంతపురం | చిత్తూరు | కడప
బుధవారం 4 మార్చి 2026





## పలమనేరు లో ఘనంగా హోలీ పండుగ

**పలమనేరు మార్చి 4 ( మనసులో మాట ):** పలమనేరు పట్టణంలోని రాజస్థాన్ మార్వాడీలు ఘనంగా హోలీ పండుగను నిర్వహించుకున్నారు. ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా చిన్నా పెద్ద తేడా లేకుండా మార్వాడీలు ఒకరినొకరు పసుపు కుంకుమలు పూసుకొని కేరింతలు కొడుతూ ఆట్లాడుకున్నారు. అదేవిధంగా పట్టణంలోని ప్రజలతో కూడా వారు కలిసిమెలిసి హోలీ పండుగను జరుపుకోవడం సంతోష తగ్గ విషయం అన్నారు. ఈ కార్యక్రమంలో జై సింగ్, రాజేష్, గణపతి, మోడీ, హరీష్, మాషాజీ, దర్శన్, మోహన్ లాల్, దయాలాల్, అర్జీరాం, లలిత్ సింగ్, ల తో పాటు పాల్గొన్నారు.



## నియోజకవర్గాల వారీగా జరిగిన కేటాయింపులు తదితర అంశాలపై చర్చ


### గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నివాసానికి చేరుకున్న ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్

- పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి, ఆర్ డబ్ల్యూఎస్, అటవీ శాఖకి సంబంధించిన అంశాలపై చర్చిస్తున్నారు
- జల్ జీవన్ మిషన్ పనుల పురోగతి, నిధుల వినియోగం, పంచాయతీరాజ్ శాఖ పరిధిలోని రోడ్ల అభివృద్ధి నిధుల కేటాయింపు, నియోజకవర్గాల వారీగా జరిగిన కేటాయింపులు తదితర అంశాలపై చర్చ
- రాష్ట్రవ్యాప్తంగా వివిధ పంచాయతీల్లో చేపట్టిన మ్యాజిక్ డ్రెయిన్ల పనుల గురించి తెలిపి అన్ని పంచాయతీల్లో ఈ తరహా డ్రెయిన్స్ నిర్మించడం ద్వారా పారిశుధ్య నిర్వహణ పకడ్బందీగా అమలు చేయవచ్చని వివరించారు
- నీటిపారుదలశాఖ పరిధిలోని డ్రైనేజ్ ల్లో పూడిక తీత అంశాన్ని ప్రస్తావించిన ఉపముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ గారు. వేసవిలో పూడిక తీత పనులు చేపట్టి రైతులు పంటలు వేసేలోపు పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరారు.
- అటవీ శాఖ చేపట్టిన హనుమాన్ ప్రాజెక్ట్ వివరాలను ముఖ్యమంత్రివర్యులకు తెలియజేశారు

అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్న సమయంలోపై పలు అంశాలపై మాట్లాడుకోవాలని తీసుకున్న నిర్ణయంలో భాగంగా ఈ రోజు ఉండవల్లిలోని ముఖ్యమంత్రి గారి నివాసంలో సమావేశం జరుగుతోంది.

## పలమనేరు టిటిడి గోశాలపై ప్రత్యేక దృష్టి

### - టిటిడి జేఈవో (వైద్యం, విద్య) డా. ఎ. శరత్



**పలమనేరు మార్చి 4 ( మనసులో మాట):** పలమనేరులో నిర్వహిస్తున్న గోశాలలో పశువుల సంరక్షణపై ప్రత్యేక దృష్టి సారించినట్లు టి.టి.డి జేఈవో (వైద్యం, విద్య) డా.ఎ.శరత్ తెలిపారు. మంగళవారం ఆయన పలమనేరు గోశాలను అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జే.ఈ.వో మాట్లాడుతూ.... గోశాలలోని పశువులకు సమయానికి మేత, త్రాగునీరు, అవసరమైన వైద్య సేవలు అందించాల్సిందిగా అధికారులను ఆదేశించారు. సుమారు 450 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న ఈ గోశాలలో ప్రస్తుతం 542 పశువులు ఉన్నట్లు తెలిపారు. పశువులను మేత కోసం రోజుకు ఉదయం, మధ్యాహ్నం రెండుసార్లు వదలకుండా, ఉదయం ఒకేసారి మేతకు వదిలి సాయంత్రం షెడ్లకు తీసుకువచ్చే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ఇప్పటికే 13 ఎకరాల్లో పచ్చిమేత అందుబాటులో ఉందని, గోశాలకు అనువైన భూమిని గుర్తించి మరింత విస్తీర్ణంలో పచ్చి గడ్డి సాగు చేయాలని సూచించారు.

ప్రతి షెడ్లో పశువులకు అందిస్తున్న దాణా, షెడ్ల నిర్వహణ, త్రాగునీటి సరఫరా, పరిశుభ్రత, వ్యాధుల నివారణకు అందిస్తున్న మందుల వివరాలను రోజువారీగా నమోదు చేసి బోర్డులను ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. చిన్న పిల్లల సంరక్షణకు ఎంత ప్రాధాన్యం ఇస్తామో, పశువుల సంరక్షణకూ అంతే స్థాయిలో బాధ్యత వహించాలని సూచించారు. పశువులకు తగిన నీడ కల్పించేందుకు విస్తృతంగా చెట్ల మొక్కలు నాటాలని కోరారు.

బెంగుళూరులోని శ్రీ శ్రీ గోశాలను సందర్శించి, అక్కడ అమలు చేస్తున్న మెరుగైన పద్ధతులను అధ్యయనం చేసి నివేదిక సమర్పించాలని అధికారులకు సూచించారు. అనంతరం పలమనేరులోని గోశాలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో టి.టి.డి గోశాల డైరెక్టర్ డా. ఏ.వీ.ఎన్. శివకుమార్, పలమనేరు ప్రత్యేక అధికారి డా. చైతన్య, వెటర్నరీ మేనేజర్లు డా. అనిల్ కుమార్, శివమనోహర్ రెడ్డి, ఇంజనీరింగ్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



## బయో స్టిములేంట్స్ తయారీ కేంద్రాన్ని సందర్శించిన - మురళి


పలమనేరు మార్చి 4( మనసులో మాట ): రూరల్ మండలంలోని కోలమాసనపల్లి గ్రామంలో భూమి అగ్రో బయో ఫ్యూచర్ లిమిటెడ్ మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్ బయో స్టిములేంట్స్ తయారీ కేంద్రంను జిల్లా వ్యవసాయ అధికారి మురళి తనకి చేశారు. ఈ తనిఖీల్లో భాగంగా ముడి సరుకులను తయారీ కేంద్రమునకు కావలసిన పరికరాలు యంత్రాలను పరిశీలించారు. ముడి సరుకులకు సంబంధించిన పూర్తి వివరాలను పొందుపరచాలని వాటి అనుమతులను తీసుకున్న తరువాత మాత్రమే బయో స్టిములెంట్లను తుది ఉత్పత్తులను మార్కెట్లోకి పంపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకులు గీతా కుమారి, ఏవోలు సంధ్య, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీలను అక్రమ అరెస్టు చేయడం దుర్మార్గం




**పలమనేరు మార్చి 3 (మనసులో మాట):** రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అంగన్వాడీలు న్యాయమైన డిమాండ్ల సాధన కోసం నిరసన తెలుపుతుంటే కూటమి ప్రభుత్వం అన్యాయంగా అరెస్టు చేయడం దుర్మార్గమని ఆల్ ఇండియా బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి డి.వి.మునిరత్నం, మణి, పేర్కొన్నారు. అందులో భాగంగా మంగళవారం పలమనేరు పట్టణంలో స్థానిక కార్యాలయం నందు సరస్వతి అధ్యక్షతన అంగన్వాడీల అక్రమ అరెస్టును ఖండిస్తూ మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.... అంగన్వాడి సమస్యలను పరిష్కరించాలని కోరుతూ అనేక పర్యాయాలు రాష్ట్రంలో ఉన్న ఐదు సంఘాలు నాయకులు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారని తెలిపారు. అప్పట్లో ప్రభుత్వ పెద్దలు అంగన్వాడి డిమాండ్ల విషయంపై యూనియన్ నాయకులతో చర్చలు జరిపారన్నారు. చర్చలు సందర్భంలో పాలక పెద్దలు ఒకేసారి అన్ని డిమాండ్లు నెరవేర్చడం సాధ్యపడదని ఒక్కొక్కటిగా నెరవేరుస్తామని ఇచ్చిన మాట వాస్తవమని తెలిపారు. వేతనం పెంచడం సాధ్యపడదని కూటమి ప్రభుత్వం పెద్దలు చెప్పినందుకే అంగన్వాడి యూనియన్లు విధి లేక చలో విజయవాడ కార్యక్రమానికి పిలుపునిచ్చారన్నారు. మహిళా శిశు సంక్షేమ జాయింట్ డైరెక్టర్ నిరసన కార్యక్రమం వద్దకు వచ్చి రాష్ట్ర బడ్జెట్లో లోటు ఉందని జీతాలు పెంచలేమని చెప్పడం ఎంతవరకు సమంజసం అని నిలదీశారు. ఉద్యోగులు మాత్రం వారి హక్కుల కోసం సమ్మెకు పిలుపునిస్తే దిగివచ్చే కూటమి ప్రభుత్వం అంగనవాడీల విషయంలో ఎందుకు చవతి తల్లి ప్రేమ చూపిస్తున్నదో బహిరంగ ప్రకటన ఇవ్వాలన్నారు. ఐసిడిఎస్ ప్రారంభం నుండి అంగన్వాడి కేంద్రంలో పనిచేస్తున్న ప్రతి మహిళ పేద నిరుపేద కుటుంబాలకు చెందిన వారే అనే విషయం ప్రభుత్వం తెలుసుకోవాలన్నారు. అరకురా జీతాలతో పని భారం భరిస్తూ కుటుంబాలను పోషించలేక అనేకమంది మహిళలు అనారోగ్య పాలై ప్రాణాలు కోల్పోయినా ప్రభుత్వాలకు మానవత్వం లేకపోవడం దుర్మార్గమన్నారు. ఈ అంగన్వాడీల అక్రమ అరెస్టులను ఆల్ ఇండియా బహుజన సమాజ్ పార్టీ తీవ్రంగా ఖండిస్తున్నదని ప్రభుత్వం స్పందించి వారి సమస్యలను పరిగణలోకి తీసుకొని పరిష్కార దిశగా ఆలోచించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గుర్రం సుబ్రహ్మణ్యం,వాణి,మంజునాథ్, ఆనంద్, సూర, శ్రీనివాసులు, అమానుల్లా,వెంకటప్ప,బాలు తదితరులు పాల్గొన్నారు.

## ఏపీ రాష్ట్ర వన్నెకుల క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ సి ఆర్ రాజన్న కలిసిన డాక్టర్ మురుగన్



పలమనేరు మార్చి 4 ( మనసులో మాట) : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వన్నెకుల క్షత్రియ కో-ఆపరేటివ్ కార్పొరేషన్ చైర్మన్ సి. ఆర్ రాజన్నను పలమనేరు పట్టణం గంటాఊరుకు చెందిన స్వర్ణ నంది అవార్డు గ్రహీత, తిరుపతి గంగమ్మ గుడి చైర్మన్, అన్నదాన ధర్మకర్త డాక్టర్, మురుగన్ మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. అనంతరం గంటవూర్ లో ఉన్న తిరుపతి గంగమ్మ దేవస్థానానికి రావాలని ఆయనను ఆహ్వానించారు. అదేవిధంగా విజయవాడ శ్రీ కనకదుర్గమ్మ అలంకరణతో భక్తులకు దర్శన ఏర్పాట్లు చేయడం జరుగుతుందన్నారు. అనంతరం వన్నె కుల క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ సి.ఆర్ రాజన్ కు శాలువా కప్పి, పూల బొకే తో పాటు పండ్లు అందించడం జరిగిందన్నారు. తప్పకుండా తిరుపతి గంగమ్మ గుడి దర్శనానికి మీరు రావాలని ఆయన ఆహ్వానించారు.

# దేవుడి ముందే ఆధిపత్య పోరు..

### పట్టువస్త్రాల కోసం ఎంపీ - ఎమ్మెల్యే



ఎన్టీఆర్ జిల్లా గంపలగూడెం మండలం నెమలి వేణుగోపాలస్వామి ఆలయంలో సోమవారం రాత్రి జరిగిన కల్యాణోత్సవం వివాదానికి వేదికైంది. స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించే క్రమంలో ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు వర్గాల మధ్య జరిగిన ఘర్షణ వాతావరణం భక్తులను విస్మయానికి గురిచేసింది. కళ్యాణోత్సవం సందర్భంగా స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించేందుకు ఎంపీ, ఎమ్మెల్యే ఇద్దరూ తమ కుటుంబాలతో కలిసి వచ్చారు. ఆలయ మర్యాదల ప్రకారం అధికారులు పట్టువస్త్రాలను ఎంపీ చేతికి అందించగా, తలంబ్రాలను ఎమ్మెల్యేకు ఇచ్చారు. అయితే, పట్టువస్త్రాలు తనకే ఇవ్వాలని ఎమ్మెల్యే కోరడంతో అక్కడ ఇబ్బందికర పరిస్థితి ఏర్పడింది. వెంటనే స్పందించిన ఎంపీ చిన్ని, వివాదం ఇష్టం లేక పట్టువస్త్రాలను ఎమ్మెల్యేకు ఇచ్చేసి నవ్వుతూ పక్కకు తప్పుకున్నారు. కానీ, ఎమ్మెల్యే వాటిని తీసుకుని వెళ్తున్న సమయంలో ఎంపీ వర్గానికి చెందిన నేత ఒకరు వాటిని లాక్కునే ప్రయత్నం చేయడంతో ఇరువర్గాల మధ్య తోపులాట, అరుపులు మొదలయ్యాయి. రెండు వేర్వేరు వాదనలు ఈ ఘటనపై సోషల్ మీడియాలో, రాజకీయ వర్గాల్లో భిన్నమైన వాదనలు వినిపిస్తున్నాయి ఎమ్మెల్యే వర్గం వాదన: స్థానిక ఎమ్మెల్యేగా తనకు దక్కాల్సిన ప్రోటోకాల్ గౌరవం దక్కలేదని, పట్టువస్త్రాలను తనపై నుంచి బలవంతంగా లాక్కోవడం అనుచితమని వారు ఆరోపిస్తున్నారు. ఒక దళిత ఎమ్మెల్యే పట్ల ఎంపీ వర్గీయులు వీరంగం సృష్టించారని మండిపడుతున్నారు.

ఎంపీ వర్గం వాదన: ఎంపీ చిన్ని ఎంతో సంయమనంతో వ్యవహరించారని, వివాదం తలెత్తగానే పట్టువస్త్రాలను వదిలేసి సామాన్య భక్తులతో కలిసి కింద కూర్చుని కళ్యాణాన్ని తిలకించారని వారు పేర్కొంటున్నారు. వివాదాలకు తావివ్వకుండా ఆయన హుందాగా నడుచుకున్నారని మద్దతుదారులు చెబుతున్నారు.

భక్తుల మధ్య ఎంపీ.. వేదికపై ఎమ్మెల్యే

వివాదం ముదిరిన తర్వాత ఎంపీ కేశినేని శివనాథ్ భక్తుల మధ్య కూర్చుని వేడుకను వీక్షించగా, ఎమ్మెల్యే కొలికపూడి కుటుంబంతో కలిసి వేదిక ముందు కూర్చున్నారు. ఈ క్రమంలో కూడా ఇరువర్గాల మధ్య మాటల యుద్ధం కొనసాగినట్లు తెలుస్తోంది. కార్యక్రమం ముగిసిన అనంతరం ఎంపీ మీడియా పట్ల చాలా సాధారణంగా స్పందిస్తూ.. ఆలయ అభివృద్ధి గురించి, భక్తుల సౌకర్యాల గురించి మాట్లాడి వెళ్ళిపోయారు.

ఆధ్యాత్మిక వేదికపై ఆధిపత్య పోరు

నియోజకవర్గ అభివృద్ధిలో కలిసి నడవాల్సిన ఇద్దరు కీలక నేతల మధ్య ఇలాంటి విభేదాలు దేవుడి సన్నిధిలో బయటపడటంపై స్థానిక ప్రజలు చర్చించుకుంటున్నారు. ఎవరి వాదనలు ఎలా ఉన్నా, భక్తితో జరగాల్సిన కళ్యాణోత్సవంలో ఇలాంటి గందరగోళం చోటుచేసుకోవడం దురదృష్టకరమని భక్తులు అభిప్రాయపడుతున్నారు.

## ద్విచక్ర వాహనదారులకు పార్కింగ్ లేకుండా చేయండి- పి పి ఎస్



పలమనేరు మార్చి 4( మనసులో మాట): స్థానిక పోలీస్ స్టేషన్ పక్కన ఉన్న ఎన్జీవో నందు సమావేశాలు తరచూ జరుగుతుంటాయి. ఈ నేపథ్యంలో ఈ సేవ కేంద్రానికి వచ్చి వెళ్లే వారికి ఇబ్బందులు పడుతున్నారు. అదేవిధంగా అక్కడ టైప్ ఇన్స్టిట్యూట్ కూడా ఉన్నది వారు కూడా చాలా ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలో చర్చి నిర్మాణ పనులు జరుగుతున్నాయి అక్కడకు వెళ్లే వాహనాలు కు చాలా ఇబ్బందిగా ఉన్నది. వీటన్నిటినీ దృష్టిలో ఉంచుకొని ప్రధానంగా అక్కడ మూడు కార్యాలయాలకు ఒకటే దారి ఉన్నది అందువలన ద్విచక్ర వాహనదారులు దారి పొడవునా ద్విచక్రా వాహనాలు పార్కింగ్ చేసి వెళుతుంటారు. ఉదయం పార్కింగ్ చేస్తే రాత్రిపూట వచ్చి ఎత్తుకుని వెళుతుంటారు. అందుకోసం బస్టాండ్ వద్ద పార్కింగ్ స్థలం ఉన్నది ఇక్కడ ద్విచక్ర వాహనాలు నిలుపుదల చేయకుండా తగు చర్యలు తీసుకోవాలని పలమనేరు అర్బన్ సిఐ మోహన్ రెడ్డికి పిపిఎస్ ప్రెసిడెంట్ నరసింహులు, సెక్రటరీ నారాయణ వారు లిఖితపూర్వకంగా పోలీసులకు ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు.

మనసులో మాట
KANCHARLA
సంచలన తెలుగు దిన పత్రిక
తెలంగాణ
హైదరాబాద్ | రంగారెడ్డి | మహబూబ్ నగర్ | మెదక్ | నల్గొండ
నిజామాబాద్ | ఆదిలాబాద్ | కరీంనగర్ | వరంగల్ | ఖమ్మం
బుధవారం 04 మార్చ్ 2026


# హైకోర్టుకు బాంబు బెదిరింపు




**హైదరాబాద,మార్చి3 :** తెలంగాణ హైకోర్టుకు మరోసారి బాంబు బెదిరింపు రావడంతో తీవ్ర కలకలం రేగింది. ప్రోటోకాల్ రిజిస్ట్రార్ కార్యాలయానికి గుర్తు తెలియని వ్యక్తులు ఈ-మెయిల్ పంపినట్లు తెలుస్తోంది. వెంటనే అప్రమత్తమైన సీఐఎస్ఎఫ్ అధికారులు భద్రతను కట్టుదిట్టం చేశారు. కోర్టు పరిసరాలను ఖాళీ చేయించి తనిఖీలు ప్రారంభించారు. బాంబు స్క్వాడ్, క్లూస్ టీమ్‌లు రంగంలోకి దిగి ప్రతి మూలను జాగ్రత్తగా పరిశీలిస్తున్నాయి. వారం రోజుల వ్యవధిలో రెండోసారి బాంబు బెదిరింపు రావడం గమనార్హం. ఇటీవల కూడా ఇలాంటి ఈ-మెయిల్ రావడంతో భద్రతా చర్యలు చేపట్టిన సంగతి తెలిసిందే. తెలంగాణ కోర్టులను లక్ష్యంగా చేసుకుని తమిళనాడు పేరుతో ఈ-మెయిల్ పంపినట్లు సమాచారం. ఈ -మెయిల్ మూలాన్ని గుర్తించేందుకు సైబర్ క్రైమ్ పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. ప్రస్తుతం హైకోర్టు ప్రాంగణంలో భద్రతను మరింత పెంచి, అనుమానాస్పద వ్యక్తులపై నిఘా ఉంచారు.

# వేసవి డిమాండ్‌కు అనుగుణంగా విద్యుత్ ప్రణాళిక



- ఒక్కరోజే 18,139 మెగావాట్ల డిమాండ్
- డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క వెల్లడి

**హైదరాబాద్, మార్చి 3:** మంగళవారం ఒక్కరోజే 18,139 మెగావాట్ల డిమాండ్‌ను తెలంగాణ ప్రభుత్వం నెరవేర్చిందని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క వెల్లడించారు. రాష్ట్ర చరిత్రలోనే అత్యధిక విద్యుత్ డిమాండ్‌ను నమోదు చేసుకుందన్నారు. మంగళవారం హైదరాబాద్‌లో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. వేసవి కాలం నేపథ్యంలో విద్యుత్ వినియోగం గరిష్ఠంగా ఉంటుందని.. అందుకు తగిన అవసరాల కోసం ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామన్నారు. తెలంగాణలో రికార్డు స్థాయిలో విద్యుత్ డిమాండ్ ఉంటుందన్నారు. అందుకు అనుగుణంగా విద్యుత్ ఉత్పత్తి చేస్తున్నట్లు తెలిపారు. కోతలు లేకుండా.. ఎటువంటి అంతరాయం కలగకుండా విద్యుత్ సరఫరా చేస్తున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా విద్యుత్ సంస్థలకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అభినందనలు తెలిపారు. పెద్ద రాష్ట్రాలతో సమానంగా తెలంగాణ రికార్డు సృష్టించిందని వివరించారు. ఉదయం 8.00 గంటలకే నింగిలో భానుడు తన ప్రతాపాన్ని చూపిస్తున్నాడు. మధ్యాహ్నానికి సూర్యుడు నిప్పులు చెరుగుతున్నాడు. దీంతో ఇళ్లలోనే ప్రజలు ఉండి పోతున్నారు. ఏసీలు, ఫ్రిజ్‌లు ఆన్ చేసి.. ఉంచుతున్నారు. దాంతో విద్యుత్ వినియోగం భారీగా పెరుగుతోంది.

# నేడు జైలు నుంచి బాల్క సుమన్ విడుదల

## ర్యాలీ కోసం బిఆర్ఎస్ నేతల సన్నాహాలు



**మంచిర్యాల,మార్చి 3 :** క్యాతన్‌పల్లి మున్సిపల్ ఎన్నిక సందర్భంగా కేసులతో జైలులో ఉన్న మాజీ ఎమ్మెల్యే బాల్కసుమన్ , బీఆర్ఎస్ నాయకులు బుధవారం విడుదల కానున్నారు. బెయిల్ పిటిషన్ పై సోమవారం వాదనలు విన్న జిల్లా సెషన్స్ కోర్టు సోమవారం బెయిల్ మంజూరు చేసింది. అయితే చెన్నూర్ కోర్టులో ఉన్న మరో కేసులో పీటీ వారెంట్ ఫిటిషన్‌పై విచారణను ఆ కోర్టు ఈ నెల 5వ తేదీకి వాయిదా వేసింది. బాల్కసుమన్‌కు ఈ కేసులోనూ బెయిల్ రావాల్సి ఉండటంతో ఐదో తేదీ తర్వాతే ఆయన జైలు నుంచి బయటికి వస్తారని అంతా భావించారు. ఈ నేపథ్యంలో మంగళవారం చెన్నూర్ కోర్టులో పీటీ వారెంట్ ఫిటిషన్ పై విచారణ జరపాలని బాల్కసుమన్ అడ్వొకేట్లు మరో ఫిటిషన్ వేయడంతో కోర్టు విచారణను స్వీకరించింది. బాల్కసుమన్ తరుపు న్యాయవాదులు వాదనల అనంతరం పెట్టిన కేసు బెయిలెబుల్ అఫెన్స్ కావడంతో బెయిల్ మంజూరు చేసింది. దీంతో బాల్కసుమన్ సహా ఆయనతో పాటు అరెస్టయిన బీఆర్ఎస్ నాయకులు జైలు నుంచి విడుదల కానున్నారు. ఇందుకు సంబంధించి ఇప్పటికే అన్ని ఫార్మాలిటీస్ పూర్తి చేశామని, రేపు ఉదయం 7 గంటలకు బాల్కసుమన్ జైలు నుంచి బయటికి వస్తారని ఆయన తరుపు న్యాయవాదులు తెలిపారు. బాల్కసుమన్ బయటికి రానున్న నేపథ్యంలో చెన్నూర్ లో బీఆర్ఎస్ నాయకులు సంబురాలు చేసుకున్నారు. జైలు నుంచి బయటికి వచ్చిన బాల్కసుమన్ సహా ఇతర బీఆర్ఎస్ నాయకులను వందలాది వాహనాల్లో ర్యాలీగా క్యాతన్‌పల్లికి తీసుకురానున్నారు. వచ్చే మార్గంలో మంచిర్యాల జిల్లా పరిధిలోని ప్రధాన రహదారి మార్గాల్లోని పలు అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేస్తూ, మంచిర్యాల జిల్లా కేంద్రంలోని ఐబీ చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహానికి సుమన్ పూలమాల వేస్తారని అక్కడి నుంచి నేరుగా క్యాతన్‌పల్లిలోని తన నివాసానికి చేరుకుంటారని బీ ఆర్ఎస్ నాయకులు తెలిపారు.

# ఇద్దరు పిల్లలను చంపి తల్లి ఆత్మహత్య



**భువనగిరి, మార్చి 3:** కుటుంబ కలహాలు మరో ఇంటిని చిదిమేశాయి. ఇద్దరు పిల్లల్ని చంపి, ఓ తల్లి ఉరేసుకుని బలవన్మరణానికి పాల్పడింది. యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండలంలోని గొల్లగూడెం గ్రామంలో ఈ దారుణ ఘటన చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. గొల్లగూడెం గ్రామానికి చెందిన మేకల మహేశ్ యాదవ్, ఐశ్వర్య దంపతుల మధ్య కొంతకాలంగా విభేదాలు కొనసాగుతున్నాయి. దీంతో తరచూ గొడవలు జరుగుతున్నాయి. ఈ క్రమంలోనే ఐశ్వర్య తన ఇద్దరు పిల్లలతో కలిసి పుట్టింటికి వెళ్లింది. సోమవారం నాడు ఐశ్వర్య కుటుంబసభ్యులు ఆమెను తీసుకొచ్చి అత్తారింట్లో వదిలేసి వెళ్లారు. కానీ అదే రోజు రాత్రి ఇద్దరు చిన్నారులను మెత్తతో ఊపిరాడకుండా చేసి ఐశ్వర్య చంపేసింది. అనంతరం ఆమె కూడా ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుంది. ఈ ఘటనపై స్థానికుల ద్వారా సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని పరిశీలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.



# మూడు వారాల్లోగా ఇబ్రహీంపట్నం మున్సిపల్ ఎన్నిక

## రాష్ట్ర ఎన్నికల సంఘానికి హైకోర్టు ఆదేశాలు

**హైదరాబాద్,మార్చి 3 :** ఇబ్రహీంపట్నం మున్సిపల్ ఎన్నికపై హైకోర్టు తుది తీర్పు ఇచ్చింది. మూడు వారాల్లోగా ఎన్నిక ప్రక్రియను పూర్తి చేయాలని రాష్ట్ర ఎన్నికల సంఘానికి మంగళవారం తెలంగాణ హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. కౌన్సిలర్లు ఎలాంటి ఒత్తిడికి లోనవకుండా తమ మద్దతు తెలియజేసేలా చర్యలు తీసుకోవాలని వెల్లడించింది. మున్సిపల్ చైర్మన్ ఎన్నిక జరగాల్సిన సమయంలో 19వ కార్డు బీఆర్ఎస్ కౌన్సిలర్ ఆకుల యాదగిరి కనిపించకుండా పోయాడు. దీంతో తన తండ్రిని ప్రత్యర్థి పార్టీ నేతలు కిడ్నాప్ చేశారంటూ యాదగిరి కుమారుడు హైకోర్టులు హెబియస్ కార్పస్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై హైకోర్టు విచారణ చేపట్టి చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక ప్రక్రియపై స్టే విధించింది. మంగళవారం ఇరుపక్షాల వాదనలు విన్న ధర్మాసనం మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికను మూడు వారాల్లోపు పూర్తి చేయాలని తుది తీర్పును వెలువరించింది .



# ప్రజలకు సంక్షేమ పథకాలు చేరవేయాలి

### 99 రోజుల కార్యాచరణలో అందరూ భాగస్వామ్యం కావాలి

- విద్యావ్యవస్థలో మార్పులపై ప్రజలకు అవగాహన
- మధ్యాహ్న భోజన ఏజెన్సీలకు సకాలంలో బిల్లులు
- గ్రామస్థాయి ప్రజాప్రతినిధుల భాగస్వామ్యం ఉండాలి
- కలెక్టర్ల సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలు

**హైదరాబాద్, మార్చి 3:** రాష్ట్రంలో అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు చేపట్టాలని సీఎం రేవంత్‌రెడ్డి కలెక్టర్లను ఆదేశించారు. రేషన్ కార్డులు, సన్నబియ్యం, ఇందిరమ్మ ఇళ్లు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్‌పై లబ్దిదారుల అభిప్రాయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. సచివాలయంలో కలెక్టర్లతో సీఎం సమావేశమయ్యారు. ప్రజా పాలన- ప్రగతి ప్రణాళికపై కలెక్టర్లకు దిశా నిర్దేశర చేశారు. 99 రోజుల కార్యాచరణలో అందరి భాగస్వామ్యం ఉండాలని సీఎం పిలుపునిచ్చారు. గ్రామం నుంచి జిల్లా స్థాయి వరకు ప్రజాప్రతినిధుల భాగస్వా మ్యం ఉండాలి. విద్యావ్యవస్థలో తీసుకువస్తున్న మార్పులపై ప్రజలకు అవగా హన కల్పించాలి. ప్రభుత్వ ఆస్పత్రులను మెడికల్ కాలేజీలతో అనుసంధానం చేయాలి. మధ్యాహ్న భోజనం ఏజెన్సీలకు ప్రతినెలా బిల్లులు చెల్లించాలని సీఎం అన్నారు. సచివాలయంలో సీఎం రేవంత్ రెడ్డి అన్ని జిల్లాల కలెక్టర్లతో భేటీ అయ్యారు. ఈ సమావేశంలో అధికారులు, కలెక్టర్లకు పలు కీలక సూచనలు చేశారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రాధాన్యత అంశాలు, పాలనాపరమైన సంస్కరణలపై ఈ సందర్భంగా చర్చించారు. ప్రజలకు పాలనను మరింత చేరువ చేయాలని అధికారులను సీఎం ఆదేశించారు. మరోవైపు పలువురు కలెక్టర్లపై సీఎం సీరియస్ అయ్యారు. కొంత మంది కలెక్టర్లు జిల్లా హెడ్ క్వార్టర్ లో ఉండటం లేదన్నారు. బాధ్యతాయుతమైన పదవుల్లో ఉండి క్షేత్రస్థాయిలో అందుబాటులో లేకపోవడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల సమస్యలను పరిష్కరించడంలో జాప్యం జరగకూడదని స్పష్టం చేశారు. అలాంటి వారు తమ పని తీరు మార్చుకోవాలని సూచించారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. 99 రోజుల పాటు జిల్లా విడిచి వెళ్లొద్దని ఆదేశించారు. ఈ గడువులోగా నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేయాలని, నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ పాలనను పరుగులు పెట్టించాలని సీఎం రేవంత్ రెడ్డి దిశానిర్దేశర చేశారు. 99రోజుల పాటు జిల్లాను విడిచి వెళ్లొద్దని సీఎం ఆదేశించారు. రాజధాని శివారు జిల్లాల కలెక్టర్లు.. సీఎస్ కె.రామకృష్ణారావు అనుమతి లేకుండా హైదరాబాద్ వస్తున్నారన్నారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో వేగం పెంచే లక్ష్యంతో ఈ నెల 6 నుంచి జూన్ 12 వరకు రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక పేరుతో 99 డేస్ యాక్షన్ ప్లాన్ అమలు చేయబోతోందన్నారు. జిల్లాల్లో బాగా పని చేసిన కలెక్టర్లకు సీఎం గ్రేడింగ్ ఇవ్వబోతున్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో తాజా మీటింగ్‌లో పనితీరు ఆధారంగా కలెక్టర్లకు సీఎం గ్రేడింగ్ ఇవ్వనున్నారని ఆశించిన మేరకు పని తీరు చూపని కలెక్టర్లకు దిశానిర్దేశర చేయబోతున్నట్లు తెలుస్తోంది. ఈ సమావేశంలో పలువురు మంత్రులు, సీఎస్, ఉన్నతాధికారులు, కలెక్టర్లు పాల్గొన్నారు. ఈనెల 6 నుంచి జూన్ 12 వరకు రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన-ప్రగతి ప్రణాళికను నిర్వహిస్తుంది. అయిదు దశల్లో

### 99 రోజుల కార్యాచరణలో అందరూ భాగస్వామ్యం కావాలి

## ఈ 99 రోజులు కలెక్టర్లు జిల్లా వీడి రావద్దు

99 రోజుల పాటు జరిగే కార్యక్రమానికి నోడల్ శాఖ గా వ్యవహరిస్తున్న ప్రణాళిక శాఖ యాక్షన్ ప్లాన్‌ను సిద్ధం చేసింది. ఏప్రిల్ 2న గ్రామ స్థాయిలో గ్రామ సభల నిర్వహణ ,ఏప్రిల్ 16న మండల స్థాయిలో , మే 2న నియోజకవర్గ స్థాయి , మే 22న జిల్లా స్థాయిలో కార్యక్రమాలు ఉంటాయని ఆ శాఖ వెల్లడించింది. జూన్ 2న రాష్ట్ర ఆవిర్భావ వేడుక నిర్వహించనున్నట్లు తెలిపింది. 10 వివిధ థీమ్‌లతో శాఖల వారీగా 99 రోజుల కార్యక్రమం ఉంటుందని వివరించింది. మొదటి థీమ్‌లో గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు పరిసరాల పరిశుభ్రత, ప్రభుత్వ ఆఫీసుల్లో పెండింగ్ ఫైళ్ల క్లియరెన్స్ , రెండవ థీమ్‌లో ఆరోగ్యం 3లో అరైవ్.. అలైవ్, 4లో సంక్షేమం , 5లో పిల్లల భద్రత.. డ్రగ్స్ కు అడ్డుకట్ట, 6లో రైతు సంక్షేమం.. వ్యవసాయంపై కార్యక్రమాల నిర్వహణ ఉంటుందని ప్రభుత్వం స్పష్టం చేసింది. 7లో విద్య, 8లో యువత.. క్రీడలు, 9లో మహిళలు , 10వ థీమ్‌లో పర్యావరణంపై సమావేశాలు జరుగుతాయని తెలిపారు. మార్చి 6న అన్ని ఉమ్మడి జిల్లాల్లో మంత్రుల ఆధ్వర్యంలో సన్నాహక సమావేశాలు , 99 రోజుల్లో శాఖల వారీగా ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పనుల శంకుస్థాపనలు, ప్రారంభోత్సవ కార్యక్రమాలుంటాయని వివరించింది. ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమ పర్యవేక్షణకు ప్రత్యేక మొబైల్ యాప్‌ను తయారు చేశామని వెల్లడించింది .

# ప్రజల ఆకాంక్షల మేరకు పనిచేయండి

- కలెక్టర్లకు పొంగులేటి హితవు



**హైదరాబాద్, మార్చి 3:** ప్రభుత్వ ఆలోచనలు, ప్రజల ఆకాంక్షల మేరకు జిల్లా కలెక్టర్లు అంకితభావంతో పనిచేయాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పిలుపునిచ్చారు. ఇటీవల కొత్తగా బాధ్యతలు చేపట్టిన పలు జిల్లాల కలెక్టర్లు మంగళవారం సచివాలయంలో మంత్రిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లాల పాలన, సంక్షేమ పథకాల అమలుపై మంత్రి వారికి కీలక మార్గదర్శకాలను జారీ చేశారు. మంత్రిని కలిసిన వారిలో జోగులాంబ గద్వాల, కరీంనగర్, రాజన్న సిరిసిల్ల, వికారాబాద్, మెదక్, భద్రాద్రి కొత్తగూడెం, హనుమకొండ జిల్లాల కలెక్టర్లు ఉన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ప్రజలకు ప్రయోజనం చేకూరేలా మానవీయ కోణంలో నిర్ణయాలు తీసుకోవాలి. ఐఏఎస్ అధికారుల కెరీర్‌లో జిల్లా కలెక్టర్లుగా పనిచేయడమే అత్యంత కీలకమైన అవకాశం. ఈ సమయంలో ప్రజలతో నేరుగా మమేకమైతే క్షేత్రస్థాయి సమస్యలపై పూర్తి అవగాహన వస్తుంది. ఈ అనుభవమే మీ భవిష్యత్తుకు పునాదిగా నిలుస్తుందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం గత రెండేళ్లలో పేద ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలను, అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టిందని మంత్రి గుర్తు చేశారు. ఈ పథకాలను అర్హులైన ప్రతి పేదవాడికి చేర్చవలసిన బృహత్తర బాధ్యత కలెక్టర్లదేనని ఆయన స్పష్టం చేశారు. సంక్షేమం , అభివృద్ధిని బ్యాలెన్స్ చేస్తూ జిల్లాను ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. ప్రజాపాలనలో 'ప్రజలే కేంద్రంగా' పాలన సాగాలని మంత్రి కలెక్టర్లకు దిశానిర్దేశర చేశారు. ప్రభుత్వ ప్రాధాన్యతలను అర్థం చేసుకుంటూనే, స్థానిక ప్రజల అవసరాలకు అనుగుణంగా పని చేయాలి. అధికార యంత్రాంగం అంతా ఒక టీమ్‌లా కలిసి పనిచేసి, ప్రభుత్వ లక్ష్యాలను చేరుకోవాలని ఆయన చెప్పారు. ప్రజలతో ప్రత్యక్ష సంబంధాలు కలిగి ఉండి, క్షేత్రస్థాయిలో అన్ని అంశాలపై పట్టు సాధించాలని ఆయన అధికారులకు సూచించారు.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక



# రాజ్యసభ రేసులో నలుగురు బీసీ నేతలు

## ఆ ఇద్దరు ఎవరో నేడు తెలుస్తుంది

## పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ వ్యాఖ్యలు

**హైదరాబాద్, మార్చి 3:** రాజ్యసభ స్థానాలపై తెలంగాణ పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ కీలక వ్యాఖ్యలు చేశారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. సమర్థవంతమైన నలుగురు బీసీ నేతలు రాజ్యసభ అవకాశం ఇవ్వాలని అడుగుతున్నారని తెలిపారు. రాష్ట్రం నుంచి ఒకరికి ఇస్తారా? లేదా ఇద్దరికి ఇస్తారా అనేది బుధవారం తెలుస్తుందన్నారు. జస్టిస్ సుదర్శన్ రెడ్డి రాజ్యసభ స్థానం కోసం అడగడం లేదని చెప్పారు. కార్పొరేట్ శక్తులకు బీఆర్ఎస్ రాజ్యసభ అవకాశాలు ఇచ్చిందని విమర్శించారు. తెలంగాణ కోసం పనిచేసిన వారిలో ఒక్కరికైనా బీఆర్ఎస్ రాజ్యసభ ఛాన్స్ ఇచ్చిందా? అని టీపీసీసీ చీఫ్ ప్రశ్నించారు. మార్చి నెలలో కొన్ని కార్పొరేషన్ పదవులు ఇస్తామని, ప్రస్తుతం వాటిపై కసరత్తు జరుగుతోందని మహేష్ గౌడ్ తెలిపారు. పినరయి విజయన్ వ్యాఖ్యలపై మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సమాధానం ఇచ్చారని చెప్పారు. రాజకీయాల కోసమే విజయ్ మాట్లాడుతున్నారని, కేరళంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని ఆయన వెల్లడించారు. నమ్ముకున్న సిద్దాంతం కోసం మావోయిస్టులు దశాబ్దాలుగా పనిచేశారని టీపీసీసీ చీఫ్ చెప్పుకొచ్చారు. ఆపరేషన్ కగార్‌ను తాము వ్యతిరేకించామని తెలిపారు. పాకిస్థాన్‌తో చర్చలకు ఒప్పుకున్న మోదీ మావోయిస్టులతో చర్చలకు ఒప్పుకోలేదని విమర్శించారు. వారి సిద్ధాంతంతో తమకు భిన్నాభిప్రాయాలు ఉన్నప్పటికీ, ప్రజల కోసం పోరాడిన వారిపై గౌరవం ఉంటుందని చెప్పారు. తామైనా, మావోయిస్టులయినా పేద ప్రజల కోసమే పోరాటం చేశామని.. లొంగిపోయిన మావోయిస్టులు కాంగ్రెస్ పార్టీలోకి వస్తే ఆహ్వానిస్తామని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు.

# రాహుల్ ప్రధాని అయితే దేశానికి గ్రహణం

## అయినా ప్రధాని పదవి ఖాళీ లేదు

## బండి సంజయ్ ఘాటు విమర్శ



**హైదరాబాద్, మార్చి 3:** 'రాహుల్ గాంధీని ప్రధానమంత్రిగా చూడాలని రేవంత్ రెడ్డి కాంగ్రెస్ సమావేశంలో సంకేతాలు ఇవ్వడం దేశంపై ఒక గ్రహణంలాంటిదే' అని కేంద్ర మంత్రి బండి సంజయ్ విమర్శించారు. ప్రధానమంత్రి కుర్చీ అనేది కుటుంబ వారసత్వం కాదని, ఒక చిరునవ్వు, ఒక తలాడింపుతో బహుమతిగా ఇచ్చేది కాదని స్పష్టం చేశారు. 'ఈ రాహుల్ గ్రహణం మూడు సార్లు భారతాన్ని చీకటిలో ముంచేందుకు ప్రయత్నించింది. కానీ, నరేంద్ర మోదీ అభివృద్ధి కిరణాలు ప్రతీసారి వెలుగునిచ్చాయి. ఇది ప్రజాస్వామ్యం, నిజామ్ శైలి దర్బార్ కాదు' అని బండి సంజయ్ తెలిపారు. కాంగ్రెస్ శిక్షణ కార్యక్రమంలో రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి చేసిన సంభాషణపై ఎక్స్ వేదికగా బండి సంజయ్ స్పందించారు. ఈ సందర్భంగా రేవంత్, రాహుల్ గాంధీపై తీవ్ర వ్యాఖ్యలు.. విమర్శలు చేశారు. 'ప్రధానమంత్రి పదవికి ఎలాంటి ఖాళీ లేదు. 140 కోట్ల భారతీయులు నరేంద్ర మోదీకి ఒకసారి కాదు మూడుసార్లు మద్దతు ముద్ర వేశారు. ప్రజాస్వామ్యంలో ప్రధానమంత్రి పేదల ఓట్లతో ఎన్నికవుతాడు. హైదరాబాద్ కోర్టీయర్ల నోట్లతో కాదు' అని కాంగ్రెస్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. 'దేశం అభివృద్ధి రంగులతో హోలీ చేసుకుంటుంటే.. కాంగ్రెస్ మాత్రం అవినీతి మసితో మసకబారింది. మీ గ్యారంటీలు, యువరాజు ఆశలను దహనం చేయడానికి దేశ ప్రజలు రాజకీయ హోలికా దహనానికి సిద్ధంగా ఉన్నారు' అని బండి అన్నారు. ఎంత గులాల్ చల్లినా.. దేశం తిరస్కరించిన నాయకుడి వైఫల్యాన్ని దాచలేరని చెప్పారు. 'రేవంత్ రెడ్డి రాహుల్ గాంధీ నవ్వు చూడాలనుకుంటున్నారు. కానీ ఆయన చూడలేకపోతున్నారు. హైడ్రా పేరుతో ఇళ్లు కూల్చివేతలతో కన్నీరు పెట్టుకుంటున్న పేదల బాధ. ఫీజు రీయింబర్స్‌మెంట్ నిలిపివేతతో భవిష్యత్తు అడ్డుకుపోయిన విద్యార్థుల ఆవేదన' అని కాంగ్రెస్ మోసాలు, వైఫల్యాలను బండి సంజయ్ వివరించారు. 'రైతు భరోసా ఖాళీ హామీలతో మోసపోయిన రైతుల కన్నీళ్లు. మూసీ పునరుజ్జీవన పేరుతో ఇల్లు కోల్పోతున్న కుటుంబాల వేదన. హామీలు నెరవేరక, పెన్షన్లు, లబ్ధులు కోసం ఎదురుచూస్తున్న రిటైర్డ్ ఉద్యోగులు మరియు ప్రజల నిరాశ' అని రేవంత్ రెడ్డి తప్పిదాలను బండి వెల్లడించారు. 'రాహుల్ గాంధీ ప్రధానమంత్రి కాలేరని రేవంత్ రెడ్డికి కూడా తెలుసు. కాబట్టి భజన ఆపి.. తన బాధ్యతపై దృష్టి పెట్టాలి' అని సూచించారు.

# ఆ ఐదు గ్రామాలను తెలంగాణలో కలపాలి

- పాలకల్తీకి ప్రభుత్వానిదే బాధ్యత
- సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ



**భద్రాచలం, మార్చి 3:** భద్రాచలం చుట్టూ ఉన్న ఐదు గ్రామాలను తెలంగాణాకు ఇవ్వాలని సీపీఐ తరపున కోరుతున్నామని జాతీయ కార్యదర్శి నారాయణ తెలిపారు. విభజన సందర్భంగా ఏపీలో కలిపిన ఆ ఐదు గ్రామాలు తెలంగాణలో తిరిగి విలీనం చేయాలన్నారు. లేకుంటే తీవ్ర సమస్యలు వస్తాన్నారు. ధార్మిక సంస్థల్లో కఠినమైన పాలసీలు తీసుకురావటం ద్వారానే లడ్డూ కల్తీ లాంటి సమస్యలు ఆగుతాయని స్పష్టం చేశారు. ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు నిజాయితీగా ఉంటే ఎవరూ ఏమీ చేయలేరని, శ్రీలక్ష్మి చేసిన చిన్న తప్పిదం వలన ఆమె కెరీర్ దెబ్బతిందన్నారు. బాధ్యతాయుతంగా ఉండాల్సిన ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు ప్రలోభాలకు లొంగడంతోనే వ్యవస్థలు దెబ్బతింటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కాకినాడలో జరిగిన దుర్ఘటనకు పూర్తి బాధ్యత ప్రభుత్వానిదే అని నారాయణ పేర్కొన్నారు. కల్తీ పాలు తాగటం వలన ప్రజలు చనిపోతున్నారని, డెయిరీలపై ప్రభుత్వ నియంత్రణ ఏమైందని ప్రశ్నించారు. నక్సలైట్లను చంపవచ్చు కానీ నక్సలిజాన్ని అంతం చేయలేరన్నారు. పేదరిక నిర్మూలన జరిగితే నక్సలిజం అవసరమే రాదన్నారు. అరవింద్ కేజ్రీవాల్‌ను అణగదొక్కాలని అవినీతి మరక అంటించారని ఆరోపించారు. ప్రధాని మోడీ, అమిత్ షా కనుసన్నల్లోనే సీబీఐ పనిచేస్తుందన్నారు. గత ప్రభుత్వానికి కూటమి ప్రభుత్వానికి తేడా ఏమీ లేదన్నారు. అగ్రిగోల్డ్ ఆస్తులు ఆరు వేల కోట్లు ఉన్నాయని.. రెండు వేల కోట్లు విడుదల చేస్తే బాధితులకు న్యాయం జరుగుతుందన్నారు. అగ్రిగోల్డ్ కేసును సీఎం చంద్రబాబు మధ్యవర్తిత్వానికి అప్పగించాలని నారాయణ కోరారు. అమెరికాకు ఎవరు ఎదురు తిరిగినా వారిపై ఆ దేశ అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ దాడులకు దిగడం దారుణమని సీపీఐ జాతీయ నేత నారాయణ అన్నారు. ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ దేశాల యుద్ధం ఆందోళన కలిగిస్తుందన్నారు. ఇరాన్ తన స్వయం ప్రతిపత్తిని కాపాడుకునే ప్రయత్నంగా యుద్ధం చేస్తుందన్నారు. దురాక్రమణ చేసేందుకే పలు కారణాలు చూపి యుద్ధం ప్రారంభించిందని అమెరికాపై మండిపడ్డారు. ప్రధాని మోడీ చొరవ తీసుకుని ప్రపంచ దేశాల సమన్వయంతో ట్రంప్‌తో మాట్లాడి యుద్ధం ఆపేలా ప్రయత్నం చేయాలని కోరారు.

# అప్పు చేయకుండా పూటగడవని స్థితి

- ఖజానా ఖాళీ పేరుతో హామీలకు ఎగనామం
- ఆర్థిక పరిస్థితిపై శ్వేతపత్రం విడుదల చేయాలి
- సీఎం రేవంత్‌కు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి బహిరంగ లేఖ




**హైదరాబాద్, మార్చి 3:** అప్పు చేయకుండా పూటగడవని స్థితిలో తెలంగాణ ప్రభుత్వం ఉందని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు. ఇప్పుడు రాష్ట్ర ఖజానాలో డబ్బు లేదంటూ హామీల అమలుకు తప్పించుకుంటున్నారని విమర్శించారు. తెలంగాణ ఆర్థిక పరిస్థితికి సంబంధించి శ్వేతపత్రాన్ని విడుదల చేయాలని కేంద్రమంత్రి లేఖలో తెలిపారు. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కేంద్రమంత్రి కిషన్ రెడ్డి బహిరంగ లేఖ రాశారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6 గ్యారంటీలతో పాటు 420 హామీలను ప్రజలు నమ్మి అధికారం కట్టబెట్టారని తెలిపారు. ఖజానా ఖాళీ అన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి... ఇటీవల ఓ సభలో కాంగ్రెస్ పార్టీకి అవసరమైతే రూ.1,000 కోట్లు ఇవ్వడానికి సిద్ధమని చెప్పారని గుర్తుచేశారు. దీన్ని బట్టి చూస్తే.. 'రాష్ట్ర ఖజానా నిల్.. పార్టీ నాయకుల జేబులు ఫుల్'గా ఉన్నాయని వ్యంగ్యంగా వ్యాఖ్యలు చేశారు. కేంద్ర ప్రభుత్వం 2014 నుంచి తెలంగాణ అభివృద్ధికి దాదాపు రూ.12 లక్షల కోట్లు మేర నిధులు కేటాయించిందని కేంద్రమంత్రి వివరించారు. ఇందులో పన్నుల వాటా రూ.2.5 లక్షల కోట్లు, రహదారులు రూ.1.85 లక్షల కోట్లు, రైల్వే బ్జడెట్ కేటాయింపులు రూ.36000 కోట్లకు పైగా, రైల్వే పనులకు మరో రూ. 50,000 కోట్లు, ఉపాధి హామీ రూ.40,000 కోట్లు, విద్యుత్ ప్రాజెక్టులు రూ.12,000 కోట్లు, పీఎం కిసాన్ నిధులు రూ.14,000 కోట్లు, ఉచిత రేషన్ రూ.50,000 కోట్లు, ఎరువుల సబ్సిడీ కోసం రూ.80,000 కోట్లు, విద్య.. క్రీడలకు రూ.21,000 కోట్లు, ఆరోగ్య సంరక్షణకు రూ.9,000 కోట్లు కేటాయించినట్లు తెలిపారు. కేందప్రభుత్వం గత 12 సంవత్సరాల కాలంలో రైతుల నుంచి వరి సేకరణకు రూ.2.6 లక్షల కోట్లు, పత్తి సేకరణకు రూ.60,000 కోట్ల కనీస మద్దుత ధర చెల్లించినట్లు తెలిపారు. కేంద్ర ఆర్థిక సంస్థల ద్వారా రూ.10 లక్షల కోట్ల ఋణాలు అందించారని చెప్పారు. 'స్పెషల్ అసిస్టెన్స్ టు స్టేట్స్ ఫర్ క్యాపిటల్ ఇన్వెస్ట్‌మెంట్ పథకం కింద వడ్డీ రహిత రుణాలుగా రూ.10,000 కోట్లు పైగా ఇచ్చి మూలధన ప్రాజెక్టులకు సహకరించారని కేంద్రమంత్రి వివరించారు. ఈ నిధులతో మురుగునీటి నాళాలు, రోడ్లు, రైల్వేలు, బ్రిడ్జిలు, ఆసుపత్రులు, మెడికల్- నర్సింగ్ కాలేజీలు, పాఠశాలలు, హాస్టళ్లు, పర్యాటక ప్రాంతాలలో మౌలిక సదుపాయాల అభివృద్ధి, ఓఆర్ఆర్ - ఆర్ఆర్ఆర్ మధ్య రేడియల్ రోడ్ల నిర్మాణం, గోదావరి - మూసీ నది అనుసంధానం, మూసీ నది సుందరీకరణ, స్మార్ట్ సిటీ మిషన్‌లో రాష్ట్ర వాటా నిధులు, వరదల వలన పాడైపోయిన నిర్మాణాల పునరుద్ధరణ, ప్రధానమంత్రి గ్రామ సడక్ యోజనలో రాష్ట్ర వాటా నిధులు వంటి అనేక ప్రాజెక్టులకు సాస్కి నిధులను ఖర్చు చేశారు. ముఖ్యంగా ఎంఎంటీఎస్ ఫేజ్ - ఎఎ కోసం రూ.200 కోట్లు, మనోహరాబాద్-కొత్తపల్లి రైల్వేలైన్ కోసం రూ.114 కోట్లు, స్మార్ట్ సిటీస్ పథకం కోసం రూ.315 కోట్లు, పీఎం గ్రామ సడక్ యోజన కోసం రూ. 674 కోట్లు, ఓఆర్ఆర్ - ఆర్ఆర్ఆర్ మధ్య రేడియల్ రోడ్ల నిర్మాణం కోసం రూ.200 కోట్లు, సిద్దిపేట బైపాస్ రోడ్డు కోసం రూ. 110 కోట్లు, యంగ్ ఇండియా రెసిడెన్షియల్ పాఠశాలల కోసం రూ. 388 కోట్లు, పలు హాస్టళ్ల నిర్మాణం కోసం రూ.300 కోట్లు వంటి ప్రాజెక్టులు ఉన్నాయని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం.. జీతాలు, సంక్షేమ పథకాలు, రైతు భరోసా వంటి వాటికి కూడా ఋణాలపై ఆధారపడుతోందని కేంద్రమంత్రి తెలిపారు. రాష్ట్ర తలసరి అప్పు పెరుగుతోందన్నారు. 2014 లో మిగులు నిధులతో ఏర్పడిన రాష్ట్రానికి గత 10 సంవత్సరాల బీఆర్ఎస్ పాలనలో, గత 27 నెలల కాంగ్రెస్ పాలనలో తెలంగాణకు పట్టిన దుస్థితికి నేటి రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అద్దం పడుతోందని విమర్శించారు. మార్చి 16 నుంచి ప్రారంభమయ్యే రాష్ట్ర బ్జడెట్ సమావేశాలకు ముందుగా రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై పూర్తిస్థాయి శ్వేతపత్రం విడుదల చేయాలని లేఖలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి స్పష్టం చేశారు.

# మూసీ ఒడ్డున భారీ అక్రమ నిర్మాణం

- నార్సింగ్‌లో నిర్మాణంలో ఉన్న వెంచర్ వద్ద ధర్న
- కవిత ధర్నాను అడ్డుకున్న పోలీసులు
- హైడ్రాకు అక్రమాలు కనిపించడం లేదా అని ప్రశ్న



హైదరాబాద్, మార్చి 3: హైడ్రాకు రియల్ ఎస్టేట్ వ్యాపారుల అక్రమ వెంచర్లు కనిపించడం లేదా అని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత ప్రశ్నించారు. నార్సింగిలోని ఓ వెంచర్ వద్ద స్థానికులతో కలిసి ఆమె ధర్నా చేస్తుండగా పోలీసులు అడ్డుకున్నారు. ఆమెను అదుపులోకి తీసుకొని పోలీసు వాహనాల్లో తరలిస్తుండగా.. జాగృతి కార్యకర్తలు అడ్డుకున్నారు. ఈ క్రమంలో పోలీసులు, జాగృతి కార్యకర్తల మధ్య తోపులాట చోటు చేసుకుంది. అంతకుముందు మూసి నది పక్కన నిర్మిస్తున్న అపార్ట్‌మెంట్‌పై కవిత ఆరోపణలు చేశారు. మధ్యాహ్నం నుంచి ఆ వెంచర్ వద్దే బైఠాయించారు. సాయంత్రం సెల్‌ఫోన్ లైట్ల వెలుతురులోనే ధర్నా కొనసాగించారు. హైడ్రా కమిషనర్ రంగనాథ్ వచ్చే వరకు కదిలేది లేదని స్పష్టం చేశారు. మూసీని ఆనుకుని భారీ రియల్ ఎస్టేట్ వెంచర్ ఏర్పాటు చేసినట్లు ఆమె పేర్కొన్నారు. పేదల ఇళ్లు కూలుస్తూ రియల్ ఎస్టేట్‌వెంచర్లను వదిలేస్తున్నారని మండిపడ్డారు. హైదరాబాద్ నార్సింగి పరిధిలోని మూసీ నదిని ఆక్రమించి శ్రీ ఆదిత్య లగ్జరీ అపార్ట్‌మెంట్స్ నిర్మిస్తున్నారని కవిత ఆరోపించారు. నది పరివాహక ప్రాంతంలో నిబంధనలకు విరుద్ధంగా ఈ వెంచర్ సాగుతోందని ఆమె మండిపడ్డారు. ఈ అక్రమ నిర్మాణాల వల్ల పర్యావరణానికి ముప్పు వాటిల్లుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. తక్షణమే ఈ ప్రాజెక్టుపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను డిమాండ్ చేశారు. గాంధీ సరోవర్ ప్రాజెక్టు పేరుతో సామాన్యుల ఇళ్లను తొలగిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం, ఈ భారీ వెంచర్‌ను ఎందుకు చూడటంలేదని ఆమె నిలదీశారు. పేదల గూడు చెడగొట్టే హైడ్రా అధికారులకు ఈ అక్రమ నిర్మాణాలు కనిపించడం లేదా అని ప్రశ్నించారు. చట్టం అందరికీ సమానంగా వర్తించాలని, కేవలం పేదలపైనే ప్రతాపం చూపడం సరికాదని కవిత హితవు పలికారు. రియల్ ఎస్టేట్ మాఫియా అండతోనే ఇలాంటి భారీ అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయని ఆమె విమర్శించారు. సామాన్యుల పక్షాన నిలబడి తమ పోరాటం కొనసాగిస్తామని ఈ సందర్భంగా కవిత స్పష్టం చేశారు. ప్రకృతి వనరులను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని ఆమె గుర్తు చేశారు. ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపి దోషులపై చర్యలు తీసుకోవాలని కోరారు.

# కనువిందు చేసిన చంద్రగ్రహణం

## ప్రపంచంలోని పలు ప్రాంతాల్లో వీక్షణం

**న్యూఢిల్లీ, మార్చి 3:** ప్రపంచ వ్యాప్తంగా పలు ప్రాంతాల్లో సంపూర్ణ చందగ్రహణం కనువిందు చేసింది. చందగ్రహణం సందర్భంగా చందమామ పూర్తి రక్తవర్ణంలో ప్రకాశవంతంగా మెరిసిపోయింది. భారతదేశంలోని పలు ప్రాంతాలతో పాటు.. ఉత్తర అమెరికా, న్యూజిలాండ్, ఫిలిప్పీన్స్, కాలిఫోర్నియాల్లో సంపూర్ణచందగ్రహణం స్పష్టంగా కనిపించింది. ఆయా దేశాల్లో రక్తవర్ణంలో కనువిందు చేసిన చంద్రుడి ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. చందగ్రహణం మధ్యాహ్నం 3.20 గంటలు ప్రారంభమయ్యింది. సాయంత్రం 4.34 గంటలకు సంపూర్ణ చందగ్రహణం ఏర్పడింది. 5.33 గంటలకు సంపూర్ణ చందగ్రహణం వీడింది. అయితే, 6.47 గంటలకు గ్రహణం వీడుతుందని తెలిపారు.. ప్రపంచ వ్యాప్తంగా అనేక దేశాల్లో కనిపించిన ఈ సంపూర్ణ చందగ్రహణం మన దేశంలో మాత్రం కొన్ని చోట్ల మాత్రమే కనిపించింది.






# జూలపల్లిలో ఘనంగా హోలీ సంబరాలు

- సోదరభావంతో పండుగ జరుపుకోవాలి: ఎస్ఐ సనత్ కుమార్
- ఎస్ఐని కలిసి శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు

**పెద్దపల్లి, మార్చి 3 (మనసులో మాట):** జూలపల్లి ఎస్ఐ సనత్ కుమార్ ను మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి హోలీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ కులాలకు, మతాలకు అతీతంగా ఈ రంగుల పండుగను సోదర భావంతో జరుపుకోవాలని కోరారు. అందరి జీవితాలు రంగుల హరివిల్లులా ఉండాలని, పాడి పంటలు, సుఖశాంతులతో ప్రజలందరూ వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మానుమండ్ల శ్రీనివాస్, మాజీ ప్రధాన కార్యదర్శి కోరేపు సంపత్, కోనరావుపేట గ్రామ శాఖ అధ్యక్షుడు దాడి కుమార్ యాదవ్, జూలపల్లి యూత్ కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు అమరగని సాయి గౌడ్ పాల్గొన్నారు. అలాగే ఏఎస్ఐలు లక్ష్మీనారాయణ, సులేమాన్, 'ఇదే నిజం' పత్రిక ప్రతినిధి ఆవుల సంతోష్ యాదవ్, పోలీస్ హెడ్ కానిస్టేబుల్ శాంతయ్య, శ్రీనివాస్, శ్రీకాంత్, అజీముద్దీన్, మనోహర్, సుమన్, శ్రీనివాస్ రెడ్డి, ప్రవీణ్, నేరావట్ల మహేందర్, బెజ్జంకి రవి, మోదుంపెల్లి అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# రేపటి నుండి కొత్తగూడ మండలంలో వైభవంగా ఆదివాసీ జాతరలు

**మూడు రోజుల పాటు కొనసాగనున్న వేడుకలు..**

**ఆధ్యాత్మిక శోభతో ముస్తాబైన గిరిజన గ్రామాలు**

**కొత్తగూడ, మార్చి 04 (మనసులో మాట):** మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలం ఆదివాసీ సంస్కృతీ సంప్రదాయాలకు నిలయంగా మారింది. రేపటి నుండి మూడు రోజుల పాటు మండలంలోని వివిధ గ్రామాల్లో జాతరలు అత్యంత వైభవంగా జరగనున్నాయి. ప్రకృతితో ముడిపడిన ఈ వేడుకల కోసం గిరిజన పల్లెలు సిద్ధమయ్యాయి.

గుంజేడులో ముసలమ్మ తల్లి జాతర భక్తుల నమ్మకాలకు నెలవుగా సాగనుంది. మొండ్రాయి గూడెంలో బంగారులమ్మ జాతరను గిరిజన ఆచారాల ప్రకారం అత్యంత నిష్టతో నిర్వహిస్తారు. ఎంచగూడెంలో కొమ్మలమ్మను గ్రామ దేవతగా కొలుస్తూ పంటలు బాగా పండాలని, పశువుల పాడి బాగుండాలని భక్తిశ్రద్ధలతో పూజలు చేస్తారు. రాంపురంలో మేడారం తరహాలోనే సమ్మక్క – సారక్క జాతరను భక్తితో స్మరిస్తూ జరుపుకుంటారు. కార్లయిలో సమ్మక్క భర్త అయిన పగిడిద్దరాజు ఆరాధన ప్రత్యేకంగా సాగనుంది. ఈ మూడు రోజుల పాటు కొత్తగూడ మండలంలోని గిరిజన గ్రామాలన్నీ ఆధ్యాత్మిక శోభతో కళకళలాడనున్నాయి.

# బెన్నూర్ వాగులో ఇసుక ట్రాక్టర్ పట్టివేత

**అక్రమ రవాణాపై పోలీసుల ఉక్కుపాదం.. నిందితులపై కేసు నమోదు**

**యాలాల, మార్చి 03 (మనసులో మాట):**

యాలాల మండలం బెన్నూర్ వాగులో అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌ను మంగళవారం పోలీసులు పట్టుకున్నారు. నమ్మదగిన సమాచారం మేరకు ఉదయం 10 గంటల సమయంలో ఏలాంటి అనుమతి పత్రాలు లేకుండా ఇసుక తరలిస్తున్న టీ ఎస్ 34 టీ ఏ 2610 నంబర్ గల ట్రాక్టర్, టీ ఏస్ 34 టీ ఏ 2609 నంబర్ గల ట్రాలీని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఏస్సై విఠల్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. పట్టుబడిన వాహనానికి సంబంధించి అనుమతి పత్రాలు చూపకపోవడంతో ట్రాక్టర్‌ను పోలీస్ స్టేషన్ కు తరలించి సీజ్ చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన



వెల్లడించారు. ఎవరైనా అక్రమంగా ఇసుక రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని, వారిపై చట్టరీత్యా కేసులు నమోదు చేస్తామని ఏస్సై హెచ్చరించారు.

# యాంకి క్రికెట్ టోర్నీ విజేత కొత్తపల్లి జట్టు

**ద్వితీయ స్థానంలో పోల్కంపల్లి.. నగదు బహుమతులు అందజేసిన అతిథులు**

**దౌల్తాబాద్, మార్చి 03 (మనసులో మాట):** వికారాబాద్ జిల్లా దౌల్తాబాద్ మండల పరిధిలోని యాంకి గ్రామ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ అత్యంత ఉత్సాహంగా ముగిసింది. ఈ పోటీల్లో కొత్తపల్లి జట్టు అద్భుత ప్రతిభ చాటి ప్రథమ స్థానంలో నిలిచి విజేతగా ఆవిర్భవించింది. పోల్కంపల్లి జట్టు రన్నరప్‌గా నిలిచి ద్వితీయ స్థానాన్ని దక్కించుకుంది. ఈ టోర్నీ ముగింపు వేడుకలకు గ్రామ సర్పంచ్ అల్లాపురం మాణిక్యప్ప, రవీందర్ రెడ్డి, సున్నపు రాజశేఖర్, విష్ణు వర్ధన్ రెడ్డి, అజ్మీర్, సున్నపు శివకుమార్, తలారి రాములు, సున్నపు బసంతు మల్ రెడ్డి, కళాకారుడు సున్నపు అశోక్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. విజేత జట్లకు ట్రోఫీలు, మెడల్స్, నగదు బహుమతులను అతిథులు అందజేశారు. టోర్నీని విజయవంతంగా నిర్వహించిన నిర్వాహకులు నిరంజన్ రెడ్డి, హాజరోద్దిన్, శివకుమార్, భీమేష్‌లను ఈ సందర్భంగా గ్రామ పెద్దలు అభినందించారు. క్రీడలు యువతలో క్రమశిక్షణతో పాటు ఐక్యతను పెంపొందిస్తాయని వారు పేర్కొన్నారు.

# చోరీ కేసును ఛేదించిన మియాపూర్ పోలీసులు

- 7 తులాల బంగారం స్వాధీనం.. నిందితురాలి అరెస్ట్

**శేరిలింగంపల్లి, మార్చి 03 (మనసులో మాట):**

మదీనగూడలోని ఒక ప్రముఖ ప్రైవేట్ ఆసుపత్రిలో రోగుల సహాయకుల అజాగ్రత్తను ఆసరాగా చేసుకుని వరుస చోరీలకు పాల్పడుతున్న మహిళను మియాపూర్ పోలీసులు అరెస్ట్ చేశారు. మియాపూర్ డీ ఐ రమేష్ నాయుడు తెలిపిన వివరాల ప్రకారం.. చందానగర్ శివాజీ నగర్‌కు చెందిన జే. దుర్గ (45) అనే మహిళ అదే ఆసుపత్రిలో హౌజ్ కీపింగ్ సిబ్బందిగా పనిచేస్తోంది. సులభంగా డబ్బు సంపాదించాలనే దురాశతో ఈ నేరాలకు పాల్పడుతున్నట్లు విచారణలో తేలింది.

గత నెల ఫిబ్రవరి 25న చందానగర్ అపర్ణ హిల్ పార్క్‌కు చెందిన ఒక సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ తన భార్య చికిత్స నిమిత్తం ఆసుపత్రిలో చేరారు. ఆయన భార్య ఏస్ ఐ సీ యూలో ఉండగా, సదరు వ్యక్తి తన గదిలో ఒంటరిగా ఉన్న సమయాన్ని నిందితురాలు ఆసరాగా చేసుకుంది. కేవలం ఐదు నిమిషాల వ్యవధిలోనే లోపలికి ప్రవేశించి బ్యాగులో భద్రపరిచిన 3 తులాల గొలుసు, 3 తులాల గాజులు, ఒక తులం చెవి రింగులతో పాటు 3 తులాల వెండి వస్తువులను అపహరించింది. మరుసటి రోజు ఉదయం బాధితుడు తన వస్తువులు పోయినట్లు గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేశారు.

కేసు నమోదు చేసుకున్న మియాపూర్ పోలీసులు డీ ఐ రమేష్ నాయుడు నేతృత్వంలో ఆసుపత్రిలోని సీ సీ టీ వీ కెమెరాలను క్షుణ్ణంగా పరిశీలించారు. నిందితురాలు అనుమానాస్పదంగా గదిలోకి వెళ్లడం, విధి ముగిసిన తర్వాత భద్రతా సిబ్బందికి తన సంచిని చూపించకుండా తనిఖీల నుండి తప్పించుకోవడం కెమెరాలో రికార్డ్ అయ్యింది. సాంకేతిక ఆధారాల సహాయంతో పోలీసులు ఆమెను నివాసంలోనే అదుపులోకి తీసుకున్నారు. పోలీసుల విచారణలో ఆమె తన నేరాన్ని అంగీకరించింది.

నిందితురాలి వద్ద నుండి సుమారు 7 తులాల బంగారు ఆభరణాలు, 2.5 తులాల వెండి వస్తువులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. కేసును అత్యంత వేగంగా ఛేదించి బాధితులకు న్యాయం చేసిన పోలీసు సిబ్బందిని ఉన్నతాధికారులు ప్రత్యేకంగా అభినందించారు.



# మాజీ మున్సిపల్ చైర్మన్ నివాసంలో హోలీ సంబరాలు



**గొల్లపెల్లి, ఫిబ్రవరి 03 (మనసులో మాట):** జగిత్యాల పట్టణంలోని మాజీ మున్సిపల్ చైర్మన్ ఆడువాల జ్యోతి లక్ష్మణ్ నివాసంలో హోలీ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ వేడుకలకు కౌన్సిలర్లు సామల జమున రాజశేఖర్, రాగుల ప్రదీప్ కుమార్, మాజీ కౌన్సిలర్ చుక్క నవీన్ కుమార్, బాసి సంజీవ్, సిరిపురం రాజశేఖర్, చంద్రశేఖర్, అవారి రాఘవేంద్ర, రామకృష్ణ తదితరులు హాజరయ్యారు. పాల్గొన్న వారంతా పరస్పరం రంగులు చల్లుకుంటూ హోలీ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. స్నేహపూర్వక వాతావరణంలో సాగిన ఈ వేడుకలు ఆహ్లాదాన్ని పంచాయి. సమాజంలో ఐక్యత, స్నేహభావం మరింత పెంపొందాలని ఈ సందర్భంగా వారు ఆకాంక్షించారు.

# భక్తుల ఇంటి వద్దకే సీతారాముల కల్యాణ తలంబ్రాలు

**టీజీఏస్ ఆర్టీసీ లాజిస్టిక్స్ వినూత్న సేవ**

**కేవలం 151 రూపాయలకే డెలివరీ**




**గొల్లపెల్లి, ఫిబ్రవరి 03 (మనసులో మాట):** జగిత్యాల జిల్లా ప్రజలకు సీతారాముల కల్యాణ తలంబ్రాలను నేరుగా ఇంటికే చేరవేసేందుకు టీజీఏస్ ఆర్టీసీ సిద్ధమైంది. కళ్యాణ మహోత్సవంలో ఉపయోగించిన తలంబ్రాలను లాజిస్టిక్స్ విభాగం ద్వారా కేవలం 151 రూపాయలకే భక్తుల గడప వద్దకు అందించనున్నట్లు జగిత్యాల డిపో మేనేజర్ కే. కల్పన, అసిస్టెంట్ మేనేజర్ బీ. సీనివాస్ ప్రకటించారు. ఈ మేరకు వారు ప్రత్యేక పోస్టర్ ఆవిష్కరించి, భక్తులందరూ ఈ సువర్ణ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ ఏఫ్ జీ. విశ్వేశ్వర్, డీసీ సీహెచ్. విజయ, ఏమ్మెల్. చారి ఏడీసీ, జీ. రామయ్య ఏడీసీ, మోతుకూరి సురేష్, జనార్దన్ రెడ్డి, ఏస్డీఐ తదితర సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్య విలువల ప్రదాత దుద్దిళ్ల శ్రీపాదరావు

**సైబరాబాద్ కమిషనరేట్‌లో ఘనంగా జయంతి వేడుకలు..**

**నివాళులర్పించిన సీ పీ రమేష్**



**శేరిలింగంపల్లి, మార్చి 03 (మనసులో మాట):**

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాదరావు జయంతి వేడుకలు సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్‌లో మంగళవారం ఘనంగా జరిగాయి. కమిషనరేట్‌లో ఏర్పాటు చేసిన ఆయన చిత్రపటానికి సీ పీ డాక్టర్ ఏమ్. రమేష్ పూలమాల వేసి పుష్పాంజలి ఘటించారు. ప్రజాసేవలో శ్రీపాదరావు చూపిన నిబద్ధత, నిరాడంబరత నేటి తరానికి స్ఫూర్తిదాయకమని సీ పీ కొనియాడారు. స్పీకర్‌గా బాధ్యతలు నిర్వహించిన తీరు అద్వితీయమని, సభలో క్రమశిక్షణతో పాటు ప్రజాస్వామ్య విలువలకు ఆయన పెద్దపీట వేశారని గుర్తుచేశారు. ప్రజాహితమే పరమావధిగా ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అడ్మిన్ డీ సీ పీ టీ. అన్నపూర్ణ, క్రైమ్స్ డీ సీ పీ ముత్యంరెడ్డి, ట్రాఫిక్ డీ సీ పీ వన్ రంజన్ రతన్ కుమార్, మాదాపూర్ ట్రాఫిక్ ఏ డీ సీ పీ హనుమంతరావు, వెల్ఫేర్ స్టార్స్ ఆర్ ఐ అనిల్, ఎస్టేట్ ఆఫీసర్ ఆర్ ఐ హిమకర్, అకౌంట్స్ విభాగం ప్రతినిధులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# రుద్రారం గ్రామంలో విషాదం

**చెరువులో మునిగి యువకుడు మృతి**

**హోలీ ఆడి స్నానానికి వెళ్లిన మహేందర్**

**పండుగ పూట కన్నీరుమున్నీరైన కుటుంబ సభ్యులు**




**చిన్న శంకరంపేట, మార్చి 03 (మనసులో మాట):**

చిన్న శంకరంపేట మండలం రుద్రారం గ్రామంలో పండుగ పూట తీరని విషాదం చోటుచేసుకుంది. ఉదయం అంతా స్నేహితులతో కలిసి ఉత్సాహంగా హోలీ ఆడుకున్న ఒక యువకుడు, ఆ తర్వాత చెరువులో మునిగి ప్రాణాలు కోల్పోవడంతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. ఏస్ ఐ నారాయణ గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన కర్రే మహేందర్ (20), తండ్రి చిన్న నర్సింలు, ఉదయం తన మిత్రులతో కలిసి రంగులు పూసుకునేందుకు బయటకు వెళ్లాడు. మధ్యాహ్నం సుమారు ఒంటి గంట సమయంలో హోలీ ఆట ముగించుకుని, స్నానం చేసేందుకు చందంపేట పెద్ద చెరువుకు వెళ్లాడు. అక్కడ నీటిలోకి దిగిన క్రమంలో ప్రమాదవశాత్తు లోతులోకి వెళ్లి మునిగిపోయాడు. విషయాన్ని గమనించిన స్నేహితులు వెంటనే కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. పోలీసుల సహకారంతో గాలింపు చేపట్టి మృతదేహాన్ని బయటకు తీశారు. మృతుడి తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. కళ్లముందే తిరిగిన కొడుకు విగతజీవిగా మారడంతో తల్లిదండ్రులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక

# 12వ వార్డులో రంగుల హేల

**యువత, చిన్నారుల ఆటపాటలతో సందడి**



**సంగారెడ్డి, మార్చి 3 (మనసులో మాట):**

సంగారెడ్డి 12వ వార్డులోని పలు కాలనీల్లో హోలీ వేడుకలు ఘనంగా జరిగాయి. సాహితీ కాలనీలో యువత, చిన్నారులు ఉత్సాహంగా రంగులు చల్లుకున్నారు. ఒకరికొకరు రంగులు పూసుకుని శుభాకాంక్షలు తెలుపుకుంటూ సెల్ఫీలు దిగారు. రాము, కాలనీవాసులు ఈ వేడుకల్లో పాల్గొని యువతకు పండగ శుభాకాంక్షలు తెలిపారు.

# ఆపదలో ఉన్న మిత్రునికి అండగా.. పూర్వ విద్యార్థుల ఆత్మీయ సాయం

**స్నేహితుని తల్లి వైద్యం కోసం రూ. 14 వేల నగదు అందజేత**

**25 కేజీల బియ్యం ఇచ్చి భరోసా కల్పించిన పాఠశాల మిత్రులు**



**భీమారం, మార్చి 03 (మనసులో మాట):**

మంచిర్యాల జిల్లా జైపూర్ మండలం ఇందారం గురుకుల పాఠశాలలో 2004-2005 సంవత్సరంలో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థులు తమ సహృదయాన్ని చాటుకున్నారు. తమతో పాటు చదువుకున్న స్నేహితుడు సల్లూరి రాజు తల్లి రొమ్ము క్యాన్సర్ వ్యాధితో బాధపడుతూ ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారని తెలుసుకున్న మిత్రులు చలించిపోయారు. ఆపదలో ఉన్న స్నేహితుని ఆదుకోవాలనే లక్ష్యంతో భీమారం మండలంలోని ధర్మారంలో ఉన్న రాజు నివాసానికి వెళ్లారు. అక్కడ రాజు తల్లిని పరామర్శించి.. ధైర్యంగా ఉండాలని, తామంతా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. తమ వంతు సాయంగా సేకరించిన 14,000 రూపాయల నగదు, 25 కేజీల బియ్యాన్ని అందజేసి స్నేహం గొప్పతనాన్ని చాటిచెప్పారు. ఈ సందర్భంగా సల్లూరి రాజు మాట్లాడుతూ.. తన కష్టకాలంలో స్నేహితులంతా కలిసి అండగా నిలవడం గొప్ప బలాన్ని ఇచ్చిందని, మిత్రులందరికీ ఎప్పుడూ రుణపడి ఉంటానని భావోద్వేగానికి గురయ్యారు.

# అన్నారంలో అగ్నిప్రమాదం.. బాధితులకు ఎంపీ అండ

**రెండు ఇళ్లు పూర్తిగా దగ్ధం.. ఆరు లక్షల ఆస్తి నష్టం**

**వెంటనే స్పందించి భరోసా ఇచ్చిన ఎంపీ వంశీకృష్ణ**





**కోటపల్లి, మార్చి 3 (మనసులో మాట):**

మంచిర్యాల జిల్లా కోటపల్లి మండలం అన్నారం గ్రామంలో జరిగిన అగ్నిప్రమాదం రెండు కుటుంబాలను తీవ్రంగా దెబ్బతీసింది. అగ్నికీలల్లో రెండు ఇళ్లు పూర్తిగా కాలిపోయాయి. సుమారు 6 లక్షల ఆస్తి నష్టం జరిగినట్లు బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘోర ప్రమాదంపై పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ వెంటనే స్పందించారు. స్థానిక ఎస్ ఐ తో ఫోన్ లో మాట్లాడి పూర్తి వివరాలు అడిగి తెలుసుకున్నారు. బాధిత కుటుంబాలకు తక్షణ సహాయం అందేలా చూడాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ పరంగా రావాల్సిన సహాయాన్ని అందించి ఆదుకుంటామని ఎంపీ హామీ ఇచ్చారు.

# పెళ్ళికొడుకు కారుకు ఘోర ప్రమాదం

**టిప్పర్ లారీ ఢీ.. పత్రికలు పంచుతుండగా ఘటన**

**చేవెళ్ల, మార్చి 03 (మనసులో మాట):**

పూడూరు మండలం కండ్లపల్లి గ్రామానికి చెందిన ప్రవీణ్ గౌడ్ వివాహం ఈ నెల 5వ తేదీన జరగాల్సి ఉంది. బంధువులకు పెళ్లి పత్రికలు పంపిణీ చేసేందుకు తన బ్రీజా కారులో వెళ్తుండగా చేవెళ్ల మండలం దామరగిద్ద - మీర్జాగూడ గ్రామాల మధ్య ప్రమాదం సంభవించింది. ఇండియన్ ఆయిల్ పెట్రోల్ పంప్ సమీపంలో ఒక టిప్పర్ లారీ కారును బలంగా ఢీకొట్టింది.

ఈ ప్రమాదంలో ప్రవీణ్ గౌడ్ కు తీవ్ర గాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని బాధితుడిని చికిత్స కోసం ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. వివాహానికి మరో రెండు రోజులే సమయం ఉండగా ఈ ప్రమాదం జరగడం ఆ కుటుంబంలో ఆందోళన కలిగిస్తోంది.



# చిన్నారులతో రంగుల హోలీ సంబరాలు

- కలెక్టరేట్ గ్రౌండ్ లో వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వేడుకలు
- ముఖ్య అతిథిగా హాజరైన ఎంఆర్ఓ మనోహర్ చక్రవర్తి
- ఉత్సాహంగా రంగులు చల్లుకున్న పిల్లలు

**సంగారెడ్డి, మార్చి 3 (మనసులో మాట):**

సంగారెడ్డి కలెక్టరేట్ గ్రౌండ్ లో వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హోలీ పండుగను పురస్కరించుకుని చిన్నారులతో రంగుల హోలీ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పిల్లలు ఆనందోత్సాహాలతో ఒకరికి ఒకరు రంగులు చల్లి పండుగను సంతోషంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ఎంఆర్ఓ మనోహర్ చక్రవర్తి ముఖ్య అతిథిగా హాజరై చిన్నారులకు శుభాకాంక్షలు తెలిపారు. హోలీ పండుగ స్నేహభావానికి, ఐక్యతకు ప్రతీక అని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ వేడుకల్లో రాజశేఖర్ గౌడ్, కారుణరెడ్డి, పోలీస్ సంతోష్ పాటిల్, వెంకటేష్, సుధీర్, రఘునాథ్ రెడ్డి, సహదేవ్, సందీప్ రెడ్డి, రవి కుమార్ తదితరులు పాల్గొని చిన్నారులను ప్రోత్సహించారు.




# జన్నారంలో ఘనంగా 'ప్రపంచ వన్యప్రాణి దినోత్సవం'

- వన్యప్రాణుల సంరక్షణ మన అందరి బాధ్యత

**జన్నారం, మార్చి 3 (మనసులో మాట)**

ప్రకృతిని ప్రేమించడం, వన్యప్రాణులను రక్షించడం కేవలం ప్రభుత్వాల బాధ్యత మాత్రమే కాదు, అది ప్రతి పౌరుడి కనీస ధర్మమని జన్నారం రేంజ్ అటవీ శాఖ సిబ్బంది ఉద్ఘాటించారు. మంగళవారం 'ప్రపంచ వన్యప్రాణి దినోత్సవం' సందర్భంగా జన్నారంలో అటవీ శాఖ ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. వన్యప్రాణుల సంరక్షణపై ప్రజల్లో అవగాహన కల్పించడమే లక్ష్యంగా సాగిన ఈ ర్యాలీ స్థానికులను విశేషంగా ఆకట్టుకుంది.

### ఆరోగ్యం - వారసత్వం.. ఈ ఏడాది ప్రత్యేక థీమ్

ప్రతి ఏటా ఒక ప్రత్యేక ఉద్దేశ్యంతో జరుపుకునే ఈ దినోత్సవానికి, 2026 ఏడాదికి గాను "ఔషధ మరియు సుగంధ మొక్కలు: ఆరోగ్యం, వారసత్వం మరియు జీవనోపాధిని కాపాడటం" అనే థీమ్‌ను నిర్ణయించారు. కేవలం జంతువులే కాకుండా, అడవుల్లో లభించే అరుదైన వృక్ష సంపద మానవ ఆరోగ్యానికి, గిరిజనుల జీవనోపాధికి ఎంత కీలకో ఈ సందర్భంగా అధికారులు వివరించారు.

### నేపథ్యం మరియు ప్రాముఖ్యత




వన్యప్రాణులు మరియు వృక్షజాలంపై అవగాహన పెంచడానికి ఐక్యరాజ్యసమితి 2013లో ఈ దినోత్సవాన్ని ప్రకటించింది. 1973 మార్చి 3న అంతరించిపోతున్న జాతుల అంతర్జాతీయ వాణిజ్య ఒప్పందం పై సంతకాలు జరిగిన రోజును పురస్కరించుకుని ఈ తేదీని ఖరారు చేశారు. అడవుల నరికివేతను అరికట్టడం, వన్యప్రాణుల అక్రమ రవాణాపై ఉక్కుపాదం మోపడం మరియు పర్యావరణ సమతుల్యతను కాపాడటం దీని ముఖ్య ఉద్దేశ్యం."వన్యప్రాణులు అంతరిస్తే పర్యావరణ చక్రం దెబ్బతింటుంది. అడవి బాగుంటేనే సమాజం బాగుంటుంది. అక్రమ వేటను అరికట్టడంలో ప్రజల సహకారం ఎంతో అవసరం." అటవీ శాఖ అధికారులు, జన్నారం.

అడవుల జిల్లాగా పేరుగాంచిన ఉమ్మడి ఆదిలాబాద్ ప్రాంతంలో ఇటువంటి అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం వల్ల అడవుల రక్షణపై సామాన్యుల్లో బాధ్యత పెరుగుతుందని పర్యావరణ ప్రేమికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. బైక్ ర్యాలీలో పెద్ద ఎత్తున అటవీ శాఖ సిబ్బంది, పర్యావరణ కార్యకర్తలు పాల్గొని "వన్యప్రాణులను రక్షిద్దాం - పర్యావరణాన్ని కాపాడుకుందాం" అంటూ నినాదాలు చేశారు.

# సైనైడ్ కంటే ప్రమాదకరం గడ్డి మందు

**పారా క్వాట్‌ను వెంటనే నిషేధించాలి: ఎంపీ కడియం కావ్య**

**హైదరాబాద్, మార్చి 03 (మనసులో మాట):** ప్రాణాంతకమైన పారా క్వాట్ గడ్డి మందును వెంటనే నిషేధించాలని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య డిమాండ్ చేశారు. హైదరాబాద్ కోటిలోని ఐ ఏమ్ ఏ కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కిషన్ అధ్యక్షతన జరిగిన సదస్సులో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గడ్డి మందు సైనైడ్ కంటే ప్రమాదకరమని హెచ్చరించారు. కేవలం రెండు మూడు చుక్కలు శరీరంలోకి వెళ్తే ప్రాణాలు పోయే పరిస్థితి ఉందని, ఇది భూమి సారాన్ని కూడా నాశనం చేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు.



గడ్డి మందును పూర్తిగా రద్దు చేసే వరకు తన పోరాటం కొనసాగుతుందని కావ్య స్పష్టం చేశారు. అన్ని రాజకీయ పార్టీల ఎంపీల సంతకాలు సేకరించి కేంద్ర ఆరోగ్య, వ్యవసాయ శాఖ మంత్రులను కలుస్తానని చెప్పారు. గతంలో వరంగల్‌కు సీ జీ హెచ్ ఏస్ వెల్నెస్ సెంటర్ మంజూరు చేయించిన తరహాలోనే, ఈ నిషేధం కోసం గట్టిగా కృషి చేస్తానన్నారు. కొన్ని కంపెనీలు తమ ఉత్పత్తులపై 'ఐ ఏమ్ ఏ గుర్తింపు' ఉన్నట్లు తప్పుడు ప్రచారం చేస్తున్నాయని, దీనిపై గ్రామాల్లో రైతులకు విస్తృత అవగాహన కల్పించాలని కోరారు. ఈ సమావేశంలో ఎంపీ ఈటల రాజేందర్, మాజీ ఎంపీ వినోద్, రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి, డాక్టర్ అశోక్, బారకనాథ్ రెడ్డి పాల్గొన్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి రైతులకు ప్రత్యామ్నాయ సురక్షిత పద్ధతులు సూచించాలని ఈ సదస్సు ద్వారా కోరారు.



# గజ్వేల్ ప్రభుత్వ ఆసుపత్రిలో అరుదైన శస్త్రచికిత్స

**మహిళ గర్భాశయం నుండి భారీ కణితి తొలగింపు..**

**ప్రాణాపాయం తప్పించిన వైద్యులు**

**గజ్వేల్, మార్చి 03 (మనసులో మాట):** సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రభుత్వ ఆసుపత్రిలో అరుదైన వైద్య అద్భుతం జరిగింది. హైదరాబాద్‌కు చెందిన 43 ఏళ్ల మహిళకు ప్రాణసంకటంగా మారిన భారీ గర్భాశయ కణితిని (లియోమయోమాస్) వైద్యులు విజయవంతంగా తొలగించారు. సుమారు 24 వారాల గర్భం అంత పరిమాణంలో (13/11/10 సెంటీమీటర్లు) ఉన్న ఈ భారీ ఫైబ్రైడ్‌ను తొలగించి బాధితురాలికి పునర్జన్మ ప్రసాదించారు. సూపరింటెండెంట్ డాక్టర్ అన్నపూర్ణ పర్యవేక్షణలో డాక్టర్ త్రివేణి, డాక్టర్ ప్రవీణ్, డాక్టర్ ప్రేమ్ కిషోర్, అనస్థీషియా నిపుణులు డాక్టర్ మైపాల్, డాక్టర్ సతీష్ కుమార్ ఈ ఆపరేషన్‌లో పాల్గొన్నారు. వీరికి నర్సింగ్ అధికారులు సునీత, సునీల్, థియేటర్ సహాయకులు వెంకట్ రాజకుమార్, పీ. రాజు, అస్ర, యాదమ్మ సమన్వయంతో పనిచేసి శస్త్రచికిత్సను విజయవంతం చేశారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ఇలాంటి క్లిష్టమైన ఆపరేషన్ నిర్వహించడం పట్ల హర్షం వ్యక్తమవుతోంది. ఈ సందర్భంగా డాక్టర్ అన్నపూర్ణ మాట్లాడుతూ, గర్భాశయ గోడలపై పెరిగే ఇలాంటి కణితులు మహిళల్లో తీవ్రమైన రక్తస్రావం, కడుపు నొప్పి, రక్తహీనతకు కారణమవుతాయని తెలిపారు. పొత్తికడుపు నిండుగా అనిపించడం, అత్యవసర మూత్ర విసర్జన, వెన్నునొప్పి, సంతానలేమి వంటి సమస్యలు ఎదురయ్యే అవకాశం ఉందని వివరించారు. ఇలాంటి లక్షణాలు ఉన్న వారు భయపడకుండా వెంటనే ఆసుపత్రిని సంప్రదించాలని సూచించారు. సరైన సమయంలో చికిత్స అందడంతో ప్రమాదం తప్పిందని, బాధితురాలి బంధువులు వైద్య బృందానికి కృతజ్ఞతలు తెలిపారు.




# నల్లచెరువుకు పూర్వ వైభవం

- సుందరంగా తీర్చిదిద్దిన హైడ్రా!
- మురికి కూపం నుండి పర్యాటక ప్రాంతంగా మార్పు
- చెరువును సందర్శించిన కాంగ్రెస్ ఇన్ ఛార్జ్ బండి రమేష్



**కూకట్ పల్లి, మార్చి 3 (మనసులో మాట):**

కూకట్ పల్లి గ్రామంలో ప్రసిద్ధి చెందిన నీటి సౌధం నల్లచెరువుకు పూర్వ వైభవం లభించింది. ఒకప్పుడు గ్రామానికి తాగునీరు అందిస్తూ వ్యవసాయానికి, పాడిపంటలకు జీవాధారమైన ఈ చెరువు గడిచిన దశాబ్ద కాలంలో పూర్తిగా మురికి నీరు, డ్రైనేజీ నీరు, బురద, చెత్తతో నిండిపోయింది. రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత హైదరాబాద్ నగరంలో పెరుగుతున్న కాలుష్యాన్ని నివారించేందుకు, మరుగున పడిన నీటి వనరులను శుద్ధి చేసేందుకు చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా నల్లచెరువును హైడ్రా ఆధ్వర్యంలో పూర్తిగా శుద్ధి చేయించింది.

చెరువు చుట్టూ పార్కు, వాకింగ్ ట్రాక్ నిర్మాణాలను ఏర్పాటు చేసిన సందర్భంగా కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్ ఛార్జ్ బండి రమేష్ నల్లచెరువును సందర్శించారు. వ్యాయామం, వాకింగ్ కోసం వచ్చిన స్థానిక ప్రజలతో ఆయన మాట్లాడారు. రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం గతంలో లేని విధంగా అద్భుతమైన పాలనా సంస్కరణలు తెచ్చి ప్రజలకు, పర్యావరణానికి ఎంతో మేలు చేస్తోందని స్థానికులు ఈ సందర్భంగా కొనియాడారు. నల్లచెరువును ఇంత సుందరంగా, అద్భుతంగా ఊహించని విధంగా బాగు చేస్తారని అనుకోలేదని చెబుతూ వారు ప్రభుత్వానికి, బండి రమేష్ కు ధన్యవాదాలు తెలిపారు.

రానున్న రోజుల్లో మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, మన కాంగ్రెస్ ప్రభుత్వం అందరికీ మేలు చేస్తుందని బండి రమేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ సీనియర్ నాయకులు, బ్లాక్ అధ్యక్షులు, మార్కెటింగ్ కమిటీ సభ్యులు, టెంపుల్ కమిటీ సభ్యులు, డివిజన్ అధ్యక్షులు, బ్లాక్ మహిళా అధ్యక్షురాలు, డివిజన్ మహిళా అధ్యక్షురాలు, యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్ యూఐ నాయకులు, మైనారిటీ నాయకులు, ఎస్ సీ సెల్, బీసీ సెల్, సేవాదళ్ నాయకులు, కార్యకర్తలు, పార్టీ అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





# లక్ష్మీ విహార్ కాలనీలో ఘనంగా కామదహనం

- పర్యావరణ హితంగా హోలీ వేడుకలు!
- నీరు వృథా చేయకుండా పండుగ జరుపుకోవాలని నిర్ణయం
- ప్రకృతి సిద్ధమైన పొడి రంగులతో కాలనీవాసుల సంబరాలు

**శేరిలింగంపల్లి, మార్చి 3 (మనసులో మాట):**

శేరిలింగంపల్లి లోని లక్ష్మీ విహార్ కాలనీలో ఆధ్యాత్మిక కళామంటప ప్రాంగణంలో కామదహనం కార్యక్రమం ఘనంగా జరిగింది. కాలనీ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకలో ఎండుకొబ్బరి, ఆరతి కర్పూరం, ఆవునెయ్యితో పాటు రకరకాల మిఠాయిలు సమర్పించి కాలనీ అధ్యక్షుడు రవీంద్ర ప్రసాద్ దూబే హోలిక దహనం చేశారు. అనంతరం కాలనీ వాసులు సంప్రదాయప్రకారం ప్రకృతి సిద్ధమైన గులాల్, పొడి రంగులు చల్లుకుంటూ ఉత్సాహంగా మిఠాయిలు పంచుకున్నారు.

ప్రతి ఏటా తరహాలోనే ఈసారి కూడా హోలీ పండుగను నీరు వృథా కాకుండా జరుపుకోవాలని కాలనీవాసులు తీర్మానించారు. ప్రకృతికి హాని కలిగించని పొడి రంగులతోనే వేడుకలు జరుపుకోవాలని నిర్ణయించుకోవడం విశేషం. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు రవీంద్ర ప్రసాద్ దూబే తో పాటు ప్రధాన కార్యదర్శి కే. రఘువీర్, కోశాధికారి ఎస్.డీ. నర్సింహారావు, కార్యదర్శులు కరుణాకర్ జీ, కమిటీ సభ్యులు, కాలనీ వాసులు పాల్గొన్నారు. హోలీ పండుగ అందరి జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలని వారు ఆకాంక్షించారు.



# మెదక్ ఎస్పీ కార్యాలయంలో హోలీ వేడుకలు

పరస్పరం రంగులు పూసుకున్న అధికారులు.. శుభాకాంక్షలు తెలిపిన ఎస్పీ శ్రీనివాస రావు

**మెదక్, మార్చి 3 (మనసులో మాట):**

మెదక్ జిల్లా క్యాంపు కార్యాలయంలో హోలీ పండుగను పురస్కరించుకుని జిల్లా ఎస్పీ డీ.వీ. శ్రీనివాస రావు ఐపీఎస్ పోలీసు అధికారులు సిబ్బందితో కలిసి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ అందరికీ హోలీ శుభాకాంక్షలు తెలియజేశారు. అధికారులు సిబ్బంది పరస్పరం రంగులు చల్లుకుని పండుగ ఆనందాన్ని పంచుకున్నారు. కార్యక్రమం సాదాసీదాగా స్నేహపూర్వక వాతావరణంలో జరిగింది.



# వెల్దుర్తిలో వింత ఆచారం..

పిడిగుద్దులతో హోలీ సంబరాలు!

తాడు పట్టుకుని ముష్టి యుద్ధం చేసిన గ్రామస్థులు

**మెదక్, మార్చి 3 (మనసులో మాట):**

మెదక్ జిల్లా వెల్దుర్తి మండల కేంద్రంలో హోలీ పండుగను ఒక ప్రత్యేక ఆచారంతో జరుపుకుంటారు. ఇక్కడ ఒకరోజు ముందుగానే హోలీ వేడుకలు నిర్వహించడం ఆనవాయితీ అని సర్పంచ్ ఆదర్శ్ ఉప సర్పంచ్ శ్రావణ్ కుమార్ తెలిపారు. హోలీ పండుగ రోజు ఉదయం ప్రత్యేక పూజలు నిర్వహించి రంగుల సంబరాలు జరుపుకున్నారు. రాత్రి వేళ గ్రామస్థులంతా ఒకచోటికి చేరుకుని ఒక పెద్ద తాడును ఊరేగింపుగా తీసుకువచ్చారు. హనుమాన్ దేవాలయం వద్దకు చేరుకున్న తర్వాత గ్రామస్థులు రెండు గ్రూపులుగా విడిపోయారు. ఒక చేత్తో తాడును గట్టిగా పట్టుకుని ఎదురుగా ఉన్న వారిపై పిడిగుద్దులు గుద్దుకున్నారు. ఈ వింత ఆచారం కొన్ని దశాబ్దాలుగా ఇక్కడ కొనసాగుతోంది. ఇలా పిడిగుద్దులు గుద్దుకోవడం ద్వారా గ్రామస్థులంతా సుఖసంతోషాలతో ఉంటారని ప్రజలు బలంగా నమ్ముతున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఆదర్శ్ ఉప సర్పంచ్ శ్రావణ్ కుమార్ వార్డు నంబర్లు గ్రామస్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.



# మియాపూర్‌లో విషాదం.. పీజీ హాస్టల్‌లో యువతి ఆత్మహత్య

ప్రేమ వ్యవహారమే కారణమని అనుమానం

మెదక్ జిల్లా నారాయణఖేడ్ కు చెందిన స్టాఫ్ నర్సు మృతి

గదిలో తోటి స్నేహితులు లేని సమయంలో ఘాతుకం

**శేరిలింగంపల్లి, మార్చి 3 (మనసులో మాట):**



మియాపూర్‌లో పండుగ పూట విషాదం చోటుచేసుకున్నది. ప్రేమ వ్యవహారంలో యువతి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మియాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో కలకలం రేపింది. సీఐ శివప్రసాద్ తెలిపిన వివరాల ప్రకారం మెదక్ జిల్లా నారాయణఖేడ్ గ్రామానికి చెందిన మేఘావత్ సోని బాయి (20) మియాపూర్ మక్త మహబూబ్ పేట్‌లో ఉన్న ఫస్ట్ హెల్త్ ల్యాబ్స్‌లో స్టాఫ్ నర్సుగా పనిచేస్తోంది. ఆమె రెడ్డి ఎన్‌క్లేవ్‌లో ఉన్న పీజీ హాస్టల్‌లో నివసిస్తోంది. సోని ఏడాదిగా ఫస్ట్ హెల్త్ క్లినిక్ లో పనిచేస్తుండగా సోమవారం పనికి వెళ్లకుండా హాస్టల్ గదిలోనే ఉంది. గదిలో ఉన్న తోటి స్నేహితులు ఉద్యోగాలకు వెళ్లి రాత్రి పది గంటల సమయంలో హాస్టల్‌కు వచ్చి చూసేసరికి లోపలి నుండి గడియ పెట్టి ఉంది. ఎంత పిలిచినా పలకకపోవడంతో స్నేహితులు, హాస్టల్ యాజమాన్యం కిటికీ నుండి చూడగా సోని పైకప్పు ఉక్కుకు చున్నీతో ఉరి వేసుకుని వేలాడుతూ కనిపించింది. వెంటనే తలుపులు బద్దలు కొట్టి ఆమెను కిందకు దించి మియాపూర్ పోలీసులకు సమాచారం అందించారు. ఆమెను వెంటనే ఆసుపత్రికి తరలించినప్పటికీ అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు. గత కొంతకాలంగా తన సొంత గ్రామానికి చెందిన ఓ యువకుడిని ఆమె ప్రేమిస్తున్నట్లు తెలుస్తోంది. మృతురాలి కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు మియాపూర్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. యువతి మృతితో ఆమె స్వగ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

# మెదక్ జిల్లాలో డ్రై డే.. మద్యం షాపులు బంద్

హోలీ పండుగ సందర్భంగా కలెక్టర్ ప్రతిమ సింగ్ ఉత్తర్వులు

5వ తేదీ ఉదయం వరకు నిబంధనలు అమలు

శాంతిభద్రతల పరిరక్షణే లక్ష్యంగా వైన్ షాపులు, బార్ల మూసివేత

**మెదక్, మార్చి 3 (మనసులో మాట):**



హోలీ పండుగను పురస్కరించుకుని మెదక్ జిల్లాలో మద్యం షాపులు మూసివేస్తున్నట్లు, దీనిని డ్రై డేగా ప్రకటిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ప్రతిమ సింగ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. 1968 రాష్ట్ర ఎక్సైజ్ చట్టంలోని సెక్షన్ 20(1) కింద శాంతిభద్రతల దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆమె పేర్కొన్నారు. ఈ నిబంధనల ప్రకారం తేదీ 03.03.2026 సాయంత్రం 6 గంటల నుండి తేదీ 05.03.2026 ఉదయం 6 గంటల వరకు జిల్లాలో మద్యం బంద్ అమలులో ఉంటుంది. పండుగల పవిత్రతను కాపాడేందుకు వైన్ షాపులు, బార్లు పూర్తిగా మూసివేస్తున్నట్లు కలెక్టర్ చెప్పారు. కొంత మంది మద్యం తాగి రోడ్ల మీద న్యూసెన్స్ చేయడం, పరస్పరం దాడులకు పాల్పడటం వంటి సంఘటనల వల్ల శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా ఈ కఠిన నిర్ణయం తీసుకుంటున్నట్లు ఆమె వివరించారు. నిబంధనలు అతిక్రమించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# వచ్చే విద్యా సంవత్సరం నాటికి రాగినేడు స్కూల్ భవనం పూర్తి కావాలి

యుద్ధ ప్రాతిపదికన పనులు చేపట్టాలని సర్పంచ్ సోమకుమార్ డిమాండ్

మూడేళ్లుగా పెండింగ్ లో ఉన్న పాఠశాల భవన నిర్మాణం

కలెక్టర్ కు వినతి పత్రం అందజేసిన గ్రామ కమిటీ



**పెద్దపల్లి, మార్చి 3 (మనసులో మాట):**

పెద్దపల్లి మండలం రాగినేడు గ్రామ చిన్నారుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని, మూడేళ్లుగా పెండింగ్ లో ఉన్న ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల భవనాన్ని యుద్ధ ప్రాతిపదికన నిర్మించాలని గ్రామ సర్పంచ్ సోమకుమార్ డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. పాఠశాల భవన నిర్మాణ ఆవశ్యకతపై సోమవారం జిల్లా కలెక్టర్ గారిని కలిసి వినతి పత్రం అందజేసినట్లు తెలిపారు. గత మూడేళ్లుగా పాఠశాల భవనం లేక గ్రామ విద్యార్థులు పడుతున్న అవస్థలు వర్ణనాతీతమని ఆవేదన వ్యక్తం చేశారు. పసిపిల్లలు చదువు కోసం ప్రతిరోజూ ఆటోల్లో దూర ప్రాంతాలకు వెళ్తుంటే తల్లిదండ్రులు తీవ్ర ఆందోళన చెందుతున్నారని పేర్కొన్నారు. మరికొందరు విద్యార్థులు సౌకర్యాలు లేకపోయినా చెట్ల కిందనే పాఠాలు వింటున్నారు. ఈ విద్యా సంవత్సరం ముగిసేలోపు భవన పనులు పూర్తి కావాలని డిమాండ్ చేశారు. వచ్చే జూన్ లో స్కూల్ పునఃప్రారంభం అయ్యే నాటికి విద్యార్థులు కొత్త భవనంలోకి అడుగుపెట్టేలా అధికారులు, స్థానిక నాయకులు చర్యలు తీసుకోవాలని కోరారు.



# మెదక్ కలెక్టరేట్‌లో హోలీ సంబరాలు

- రంగులు పూసి శుభాకాంక్షలు తెలిపిన రాహుల్ రాజ్, నగేష్
- సహజ సిద్ధమైన రంగులతో పండుగ జరుపుకోవాలని పిలుపు
- ఉత్సాహంగా పాల్గొన్న రెవెన్యూ అసోసియేషన్ సభ్యులు



**మెదక్, మార్చి 3 (మనసులో మాట):**

మెదక్ జిల్లా కలెక్టరేట్, అదనపు కలెక్టర్ క్యాంప్ కార్యాలయాల్లో హోలీ కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో రిజిస్టర్ కోఆపరేటివ్ సొసైటీ కమిషనర్ రాహుల్ రాజ్, అదనపు కలెక్టర్ నగేష్ రెవెన్యూ ఎంప్లాయిస్ అసోసియేషన్ సభ్యులు, అధికారులు, సిబ్బందితో కలిసి స్వయంగా పాల్గొన్నారు. అధికారులకు, సిబ్బందికి రంగులు పూసి వారు హోలీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ సందర్భంగా కోఆపరేటివ్ సొసైటీ కమిషనర్ రాహుల్ రాజ్, అదనపు కలెక్టర్ నగేష్ జిల్లా ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. ఈ రంగుల హోలీని ప్రశాంత వాతావరణంలో ఆనందోత్సాహాల నడుమ జరుపుకోవాలని సూచించారు. ముఖ్యంగా హానికరమైన రసాయనాలు లేని సహజ సిద్ధమైన రంగులతో ప్రజలందరూ ఆనందోత్సవాలతో పండుగ జరుపుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఎంప్లాయిస్ అసోసియేషన్ ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, కార్యాలయ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## మున్సిపల్ చైర్మన్ నివాసంలో హోలీ సంబరాలు

**రంగుల పండుగలో మునిగితేలిన మెప్మా ఉద్యోగులు**

**పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకున్న అధికారులు**



**మెదక్, మార్చి 3 (మనసులో మాట):**

మెదక్ పట్టణంలోని మున్సిపల్ చైర్మన్ కానుగు రాధిక భూపతి రాజు స్వగృహంలో హోలీ సంబరాలు ఘనంగా జరిగాయి. మున్సిపల్ మెప్మా ఉద్యోగులు అధికారులు రంగులు చల్లుకుని ఆనందోత్సవాల మధ్య హోలీ పండుగను జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రాధిక భూపతి రాజు మెప్మా అధికారి సునీత ఇతర ఉద్యోగులు పాల్గొన్నారు. పండుగ పూట అందరూ ఐక్యతతో మెలిగి పట్టణ అభివృద్ధికి తోడ్పడాలని ఆమె ఆకాంక్షించారు. స్నేహపూర్వక వాతావరణంలో జరిగిన ఈ వేడుకల్లో సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు. రసాయనాలు లేని రంగులతో పండుగను ఆస్వాదించాలని ఈ సందర్భంగా వారు సూచించారు.

## రాజస్థాన్ పుణ్యక్షేత్రాల సందర్శనలో పెద్ద షక్కర్గా సర్పంచ్

**తీర్థయాత్రల్లో ఉన్న సర్పంచ్ విశాలాక్షి - రామ్ పటేల్ దంపతులు**

**సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న ఫోటోలు**



**మద్నూర్, మార్చి 3 (మనసులో మాట):**

కామారెడ్డి జిల్లా మద్నూర్ మండలంలోని పెద్ద షక్కర్గా సర్పంచ్ విశాలాక్షి, సలబత్పూర్ దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆంజనేయస్వామి ఆలయ చైర్మన్ రామ్ పటేల్ దంపతులు ప్రస్తుతం పుణ్యక్షేత్రాల సందర్శనలో ఉన్నారు. ఈ నేపథ్యంలో రాజస్థాన్, ఉత్తర ప్రదేశ్ రాష్ట్రాలలో ఉన్న ప్రసిద్ధి చెందిన పుణ్యక్షేత్రాలను వారు దర్శించుకున్నారు. ఈ యాత్రకు సంబంధించిన ఫోటోలను వారు వాట్సాప్ గ్రూపుల్లో షేర్ చేయగా అవి కాస్తా వైరల్ గా మారాయి. ప్రసిద్ధ ఆలయాల్లో వారు ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. గ్రామ ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని వారు ప్రార్థించినట్లు తెలుస్తోంది.

## మారేడుగొండలో దోమల వ్యాప్తి నివారణకు ఫాగింగ్

**డెంగ్యూ, మలేరియా వ్యాధుల అరికట్టడమే లక్ష్యం**

**ముందస్తు చర్యగా ఫాగింగ్ చేయించిన సర్పంచ్ నాగరాజు**

**పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని ప్రజలకు సూచన**

**పెద్దపల్లి, మార్చి 3 (మనసులో మాట):**

పెద్దపల్లి మండలం మారేడుగొండ గ్రామంలో దోమల నివారణ చర్యలో భాగంగా ఫాగింగ్ చేయడం జరిగింది. డెంగ్యూ, మలేరియా వంటి దోమల ద్వారా వ్యాపించే వ్యాధులను అరికట్టేందుకు ముందస్తు చర్యగా ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు గ్రామ సర్పంచ్ గుర్రం దేవేంద్ర నాగరాజు తెలిపారు.

గ్రామంలోని ప్రధాన వీధులు, దోమలు అధికంగా ఉండే ప్రాంతాల్లో ప్రత్యేకంగా ఫాగింగ్ చేసినట్లు ఆయన పేర్కొన్నారు. ప్రజలు తమ ఇళ్ల పరిసరాలను ఎల్లప్పుడూ శుభ్రంగా ఉంచుకోవాలని, ఎక్కడా నీరు నిల్వ ఉండనీయకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సర్పంచ్ సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ గుర్రం శ్రీధర్, గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ముస్లిం మైనార్టీల అభ్యున్నతికి ప్రభుత్వం పెద్దపీట

**బీరంగూడలో ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి**



**పటాన్ చెరు, మార్చి 03:** పటాన్ చెరు నియోజకవర్గంలో ముస్లిం మైనార్టీల అభివృద్ధికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. మంగళవారం సాయంత్రం బీరంగూడ డివిజన్ పరిధిలోని ఇసుక బావి కాలనీలో బీ ఆర్ ఏస్ నాయకులు యునూస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్న ఆయన రంజాన్ మాస విశిష్టతను వివరించారు. నియోజకవర్గ పరిధిలోని ముస్లింల విద్యా, ఉపాధి, మౌలిక వసతుల కల్పనకు అవసరమైన పూర్తి సహకారం అందిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. అన్ని మతాల ప్రజలు సోదరభావంతో, పరస్పర గౌరవంతో మెలగాలనే సంకల్పాన్ని ఇఫ్తార్ విందులు బలపరుస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీ ఆర్ ఏస్ పటాన్ చెరు కోఆర్డినేటర్ ఆదర్శ్ రెడ్డి, మాజీ ఏమ్ పీ పీ దేవానందం, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నరసింహ గౌడ్, నాయకులు నగేష్ యాదవ్, మాణిక్ యాదవ్, మాజీ ప్రజాప్రతినిధులు, మత పెద్దలు, స్థానికులు పాల్గొన్నారు.



## జిల్లా పోలీస్ కార్యాలయంలో హోలీ సంబరాలు

**సిబ్బందితో కలిసి రంగులు చల్లుకున్న ఎస్పీ స్నేహ మెహ్రా..**

**ఐక్యతకు నిదర్శనమన్న పోలీస్ బాస్**

**వికారాబాద్, మార్చి 03:** హోలీ పండుగను పురస్కరించుకుని జిల్లా పోలీస్ కార్యాలయంలో రంగుల వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా ఐపీఎస్ తన కుటుంబ సభ్యులతో కలిసి ఈ సంబరాల్లో పాల్గొన్నారు. పోలీస్ అధికారులు, సిబ్బంది, హోం గార్డులు వారి కుటుంబ సభ్యుల సమక్షంలో జరిగిన ఈ వేడుకలు సోదరభావాన్ని ప్రతిబింబించాయి. ఈ సందర్భంగా ఎస్పీ జిల్లా ప్రజలకు, పోలీస్ శాఖ సిబ్బందికి హోలీ శుభాకాంక్షలు తెలిపారు. చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా జరుపుకునే ఈ పండుగ ప్రతి ఒక్కరి జీవితంలో కొత్త వెలుగులు నింపాలని ఆకాంక్షించారు. నిరంతరం విధుల్లో నిమగ్నమై ఉండే సిబ్బందికి ఇటువంటి వేడుకలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని, పరస్పర ఐక్యతను పెంపొందిస్తాయని ఆమె పేర్కొన్నారు. జిల్లా పోలీస్ శాఖ అంతా ఒకే కుటుంబమని ఈ సందర్భంగా ఎస్పీ స్పష్టం చేశారు. ఈ వేడుకల్లో వికారాబాద్ డీ ఏస్ పీ శ్రీనివాస్ రెడ్డి, ఏ ఆర్ డీ ఏస్ పీ వీరేష్, సర్కిల్ ఇన్‌స్పెక్టర్లు, ఉమెన్ ఇన్‌స్పెక్టర్, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్లు, ఏస్సైలు, ఆర్ ఏస్సైలు, సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పుష్కర ఘాట్లను సందర్శించిన పెద్దపల్లి డీసీపీ

- భక్తుల భద్రతపై పోలీస్ శాఖ ప్రత్యేక నిఘా
- ఏర్పాట్లపై అధికారులకు కీలక సూచనలు
- ముమ్మరంగా సాగుతున్న పుష్కరాల కార్యచరణ



**పెద్దపల్లి, మార్చి 3 (మనసులో మాట):**

రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి జోన్, గోదావరిఖని సబ్ డివిజన్ అంతర్గం పోలీస్ స్టేషన్ పరిధి ఎల్లంపల్లి ప్రాజెక్ట్, గోలివాడ అలాగే గోదావరిఖని టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గోదావరి బ్రిడ్జి సమీప పుష్కర ఘాట్లను డీసీపీ రామ్ రెడ్డి ప్రత్యక్షంగా సందర్శించారు. గోదావరి తీర ప్రాంతాల్లో పుష్కరాల కోసం తీసుకుంటున్న చర్యలు, ఏర్పాట్లపై పూర్తిస్థాయి కార్యచరణ రూపొందించాలని పలు సూచనలు చేశారు.

**భద్రతా ఏర్పాట్లపై సమీక్ష**

గోదావరి తీరంలో అధిక సంఖ్యలో భక్తులు పుష్కర స్నానాలు ఆచరించే అవకాశం ఉన్నందున ఘాట్ల వద్ద భక్తుల రాకపోకలు, భద్రతా ఏర్పాట్లు పక్కాగా ఉండాలని డీసీపీ స్పష్టం చేశారు. బారికేడింగ్, సీసీ కెమెరాల పనితీరు, లైటింగ్ సౌకర్యం, పార్కింగ్ ఏర్పాట్లు, ట్రాఫిక్ మళ్లింపులు వంటి అంశాలను ఆయన సవివరంగా పరిశీలించారు. ప్రత్యేకించి మహిళలు, వృద్ధులు, చిన్నారులు పుష్కర స్నానాల సమయంలో ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు.

**శాఖల మధ్య సమన్వయం అవసరం**

అత్యవసర పరిస్థితుల కోసం కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని, ఘాట్ పరిసరాల్లో నిత్యం శుభ్రత పాటించాలని డీసీపీ తెలిపారు. భక్తులు సురక్షితంగా, ప్రశాంత వాతావరణంలో పుష్కర ఘాట్లను వినియోగించుకునేలా అన్ని శాఖల సమన్వయంతో సమగ్ర ప్రణాళిక రూపొందించి పని చేయాలని అధికారులకు సూచించారు. డీసీపీ వెంట గోదావరిఖని ఏసీపీ రమేష్, రామగుండం సీఐ ప్రవీణ్ కుమార్, గోదావరిఖని టూ టౌన్ సీఐ ప్రసాద్ రావు, అంతర్గం ఎస్ఐ వెంకట్ పాల్గొన్నారు.

## ప్రజా పాలన - ప్రగతి ప్రణాళికపై సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష

**కలెక్టర్ల సమావేశంలో పాల్గొన్న మెదక్ కలెక్టర్ ప్రతిమా సింగ్**



**మెదక్, మార్చి 3 (మనసులో మాట):**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో మార్చి 6 నుండి జూన్ 12 వరకు 99 రోజుల "ప్రజా పాలన ఉ ప్రగతి ప్రణాళిక" అమలుపై సచివాలయంలో కలెక్టర్ల సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ పాల్గొన్నారు. నిజమైన అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. గ్రామ సభల్లో పథకాల ద్వారా ప్రభుత్వం చేకూరుస్తున్న లబ్ధిని ప్రజలకు వివరించాలని కోరారు. రేషన్ కార్డులు, సన్నబియ్యం, ఇందిరమ్మ ఇండ్లు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ లబ్ధిదారుల అభిప్రాయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని తెలిపారు. విద్యా వ్యవస్థలో ప్రజా ప్రభుత్వం తీసుకువస్తున్న మార్పులపై అవగాహన కల్పించాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులను పటిష్టం చేసేందుకు సమీపంలోని మెడికల్ కాలేజీలకు అనుసంధానం చేస్తూ మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు. మధ్యాహ్న భోజనం ఏజెన్సీలకు ప్రతి నెలా బిల్లుల చెల్లింపులు అందేలా చూడాలన్నారు. ఈ 99 రోజుల కార్యక్రమంలో గ్రామ స్థాయి నుండి జిల్లా వరకు ప్రజాప్రతినిధుల భాగస్వామ్యం ఉండాలని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.



## క్షేమంగా ఇండియా చేరుకున్న
# పీవీ సింధు
### బెంగళూరు ఎయిర్‌పోర్టులో దిగిన షట్లర్

**బెంగళూరు, మార్చి 3:** పశ్చిమాసియాలో ఉద్రిక్తతల నేపథ్యంలో దుబాయ్‌లో చిక్కుకుపోయిన భారత స్టార్ షట్లర్ పీవీ సింధు ఎట్టకేలకు భారత్ చేరుకున్నారు. మంగళవారం ఆమె బెంగళూరు ఎయిర్‌పోర్టులో దిగారు. ఈ విషయాన్ని సింధు 'ఎక్స్'లో వెల్లడించారు. సురక్షితంగా బెంగళూరుకు చేరుకున్నా. గడిచిన కొన్ని రోజులు అత్యంత అనిశ్చిత పరిస్థితులు ఎదుర్కొన్నా. ఎట్టకేలకు ఇంటికి చేరుకోగలిగా. ఈ క్లిష్ట సమయంలో మమ్మల్ని సురక్షితంగా చూసుకోవడం కోసం దుబాయ్ అధికారులు, ఎయిర్‌పోర్టు సిబ్బంది, ఇమిగ్రేషన్ అధికారులు అందించిన సేవలను మాటల్లో చెప్పలేను. వారందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నా. ప్రస్తుతం విశ్రాంతి తీసుకోవాలనుకుంటున్నా. రీసెట్ అయ్యాక నా భవిష్యత్తు ప్రణాళికల గురించి ఆలోచిస్తా అని సింధు తన పోస్ట్‌లో రాసుకొచ్చారు. ఆల్ ఇంగ్లాండ్ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్ కోసం గతవారం ఇంగ్లాండ్ బయల్దేరిన సింధు.. అమెరికా-ఇజ్రాయెల్, ఇరాన్ ఘర్షణల కారణంగా దుబాయ్ విమానాశ్రయంలో చిక్కుకుపోయిన సంగతి తెలిసిందే. ఉద్రిక్తతల నేపథ్యంలో గత శనివారం నుంచి విమాన సర్వీసులు రద్దు కావడంతో ఆమె ప్రయాణం ఆగిపోయింది. అప్పటినుంచి దుబాయ్‌లోనే సురక్షిత ప్రాంతంలో ఉండాల్సి వచ్చింది. ఈ క్రమంలోనే యూఏఈ, భారత్ అధికారుల సమన్వయంతో అక్కడ చిక్కుకున్న భారతీయులను స్వదేశానికి తీసుకొచ్చే ఏర్పాట్లు చేశారు. దీంతో సింధు బెంగళూరుకు చేరుకున్నారు. ఇదిలాఉండగా.. ఆల్ ఇంగ్లాండ్ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్ మంగళవారం ప్రారంభం కానుంది. ఈ టోర్నీలో సింధు పాల్గొనడంపై అనిశ్చితి నెలకొంది. ప్రస్తుత పరిణామాల్ని నిశితంగా గమనిస్తోన్న ప్రపంచ బ్యాడ్మింటన్ సమాఖ్య (డబ్ల్యూఎఫ్‌ఐ).. ప్రయాణ ఆటంకాల కారణంగా క్రీడాకారులు ఆలస్యంగా వస్తే షెడ్యూల్‌లో మార్పులు చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలుస్తోంది. అయితే, దీనిపై అధికారిక ప్రకటనేదీ రాలేదు.

# వివాదాలను దాటవేసిన స్మార్ట్ ఆర్జే

**ఢిల్లీ:** టీ20 ప్రపంచ కప్ 2026 సందడి నేపథ్యంలో టీమిండియా స్పిన్నర్ యుజ్వేంద్ర చాహల్, ప్రముఖ కంటెంట్ క్రియేటర్ ఆర్జే మహవాష్‌ల మధ్య ఉన్న అనుబంధం మళ్లీ చర్చనీయాంశంగా మారింది. ముంబైలో జరిగిన ఒక కార్యక్రమంలో పాపరాజీలు ఆమెను పలకరించినప్పుడు ఓ ఆసక్తికర సన్నివేశం చోటుచేసుకుంది. పాపరాజీలు మహవాష్‌ను చుట్టుముట్టి, ఆమెకు ఇష్టమైన క్రికెటర్ ఎవరని ప్రశ్నించారు. ఈ ప్రశ్న వెనుక యుజ్వేంద్ర చాహల్ పేరును రాబట్టాలనే పాపరాజీల వ్యూహాన్ని ఆమె ఇట్టే కనిపెట్టేశారు. ఏమాత్రం తడబడ కుండా, చాలా స్మార్ట్‌గా బదులిస్తూ.. "ఇంకేమైనా ఉందా? నువ్వు కాంట్రవర్సీ (వివాదం) క్రియేట్ చేయాలని చూస్తున్నావు కదా.. చెబుతా నీ పని" అంటూ నవ్వుతూనే సెటైర్ వేశారు. తనపై వచ్చే పుకార్లను ఆమె ఎంత చాకచక్యంగా తిప్పికొట్టగలరో ఈ సమాధానంతో మరోసారి నిరూపితమైంది. ఆర్జే మహవాష్ పేరు యుజ్వేంద్ర చాహల్‌తో ముడిపడటానికి కొన్ని కీలక పరిణామాలు కారణమయ్యాయి. 2025లో జరిగిన ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీ ఫైనల్ సమయంలో వీరిద్దరూ కలిసి బహిరంగంగా కనిపించడం సోషల్ మీడియాలో పెద్ద దుమారం రేపింది. అప్పటి నుండి వీరిద్దరూ డేటింగ్‌లో ఉన్నారనే ప్రచారం జోరుగా సాగింది. అయితే, 2026 ప్రారంభంలో వీరిద్దరూ ఇన్‌స్టాగ్రామ్‌లో ఒకరినొకరు అన్‌ఫాలో చేసుకోవడం గమనార్హం. ఈ పరిణామంతో వీరి మధ్య ఉన్న స్నేహబంధం తెగిపోయిందనే చర్చ మళ్లీ మొదలైంది. యుజ్వేంద్ర చాహల్ వ్యక్తిగత జీవితం గత ఏడాది కాలంగా వార్తల్లో నిలుస్తూనే ఉంది. 2020లో కొరియో గ్రాఫర్ ధనశ్రీ వర్మను పెళ్లాడిన చాహల్.. ఆమెతో విభేదాల కారణంగా మార్చి 2025లో అధికారికంగా విడాకులు తీసుకున్నారు. అప్పటి నుంచి చాహల్ సింగిల్‌గా ఉంటున్నారు. వృత్తిపరంగా చూస్తే, ప్రస్తుత టీ20 ప్రపంచకప్ 2026 జట్టులో ఆయనకు చోటు దక్కలేదు. అయితే రాబోయే ఐపీఎల్ 2026 సీజన్‌లో పంజాబ్ జట్టు తరపున ఆయన తన మ్యాజిక్ స్పిన్‌తో మళ్లీ ప్రేక్షకులను అలరించడానికి సిద్ధమవుతున్నారు. ఆర్జే మహవాష్ గతంలో జర్నలిస్టుగా పనిచేసిన అనుభవం ఉండటంతో, మీడియా అడిగే చిక్కు ప్రశ్నలను ఎలా ఎదుర్కోవాలో ఆమెకు బాగా తెలుసు. పాపరాజీలు తన ఫేవరెట్ క్రికెటర్ గురించి అడిగినప్పుడు నేరుగా సమాధానం చెప్పకుండా.. దాన్ని ఒక ఫన్నీ మూమెంట్‌గా మార్చేసి అందరి నోళ్లు మూయించారు. ప్రస్తుతం ఆమెకు సంబంధించిన ఈ వీడియో సోషల్ మీడియాలో విపరీతంగా షేర్ అవుతోంది.



# చంద్ర గ్రహణం ఎఫెక్ట్
## టీమ్ ఇండియా ప్రాక్టీస్ వాయిదా

**ముంబై:** టీ20 ప్రపంచ కప్ సెమీ ఫైనల్ కోసం క్రికెట్ ఫ్యాన్ ఎదురుచూస్తున్నారు. మార్చి 5, గురువారం రోజు టీమిండియా ఇంగ్లాండ్‌ల మధ్య వాంఖడే స్టేడియం వేదిక కీలక పోరు జరగబోతోంది. ఈ సెమీస్‌లో గెలవాటని యావత్ దేశం కోరుకుంటోంది. ఇదిలా ఉంటే గురువారం జరగబోయే మ్యాచ్ కోసం భారత్ ముమ్మర కసరత్తు చేస్తోంది. అయితే, మంగళవారం చంద్ర గ్రహణం కారణంగా టీమిండియా తన ప్రాక్టీస్‌ను కొంత సమయం పాటు వాయిదా వేసినట్లు తెలుస్తోంది. భారత్‌కు మ్యాచ్ ముందు ప్రాక్టీస్ చేయడానికి మరో రెండు రోజులు మిగిలి ఉన్నాయి. మంగళవారం చంద్ర గ్రహణం కారణంగా సాయంత్రం 6 గంటలకు ప్రారంభం కావాల్సిన ప్రాక్టీస్ సెషన్ గంట పాటు వాయిదా పడింది. సాయంత్రం 6.47 గంటలకు ముందు ప్రాక్టీస్ చేయడం అశుభమని ప్లేయర్స్ భావించినట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. ప్రపంచ కప్ సందర్భంగా ఆటగాళ్లు, సహాయక సిబ్బంది ఆలయ సందర్శనలు సహా అనేక ఆచారాలను పాటిస్తున్నారు. కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్, అభిషేక్ శర్మ, కోచ్ గౌతమ్ గంభీర్ సహా కొంతమంది ఆటగాళ్ళు ప్రతి ప్రధాన నగరంలోని దేవాలయాలను సందర్శించారు. 2024లో భారత్ సెమీస్‌లో ఇంగ్లాండ్‌ను ఓడించి ఫైనల్ చేరింది. ఫైనల్ లో దక్షిణాఫ్రికాను ఓడించి ఛాంపియన్‌గా నిలిచింది. మరోసారి ఇదే రిపీట్ చేయాలని టీమిండియా, ఫ్యాన్స్ కోరుకుంటున్నారు.




## ఐసీసీ ర్యాంకింగ్స్ టాప్ స్పాట్‌కు
# స్మృతి మందాన




**ఢిల్లీ:** ఐసీసీ విడుదల చేసిన తాజా మహిళల వన్డే ర్యాంకింగ్స్‌లో భారత స్టార్ ఓపెనర్ స్మృతి మందాన ప్రపంచ నంబర్ 1 బ్యాట్స్‌వుమన్‌గా నిలిచింది. 790 రేటింగ్ పాయింట్లతో దక్షిణాఫ్రికా కెప్టెన్ లారాతో సమానంగా ఉన్నప్పటికీ, ఇటీవలి ప్రదర్శన ఆధారంగా మందాన అగ్రస్థానానికి చేరుకుంది. ఆస్ట్రేలియాతో జరిగిన వన్డే సిరీస్‌లో ఆమె చేసిన 58, 31 పరుగులు ఈ ర్యాంక్ సాధించడంలో కీలక పాత్ర పోషించాయి. ఇక, మార్చి-ఏప్రిల్‌లో న్యూజిలాండ్‌తో జరగనున్న సిరీస్‌లో వోల్వార్డ్ తన అగ్రస్థానాన్ని తిరిగి పొందే అవకాశం ఉంది.

### బౌలింగ్‌లో అలానా కింగ్ చరిత్ర

ఆస్ట్రేలియా లెగ్ స్పిన్నర్ అలాన కింగ్775 రేటింగ్ పాయింట్లతో తొలిసారి వన్డే బౌలింగ్ ర్యాంకింగ్స్‌లో నంబర్ 1 స్థానాన్ని అందుకుంది. మూడు వన్డేల్లో 16.71 సగటుతో ఏడు వికెట్లు సాధించి ఆకట్టుకుంది. మూడో వన్డేలో 10 ఓవర్లలో 4/33 వికెట్లు తీసి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించింది. ఈ ప్రదర్శనతో ఇంగ్లాండ్ స్పిన్నర్ సోఫీ ఎక్లస్టోన్‌నాలుగు సంవత్సరాల నంబర్ 1 ప్రస్థానానికి ముగింపు పలికింది. టాప్ 8 బౌలర్లలో ఆస్ట్రేలియా ఆధిపత్యం స్పష్టంగా కనిపిస్తోంది. అష్లె గార్డనెర్ మూడో స్థానంలో, అన్నబెల్‌సుథర్‌లాండ్‌ఐదో స్థానంలో ఉన్నారు. ఆస్ట్రేలియా స్వదేశంలో జరిగిన వన్డే సిరీస్‌ను 3-0తో కైవసం చేసుకుంది. జట్టుకు బెత్‌మూనీ, గార్డ్నర్, కెప్టెన్ అలైస్సా హోలీ నుంచి విశేష మద్దతు లభించింది. తన చివరి వన్డేలో సెంచరీ సాధించిన హీలీ 744 పాయింట్లతో నాల్గవ స్థానంలో రిటైర్ అయ్యింది. మూనీ (749) ఆమె కంటే ముందుండగా, గార్డ్నర్ (724) దిగువన ఉన్నారు. ఆల్‌రౌండర్ ర్యాంకింగ్స్‌లో గార్డ్నర్ 516 పాయింట్లతో నంబర్ 1 స్థానంలో కొనసాగుతోంది. మరోవైపు.. సిరీస్‌ను 0-3తో కోల్పోయినా, భారత కెప్టెన్ హర్మన్‌ప్రీత్‌కౌర్53, 54, 25 పరుగులతో నాలుగు స్థానాలు ఎగబాకి 652 పాయింట్లతో తొమ్మిదో స్థానానికి చేరుకుంది.

### దక్షిణాఫ్రికా-పాకిస్తాన్ సిరీస్ ప్రభావం

పాకిస్తాన్‌కు చెందిన సాదిఖా ఇక్బాల్‌ఐదు స్థానాలు ఎగబాకి 583 పాయింట్లతో 14వ స్థానానికి చేరుకుంది. ఆల్‌రౌండర్ విభాగంలో ఫాతీమా సన 15వ స్థానానికి చేరింది. న్యూజిలాండ్-జింబాబ్వే టీ20 సిరీస్ అనంతరం అమెలియా కెర్‌బ్యాటింగ్ ర్యాంకింగ్స్‌లో ఏడు స్థానాలు ఎగబాకి ఎనిమిదో స్థానంలో నిలిచింది. మొత్తంగా.. తాజా మహిళా క్రికెట్ ర్యాంకింగ్స్ అంతర్జాతీయ వేదికపై పోటీ మరింత ఉత్కంఠభరితంగా మారుతోందని స్పష్టం చేస్తున్నాయి. రాబోయే నెలల్లో మరిన్ని మార్పులు చోటుచేసుకునే అవకాశముంది.

# నేడు టీ20 వరల్డ్ కప్ మొదటి సెమీఫైనల్




**ఢిల్లీ:** టీ20 వరల్డ్ కప్ 2026 క్లైమాక్స్‌కు చేరుకుంది. క్రికెట్ అభిమానులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న సెమీఫైనల్ సమరం మరికొన్ని గంటల్లో మొదలుకానుంది. నేడు కోల్‌కతాలోని చారిత్రాత్మక ఈడెన్ గార్డెన్స్ వేదికగా సౌతాఫ్రికా, న్యూజిలాండ్ జట్లు మొదటి సెమీఫైనల్‌లో తలపడనున్నాయి. సాధారణంగా క్రికెట్‌లో భారత్-పాకిస్థాన్ రైవల్రీ గురించి అందరూ గొప్పగా చెప్పుకుంటారు. కానీ, టీ20 వరల్డ్ కప్ చరిత్రలో కివీస్ వర్సెస్ ప్రొటీస్ మధ్య ఉన్న రికార్డులు చూస్తే ఎవరికైనా ఫ్యూజులు ఎగిరిపోవాల్సిందే. గణాంకాల ప్రకారం.. టీ20 వరల్డ్ కప్ చరిత్రలో ఈ రెండు జట్లు ఇప్పటివరకు 5 సార్లు ముఖాముఖి తలపడ్డాయి. ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే, ఈ ఐదు మ్యాచ్‌ల్లోనూ సౌతాఫ్రికానే విజయం వరించింది. ఒక్కసారి కూడా న్యూజిలాండ్ గెలవలేకపోయింది. ఈ సెమీఫైనల్‌లో గెలవాలంటే న్యూజిలాండ్ కేవలం సౌతాఫ్రికాతోనే కాదు, ఆ భయంకరమైన చరిత్రతో కూడా పోరాడాల్సి ఉంటుంది.


### సౌతాఫ్రికా, న్యూజిలాండ్ జట్ల మధ్య పోరు

ఒకవైపు చోకర్స్ ముద్ర పోగొట్టుకోవాలని సౌతాఫ్రికా, మరోవైపు ఐసీసీ టోర్నీల్లో సెమీస్ గండం దాటాలని కివీస్ పట్టుదలతో ఉన్నాయి. ప్రస్తుత టోర్నీలో సౌతాఫ్రికా ఇప్పటివరకు ఒక్క మ్యాచ్ కూడా ఓడిపోకుండా అన్-బీటన్ టీమ్‌గా సెమీస్‌కు రావడం విశేషం. వీరి మధ్య పోరు 2007లో మొదలైంది. తొలి వరల్డ్ కప్‌లో సౌతాఫ్రికా 6 వికెట్ల తేడాతో కివీస్‌ను చిత్తు చేసింది. ఆ తర్వాత 2009లో జరిగిన మ్యాచ్‌లో కేవలం 1 పరుగు తేడాతో, 2010లో 13 పరుగుల తేడాతో, 2014లో కేవలం 2 పరుగుల తేడాతో సౌతాఫ్రికా ఉత్కంఠభరిత విజయాలను అందుకుంది. ఇక ప్రస్తుత 2026 వరల్డ్ కప్ గ్రూప్ దశలో తలపడినప్పుడు కూడా 7 వికెట్ల తేడాతో ప్రొటీస్ జట్టు ఈజీగా గెలిచేసింది. దీన్ని బట్టి చూస్తే న్యూజిలాండ్‌పై సౌతాఫ్రికాకు ఉన్న ఆధిపత్యం ఏపాటిదో అర్థం చేసుకోవచ్చు. అయితే, ఈ సెమీఫైనల్ పోరులో న్యూజిలాండ్ తక్కువ అంచనా వేయలేం. కేన్ విలియమ్సన్ నేతృత్వంలోని బ్లాక్ క్యాప్స్ జట్టులో అనుభవజ్ఞులైన ఆటగాళ్లు ఉన్నారు. ఒత్తిడిని జయించి చరిత్రను తిరగరాయాలని వారు భావిస్తున్నారు. మరోవైపు ఐడెన్ మార్క్రామ్ సారథ్యంలోని సౌతాఫ్రికా జట్టు అత్యుత్తమ ఫామ్‌లో ఉంది. ముఖ్యంగా వారి బౌలింగ్ విభాగం ప్రత్యర్థి బ్యాటర్లను వణికిస్తోంది. ఈడెన్ గార్డెన్స్ పిచ్ స్పిన్నర్లకు అనుకూలిస్తుందనే వార్తల నేపథ్యంలో, ఇరు జట్ల స్పిన్ వ్యూహాలు ఎలా ఉండబోతున్నాయనేది ఆసక్తికరంగా మారింది. మరి రేపు రాత్రి 7 గంటలకు మొదలయ్యే ఈ పోరులో కివీస్ పగ తీర్చుకుంటుందా? లేక సౌతాఫ్రికా తన జైత్రయాత్రను కొనసాగిస్తుందా? అనేది వేచి చూడాలి.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక

# అల్లూ వారింట పెళ్లి బాజాలు

**ఘనంగా శిరీష్ ప్రీవెడ్డింగ్ రిసెప్షన్**



అల్లూ వారింట పెళ్లి బాజాలు మోగుతున్నాయి. ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ సోదరుడు అల్లు శిరీష్ త్వరలో పెళ్లి పీటలెక్కబోతున్నారు. తన ప్రేయసి నయనికా రెడ్డితో ఈ నెల 6న శిరీష్ వివాహం ఘనంగా జరగనుంది. ఈ సందర్భంగా అల్లూ కుటుంబం హైదరాబాద్‌లోని అల్లూ స్టూడియోస్‌లో భారీ స్థాయిలో ప్రీ-వెడ్డింగ్ రిసెప్షన్‌ను నిర్వహించింది. ఈ వేడుకకు సినీ, రాజకీయ రంగాలకు చెందిన పలువురు ప్రముఖులు హాజరై కాబోయే నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఇండస్టీ నుంచి నందమూరి బాలకృష్ణ, అక్కినేని నాగార్జున, రామ్ చరణ్, మోహన్ బాబు, నాని, నాగచైతన్య, గోపీచంద్, బ్రహ్మానందం, రాజేంద్ర ప్రసాద్ హాజరయ్యారు. దర్శకుల్లో కె. రాఘవేంద్రరావు, అట్లీ, వి.వి. వినాయక్ పాల్గొన్నారు. ప్రముఖ నిర్మాత అశ్వనీ దత్ కూడా ఈ వేడుకలో కనిపించారు. రాజకీయ వర్గాల నుంచి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి, ఏపీ ఉప సభాపతి రఘురాకృష్ణరాజు, భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు తదితరులు హాజరయ్యారు. అయి-ంతే ఈ కార్యక్రమంలో మలయాళ నటుడు, దర్శకుడు బాసిల్ జోసెఫ్ పాల్గొనడం ప్రత్యేక ఆకర్షణగా మారింది. టొవినో థామస్ హీరోగా తెరకెక్కించిన సూపర్ హీరో చిత్రం మిన్నల్ మురళితో జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన బాసిల్ జోసెఫ్ ఈ వేడుకలో కనిపించడంతో ఇండస్టీ వర్గాల్లో చర్చలు మొదలయ్యాయి. ఇటీవల అల్లు అర్జున్ హీరోగా బాసిల్ జోసెఫ్ ఓ సూపర్ హీరో కథను తెరకెక్కించబోతున్నారన్న వార్తలు వినిపించిన విషయం తెలిసిందే. 'శక్తిమాన్' పేరుతో భారీ పాన్ ఇండియా ప్రాజెక్ట్ సిద్ధమవుతోందని ప్రచారం జరిగింది. అయితే ఆ వార్తల్లో నిజం లేదని బాసిల్ గతంలో స్పష్టం చేశారు. అయినప్పటికీ శిరీష్ ప్రీ-వెడ్డింగ్ వేడుకలో బన్నీ స్వయంగా బాసిల్‌ను అందరికీ పరిచయం చేయడం మళ్లీ ఆ ప్రాజెక్ట్‌పై ఊహాగానాలకు తెరలేపింది. ఇండస్టీ ఇన్‌సైడ్ టాక్ ప్రకారం, బన్నీ?బాసిల్ జోసెఫ్ కాంబినేషన్‌లో ప్రాజెక్ట్‌కు సంబంధించిన చర్చలు మళ్లీ ప్రారంభమైనట్లు తెలుస్తోంది. త్వరలోనే అధికారిక ప్రకటన వచ్చే అవకాశముందన్న వార్తలు వినిపిస్తు న్నాయి. ప్రస్తుతం అల్లు అర్జున్ రెండు భారీ ప్రాజెక్ట్‌లతో బిజీగా ఉన్నారు. ఒకటి అట్లీ దర్శకత్వంలో రూపొందుతున్న సూపర్ హీరో పాన్ వరల్డ్ చిత్రం కాగా, మరొకటి లోకేష్ కనగరాజ్ దర్శకత్వంలో రూపొందుతున్న యాక్షన్ ఎంట్టంల్గ÷నర్. ముఖ్యంగా అట్లీతో చేస్తున్న పాన్ వరల్డ్ ప్రాజెక్ట్ షూటింగ్ శరవేగంగా సాగుతోంది.



# నేడు విరోష్ దంపతుల రిసెప్షన్

**ఆహ్వానం ఉన్నవారికే ఎంట్రీ**

టాలీవుడ్ స్టార్ కపుల్ విజయ్ దేవరకొండ, రష్మిక మందన్న (వీరోష్) పెళ్లి వేడుకలు ఘనంగా ముగుస్తున్నాయి. ఉదయ్‌పూర్‌లో ఫిబ్రవరి 26న వీరి వివాహం అత్యంత ప్రైవేట్‌గా జరిగిన విషయం తెలిసిందే. మార్చి 2న సొంతూళ్లో ఘనంగా సత్యనారాయణ స్వామి వ్రతం సాగింది. ఇక మార్చి 4 బుధవారం హైదరాబాద్‌లో వీరి గ్రాండ్ వెడ్డింగ్ రిసెప్షన్ జరగనుంది. ఈ వేడుకకు సంబంధించి 'టీమ్ విరోష్' తాజాగా కీలక ప్రకటన విడుదల చేసినట్లు తెలుస్తుంది. ఈ రిసెప్షన్‌కు ఆహ్వానించిన అతిథులకు మాత్రమే అనుమతి ఉండబోతున్నట్లు సమాచారం. ప్రతి అతిథికి ఒక ప్రత్యేకమైన ఒకసారి మాత్రమే ఉపయోగించగల క్యూఆర్ కోడ్‌ను పంపినట్లు సమాచారం. ఎంట్రీ వద్ద దీనిని స్కాన్ చేసిన తర్వాతే లోపలికి అనుమతించబోతున్నారు. అలాగే ఆహ్వాన పత్రిక మరియు క్యూఆర్ కోడ్ లేని అభిమానులు, ఇతరులు ఎవరూ వేదిక వద్దకు రావద్దని టీమ్ విరోష్ విజ్ఞప్తి చేసినట్లు సమాచారం. మరోవైపు ఈ వేడుక జరిగే ప్రాంతం మొత్తం పోలీసుల పర్యవేక్షణలో ఉంటుందని, భద్రతా కారణాల దృష్ట్యా ఎవరినీ అనుమతించ బోమని స్పష్టం చేశారు. అభిమానుల తాకిడి ఎక్కువగా ఉండే అవకాశం ఉన్నందున, శాంతిభద్రతల దృష్ట్యా ఈ కఠిన నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం.





# పెద్ది సినిమా రన్‌టైమ్‌పై ఊహాగానాలు

**ఆ వార్తలను కొట్టి పారేసిన చిత్రబృందం**

ప్రస్తుతం టాలీవుడ్‌లో భారీ నిడివి గల సినిమాల ట్రెండ్ నడుస్తోంది. కంటెంట్ బలంగా ఉంటే మూడు గంటలకు పైగా రన్ టైం ఉన్నా ప్రేక్షకులు ఆదరిస్తారని రీసెంట్‌గా 'పుష్ప 2' నిరూపించింది. ఈ క్రమంలోనే సుకుమార్ శిష్యుడు బుచ్చిబాబు సానా తెరకెక్కిస్తున్న 'పెద్ది' సినిమా కూడా 3 గంటల కంటే ఎక్కువ నిడివితో ఉండబోతోందని సోషల్ మీడియాలో వార్తలు చక్కర్లు కొట్టాయి. సినిమా రఫ్ కట్ ఏకంగా 4 గంటలకు పైగా వచ్చిందని, ఎడిటింగ్ తర్వాత కూడా అది 3 గంటల పైనే ఉంటుందని ప్రచారం జరిగింది.

అయితే, ఈ వార్తల్లో ఎలాంటి నిజం లేదని చిత్ర వర్గాలు కొట్టిపారేశాయి. సినిమా నిడివి గురించి వస్తున్నవన్నీ ఊహాగానాలేనని, అభిమానులు వీటిని నమ్మాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. షూటింగ్ దశలో ఉన్న సినిమా రన్ టైం గురించి ఇప్పుడే మాట్లాడటం సరికాదని, దర్శకుడు బుచ్చిబాబు ఒక పక్కా ప్లానింగ్‌తో సినిమాను రూపొందిస్తున్నారని తెలిపారు. ఒక ఎమోషనల్ స్పోర్ట్స్ డ్రామాగా తెరకెక్కుతున్న ఈ చిత్రం ఆడియన్స్‌కు బోర్ కొట్టకుండా సరైన నిడివితోనే వస్తుందని భరోసా ఇచ్చారు. వృద్ధి సినిమాస్ పతాకంపై అత్యంత భారీ బ్జడెట్‌తో నిర్మిస్తున్న ఈ సినిమాలో రామ్ చరణ్ సరసన జాన్వీ కపూర్ నటిస్తోంది. ఆస్కార్ విజేత ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తుండటంతో ఈ ప్రాజెక్టుపై నేషనల్ లెవెల్‌లో భారీ అంచనాలు ఉన్నాయి. చరణ్ ఒక విభిన్నమైన లుక్‌లో కనిపిస్తున్న ఈ సినిమా షూటింగ్ ప్రస్తుతం శరవేగంగా జరుగుతోంది.



# సతీలీలావతి విడుదల వాయిదా

మెగా కోడలు లావణ్య త్రిపాఠి ప్రధాన పాత్రలో తెరకెక్కుతున్న తాజా చిత్రం 'సతీ లీలావతి' విడుదల వాయిదా పడింది. మలయాళ నటుడు దేవ్ మోహన్ హీరోగా నటిస్తున్న ఈ చిత్రానికి తాతినేని సత్య దర్శకత్వం వహిస్తున్నారు. ఆనంది ఆర్ట్ క్రియేషన్స్ సమర్పణలో దుర్గాదేవి పిక్చర్స్ బ్యానర్‌పై నాగమోహన్ నిర్మిస్తున్న ఈ సినిమా ఇప్పటికే షూటింగ్ చివరి దశకు చేరుకుంది. నరేష్, వీటీవీ గణెళిష్, సప్తగిరి, మొట్టా రాజేంద్రన్, జాఫర్ సాదిక్, జోషి తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్న ఈ చిత్రాన్ని వేసవి కానుకగా ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని మేకర్స్ ఎ÷-లాన్ చేశారు. మొదటగా మార్చి 6న విడుదల చేయాలని నిర్ణయించారు. అయితే విడుదలకు సమీపిస్తున్న వేళ అనూహ్య పరిణామాలు చోటుచేసు కోవడంతో రిలీజ్‌ను వాయిదా వేయాల్సి వచ్చిందని చిత్రబృందం అధికారికంగా ప్రకటించింది. దుర్గాదేవి పిక్చర్స్ విడుదల చేసిన ప్రకటనలో, 'లావణ్య త్రిపాఠి, దేవ్ మోహన్ ప్రధాన పాత్రల్లో రూపొందిన 'సతీ లీలావతి' చిత్రాన్ని మార్చి 6న విడుదల చేయాలని భావించాం. అయితే కొన్ని సాంకేతిక కారణాల వల్ల నిర్ణయించిన తేదీన విడుదల సాధ్యంకాలేదు. కొత్త విడుదల తేదీని త్వరలో ప్రకటిస్తాం. ఎలాంటి రాజీ లేకుండా, ప్రేక్షకుల అంచనాలకు అనుగుణంగా చిత్రాన్ని సిద్ధం చేస్తున్నాం' అని పేర్కొన్నారు. కుటుంబ ప్రేక్షకులను దృష్టిలో పెట్టుకుని కథను మలిచినట్లు చిత్ర వర్గాలు చెబుతున్నాయి. గతంలో 'భీమిలి కబడ్డీ జట్టు', 'శివ మనసులో శ్రుతి', 'శంకర' వంటి చిత్రాలతో ఆకట్టుకున్న దర్శకుడు తాతినేని సత్య ఈసారి పూర్తి స్థాయి ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌ను అందించనున్నారని తెలుస్తోంది. ఇక లావణ్య త్రిపాఠి పెళ్లి తర్వాత విడుదలవుతున్న తొలి చిత్రం కావడంతో మెగా అభిమానుల్లో ఈ సినిమాపై ప్రత్యేక ఆసక్తి నెలకొంది. ఆమె కొత్త లుక్, పాత్రలోని వైవిధ్యం ప్రేక్షకులను ఆకట్టుకుంటాయని యూనిట్ నమ్మకంగా చెబుతోంది. ఇప్పటికే విడుదలైన ప్రచార కంటెంట్‌కు మంచి స్పందన రావడంతో సినిమాపై హైప్ పెరిగింది. వాయిదా వార్త అభిమానులను కొంత నిరాశకు గురి చేసినప్పటికీ, క్వాలిటీ కోసం తీసుకున్న నిర్ణయమని మేకర్స్ స్పష్టం చేయడంతో సినీ ప్రియులు కొత్త రిలీజ్ డేట్ కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

# కేరళ స్టోరీ-2 నుంచి కేరళ తొలగించాలి

**చిత్రంపై హైకోర్టులో మరో వ్యాజ్యం**

బాలీవుడ్ నుంచి వచ్చిన 'ది కేరళ స్టోరీ 2' సినిమా టైటిల్ వివాదం కేరళ హైకోర్టులో మరో మలుపు తిరిగింది. ఈ చిత్ర పేరు నుంచి 'కేరళ' అనే పదాలను తొలగించాలని కోరుతూ తాజాగా మరో ప్రజాప్రయోజన వ్యాజ్యం దాఖలైంది. కేరళ రాష్ట్రాన్ని ఉగ్రవాదానికి, మతమార్పిడులకు నిలయంగా చిత్రీకరిస్తూ రాష్ట్ర ప్రతిష్టను దిగజార్చేలా ఈ సినిమా ఉందని పిటిషనర్లు ఆరోపించిన విషయం తెలిసిందే. దీనిపై కోర్టు కూడా స్పందిస్తూ.. సినిమా విడుదలను వాయిదా వేయగా.. చిత్రబృందం డివిజన్ బెంచ్ నుంచి పర్మిషన్ తెచ్చుకుని విడుదల చేసింది. అయితే ఈ సినిమా విడుదలైన అనంతరం సినిమా టైటిల్‌ను మార్చాలంటూ ఒక రిటైర్డ్ సోషల్ సైన్స్ టీచర్, హైకోర్టులో ప్రాక్టీస్ చేస్తున్న ఒక మహిళా న్యాయవాది కలిసి పిటిషన్‌ను వేశారు. కేరళ పేరును టైటిల్‌లో వాడటం వల్ల ప్రపంచ వ్యాప్తంగా కేరళీయులపై ప్రతికూల ప్రభావం పడుతుందని, ఇది కేవలం ఒక వర్గాన్ని లక్ష్యంగా చేసుకుని చేసిన ప్రచారమని పిటిషన్‌లో తెలిపారు. మరోవైపు ఈ సినిమా విడుదలై మిశ్రమ స్పందనలను తెచ్చుకుంది. ప్రస్తుతం కేరళలోని కొన్ని ప్రాంతాల్లో ఈ సినిమా ప్రదర్శనను వ్యతిరేకిస్తూ నిరసనలు కూడా వ్యక్తమవుతున్నాయి.




CHIEF EDITOR BY **KANCHARLA ATCHUTA RAO** PUBLISHED AND OWNED BY KANCHARLA UPENDRA. D.NO. 1-86-3/LIG-230/5, SECTOR 5, MVP COLONY, VISAKHAPATNAM, ANDHRA PRADESH - 530017. RNI.Title.Code:-APTEL/25/42169. PRINTED BY **CHAITANYAVARADHI** PRINTERS D.NO. 3-39, BHARNIKAM VILLAGE & POST, PARAVADA MANDAL, VISAKHAPATNAM, ANDHRA PRADESH - 531021. E-MAIL: kancharlamediaprint@gmail.com CELL: 8374758861